

జ్ఞాన యోగం
విచారణ
శుకబ్రహ్మ కైవల్యము


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 9000000001127

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద



"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓం.

శుకబ్రహ్మకైవల్యము

అను

శ్రీ శుకమహాఋషిచరిత్రము

వచనకావ్యము.

ఇది,

శ్రీసద్గురు - శ్రీమాన్

పోకల - శేషాచలాహ్వయులవారి ప్రియశిష్యుండగు

అపరోక్షానుభవి

వకుళాభరణపరదేశిగారిచే

రచియింపఁబడి

వెస్టువార్డు అండు కంపెని వారి,

అమెరికన్ డైమండు ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపఁబడినది.

చెన్నపురి.

దీనివెల] 1953 [1—4—0

ఓం.

తత్ సత్.

శ్రీ కృష్ణపరబ్రహ్మణే నమః.



శుకబ్రహ్మకైవల్యము.

అను

శ్రీశుకమహాఋషిచరిత్రము.

పరబ్రహ్మధ్యానము.

శ్లో॥ అచింత్యావ్యక్తరూపాయ, నిర్గుణాయ గుణాత్మనే।
సమస్తజగదాధార, మూర్తయే బ్రహ్మణే నమః॥

త్రిమూర్తిధ్యానము.

శ్లో॥ శ్రీవాణీ గిరిజాశ్చిరాయదధతో వక్షో ముఖాంగేషు యే
లోకానాం స్థితి మావహం త్యవిహతాం స్త్రీపుంసయోగోద్భవామ్।
తే వేదత్రయమూర్తయ స్త్రీపురుషా స్సంపూజితా వస్సురై
ర్భూయాసుః పురుషోత్తమాంబుజభవ శ్రీకంధరా శ్శ్రేయసే॥

శ్రీరామచంద్రధ్యానము.

శ్లో॥ సీతామనోమానస రాజహంస, సంసారసంతాపహర క్షమాళో।
శ్రీరామ దైత్యాంతక శాంతరూప, శ్రీతారకబ్రహ్మ నమో నమస్తే॥

శ్రీకృష్ణమూర్తిధ్యానము.

శ్లో॥ కస్తూరితిలకం లలాటఫలకే వక్షఃస్థలే కౌస్తుభమ్
నాసాగ్రే నవమౌక్తికం కరతలే వేణుం కరే కంకణమ్।
సర్వాంగే హరిచందనంచ కలయన్ కంఠేచ ముక్తావళీ
గోపస్త్రీపరివేష్టితో విజయతే గోపాలచూడామణిః॥

శ్రీ ఆంజనేయ ధ్యానము.

శ్లో॥ ఆంజనేయ మతిపాటలాననం, కాంచనాద్రి కమనీయవిగ్రహమ్ ।
పారిజాతతరుమూలవాసినం, భావయామి పవమాననందనమ్॥

శ్రీ వేదవ్యాస ధ్యానము.

శ్లో॥ వ్యాసం వసిష్ఠనప్తారం, శక్తేః పౌత్ర మకల్మషమ్ ।
పరాశరాత్మజం వందే, శుకతాతం తపోనిధిమ్॥

శ్రీ సద్గురు స్తుతి.

శ్లో॥ యస్య ప్రసాద దహ మేవ విష్ణుః, మయ్యేవ సర్వం పరికల్పితంచ ।
ఇత్థం విజానామి సదాత్మరూపం, తస్యాంఘ్రిపద్మం ప్రణతోస్మి నిత్యం॥

ఉపరిచరవసు మహారాజు కథ.

శ్రీమంతంబై యొప్పు యీ భూమండలంబున చేదిదేశమును వసు మహారాజు పాలించు చుండెను. అతడు నిత్యసత్యవ్రతుండును నజాత శత్రుండును దశదిగంతవ్యాప్తయశోవిశాలుండును సజ్జనసంగుండును నిర తాన్న దానాది సకలప్రదుండును దీనజనరక్షకుండును శిష్టజన సంరక్ష కుండును దుష్టజనశిక్షకుండును దేవతాభక్తుండును నాశ్రితజనవత్సలుం డును దేవేంద్రసమానుండు నై ప్రజాపాలనంబు సేయుచుండెను. అత డొకనాడు వేటాడుటకై వనంబునకు జని అందొక మహాత్మునియాశ్రమం బును జేరి ఆ యాశ్రమంబు పరిశుద్ధ మధుర జలపూర్ణంబులగు తటాకం బులచేతను నానావిధ ఫలకుసుమభరితంబులగు వృక్షంబులచేతను; పుష్ప లతలచేతను, శుకపికాది పక్షులచేతను నిండి రమణీయంబుగా నుండుటం జూచి అది తపస్సుచేయుటకు తగిన చోటని యెఱింగి వేటాడుట విడిచి అచ్చట దేవేంద్రునింగూర్చి ఘోరతపంబు చేయుచుండెను. దేవేంద్రుం డతని తపంబునకు మెచ్చి దేవగణంబులతోడ నతనియొద్దకువచ్చి ప్రత్య క్షంబై యిట్లనియె. రాజేంద్రా! నీవు రాజ్యభోగంబులను విడిచి యీ యరణ్యంబున నిట్లు ఘోరమైన తపంబు చేయుటకు నేను చాలా మెచ్చి

తిని, నామనంబున మిగుల సంతోషంబు జెందితిని. నేటిదినము మొదలు నీవు నాతో స్నేహము జేసి నాయొద్దకు వచ్చుచుం బోవుచు రాజ్యంబు నేలుచుండుము. అని కనకరత్నమయం బగు నొక దేవ విమానంబును, శత్రురాజులబాణంబులు దనపై సోకకుండునట్లు యింద్రమాలిక యనెడి కమలమాలికను, దుష్టనిగ్రహ శిష్టరక్షణంబు సేయునట్టి ఒక వేణుదండమును అతనికి బహుమానముగా నిచ్చి స్వర్గంబును జేరెను. అంత నా వసుమహారాజు ఆ విమానంబు నెక్కి ఊర్ధ్వలోకంబు లైన దేవలోకంబులందు సంచరించుటం జేసి అతనికి ఉపరిచరవసుమహా రాజనునట్టి పేరు గలిగెను. అతడా కమలమాలికను చిహ్నంబుగా ధరించి ఆ వేణుదండంబునకు యేటేట మహావిభవంబుతో నింద్రోత్సవంబు జేయుచుండె. అదిమొదలు తక్కినరాజులును ఆ ప్రకారమే యేటేట యింద్రోత్సవము జేయుచుండిరి. ఆయుత్సవము చేయుటవలన రాజులకు సకలసంపదలును పుత్త్రసంతానములును ఆయురారోగ్యంబులును ప్రజాభివృద్ధియుగలుగుచుండెను. ఆ యింద్రోత్సవంబువలన అతిప్రీతుండైన దేవేంద్రుని వరంబున ఆవసుమహారాజునకుబృహద్రథుండు. మణివాహనుడు, సౌబలుడు యదువు మొదలగు పుత్త్రులు గలిగిరి. వారిని వేఱువేఱుగా పెక్కు దేశంబులకు పట్టాభిషిక్తులుగాఁ జేసి తదనంతరం బా రాజేంద్రుండు రాజఋషియై తనదేశంబును పాలించుచుండెను. ఇట్లుండగా నా దేశంబునకు సమీపంబున శుక్తిమతి యనెడి ఒకనదిమీద కోలాహలం బను మహా పర్వతము మోహించి తటాలున దానిమీదబడి సంభోగించుచు అల్లకల్లోలముగా జేయుచుండ నది తాళజాలక హద్దుమీరి భూమియంతయు వెల్లువగా ప్రవహింపగా ఆ వెల్లువవలన సమీపమందుండు ఊరు పల్లెలు దేశములు జలమయమై పోగా జనులు నిలచుటకు చోటు లేక దుఃఖించుచు వసుమహారాజుయొద్దకుంబోయి మొఱపెట్టుకొనగా, అతడు అధిక క్రోధావేశముతోడ ఆ నది సమీపంబునకుం బోయి పూలచెండు వెగమీటునట్లు తన కాలి గోటికొనచేత ఆ పర్వతమును యెగమీటి తన్ని త్రోయగా అది ఆనదీ మధ్యప్రదేశంబును విడిచి గట్టునం బడెను. ఇట్లు పర్వతం బానదితో భోగించుటవలన ఆనది గర్భంబు ధరించి వసుపదుం

డను పుత్త్రుని గిరిక యనెడి పుత్త్రికను కనెను, ఆ శుక్తిమతీనది తన్ను కోలాహల పర్వతంబు అడ్డగించుటను మాన్పినందులకై వసుమహారాజునకు తాను గన్న రెండు బిడ్డలను కానుకగా నిచ్చినంతనే అతడు వసుపదుని తనకు సేనానాయకునిగా నియమించుకొని గిరికాదేవిని ఋతుమతియైనంతనే దీనికి మృగమాంసంబు దెచ్చిపెట్టుమని ఆవసుమహారాజుతో తన పితృదేవతలు చెప్పగా, నతడు వేటాడుటకై వనభూమికిం బోయి అచ్చట నాగిరికాదేవియొక్క ముద్దుపలుకులను విశాలమైన కమలములవంటి కన్నులను తిలపుష్పమువంటి నాసికను దొండపండువంటి యధరంబును మల్లెమొగ్గలవంటి దంతంబులును లేనగవులతోగూడిన ముఖంబును కనకకలశంబువంటి కుచద్వయంబును భ్రమరములవంటి నల్లని మెఱుంగు నెరికురులను అపరంజివంటి దేహకాంతియును మత్తగజమువంటి నడలును యౌవనమును పలుమారు దలచి తలచి దానిమీద తన మనస్సు నిలుపుటవలన మోహ మధికరించి అతనికి వీర్యము స్ఖలించెను. అంత నా రాజేంద్రుండు ఆ యింద్రియమును ఒక ఆకుదొన్నెయందు పట్టి ఒకడేగయొక్క మెడలో గట్టి దీనిం గొనిపోయి నా భార్యయగు గిరికాదేవికిమ్మని పంపగా నాడేగ వాయువేగంబుగా వనంబును దాటి యమునా నదిమార్గంబుగా నాకాశమందు యెగిరిపోవుచుండగా మఱియొక పక్షి ఆ యింద్రియంబును మాంసంబని భ్రమించి దాని నడ్డగించి ఆ రెండు పక్షులును యొకటితో నొకటి కలహించుచుండగా నా దొన్నెనుండి వీర్యము జాఱి వాయువశంబున యమునా నదిలో బడెను. పూర్వము బ్రహ్మ శాపంబున అద్రిక యను అప్సరస్త్రీ యొకతె ఆనదిలో మత్స్యమై పడియుండగా అది ఆ వీర్యమునందు రెండు బొట్టులను ద్రాగి గర్భము దాల్చెను. నంత దశమాసంబులు నిండినంతనే ఒకనాడొక బెస్తవాడు ఆ నదిలో వలవేసి ఆ మత్స్యమును బట్టి దానియుదరంబును చీల్చి అందు ఒకపుత్త్రుని ఒక పుత్త్రికను జూచి ఆశ్చర్యపడి ఆబిడ్డలను దాశరాజునకు యిచ్చెను. తర్వాత ఆయప్సరస్త్రీ తనకు మానుష ప్రసవంబు గలిగినతోడనే శాపవిమోచనంబగునని బ్రహ్మదేవుడు చెప్పియుండుటవలన అది మత్స్యరూపంబును విడిచి దివ్య సుందరమైన స్త్రీ యగుచు దేవలోకంబును జేరెను.

మత్స్యంబుకడుపునం బుట్టినపుత్త్రుడు మత్స్యరాజను పేరొంది మత్స్యదేశంబునకు రాజై పాలించుచుండెను. తర్వాత దాశరాజు ఆయాడబిడ్డను తన



పరాశరమహాఋషి.




మత్స్యగంధి.

వేదవ్యాసుల అవతారము.

పుత్త్రికగా జేసికొని పెంచుచుండగా నా చిన్నది బాలచంద్రునిరీతిగా నానాట వృద్ధిబొంది సత్యవతి యనియు మత్స్యగంధి యనియు పిలువబడుచు తనతండ్రియగుదాశరాజుయొక్క అనుమతిని ఆయమునానదిని ఓడనడుపుచుండగా వసిష్ఠమహాఋషి పౌత్త్రుండును శక్తిమహాఋషి పుత్త్రుండును నిర్మోహుండును నిరహంకారుండును మహాయోగపురుషుండు నగు పరాశర మహాఋషి తీర్థయాత్ర చేయువాడై ఆయమునానదియొక్క ఓడరేవున ఆ చిన్నదానిం జూచెను. ఇట్లు ఏకవస్త్రయై ఒంటరిగా నిలబడుచు వోడ నెక్కవచ్చువారిని యెదురుచూచుచుండిన ఆ చిన్నదాని సౌందర్యంబును జూచి మోహపరవశుండై! యోగదృష్టిని దాని జన్మప్రకారంబు తెలిసికొని ఆనావ నెక్కి దానితో గూడనొక్కటిగాబోవుచు దాని నేత్రములుండెడి అందమును జూచుచు సుందరంబైన చన్నుదోయిని జీర తమకపడుచు ఇసుకదిన్నెలవంటి గొప్పపిఱుందులపై దృష్టి నిలుపుచు మిక్కిలి అభిలాషతో దానితో సరసముగా మాట్లాడి ప్రత్యుత్తరమునుఅతిప్రీతితో

వినుటకు ఉత్సహించుచు ఆ చిన్నది మిగుల లజ్జచే ముఖము క్రిందుగా వంచికొనియుండ దానిపై బడి సిగ్గును బారద్రోలుటకు ప్రయత్నించుచు ఇట్లు కామాంధకారమునం దగిలియుండెను. [ఆ-వె-పద్య॥ ఎంతశాంతులయ్యు నెంతజితేంద్రియు।లయ్యుగడువివిక్తమైనచోట।సతులగోష్ఠిచిత్తచలనమొందుదురెందు కాముశక్తినోర్వగలరె జనులు॥] ఎంత శాంతచిత్తులయ్యును ఇంద్రియములను జయించిన మహాధీరులైనను యేకాంతస్థలమున స్త్రీలననుసంధించిరేని వారి చిత్తము చపలించును, కామునిశక్తి యెట్టివారును దాళజాలరు. అనునట్లు ఇంతటి మహానుభావుండును మహాయోగ సంపన్నుండును నైన పరాశర మహాఋషి [కామాతురాణాం నభయం నలజ్జా॥] అనునట్లు కామాతురంబున కొంచెమైనను సిగ్గులేనివాడై తన యభిప్రాయమా చిన్నదానితో చెప్పగా అది ఇందుకు సమ్మతింపకున్న యెడల అతడు శపించు ననుచు భయపడి యిట్లనియె. ఓ మహాత్మా ! నేను బెస్తదానను, నా దేహము చేప నీచు వాసనగానున్నది, ఇంతేకాదు నేను కన్యను, కన్యావ్రతభంగము కలిగిన యెడల నేనెట్లునాతండ్రివద్దకిపోగలను, నాయందు పూర్ణానుగ్రహముంచి దీనికి సదుపాయంబు చెప్పవలయునని వేడుకొనగా ఆపరాశరుండు సంతోషించి, ఓసుందరాంగీ! నీవు నాయభీష్టము నెఱవేర్చుము, నీకన్యాత్వంబునకు భంగంబు లేనట్లు వరమిచ్చితిని, నీవు వసుమహారాజుయొక్క వీర్యంబున బుట్టినదానవునీవు బెస్తవారికన్యకవుగావు అని దాని జన్మవృత్తాంతమంతయు జెప్పి, నూరు యోజనముల వఱకు దాని శరీరమంతయు పరిమళము వీచునట్లు అనుగ్రహించి గంధవతి, యోజనగంధి అనెడి పేరు పెట్టి తనయోగమహిమవలన దానిని దివ్యాంబరభూషణ భూషితగా జేసి యమునా నదీద్వీపంబున నే ఓడయందు దానితోడ సంభోగంబునుగోరగా ఆచిన్నదిసిగ్గుపడుచు స్వామీ! మునివర్యా! ఈద్వీపముగట్టున సకలజనులు సంచరించుచున్నారే, ఎల్లవారు జూచుచుండ నిట్టి బయలున యెట్లు సంభోగింపవచ్చు ననగా పరాశరుండు తనయోగ మహిమవలన యెల్లవారి నేత్రములకు గాఢాంధకారము క్రమ్మునట్లుగా జేసి ఆచిన్నదానితోడనె పరమానందంబుగా రతిక్రీడ సల్పెను. అంత బ్రహ్మదేవునకు సమానుడగు ఆ పరాశరమహార్షి సంగంబువల్ల ఆ చిన్నది సద్యోగర్భంబు ధరించె.

ఆమె గర్భమునందుండి సూర్య తేజుండును వేదమయుండును ముని శ్రేష్ఠుం డును మహాజ్ఞానసంపన్నుడునైన శ్రీ వేదవ్యాస మునీశ్వరుడు జన్మించెను. ఆ యమునానది ద్వీపమునందు శ్రీకృష్ణమూర్తి వసించుటంబట్టి ఆ వేద వ్యాసుడు కృష్ణద్వైపాయను డనుపేర ప్రసిద్ధిజెందెను. తర్వాత పరా శరుండు మత్స్యగంధికి కోరినవరమిచ్చి నిజేచ్ఛం జనియె. అనంతరము శ్రీ వేదవ్యాసుండు దండకమండల జటావల్కల కృష్ణాజినంబులతో డదనతల్లికి సాష్టాంగంబుగా నమస్కరించి, అమ్మా! నీకు పనిగల యప్పుడు నన్నుం దలంచినయెడల ఆ క్షణంబె వచ్చెద నని నమ్మబల్కి ఆపె యనుమతిని తపోవనంబునకుం బోయి ఘోరతపంబు సేయుచు ఈశ్వరానుగ్రహంబున నాలుగు వేదములు యెల్లవారికి చక్కగా అర్థమేర్పడునట్లు విభాగించి ఈ భూలోకంబున ప్రసిద్ధిజేయించినందున, అతనికి వేదవ్యాసుడనుపేరుగలిగెను. మఱియు పంచమవేదమైన భారత మను సంహితను రచించెను. అతడు పరాశరపుత్రుడు గాన పారాశర్యుం డనియు సత్యవతి పుత్రుడు గాన సాత్యవతేయుః డనియు చెప్పంబడును.



వేదవ్యాసులు తపస్సు చేయుట.

శ్రీ శుకులవారి అవతారము.

శ్రీకరం బగుచు నవరత్నమయంబై స్వర్ణపర్వతంబన ఘనతకెక్కిన మేరుపర్వతము సకలదేవగంధర్వ కిన్నరకింపురుషసిద్ధసాధ్యాది మునిగణంబులకును నాశ్రమస్థానంబుగా నుండును. అందు ఒకానొక గుహయందు స్వర్ణకార మనెడు దివ్యమైన శృంగారవనం బొకటి గలదు. ఆ వనమున పార్వతీసమేతంబుగా సకలశివగణంబులు దన్ను గొలుచుచుండ పరమేశ్వరుండు క్రీడావినోదియై యుల్లాసంబుగా సంచరించుచుండెను. మునిశ్రేష్ఠుండగు వేదవ్యాసుండు ఆ వనంబును జేరి తనకు పుత్రసంతానమును గోరి పరమశివునింగూర్చి యోగబలముతో మహోగ్రమైన తపస్సు చేయుచుండెను. అశ్వమేధయాగములు వేలకొలదిగా జేసినను అతని తపస్సునకు సమానము గాజాలదు. పరమశివుం డతని తపస్సును పొగడి ప్రత్యక్షమై ఓ ఋషివర్యా! నీ తపంబునకు మెచ్చితిని నాకు చాలా సంతోషమాయెను. నీకు కావలసిన వరంబులను వేడుము యిచ్చెద ననగా నప్పుడు వ్యాసుండు పరమానందంబును బొంది పరమశివునికి సాష్టాంగదండప్రణామంబు లాచరించి, ఓ పరమేశ్వరా! దీనదయాళో! భక్తవత్సలా! పృథివి, అప్పు, తేజస్సు, వాయువు, ఆకాశము లను పంచభూతములతో సమానం బగు తేజోబలంబునుగలిగి జ్ఞానసంపన్నుండుగా నుండు పుత్రుండు నాకు గలుగునట్లు కటాక్షింపవలయు నని ప్రార్థింపగా, ఆ భగవంతుండు కరుణాంతరంగుండై నీవు కోరినట్లే వరమిచ్చితి నని పలికి అశీర్వదించి అంతర్ధానుం డాయెను. అనంతరము వ్యాసమహర్షి తన ఆశ్రమంబును జేరి యథారీతిగా హోమంబు జేయుటకుగాను అగ్నిని పుట్టింప దలంచి హోమకట్టెలను జిలుకుచుండగా నా సమయంబున ఘృతాచి యనెడి అప్సరసస్త్రీ యొకతె ఆ మునీశ్వరునకు సమీపంబున క్రీడావినోదంబుగా సంచరించుచుండెను. వ్యాసుండు దానిం జూచి దాని సౌందర్య రూప లావణ్యంబులకు ఆశ్చర్యానందభరితుండై కామవికారంబును జెందగా ఆ సుందరీమణి అతని యభిప్రాయ మెఱింగి కపటముతో తన నిజరూపంబును మఱుగుపఱచి ఒక పంచవర్ణ చిలుకరూపమును ధరించి అతని సమీపంబునుం జేరి అందమైన కులుకునడలతో సంచరించుచు మధురముగా బలుకుచుండెను. అంత వ్యాసుండు చలింపక దృఢబుద్ధితో కట్టెపుల్ల

లను మథించుచుండగా దనకు మోహంబు విశేషించి ఆ యప్సరసస్త్రీని తనమనంబునం దలంచు చుండుటవలన దనకు యింద్రియంబు స్ఖలన మాయెను. ఆ యింద్రియంబు తాను మథించుచుండిన కర్రపుల్లమీదం బడెను. ఇట్లు ఇంద్రియము స్ఖలించినప్పటికిన్ని అతడు చలింపక ఆకర్రలనుమథించు చుండగా పరమపావనుండును బ్రహ్మస్వరూపుండును నగు శ్రీ శుకుండు ఆ ఆగ్రమానునందు బుట్టి తన తండ్రి యగు వేదవ్యాసునితో సమానం బగు రూపంబును తేజంబును జ్ఞానంబును గలవాడై యాగకుండమున సమృద్ధముగా హవ్యకవ్యములను గొని వెలుంగు పరమపావనుండైన మహా తేజోవంతుం డగు అగ్నిహోత్రుని రీతిగా వెలుంగు చుండెను. అప్పుడు గంగానది పరమానందంబును బొంది స్త్రీరూపంబుతోడవచ్చి ఆ శుకునికి మంగళస్నానంబు గావించెను. ఆకాశమందుండి కృష్ణాజినమున్ను యోగ దండమును అతనియెదుట పడెను. మఱియు ఆకాశవీధిని గంధర్వులు గానమును రంభాది దేవతాస్త్రీలు నాట్యమును జేసిరి. దేవదుందుభులు మ్రోగెను. దేవతలందఱు జయజయ అని కోలాహలంబుగా అతని శిరస్సుపై పుష్పవర్షమును గురిపించిరి. ఇంద్రాది అష్టదిక్పాలకులున్ను ఆ మహాత్ముని దర్శించుటకుగాను వచ్చిరి. అప్పుడు పార్వతీ సమేతంబుగా పరమశివుండును వచ్చి అతనికి ఉపనయనంబు గావించెను. ఇంద్రుండు కమండలంబును కానుకగానిచ్చెను. తక్కిన దేవతలుయెన్నటికినిమాయని దివ్యమైనవస్త్రంబుల నిచ్చిరి. ఆ వనంబునందుండు మృగములు పక్షులు మొదలగుజంతువు లన్నియు ఆ పుణ్యాత్ముండు జన్మించినందుకై మిగుల సంతోషించెను. ఆ శుకుండు పుట్టినతక్షణంబె నాలుగు వేదములును తన తండ్రియగు వ్యాసుని జేరినరీతిగా అతనిం జేరెను. ఆ శుకునికి దేవగురుం డగు బృహస్పతి వేదాధ్యయనము చేయించెను. నా శుకుండు సకల వేదశాస్త్రములుచదివి వేదవేత్త యగుచుబ్రహ్మచర్య వ్రతనిష్ఠాపరుండై యుండెను. తర్వాత సకల దేవతలచే కొనియాడదగిన ఆ శుకుండు తన తండ్రియగు వేదవ్యాసుని ఆశ్రమంబునకు వచ్చి అతనివెంట దిరుగుచు అచ్చటనుండి మునికుమారులతో ఆటపాటల మరగియుండగా లోకుల రీతిగా నుండుచు ఆత్మానుసంధానము చేయనేరకుండె పుత్త్రునిం జూచి



శ్రీ వేదవ్యాస మహాఋషి.



శ్రీ శుకమహాఋషి.

శ్రీ వేదవ్యాసులు శుకునకు ఉపదేశించుట.

వ్యాసుండు అతనికి భక్తి వైరాగ్య యోగ జ్ఞానముల బోధింపం దలంచి అతని బిలిచి దగ్గఱకూర్చుండబెట్టుకొని. నాప్రియపుత్త్రుడా! నీవు శ్రీమహాదేవుని వరప్రసాదంబునం బుట్టినవాడవు గాన లోకమునందలి పామర జనులరీతిని నీవు ఆటపాటలందు వర్తించుచు తెలివిమాలియుండదగదు. [శ్లో॥ జాతస్యహి ధ్రువో మృత్యుః, ధ్రువం జన్మ మృతస్యచ। అద్య వాబ్దశతాంతేవా, మృత్యుర్వై ప్రాణినాం ధ్రువమ్॥] పుత్త్రా! పుట్టిననాడు చావకమానదు చచ్చినవారు మరల పుట్టకమానరు. ఇప్పుడైనను లేక నూరేండ్లకైనను పుట్టినవారు చచ్చుట నిశ్చయము. కాబట్టి యిట్లు పుట్టుచు జచ్చుచు నరకంబున యమబాధలుపడకుండుటకై ఈ జననమరణ ప్రవాహమునుదాటి తప్పించుకొని ముక్తి పొందుటకుగాను ప్రయత్నపడవలయును.

భక్తి మార్గము.

[భక్తియోగాన్ముక్తిః] అనుఉపనిషద్వాక్యమురీతిగాను, [మోక్షకారణ సామగ్ర్యాం భక్తిరేవ గరీయసీ] అను ప్రమాణము రీతిగాను భగవంతుని యందు భక్తిలేనివారికి ముక్తి గలుగదు. [శ్లో॥ మాంచయోఽవ్యభిచారేణ భక్తి

యోగేన సేవతే। సగుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే [అను భగవద్గీతరీతిని యెవడు భగవంతుని నిజభక్తితో సేవించుచున్నాడో వాడే ముక్తిని పొందగలడు. [శ్లో॥ ఈశ్వరానుగ్రహాదేవ పుంసా మద్వైతవాసనా। మహాభయకృతత్రాణాత్ విప్రాణా ముపజాయతే॥] పుత్రా! ఈశ్వరానుగ్రహము లేనట్టివారలకు బ్రహ్మాద్వైతజ్ఞానము గలుగజాలదు. బ్రహ్మజ్ఞానములేని యెడల జననమరణ ప్రవాహంబును దాటి మోక్షంబును జేరుటకు సాధ్యపడదు. [శ్రుతి. కారణేనవినా కార్యం నోదేతి-భక్త్యావినా బ్రహ్మజ్ఞానం కదాపి నజాయతే తస్మాత్ త్వమపి సర్వోపాయాన్ పరిత్యజ్య-భక్తిమాశ్రయ-భక్తినిష్ఠో భవ-భక్తినిష్ఠో భవ-భక్త్యాసర్వసిద్ధయ స్సిధ్యంతి - భక్తేరసాధ్యం నకించిదస్తి - భక్త్యతిశయేన పక్వవిజ్ఞానం ప్రాప్య॥] అనెడి మహానారాయణోపనిషత్తురీతిగా కారణమువినా కార్యము లేనట్లు భగవంతునియందు భక్తిలేనివారికి బ్రహ్మజ్ఞానము గలుగజాలదు. కాబట్టి నీవు సర్వోపాయములను విడిచి భక్తిమార్గము ననుసరింపుము, భక్తినిష్ఠాపరుండ వగుము, భక్తినిష్ఠాపరుండవు కమ్ము. ఈశ్వరభక్తివలననే సకలసిద్ధులు పొందవయులను, భక్తివలన పొందగూడనిది యెదియును లేదు కాబట్టి భక్తివిశేషముచేతనే బ్రహ్మజ్ఞానమును పొందవలయును స్వామీ! [శ్లో॥ అభయం సర్వభూతేభ్యో దదామ్యేత ద్వ్రతం మమ॥] ఎవరు నాయందు భక్తిగలిగి నన్ను సేవించుచున్నారో వారికి అభయమిచ్చుచున్నాను, ఇదే నాకు మహావ్రతముగా నున్న దని శ్రీరాములవారి వాక్యమున్నది. [శ్లో॥ అనన్యాశ్చింతయంతో మాం యేజనాః పర్యుపాసతే। తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్॥] ఎవరు నన్ను సత్యముగా నమ్మి నాయందు భక్తిగలిగినన్ను ధ్యానించుచున్నారో వారిని నేను సంసారమునందుండి తరింపజేయుచున్నానని శ్రీకృష్ణభగవానులు చెప్పియున్నారు. కాబట్టి సత్యముగా భగవంతునియందు దృఢభక్తిగలిగి

భగవంతుని లక్షణము.

యుండవలయును. [శ్లో. ఐశ్వర్యస్య సమగ్రస్య వీర్యస్య యశసశ్శ్రియః। జ్ఞానవైరాగ్యయో శ్చైవషణ్ణాం భగ ఇతీరితాః [అణిమాది అష్టైశ్వర్యములు. ధర్మము, కీర్తి, శ్రీ, జ్ఞానము, వైరాగ్యము ఈ యారున్ను భగ మనబడును. ఇవి గలవాడే భగవంతుడు. [శ్లో॥ ఉత్పత్తించ లయంచైవ భూతానా మాగతింగతిమ్। వేత్తి విద్యా మవిద్యాంచ సవాచ్యో భగవానితి॥] భూతములపుట్టుకను, నాశ

మును, శాభోయెడి సంపత్తును, రాబోయెడి ఆపత్తును, జ్ఞానమును, అజ్ఞానమును, యెవ డెఱుంగుచున్నాడో వాడే భగవంతుడనబడును. [శ్లో॥ సర్వజ్ఞతా తృప్తిరనాదిబోధః స్వతంత్రతా నిత్యమలుప్తశక్తిః। అనంతశక్తిశ్చ విభోర్విధిజ్ఞాష్షడాహురంగాని మహేశ్వరస్య] అనెడి కూర్మపురాణరీతిగా సర్వజ్ఞత్వము, సదాతృప్తి, అనాదిగానుండు పరిశుద్ధజ్ఞానము, స్వేచ్ఛావిహారము, మితిలేనిశక్తి, నాశము లేనిశక్తి, ఈయారుగుణములు గలవాడే యీశ్వరుండనబడును. మరియు సర్వజ్ఞత్వము, సర్వేశ్వరత్వము, సర్వభోక్తృత్వము, సర్వాంతర్యామిత్వము, సర్వస్రష్టృత్వము, సర్వపరిపాలకత్వము. సర్వసంహారకత్వాదిగుణములు గలవాడే భగవంతు డనబడును. (1) సర్వజ్ఞత్వమనగా—తానున్నచోటనేయుండుచు సర్వలోకముల వ్యవహారములను తెలియుట. (2) సర్వేశ్వరత్వ మనగా—సకల జీవాత్మలకు తాను ప్రభువుగా నుండుచు తనయాజ్ఞప్రకారము యెల్లవారు నడుచుకొనునట్లు అధికారముచేయుట. (3) సర్వభోక్తృత్వ మనగా—తనవల్ల సృజింపబడిన జీవాత్మలుచేయు యజ్ఞాది సర్వపూజలను తానేపొంది అనుభవించుట. (4) సర్వాంతర్యామిత్వ మనగా—తాను తలచినమాత్రమున చేతనాచేతనమయం బగు ప్రపంచంబున సర్వత్ర వ్యాపించి యుండుట. (5) సర్వస్రష్టృత్వమనగా—[ఇచ్ఛామాత్రేణ ప్రభోస్సృష్టిః] అనునట్లు తాను తలచినమాత్రమున ప్రపంచంబు సర్వము సృజించుట. (6) సర్వపరిపాలకత్వమనగా—సకల జీవులను రక్షించుట. (7) సర్వసంహారకత్వమనగా—ప్రపంచము సర్వమును తాను తలచినమాత్రమున తనయందు లయించునట్లు చేసికొనుట. ఈగుణములు గలవాడే భగవంతుడనబడును.

[నరాజ్జాతాని తత్త్వాని నారాని-తస్యాయనం ఆశ్రయస్థానం-యస్యసః నారాయణః॥] నరం అనగా నశింపనివస్తువు, అనగా పరబ్రహ్మము. అతనియందుండి పుట్టిన దేహేంద్రియాది ౨౪ తత్త్వములు నారము లనబడును. ఈ ౨౪ తత్త్వములతోఁ గూడిన యీ శరీరమందు ఆ పరబ్రహ్మమే ఆపోజ్యోతి స్వరూపమగు ఆత్మగా, సర్వసాక్షిగా నివసించుచున్నాఁడు గాన నారాయణుఁ డనబడును. అట్టి నారాయణ శబ్దవాచ్యుండగు శుద్ధనిర్గుణ పరబ్రహ్మమే [శ్రుతిః బ్రహ్మైవ స్వశక్తిప్రకృత్యాభిధేయ మాశ్రిత్య లోకాన్ సృష్ట్వా - ప్రవిశ్యాతం

ర్యామిత్వేన - బ్రహ్మాదీనాం బుద్ధీంద్రియ నియంతృత్వా దీశ్వరః] అనెడి నిరాలంబోపనిషత్తురీతిని ఆశుద్ధనిర్గుణ నిరాకార పరబ్రహ్మమే తనయందుబుట్టిన మాయతోఁగూడుకొని మాయాశబలిత బ్రహ్మమై అనగా సగుణబ్రహ్మమై సాకారరూపుండై యిచ్ఛామాత్రమున ప్రపంచమును సృష్టించుచు సకల చరాచరములందు అంతర్యామిగావ్యాపించుచున్నాడు. కావన,నారాయణ శబ్దవాచ్యుడైన ఆ శుద్ధనిర్గుణ నిరాకార పరబ్రహ్మమే సాకార సగుణ బ్రహ్మమగును. భగవంతుం డనియు, ఈశ్వరుం డనియు, దేవుండనియు చెప్పబడుచున్నాడు. కాబట్టి అట్టి నారాయణునియందు భక్తిలేనివారు మోక్షము లేక జననమరణసాగరంబున మునిగి దుఃఖంచుచుందురు. ఓ నాప్రియమైనపుత్రా! శుకా! ఇది మొదలు నారాయణోపనిషత్తుబోధించు చున్నాను.శ్రద్ధా భక్తిగలవాడవై వినుమని యిట్లనియె[శ్రుతిః సహనావవతు-

నారాయణోపనిషత్తు ప్రారంభము.

సహనౌ భునక్తు-సహ వీర్యం - కరవావహై - తేజస్వినా వధీత మస్తు - మావిద్విషావహై ఓంశాంతి శ్శాంతి శ్శాంతిః] తాత్పర్యము—పుత్రా! ఇప్పుడు నారాయణోపనిషత్తు నీకు బోధించబోవుచున్నాను గాన ఈ యుపనిషత్తుచేత ప్రకాశించెడు ఆ నారాయణుండే గురు శిష్యు లగు మనలనిద్దఱిని రక్షించునుగాక, మనమిద్దఱము ఈయుపనిషత్తువల్ల గలిగినసామర్థ్యమును కలుగచేసికొందుము గాక, మన యిద్దఱిచే పఠింపబడిన ఈ యుపనిషత్తు వీర్యవంతమైనదిగా అగుగాక, మనకిద్దఱికి ద్వేషము లేకపోవుగాక, అనగా గురుశిష్యు లగు మనమిద్దఱము పరస్పరము ప్రమాదమువలన చేయబడిన అధ్యయనఅధ్యాపక దోషనిమిత్తమగు ద్వేషమును జేసికొనకుందుముగాక అని యభిప్రాయము. [ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః] సమస్తదోషములు శమించును గాక ఇచ్చట శాంతియనెడి పదము సర్వదోషములు నశించుటకు గాను మూడుమార్లు చెప్పబడెను.[శ్రుతిః ఓం అథ పురుషోహవై నారాయణో కామయత ప్రజాః సృజేయేతి] తాత్పర్యము. మాయాతీతుండగుచు సర్వపరిపూర్ణుడైన పరబ్రహ్మమే సగుణబ్రహ్మం బగు భగవంతుడగుచు ప్రజలను సృష్టించుట కుద్దేశించెను. [శ్రుతిః నారాయణాత్ ప్రాణో జాయతే - మన స్సర్వేంద్రియాణిచ-ఖంవాయుః జ్యోతిరాపః । పృథ్వీ విశ్వస్యధారిణీ] తాత్పర్యము—సచ్చిదానంద

నిత్యనిర్మలమగు నారాయణ పరబ్రహ్మమువలన ప్రాణాది పంచవాయువులును, శ్రోత్ర త్వక్క నేత్ర జిహ్వ ఘ్రాణము లనెడి జ్ఞానేంద్రియములును, వాక్కు పాణి పాద గుహ్య గుదము లనెడి కర్మేంద్రియములును, మనస్సు బుద్ధి చిత్తము అహంకారము లనెడి అంతరింద్రియములును, భూమి జలము అగ్ని వాయువు ఆకాశములనెడి పంచభూతములును పుట్టెను. [శ్లో॥ నారాయణాత్ బ్రహ్మజాయతే - నారాయణాత్ రుద్రో జాయతే - నారాయణా దింద్రో జాయతే - నారాయణాత్ ప్రజాపతిః ప్రజాయతే - నారాయణా ద్ద్వాదశాదిత్యాః- రుద్రా వసవ స్సర్వాణి ఛందాంసి - నారాయణాదేవ సముత్పద్యంతే - నారాయణాత్ ప్రవర్తంతే - నారాయణాత్ ప్రలీయంతే ఏతత్ ఋగ్వేద శిరోధీతే॥] తాత్పర్యము నారాయణపరబ్రహ్మమునుండి సృష్టికర్తయైన బ్రహ్మయు, సంహారకర్తయైన రుద్రుడును, దేవేంద్రుడును, నవబ్రహ్మలు, ఏకాదశరుద్రులు, అష్టవస్తువులు ద్వాదశాదిత్యులు, నాలుగువేదములు, పదునాలుగులోకములు, లోకాధిపతులును, లోకములోని చతుర్విధజీవులును పుట్టెను. ఆ జీవులకు తగిన చతుర్విధ ఆహారములును వస్త్ర ఆభరణచందన గృహ వాహనములు మొదలైన వన్నియు ఆ నారాయణునివల్లనే వృద్ధిపొందుచున్నవి. ఆ నారాయణునివల్లనే లయించుచున్నవి. ఇట్లు ఋగ్వేద ఉపనిషత్తున జెప్పబడుచున్నది. [శ్రుతి అథ నిత్యో నారాయణః-శివశ్చ నారాయణః- శక్రశ్చ నారాయణః కాలశ్చ నారాయణః-దిశశ్చ నారాయణః-విదిశశ్చ నారాయణః- ఊర్ధ్వంచ నారాయణః - అధశ్చ నారాయణః । అంతర్బహిశ్చ నారాయణః-నారాయణ ఏ వేదగ్ సర్వం యద్భూతం యచ్చ భవ్యం నిష్కళంకో - నిరంజనో - నిర్వికల్పో-నిరాఖ్యాత శుద్ధో - దేవ ఏకో నారాయణః - నద్వితీయోస్తి కశ్చిత్ య ఏవం వేద-సవిష్ణురేవ భవతి - సవిష్ణురేవభవతి ఏతద్యజుర్వేద శిరోధీతే॥] తాత్పర్యము, తర్వాత నారాయణుడు నిత్యమైనవాడు, అనగాభూతభవిష్యద్వర్తమానములనెడిత్రికాలములందు నాశము లేక యుండువాడు. సృష్టికర్త యగు బ్రహ్మదేవుడు, సంహారకర్తయగు రుద్రుడు, దేవేంద్రుడు, [దిన పక్షమాససంవత్సరయుగప్రళయ సంజ్ఞలుగల కాలమును] తూర్పుదక్షిణముఉత్తరముపడమరఆగ్నేయమునైఋతివాయవ్యముఈశాన్యము అనెడుఅష్టదిక్కులున్ను మీదిభాగమున్ను క్రిందిభాగమునులోపలవెలుపలసర్వమున్ను నారాయణ పరబ్రహ్మమే, ఇంతకు ముందుపుట్టినది, ఇకమీద పుట్టబోవునది, ఇప్పుడు పుట్టియుండునది, సర్వ

మున్నారాయణామే. ఈ సర్వమును ఏకో నారాయణ పరబ్రహ్మమే. అతడు కళంకము లేనివాడు, వాక్కులకు అందనివాడు, నిర్మలుడు, స్వయంప్రకాశుడు, ఆణవాదిపంచమలములు లేనివాడు, సజాతీయ విజాతీయ స్వగతభేదములు లేనివాడు, తనకు రెండవవస్తువు లేనివాడు. సముద్రమునందు బుట్టిన అలలు నురుగు మొదలైనవి ఆసముద్రముకంటెను వేఱైనపదార్థములుగా లేనట్లున్ను, ఆ సముద్రమే అలలు నురుగులుగా గానవచ్చినట్లున్ను నారాయణుడే సర్వముగా దోచుచు తనకు రెండవవస్తువులేక తానొక్కడే సర్వముగా నున్నాడని యెవ డెఱుగుచున్నాడో ఆ పరబ్రహ్మమే అనువాడు ముక్తుడగును. ఇట్లు యజుర్వేదములోని ఉపనిషత్తునందు జెప్పంబడుచున్నది సుమీ. [శ్రుతి. ఓమిత్యగ్రే వ్యాహరేత్ నమ ఇతి పశ్చాత్-నారాయణాయే త్యుపరిష్టాత్ ఓమిత్యేకాక్షరం నమఇతి ద్వే అక్షరే నారాయణాయేతి పంచాక్షరాణి-ఏతద్వై నారాయణస్యాష్టాక్షరం పదం। యోహవై నారాయణస్యాష్టాక్షరం పదమధ్యేతి- అనపబ్రువక్ సర్వమాయురేతి - విందతే ప్రాజాపత్యం- రాయస్పోషం। గౌపత్యం-తతోఽమృతత్వమశ్నుతే ఇతి-ఏతత్సామవేదశిరోఽధీతే] తాత్పర్యము. మొదట (ఓం) అను ప్రణవమున్ను, తర్వాత (నమో) అనెడి రెండక్షరమున్ను అటుతర్వాత [నారాయణాయ] అనెడి ఐదక్షరములున్ను గూడి నారాయణ అష్టాక్షరీ మంత్రమగుచున్నది. ఈ మహామంత్రము యెవడు ప్రసిద్ధముగా జపించుచున్నాడో వాడు పూర్ణాయువును బొంది ప్రజాపతిత్వమును పొందుచున్నాడు, గోవులు పెక్కులు గలవాడగుచున్నాడు, మఱియు జననమరణము లేని బ్రహ్మైక్యమను విదేహముక్తిని బొందుచున్నాడు. ఇట్లు సామవేదమందలి ఉపనిషత్తులో చెప్పబడుచున్నది. [శ్రుతి ప్రత్యగానందం బ్రహ్మపురుషం-ప్రణవస్వరూపం-అకార ఉకార మకార ఇతి-తానేకధా సమభవత్ తదేతదోమితి యముక్త్వా ముచ్యతే యోగీ-జన్మసంసారబంధనాత్ ఓం నమో నారాయణాయేతి మంత్రోపాసకః-వైకుంఠభవనం గమిష్యతి - తదిదం పుండరీకం విజ్ఞానఘనం। తస్మాత్ తటిదాభమాత్రం - బ్రహ్మణ్యో దేవకీపుత్రో బ్రహ్మణ్యో మధుసూదన ఇతి - సర్వభూతస్థమేకం వై నారాయణం। కారణపురుషమకారణం-పరంబ్రహ్మోం ఏతదథర్వణ శిరోఽధీతే॥] తాత్పర్యము. జీవసాక్షియగుచు ప్రత్యగాత్మస్వరూపమైన వాడును, నిత్యానందరూపుండునునైన పరబ్రహ్మమే ఓంకారస్వరూపమాయెను. అ-ఉ-మ-అను మూడక్షరములుచేరి, ఓం అని ఏకాక్షరమగు చున్నది. ఎట్లనగా, ఈ

నారాయణోపనిషత్తు నీకు బోధించుచుండగా ఈ సమయములో మధ్య [illegible] తారాసారోపనిషత్తులో,కొంతభాగము చెప్పుచున్నానుదానినిబహు శ్రమగలవాడవై వినుమని చెప్పుట కారంభించెను.[శ్రుతి॥ అకారాదభవత్ బ్రహ్మా జాంబవానితి సంజకః। ఉకారాక్షర సంభూతో ఉపేంద్రో హరినాయకః।మకా రాక్షర సంభూతశ్శివస్తుహనుమాన్ స్మృతిః।] అనెడి తారాసారోపనిషత్తురీతిగా అ అనగా బ్రహ్మ, ఉ-అనగా విష్ణువు, మ-అనగా రుద్రుడు, ఈ త్రిమూర్తులుగూడియే ఓం-అనెడి ప్రణవమగుచున్నది. అట్లు త్రిమూర్తి స్వరూపమగు ఓంకార పరబ్రహ్మమే నారాయణుడయ్యెను. వత్సా! ఇప్పుడు బోధించినది తారాసారోపనిషత్తువాక్యము. కాబట్టి ఇట్టి ఓంకారమును జపించువాడు జననమరణములేని మోక్షమును బొందుచున్నాడు.మఱియు ఈ ప్రణవాక్షరముతో గూడిన నారాయణయను మంత్రమును ఎవడు జపించుచున్నాడో వాడు పరబ్రహ్మస్థానము చేరగలడు, అ నారాయణ పరబ్రహ్మము ఈ హృదయ పద్మమునందు జ్ఞానానందముగా మెఱుపు తీగవలె ఆపోజ్యోతి స్వరూపముగానున్నది. ఆ పరబ్రహ్మమే దేవకీపుత్రుడగు కృష్ణమూర్తిస్వరూపముగానున్నది,ఆపరబ్రహ్మమేసకల జీవజంతువులందు జీవస్వరూపముగానున్నది, ఆపరంజ్యోతి స్వరూపమగు నారాయణ పరబ్రహ్మము తనకు వేఱొక కారణము లేక సర్వమునకు తానే కారణమైనదిగా నున్నది. త్రిమూర్తిస్వరూపమగు ఆ నారాయణమే ఓంకార స్వరూపముగా నున్నది. ఇట్లు అథర్వణవేద ఉపనిషత్తునందు జెప్పబడుచున్నది.[శ్రుతి॥ ప్రాతరధీయానో రాత్రికృతంపాపం నాశయతి-సాయమధీయానో దివస కృతం పాపం నాశయతి-తత్సాయం ప్రాతరధీయానః పాపో అపాపోభవతి। మాధ్యం దిన మాదిత్యాభిముఖో ధీయానః-పంచమహాపాతకోపపాతకాత్ప్రముచ్యతే-సర్వ వేద పారాయణపుణ్యంలభతే-నారాయణసాయుజ్యమవాప్నోతి-శ్రీమన్నారాయణసాయుజ్య మవాప్నోతి-యఏవం వేద-ఇత్యుపనిషత్ ఓంశాంతిశ్శాంతిశ్శాంతిః॥]తాత్పర్యము. ఈ నారాయణోపనిషత్తును ప్రాతఃకాలమున పఠించువారలకు రాత్రిచేసిన పాపములునశించును, సాయంకాలమునందుజపించువారికిపగలుచేసినపాపములు నశించును,సాయంకాలము ప్రాతఃకాలము రెండువేళలందు పఠించువారు పాపము లేని వారగుచున్నారు, మధ్యాహ్నకాలమునందు సూర్య

నికి యెదురుగానుండి సూర్యమండలమును జూచి ధ్యానించువారికి పంచ మహాపాతకములు నశించును, సర్వపాపములున్ను నశించును. ఈ నారాయణోపనిషత్తు ఒకటిమాత్రము పఠించినయెడల నాలుగు వేదములు పఠించినంత ఫలము గలుగుచున్నది. మఱియు పఠించువాడు నిత్యమంగళ స్వరూపుడైన నారాయణ పరబ్రహ్మమునందు అక్షైక్యమును బొందు చున్నాడు. ఇట్లు ఈ నారాయణోపనిషత్తు రహస్యము తెలిసికొన్నవాడు యిందు చెప్పబడిన పూర్ణ ఫలమును బొందగలడు. [ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః] ఈ నారాయణోపనిషత్తు సంపూర్ణముగా ముగిసెను. అని చెప్పి వేద వ్యాసుండు శుకునకు శ్రీమన్నారాయణఅష్టాక్షరీమంత్రమును విశదంబుగా

షడ్విధ సంబంధములు.

బోధించి యిట్లనియె. పుత్రా! ఇట్టిభగవంతుని మనము జన్యజనకత్వము, ప్రాప్యప్రాపకత్వము, ఆధిపత్యదాసత్వము, ప్రేర్యప్రేరకత్వము, వేద్యవేద కత్వము, అంశ్యాంశకత్వము అను ఈ యారు సంబంధములు గలిగి భక్తి చేయవలయును. (1) జన్యజనకత్వమనగా:- ఆ నారాయణుడు మాయా సహితుడై మనలను పుట్టించువాడు, మనము అవిద్యా వృత్తివలన తల్లి గర్భమునుండి బుట్టినవార మనుట. (2) ప్రాప్యప్రాపకత్వ మనగా:- జ్ఞాన భక్తి వైరాగ్య సత్కర్మానుష్ఠానములవలన మన మతని జేరవలసిన వారము, అతడు మనలను తనలో జేర్చుకొనువాడనుట. (3) ఆధిపత్య దాసత్వమనగా:- మనము అతనిసృష్టికి లోబడినవారము, కాబట్టి అతడు మనలను రక్షించు ప్రభువు, మనము అతని యాజ్ఞకు లోబడిన వార మనుట. (4) ప్రేర్య ప్రేరకత్వమనగా:- మనముచేయు పుణ్యా పాప కర్మ ములకు తగినట్లుగా మనము స్వర్గనరకములను జేరువారము, అతడు మనలను స్వర్గనరకములయందు మనకర్మానుసారముగా జేర్చువాడనుట. (5) వేద్యవేదకత్వ మనగా:-మనము మన నేత్రములకు కర్ణములకు గోచ రించు పదార్థములను యెఱుగువారము, అతడు ఆ పదార్థములను యెఱుగు జ్ఞానమును మనకు గలిగించువాడనుట. (6) అంశ్యాంశకత్వ మనగా. (మమైవాంశో జీవభూత స్సనాతనః) అనెడు భగవద్గీతావాక్యరీతిని, మనము అతని యంశముగా బుట్టినవారము, అతడు మనజన్మమునకు ఆశ్రయు మైనవా డనుట, ఈ షడ్విధ సంబంధములను తెలిసికొని ఆ భగవంతుని

మనము భక్తిచేసినయెడల అతని యనుగ్రహమువలన మనము బ్రహ్మజ్ఞానముగలిగి ముక్తిపొందగలము. పుత్రా! ఈశ్వరభక్తి, బాహ్యభక్తి, అనన్యభక్తి, ఏకాంతభక్తి అని మూడువిధములు. [శ్లో॥ శ్రవణం కీర్తనం

నవవిధ భక్తులు.

ధ్యానం విష్ణోః పాదసేవనమ్! అర్చనం వందనం దాస్యం సఖ్యమాత్మనివేదనమ్॥] అను ప్రమాణరీతిగాను, [మత్తేభపద్యము॥ తనుహృద్భాషల సఖ్యముఁ శ్రవణముఁ దాసత్వముఁ వందనార్చనముల్ సేవయు నాత్మలో నెఱుకయుఁ సంకీర్తనల్ చింతనంబను నీ తొమ్మిది భక్తిమార్గముల సర్వాత్మకుఁ హరి న్నమ్మి సజ్జనుడై యుండుట భద్రమంచు దలతుఁ సత్యంబు దైత్యోత్తమా [అనెడి శ్రీభాగవత వాక్యరీతిగాను, శ్రవణము కీర్తనము పాదసేవనము అర్చనము వందనము దాస్యము సఖ్యము ఆత్మనివేదనమనెడి తొమ్మిదిభక్తిమార్గములు బాహ్యభక్తియనఁబడును. (1) శ్రవణమనగా—శ్రీమన్నారాయణుడే రామకృష్ణాది పెక్కుదివ్యావతారములెత్తి లీలావినోదక్రీడలుచేసి భక్తసంరక్షణంబును, దుష్టశిక్షణంబును జేయుచుండునుగాన, అట్టి అవతారకథలను వినుచు సంతోషచిత్తుడై యుండుట. (2) కీర్తనమనగా—అట్టి లీలామానుషవిగ్రహుండైన భగవంతునిరామకృష్ణగోవిందాదినామంబులను రాగతాళములతో పాడుచు అతనిని వర్ణించుచుండుట, ఆ యవతారంబులను ప్రత్యక్షముగా జూచినట్లు మనంబునందలంచి చింతింపుచు అడుగడుగునకు దేహముపులకాంకురంబులును నేత్రములందు ఆనందబాష్పంబులును గద్గదస్వరంబును గలిగి బహువిధంబులుగా కీర్తనలు సేయుట. (3) స్మరణమనగా—భగవంతుని అనంతనామంబులను సదా రామా కృష్ణా నారాయణా శంకరా శివా అనిజపించుచుండుట. (4) పాదసేవనమనగా—భగవంతునియొక్క శ్రీపాదారవిందములను హృదయంబున సేవించుచుండుట. (5) అర్చనమనగా—భగవంతుని అవతారములగు రామకృష్ణాదిమూర్తులను పుష్పాదులతో నలంకరించి తులసిబిల్వము మొదలగు పత్రములతో నతనిపాదంబులను బూజించుట. (6) వందనమనగా—భగవంతుని దివ్యమంగళవిగ్రహమునకు సాష్టాంగముగ నమస్కరించుట. (7) దాస్యమనగా—వందనంబు జేసిన వెనుక భయభక్తితో, ఓ పరమాత్మా నీవు నాకు రక్షకుడవు, నేను నీ బంటను, కాబట్టి నా తప్పు లన్నియు మన్నించి నన్ను రక్షింపుము.

అని మనంబునం దలంచి బహువిధముల నతనిం బొగడుచు, అతని సన్నిధిని విడిచివచ్చుటకు మనస్సురాక అతని సమీపంబున స్తంభమువలె కదలక మెదలక నిలువంబడుచు ధ్యానించుచుండుట. (8)సఖ్యమనగా—భార్యా బిడ్డలు మొదలగు తనకు ప్రియులైన వారియందుండు ప్రీతికంటెను భగవంతునియందు అధిక ప్రీతిగలిగియుండుట (9)ఆత్మనివేదనమనగా—తనచిత్తమును భగవంతునియందు అర్పణముచేసి ఇతర సంకల్పము లేవియు లేక నిస్సంకల్పుడై తదేకధ్యానంబుగా తన్మయుండై యుండుట, ఇట్టి నవవిధ భక్తులున్ను బాహ్యభక్తి యనబడును. మఱియు అనన్యభక్తి యనగా [వాసుదేవ సర్వమితి స మహాత్మా సుదుర్లభః] అనెడు భగవద్గీతా వాక్యరీతిని ఈ ప్రపంచంబు సర్వమును వాసుదేవ పరబ్రహ్మ మని భావించి, [శ్లో॥ విసృజ్య స్మయమానాన్ స్వాన్ దృశం వ్రీడాంచ దైహికమ్ ప్రణమేత్ దండవ ద్భూమావశ్వ చండాల గోఖరమ్.] అనెడి ప్రమాణమురీతిగా అహంకారమును లజ్జను విడిచిపెట్టి అశ్వము చండాలుని గోవు గాడిదె పక్షి మొదలగు సకల జంతువులందును భగవంతుడే జీవస్వరూపంబుగా నున్నాడని యెఱింగి వాని నెల్ల భగవత్స్వరూపముగా దలచి వానియందు అతిప్రీతి గలిగి వానికి సాష్టాంగదండములు సేయుచు సదా భగవన్నామమును ధ్యానించుచుండుట, ఇదే అనన్యభక్తి యనబడును. మఱియు ఏకాంతభక్తి యనగా [యో మాం పశ్యతి సర్వత్ర సర్వంచ మయి పశ్యతి]అనెడి భగవద్గీతా వాక్యమురీతిగా సముద్రమునందు తరంగంబు లుండునట్లు నారాయణునియందు సకల ప్రపంచం బున్నదనియు, [నారాయణో పరజ్యోతి రాత్మా నారాయణః పరః] అను శ్రుతిరీతిని ఈ దేహమున అతడు ఆత్మస్వరూపండై యున్నాడని తెలిసి భ్రూమధ్యంబున లక్ష్యముంచి జ్యోతిస్స్వరూపుని దర్శించుచు తన్మయుండై యుండుట, ఇదే ఏకాంతభక్తి యనంబడును. ఈ యేకాంతభక్తి

అ ష్ట వి ధ పు ష్ప ము

గలవారు భగవంతుని తమ మానసంబున అష్టవిధపుష్పంబులచేత పూజింతురు. ఎట్లనగా, [శ్లో॥ అహింసా ప్రథమంపుష్పం పుష్పమింద్రియ నిగ్రహమ్। సర్వభూత దయాపుష్పం క్షమాపుష్పం విశేషితః॥ శాంతిపుష్పం తపః పుష్పం ధ్యానపుష్పం తథైవచ । సత్య మష్టవిధం పుష్పం విష్ణోః ప్రీతికరం భవేత్ ॥] అనుశ్లోకమురీతిగా (1) జీవహింస సేయకుండు వ్రతము మొదటిపుష్పము,(౨) తాం జేలునిద్రించు

నప్పుడుదానిఅవయవములనుకొంచమైననుబయట తెలియనీయకలోపలికి యీడ్చుకొనియెట్లు నిద్రించుచున్నదో, అట్లు జ్ఞానేంద్రియంబులను కర్మేంద్రియంబులను అవి యవి యథేచ్ఛగా బహిర్వ్యాపారములు చేయకుండా మరల్చి అంతర్ముఖమున ద్రిప్పుట, ఇంద్రియనిగ్రహ మనబడును, ఇదే రెండవపుష్పము. (3) భూతదయ పశ్చాత్తాపము అనగా, ఆకలిదప్పులచే బాధింపబడు బీదవారిని, రోగులను జూచినతోడనే తనకు ఆఁకలి కలిగినట్లును తనకు బాధగలిగినట్లున్ను దుఃఖించి పశ్చాత్తాపపడుచు వారికి తన శక్తికొలది అన్నపానాదులనిడి రక్షించుట, ఇదే మూడవపుష్పము. (4) క్షమ మనగా, తనకు ఒకడు అపకారముచేసినను తిట్టినను కొట్టినను వాని యందు కోపములేక అది తన కర్మానుసారముగా జరిగిన కార్యము లని తలంచి వానిని (సుఖీభవ యని) అనగా క్షేమముగా నుండు మని మనః పూర్వకముగా దీవించుచు వానియందు మైత్రి గలిగియుండుట, ఇదే నాలుగవపుష్పము (5) తాను చేసినట్టి పాపములకు భయపడి తనపాపములను మన్నించునట్లు ఈశ్వరుని వేడుకొనుట శాంతి యనబడును, ఇదే అయిదవ పుష్పము. (6) సదా బ్రహ్మవిచారము జేయుచుండుట తపస్సనబడును. ఇదే ఆఱవపుష్పము. (7) సదా బ్రహ్మమును మానసికముగా ధ్యానించుచుండుట, ఇదే ఏడవపుష్పము. (8) సదా సత్యవాక్యము లాడుట, అనగా సత్యమాడుటవలన జీవహింస మానభంగము పరులద్రవ్యము నశించుట మొదలగునవి కలుగుననితోచినా అట్టిచోట్ల సత్యమాడుటను విడిచిపెట్టి అసత్యమే చెప్పి ఆ జీవహింస మానభంగము పరద్రవ్యనాశము మొదలగునవి లేకుండునట్లు చేయవలయును. ఇట్టిచోట్లం దప్ప తక్కినచోట్ల సదా సత్యమే చెప్పవలయును, ఇదే యెనిమిదవపుష్పము—ఈ యెనిమిది పుష్పములతో భగవంతుని పూజించుటే నిజమైన మానసపూజ యన బడును. ఇది ఏకాంతభక్తితో చేరిన పూజ యగుచున్నది. ఈపూజవలన ముఖ్యముగా భగవంతుడు పరమానందంబును బొందును, మొట్టమొదట బాహ్యభక్తిగలిగిన వెనుక అనన్యభక్తి గలుగును. అనన్యభక్తిగలిగిన తర్వాత ఏకాంతభక్తి గలుగును. బాహ్యభక్తిగలవాడు తన కులాచారములకు తగిన సంధ్యావందన గాయత్ర్యాదిజపములు సత్కర్మ

ములు జేయుచు, ఆ కర్మములను ఈశ్వరార్పణముగా జేయుచుండును. అనన్యభక్తుండుసత్కర్మములనువిడిచిపెట్టికేవలభగవద్భక్తిమాత్రముగలిగి యుండును. ఏకాంత భక్తిగలవాడు లోకులయొక్క పాతకములు నశించి వారు పుణ్యవంతులగుటకుగాను నిత్యనైమిత్తికాదిసత్కర్మములు,అనగా సంధ్యావందన ప్రాణాయామ గాయత్రి జప తప యజ్ఞాది కర్మములను ఈశ్వరుడు వారికి ఆజ్ఞాపించె నని తెలిసి అతని యాజ్ఞాభంగము గాకూడ దని అతని ముఖోల్లాసమునకై నిష్కాముడై ఫలములనుగోరక ఆసత్కర్మ ములు చేయుచుండును. ఈశ్వరార్పణ కర్మసహితమైన బాహ్యభక్తి, సాలోక్య సామీప్యపదవుల నిచ్చును.కర్మత్యాగ సహితమగు అనన్యభక్తి సారూప్యపదవిని యిచ్చును. లోకులు కడతేరుటకుగాను చేయుచున్న సత్కర్మసహితంబగు ఏకాంతభక్తి, సాయుజ్యపదవిని యిచ్చును. సాలోక్య మనగా భగవంతుండు బ్రహ్మ విష్ణు రుద్ర రూపంబులతోడ వసించు స్వర్గ వైకుంఠ కైలాసాది లోకములను జేరి అక్కడ సంచరించు చుండుట సామీప్య మనగా భగవంతుని సమీపంబునను జేరుట. సారూప్యమనగా, భగవంతునిరీతిగానే చతుర్భుజములు గలిగి అతనితోడ నెప్పుడు నెడబా యక సంచరించు చుండుట. సాయుజ్య మనగాఅతనియందు ఐక్యమగుట. అనిమఱియు శుకునింజూచి వేదవ్యాసుండు యిట్లనియె.[శ్లో॥ మద్భక్తజనవాత్స

అష్టవిధ భక్తులు.

ల్యం పూజాయాం చానుమోదనమ్।స్వయమభ్యర్చనం చైవమదర్థేడంబవర్జనమ్॥మత్కథా శ్రవణే భక్తిః స్వరనేత్రాంగవిక్రియా। మమానుస్మరణం నిత్యం యచ్చమాం నోపజీవతి॥ భక్తిరష్టవిధాహ్యేషా యస్మిన్ మ్లేచ్ఛేపివర్తతే।సవిప్రేంద్రో మునిశ్శ్రీమాన్ సయతిస్సచ పండితః॥] పుత్రా! శుకా! (1) నా భక్తులయందు ప్రేమ (2) నా భక్తులు నన్ను పూజించు చుండగా జూచి సంతోషించుట. (3) తనకు తానే పూజించుట. (4) నన్ను పూజించుట యందు డంబములేక యుండుట. (5) నాదివ్యావతారకథలు వినుటకు నుత్సహించుట. (6) నా యందు భక్తివిశేషముచేత దేహము పులకరింప నేత్రములందు ఆనంద బాష్పములు రాలి కంఠము గద్గదస్వరముగానగుట. (7) సదా నారాయణ గోవింద శంకర శివ మహాదేవ శ్రీరామ కృష్ణా యని నానామంబుల స్మరించు చుండుట. (8) నన్నెడబాసియుండుటకు క్షణమైన తాళకుండుట అనెడి ఈ యెనిమిది విధ భక్తులు గలవాడు తురకవాడైనను మాలవాడై

నను వాడే బ్రాహ్మణోత్తముడు, వాడేఋషిశ్రేష్ఠుడు, వాడే శ్రీమంతుడు, వాడేపరమసన్యాసి, వాడేబ్రహ్మజ్ఞాని అని భగవంతుడు చెప్పియున్నాడు. మరియు. [శ్లో॥ పత్రం పుష్పం ఫలం తోయం సదారాధన కారణాత్। యో మే దదాతి సతతం సదా భక్తః ప్రియోమమ॥]అనెడి కూర్మపురాణ శ్లోకమురీతిని పత్రము పుష్పము ఫలము జలము మొదలైనవి యెవడు తాననుభవించకముందుగా నాకు సమర్పించి తర్వాత వాటిని తాను అనుభవించు చున్నాడో, వాడే నాకుప్రియమైనభక్తుడని భగవంతుడు చెప్పియున్నాడు.గానమనము అన్నము మొదలగు యేయేపదార్థములను అనుభవించుచున్నామో అవియన్నియు ముందుగా ఈశ్వరార్పణము జేసియే మనముఅనుభవింపవలయును. అట్లు చేయనివాడు పందితో సమానుడగుచున్నాడు. వాడు భుజించు పదార్థ

భాగవతులమహిమ.

ములు మలముతో సమానమగుచున్నవి. మఱియు[శ్లో॥ శ్వపచోపి మహీపాల విష్ణుభక్తోద్విజాధికః। విష్ణుభక్తివిహీనస్తు యతిశ్చ శ్వపచాధమః॥]అనెడు శ్రీభాగవత శ్లోకమురీతిగా భగవద్భక్తి గలవాడు మాలవాడైనను వాడుబ్రాహ్మణుని కంటెను శ్రేష్ఠుడు, బ్రాహ్మణసన్యాసియైనను భగవద్భక్తి లేనివాడు కుక్కమాంసమును భక్షించు మాలవానికంటెను హీనుడుసుమా. [శ్లో॥ దానంచ దద్యాత్ శూద్రోపి పాకయజ్ఞైర్యజేతచ। పిత్ర్యాదికంచ సర్వం వై శూద్రఃకుర్వీత తేనవా॥] అనెడి విష్ణుపురాణ శ్లోకమురీతిగా బ్రాహ్మణునికే దానమియ్య వలయు నని జెప్పగూడదు. శూద్రుడైనను భగవద్భక్తి సత్కర్మానుష్ఠానము గలవాడైనయెడల అతడున్ను దానపాత్రుడే. సత్కర్మానుష్ఠానము భగవద్భక్తిగలశూద్రుడు పాకయజ్ఞముచేయవచ్చును. పితృతిథులయందు అతనికి సంతర్పణము చేయవచ్చును. [శ్లో॥ శ్వవిడ్వరాహోష్ట్రఖరైః సంస్తుతః పురుషః పశుః। నయత్కర్ణ పథోపేతో జాతు నామ గదాగ్రజః॥]శ్రీమన్నారాయణుని స్మరణచేయనివాడును, అతనినామస్మరణకుచెవిసోకనివాడును, బ్రాహ్మణు డైనను కుక్క, ఒంటె, గాడిదె, పంది, పశువు వీనితో సమానుడగు చున్నాడు. [శ్లో॥ శరశపుః ప్రతిపద్య యతిత్వయి శ్రవణవర్ణన సంస్మరణాదిభిః। నర హా కేనభవంతిభృతా మిదం ధృతినదుచ్ఛ్వసితం నిఫలం తతః]భగవద్భక్తిలేని జన్మము

ఉచ్ఛ్వాసనిశ్శ్వాసములు గలతోలుతిత్తివలె వ్యర్థమే యగుచున్నది. [శ్లో॥ యస్తుశూద్రో దమే సత్యే ధర్మేచ సతతోద్ధితః। తంబ్రాహ్మణమహంమన్యే వృత్తేనహి భవేద్విజః] అనెడు శ్రీభారతశ్లోకరీతిగా శూద్రుడైనను సత్యము ధర్మము దమము మొదలగు సద్గుణములు గలవాడైనయెడల వాడు బ్రాహ్మణుడే, ఎవడున్ను కులమువలన బ్రాహ్మణుడు గాజాలడు. [శ్లో॥ నశూద్రా భగవద్భక్తాః విప్రా భాగవతా స్స్మృతాః। సర్వవర్ణేషు తేశూద్రా యేహ్యభక్తాః జనార్దనే॥] అనెడు శ్రీభాగవత శ్లోకమురీతిగా భగవద్భక్తుడు శూద్రుడుగాడు, అనగా భగవద్భక్తి లేనివాడే శూద్రుడనబడును. భక్తిగలవారందరున్ను భాగవతులనియు బ్రాహ్మణులనియు చెప్పబడును, అయితే బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్రులనెడు నాలుగు జాతులలోనున్న భగవద్భక్తి లేనివారందరున్ను శూద్రులే యగుచున్నారు. [శ్లో॥ నవిశేషోస్తి వర్ణానాం సర్వం బ్రహ్మమిదం జగత్। బ్రహ్మణా పూర్వ సృష్టంహి కర్మభిర్వర్ణతాంగతః॥] అనెడి శ్రీమహాభారతమునందలి శాంతిపర్వతములోనిశ్లోకమురీతిగా మొట్టమొదట ఈప్రపంచముసృష్టి అయినప్పుడు ఆదిలో జాతిభేదములు లేవు. బ్రహ్మమువల్ల బుట్టిన సర్వమున్ను బ్రహ్మస్వరూపమే కాబట్టి అందరు బ్రాహ్మణులే. అయితే తర్వాత వారువారు చేయునట్టి సత్కర్మానుష్ఠానములకు తగినట్లుగాజాతిభేదములు కల్పింపబడెను. [శ్లో॥ చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణకర్మవిభాగశః॥] అను భగవద్గీతా వాక్యరీతిని మొట్టమొదట జాతిభేదములు లేవు. అందరున్ను ఒక్క జాతి వారే, అయితే తర్వాత వారివారి గుణములవల్లను, సత్కర్మానుష్ఠానములవల్లను బ్రాహ్మణాది జాతిభేదము లేర్పడినవి. [శ్రుతి॥ నజాతి రాత్మనో జాతి ర్వ్యవహార ప్రకల్పితా] అనెడి నిరాలంబోపనిషత్తు రీతిగా ఆత్మకు జాతిభేదములు లేవు, అయితే లోకులు కల్పించుకొన్నదే గాని, ఆ జాతిభేదములువాస్తవ్యములుగావు. [శ్లో॥ అస్తిచేత్ బ్రహ్మవిజ్ఞానం స్త్రీయోవాపురుషస్యవా। వర్ణాశ్రమా తథాచారః తస్యనాస్త్యేవ సర్వదా] అను ప్రమాణమురీతిగా స్త్రీలకుగాని లేక పురుషులకుగాని యెట్టివారికైనను యే జాతి వారికైనను బ్రహ్మజ్ఞానము గలిగి యుండినయెడల వారికులాచారములు విచారింప గూడదు. వారు బ్రాహ్మణులే, వారిని పూజింపవలయును. ఎట్లనగా, ఋష్యశృంగ మహాఋషి జింకకడుపునబుట్టెను. కౌశికమహాఋషి దర్భయందుబుట్టెను.

జంబుకమహాఋషి నక్కకడుపున బుట్టెను. వాల్మీకీమహాఋషి బోయవాడు. వేదవ్యాసుడగు నేను బెస్తదాని కుమారుడను. ఓరీ! శుకుడా! నాముత్తాతయగు వసిష్ఠమహాఋషి ఊర్వశి అనెడి వేశ్యకుమారుడు. నారదుండు శూద్రస్త్రీ పుత్త్రుడు. అగస్త్యమహాఋషి మట్టికలశము నందు బుట్టినవాడు. సూతమహాఋషి శూద్రుడు మతంగ మహాఋషి మాదిగవాడు వీరందరున్ను భగవద్భక్తి బ్రహ్మజ్ఞానమువల్లనే బ్రాహ్మణులైరిగాని జన్మమాత్రమున గాదు. వీరికి జాతిభేదములు తలంచరాదు మఱియు స్త్రీ శూద్రులు, ఈశ్వరాభక్తి సదాచారము బ్రహ్మజ్ఞానము గలవారైన యెడల వారు వేదాధ్యయనము చేయవచ్చును, మైత్రేయి అనెడి స్త్రీ గార్గిఅనెడి స్త్రీ వీరిద్దఱున్ను ఋషిపత్నులు, ఈ స్త్రీలు వేదాధ్యయనము చేసినట్లును వేదమంత్రములుజపించునట్లును వేదమునందే చెప్పబడుచున్నది. మఱియు ధర్మవ్యాధుడను బోయవానివద్ద కౌశికుండను బ్రాహ్మణుడు మంత్రోపదేశమును బొందినట్లు భారతములో ఆరణ్యపర్వము నందు జెప్పబడు చున్నది. కాబట్టి స్త్రీలుగాని పురుషులుగాని ఏజాతివారైనను భగవద్భక్తిగలిగియుండిరేనివారే శ్రేష్ఠులు. [శ్లో॥ మాం హి పార్థ వ్యపాశ్రిత్య యే పిస్యుః పాపయోనయః । స్త్రియో వైశ్యాస్తథా శూద్రా స్తేపి యాంతి పరాంగతిమ్ [అను శ్రీ భగవద్గీతా శ్లోకరీతిగా నెంతపాపజాతి యందు బుట్టినవారైనను స్త్రీలు వైశ్యులు శూద్రులు పంచములు మొదలగు వారైనను, సత్యముగా భగవంతుని యందు భక్తిగల వారైనయెడల వారు సత్యముగ మోక్షము జెందగల రనియు, వారే భాగవతులనియు, అన్ని జాతులలో వారే శ్రేష్ఠులనియు జెప్పబడు చున్నది. మఱియు, [శ్లో॥ ఆయం మంత్రే దికారస్యాత్ సర్వస్యచ నశంశయః। బ్రాహ్మణ క్షత్త్రియో వైశ్యో శూద్రో వాప్యంత్యజోపివా॥] ఇట్లు పద్మపురాణమున పార్వతీ పరమేశ్వర సంవాదములో భగవన్నామమును ఒకడు ధ్యానించ వచ్చును, ఒకడు ధ్యానించరాదు అను భేదమును లేదు. బ్రాహ్మణుడు మొదలుకొని మాలవాడు వఱకు సకలజాతులవారును ధ్యానింపవచ్చునని చెప్పబడుచున్నది. [శ్లో॥ తిష్ఠదా గచ్ఛతా వాపి స్వపతా జాగ్రతాపివా। శయానోపవిశే షేన జప్యానారాయణస్సదా]పుత్త్రా! శుకా! నిలుచుకొని యుండునప్పుడు నడుచునప్పుడు నిద్రించునప్పుడు మేలుకొనిసకలవ్యవహార

ములుచేయుచుండునప్పుడు పండుకొనియుండునప్పుడుకూర్చుండు నప్పుడు మలమూత్రములు విడుచుచుండు నప్పుడు స్త్రీ సంభోగము చేయునప్పుడు సర్వకాల సర్వదేశ సర్వావస్థలయందు ఈ నారాయణ అష్టాక్షరీ మంత్రమును జపించవచ్చును. ఇప్పుడు చేయవచ్చును. ఇప్పుడుచేయరాదుఅనెడు నిర్బంధము లేదు సుమీ! [శ్లో॥ సంవిష్టహీ స్సదాచారీ అభేద స్సర్వదైవతే।ఆశాపాశవినిర్ముక్తో హ్యేతే మోక్షాధికారిణః॥] అనెడు పద్మపురాణ శ్లోకమురీతిగా (1) గర్వమును నాశము చేసి అణకువగా నుండుట, (2) సదాచారములు గలవాడుగా నుండుట, (3) నారాయణుడే బ్రహ్మ విష్ణు రుద్రాది సకల దేవతా స్వరూపములుగా నున్నాడని తెలిసి దైవదూషణ దైవభేదము చేయకుండుట, (4) ఆశాపాశమును దెగనఱకుట అనెడి ఈ నాలుగును యెవరు గలిగియున్నారో వారే మోక్షమును జెంద గలరు గాని తక్కిన వారు జెందగలరు. కాబట్టి ఓ శుకా! నీ వీ నారాయణమంత్రమును జపించుచు దైవభేదమును విడిచిపెట్టి సకలము నారాయణుడే యని తలంచి సదా అతనియందు భక్తిగలిగి యుండుమని శ్రీ మన్నారాయణాష్టాక్షరీ మంత్రమును, భక్తిమార్గంబు సర్వంబును బోధించి మఱియుశుకునితో వేదవ్యాసుం డిట్లనియె.[శ్లో॥ యోగహీనం కథం జ్ఞానం మోక్షదం భవతి ధ్రువమ్॥ తస్మాత్ జ్ఞానంచ యోగంచ ముముక్షుర్దృఢమభ్యసేత్॥]అనునట్లు యోగాభ్యాసం

యోగ మార్గము.

లేనివానికి జ్ఞానము సిద్ధింపదు, కాబట్టి మోక్షాపేక్షగలవాడు యోగమును సాంఖ్యతత్త్వ జ్ఞానమును ఈ రెండును తెలిసి యోగ మభ్యసింప వలయును. కాబట్టి ఇదివరకు నీకు భక్తిమార్గంబునుబోధించితిని, ఇక యోగమార్గంబును బోధించు చున్నాను జాగ్రతగా విను మని యిట్లనియె. [శ్లో॥ శుచౌదేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసన మాత్మనః। నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్। తత్రైకాగ్రం మనం కృత్వా యతచిత్తేంద్రియక్రియః ఉపవిశ్యాసనే యుంజ్యాద్యోగమాత్మ విశుద్ధయే।]అనెడి భగద్గీతరీతిగా పరిశుద్ధమైనచోటున మిక్కిలి పొడుగుగాను మిక్కిలిపొట్టిగాను లేనిసమయముగానుండు భూమిమీదపరిశుద్ధమైన తెల్లనివస్త్రము లేక కృష్ణాజినము పఱచి ఆయాసనము మీద కూర్చొనిమనస్సును చంచలములేకఏకాగ్రహముగానిల్పి యోగాభ్యాసం చేయువలయును. [శ్లో॥ స మంకాయ శిరోగ్రీవం ధారయ న్న చలం స్థిరః।సంప్రేక్ష్య

నాసికాగ్రం స్వం దిశశ్చా నవలోకయన్। ప్రశాంతాత్మా విగతభీఃబ్రహ్మచారివ్రతే స్థితః మనస్సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః] అనెడి భగవద్గీతా శ్లోకరీతిగా శరీరమును శిరస్సును కంఠమును సమముగాకదలకుండునట్లునిలుపుచుస్థిర చిత్తముతో తనయొక్క ముక్కుకొనను జూచుచు తక్కినదిక్కులనుజూడక శుద్ధతత్త్వగుణముగలవాడై సకలకోరికలుమాని బ్రహ్మచారివ్రతము నందుండుచు మనస్సును బాహ్యవిషయములందు అ తర్ముఖముగా ద్రిప్పి యిష్టదైవమును గురువును ధ్యానించ వలయును. అటుతర్వాత [శ్లో॥ సర్వ ద్వారాణి సంయమ్య మనో హృది నిరుధ్యచ మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణ మాస్థితో యోగ ధారణమ్। ఓమి త్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్ మనుస్మరన్ । యః ప్రయాతి త్యజన్ దేహం సయాతి పరమాంగతిమ్.] అనెడి భగవద్గీతా వాక్యరీతిగా ఈ దేహమునందు నవద్వారములను నియమించి మనస్సుచలింపక నిలిపిప్రాణ వాయువును భ్రూమధ్యంబునందు జేర్చి కుంభించి, అనగా అక్కడనే కదలక నిలిపి బ్రహ్మ స్వరూప మగు ఓంకారమును ధ్యానించుచు దశవిధ ప్రణవ నాదంబులను వినుచు, [శ్లో॥ నాభికమలమధ్యే జ్యోతి రానందరూపం - హృదయకమలమధ్యే సూర్యబింబానురూపం - భ్రూయుగ ద్విదళమధ్యే హంసమార్గానురూపం-దశశతం దళమధ్యే బ్రహ్మమార్గానురూపం-సకల మిద మయోయం స్థూలసూక్ష్మానురూపం-అహాహ పరమపురుష పాతు మాం నారసింహః.] అను ప్రమాణమురీతిగా భ్రూమధ్య మందైనను, లేక లలాటమందుండునట్టిసహస్రాకార పద్మమందైనను మనస్సును చూపులను ఒక్కటిగా నిలిపి అచ్చట పరంజ్యోతి స్వరూపముగా నుండు పరమాత్మను దర్శించుచు తన్మయంబుగా నుండుటే యోగ మనబడును, ఈ యోగాభ్యాసమునకు ప్రాణాయామ మును మొట్టమొదట అభ్యసింప వలయును. ఆవల పంచముద్రలను త్రివిధ లక్ష్యంబులను అభ్యసింప వలయును. కాబట్టి ప్రాణాయామ అభ్యాసమును దెలుపు చున్నాను శ్రద్ధతో విను మని యిట్లనియె.

ప్రా ణా యా మ ల క్ష ణ ము.

[తేటగీత పద్యము॥ ప్రణవ పంచాక్షరష్టాక్షరాదికముల । మాత్రగా జేసి పూరక మాత్రల కును రెట్టి కుంభమున నిల్పి రేచకంబు। నాడిశోధన మట్లు చేయంగ వలయు తేటగీత పద్యము॥ సోమువెస గాలి గొనుచు సుషుమ్నబట్టి । సూరరుదెస వీడి క్రమ్మర సూర్య కళన పింగళంబున గొనిపట్టి పిదప నిగుడ । విడువ వలయును యథాశక్తి నుడుగ కెపుడు।]

అను ప్రమాణము రీతిగా ఓంకారము, పంచాక్షరము, అష్టాక్షరము మొదలగు మంత్రంబులలోపల నేదైన నొకమంత్రంబును గురూపదేశంబున గ్రహించి ఆ మంత్రమును ఒక మాత్రగా జేసికొని యెన్నిమాత్రలు పూరించుచున్నామో దానికి రెట్టింతలు కుంభించి ముందు పూరించిన మాత్రలలో సగము మరల బయటికి రేచించుచు ఈప్రకారముగా రేచించుచు పూరించుచు కుంభించుచు సుషుమ్నానాళమునందు, అనగా భ్రూమధ్యమందు దృష్టినిలిపి పరంజ్యోతి స్వరూపంబును దర్శింపవలయును. ఎడమ ముక్కున ప్రాణవాయువును పూరించి భ్రూమధ్యంబునందు నిలిపి కుడి ముక్కున విడుచును. మరల కుడిముక్కున పూరించి భ్రూమధ్యమందు నిలిపి యెడమముక్కున బయటికి విడుచుచు ఇట్లు సదా యథాశక్తిగా ప్రాణాయామము చేయవలయును. (1) రేచకమనగా ప్రాణవాయువును బయటికి విడుచుట. (2) పూరకమనగా ప్రాణవాయువును లోపలికి ఈడ్చుట. (4) కుంభకమనగా లోపలికి కీడ్చినవాయువును భ్రూమధ్యమందుకదలక పట్టినిలుపుట, ఈకుంభకము ఊర్ధ్వకుంభకము అధోకుంభకమని రెండువిధములు. (1) లోపలికి పూరించినవాయువును రెండుముక్కులు మూసి భ్రూమధ్యంబున నిలుపుట ఊర్ధ్వకుంభకమనబడును (2) బయటికి విడిచిన వాయువును రెండుముక్కులు మూసి మరల కొంతకాలము లోపలికి ఈడువ కుండుట అధోకుంభకమనబడును. మఱియొకవిధమయిన

అంతర్ప్రాణాయామము.

ప్రాణాయామముగలదు, ఎట్లనగా (1) మూలాధారమునుండి ప్రాణవాయువును షడాధారంబుల మీదుగా బ్రహ్మరంధ్రమునకు తీసుకొనిపోయినిలుపుట రేచకమనబడును, మరల (2) బ్రహ్మరంధ్రము నుండి క్రిందికి షడాధారములగల మార్గముగా మూలాధారంబున తెచ్చిచేర్చుట పూరకమనబడును (3) బ్రహ్మరంధ్రమునందు జేర్చి అచ్చట కొంతకాలమువరకు నిలుపుట కుంభకమనబడును. ఈప్రాణాయామము అంతర్ప్రాణాయామమనబడును. ఈ రెండువిధములైన ప్రాణాయామంబులలో గురుముఖంబున నేదైనా నొకదాని తెలిసికొని అభ్యసించి ప్రాణవాయువును వశపరచుకొనవలయును, ఇట్లు ప్రాణవాయువును వశపరచుకొనుటే యోగాభ్యాసమునకు ముఖ్యమైన విషయము, ఈప్రాణాయామ అభ్యాసమును

కడుపునిండా అన్నముండునప్పుడు చేయరాదు మలబాధజలబాధలుదీర్చుకొనిన పిమ్మట పరకడుపుగా నుండునప్పుడు అభ్యసించవలయును ముఖ్యముగా ప్రాతఃకాలమునందును సంధ్యాకాలమునందును అభ్యసింపవలయును మఱియు ముద్రలలక్షణంబును జెప్పుచున్నాను. విను మని యిట్లనియె.

పంచముద్రలు.

(1) రెండు కన్నులను వొక్కటిగా జేర్చి కదలింపక ముక్కుకొనలో దృష్టి నిలిపి చూచుచుండుట భూచరిముద్ర అనబడును. (2) కన్నులు మూసియైనను, లేక తెరచియైనను ముఖమును కొంచెము పైకెత్తి నల్లగ్రుడ్డంతయు లోపలికి పొయ్యేటట్లు త్రిప్పి తెల్లగ్రుడ్డుమాత్రము కనుపడునట్లు చేసుకొని లోపల కనుబొమ్మలనడుమ అనగా భ్రూమధ్యంబునకు పై భాగమున నలాటమందు మనస్సును దృష్టిని నిలిపి చిదాకాశంబును జూచు నడుమ చూపునిలిపి మీదనున్న లలాటంబును చూచుచుండుట మధ్యలక్ష్య మనియు, అంతర్లక్ష్యముద్ర అనియు చెప్పబడును. (4) చెవులు కన్నులు ముక్కు రంధ్రములు మూసి భ్రూమధ్యంబునందు మనస్సునిలిపి దశవిధ నాదంబులనువినుచు చిత్కళను దర్శించుచుండుట, షణ్ముఖముద్ర యనబడును, (5) రెండుకన్నులను దెఱచుకొని చూపులను పైకెత్తి భ్రూమధ్యమునం జేర్చి చిత్కళనుదర్శించుచుండుట. బాహ్యఖేచరి, లేక శాంభవీ

త్రివిధదృష్టులు.

ముద్ర యనసడును. మఱియు త్రివిధదృష్టు లెట్లనగా. (1) రెండుకన్నుల ఱెప్పలను గదియ మూసి భ్రూమధ్యంబునందు దృష్టి నిలిపి చూచుట అమావాస్యదృష్టి యనబడును, ఇది షణ్ముఖముద్రకు సాధనమైనది. (2) ముక్కాలుభాగము కన్నులనుమూసి కాలుభాగము తెరచుకొని భ్రూమధ్యంబునందు దృష్టినిలిపి చూచుట పాడ్యమిదృష్టి అనబడును, ఇది బాహ్యఖేచరి అనగా శాంభవీముద్రకు సాధనము. (3) నల్లగ్రుడ్డంతయు లోపలికిత్రిప్పి తెల్లగ్రుడ్డుమాత్రము బయట కనుపడునట్లుచేసుకొని (త్రాలు మూల ద్వాదశాంతము వఱకు) అనగా దవడలకు క్రిందనుండు యెముకలు మొదలుకొని కనుబొమలకు పైగా నాలుగంగుళములవఱకు లలా

టంబునందు లోపల దృష్టి నిలిపి చూచుట పౌర్ణమిదృష్టి యనబడును. ఇది అంతర్లక్షేచరిముద్రకు సాధనముగా నుండు నని యోగరహస్యంబు సర్వంబును దెల్పి, నాప్రియమైన పుత్త్రుడా ఓ శుకా! నీవు త్రివిధదృష్టుల చేత పంచముద్రలం బట్టుచు యోగాభ్యాసమును చేయుచుండు మనిఆజ్ఞా పించగా ఆ శుకమహాఋషి తండ్రియాజ్ఞాప్రకారము దీర్ఘవైరాగ్యముతో నీశ్వరవుపాసనయు యోగాభ్యాసమును జేయుచుండగా, ఆ యీశ్వ

అణిమాదిసిద్ధులు.

రుని యనుగ్రహంబువల్లను యోగసిద్ధివల్లను అణిమాది అష్టసిద్ధులు గలిగి మహాప్రభావుండై ప్రకాశించుచుండెను. (1) అణిమ అనగా, అణు ప్రమాణ మైన ప్రాణులందు పరమాణుప్రమాణుడై తాను వ్యాపించి యుండుట (2) మహిమ అనగా, బ్రహ్మ విష్ణు మహేశ్వర సదాశివ విరాట్టు పురుషులకంటెను పెద్దవాడై యుండుట. (3) గరిమ అనగా, బ్రహ్మాండము వలె భారముగా నుండుచు లక్షయేనుగులు కట్టియీడ్చినను కదలక మొదల కుండుట, (4)లఘిమ అనగా, మేరుపర్వతమంత పెద్దవాడై యుండినను దూది (లేశము)వలె తేలికగా నుండుట: (5) ప్రాప్తి అనగా, తానుతలచిన మాత్రమున తన కిష్టమైనపదార్థము తనవద్దకు వచ్చునట్లు చేయుట. (6) ప్రాకామ్యము అనగా, స్వర్గమర్త్యపాతాళలోకములందు యెక్కడికిపోవ లయునని తలచుచున్నాడో అక్కడికి ఆక్షణంబే ఆకాశగమనముగాబోయి చేరుట, (7) ఈశత్వము అనగా, సూర్యుడు చంద్రుడు దేవేంద్రుడు మొద లగు సకలదేవతలకును తాను ప్రభువుగా నుండునట్లు చేసికొనుట. (8) వశి త్వము అనగా, మనుష్యులు దేవతలు వులి సింహము మొదలగు మృగ ములు, పాములు తేళ్లు చీమ దోమ మొదలగు సకలజంతువులను తాను చెప్పినరీతిగా వినునట్లు వశము చేసుకొనుట, ఇవియేఅణిమాదిఅష్టసిద్ధులు,

యోగులు పొందు ఫలము.

[శ్లో॥ ప్రాప్య పుణ్యకృతాం లోకా నుషి శాశ్వతీ స్సమాః । శుచీనాశ్రీమతాం గేహే యోగభ్రష్టోపి జాయతే । అథవా యోగినామేవ కులే భవతి ధీమతామ్ । ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మయ దీదృశమ్॥]అను భగవద్గీతరీతిగా యీ యోగము నుండి సంపూర్ణము గాక తప్పినవాడు స్వర్గాది పుణ్యలోకములను చేరి

అచ్చట బహుకాలము సకలసుఖంబు లనుభవించి పిదప భూలోకమునందు ధనవంతులకు బిడ్డగా బుట్టును, లేక జ్ఞానవంతు లగు యోగులవంశమందు బుట్టును, లీట్లు జ్ఞానికైనను లేకధనవంతునకైనను బిడ్డగాబుట్టుట యోగాభ్యాసులకే గలుగును గాని తక్కినవారట్లు పుట్టుట బహుదుర్లభము. [శ్లో॥ తత్రతం బుద్ధిసంయోగం లభతే పౌర్వదైహికమ్ । యతతేచ తతోభూయస్సంసిద్ధౌ కురునందన॥]అను భగవద్గీతరీతిగా యిట్లు యోగభ్రష్టుడై మరణించినవాడు, మరల జ్ఞానివంశంబునం బుట్టి పూర్వజన్మమందు యెక్కడనుండి యోగమును విడిచి భ్రష్టు డైనాడో అక్కడనుండి మరల ఆరంభించి పూర్ణసిద్ధిని పొందగలడు.[శ్రుతి॥ బ్రహ్మణా సహ ముచ్యతే యోగీ॥]అనెడి శ్రుతి రీతిగా యోగమునందు పూర్ణ సిద్ధి పొందిన సంపూర్ణ యోగి ప్రాణవాయువును బంధించి బ్రహ్మరంధ్రముగుండా ప్రాణమునువిడిచిపెట్టి బ్రహ్మలోకమును జేరి అచ్చట బ్రహ్మదేవునివలన తత్త్వవిచారణము చేసి అద్వైతఅభేద ఐక్యజ్ఞానమును గలవాడై ఆత్మానుసంధానం జేయుచు బ్రహ్మదేవుడుండువఱకు అతనితోడ ఆలోకమునందే యుండుచు మహాప్రళయములో బ్రహ్మదేవునితోడ తానున్న శుద్ధ నిరాకారపరబ్రహ్మమునందు ఐక్యమగును. ఎంతకష్టపడి యోగము సాధించినను బ్రహ్మలోకమునందైనను పునర్జన్మము గలుగును. ఈ జన్మము విడిచినతోడనే శుద్ధనిర్గుణ పర

జ్ఞానమార్గము.

బ్రహ్మమం దైక్యము గలుగజాలదు.[శ్లో॥ అపిచేదసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః । సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి॥] అనెడి భగవద్గీతరీతిగా నెట్టి మహాపాపియైనను జ్ఞాన మనెడి తెప్పచేత జననమరణసాగరంబును దాటి బ్రహ్మైక్య మను నిజముక్తిని పొందగలడు.—[శ్లో॥ యథైధాంసిసమిద్ధోగ్ని ర్భస్మసాత్ కురుతేర్జున । జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా॥] అనెడి భగవద్గీతరీతిని అగ్ని యెట్లు కట్టెలను భస్మముగా జేయుచున్నదో, అట్లు జ్ఞానము సర్వకర్మములను నశింపజేసి ముక్తిని జెందునట్లు జేయును. [శ్లో॥ నహి జ్ఞానేన సదృశం పవిత్ర మిహ విద్యతే । తత్స్వయం యోగసంసిద్ధః కాలే నాత్మని విందతి॥] అనెడి భగవద్గీతరీతిగా పరిశుద్ధమైన జ్ఞానమునకు సమానము యేదియు లేదు. ఈ జన్మమందైనను పూర్వజన్మమందైనను

పుణ్యకర్మములున్ను ప్రాణాయామాది అష్టాంగయోగములును చేసి ముగించిన పుణ్యాత్ములకే యీ జన్మమున జ్ఞానము సిద్ధించును గాని తక్కిన వారికి సిద్ధింపదు, [శ్లో॥ శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పర స్సయతేంద్రియః। జ్ఞానం లబ్ధ్వాపరాంశాంతిం అచిరేణాధిగచ్ఛతి]అనెడిభగవద్గీతరీతిగా శ్రద్ధగలవాడను, మోక్షాసక్తిగలవాడను, ఇంద్రియములను వశపఱచుకొన్నవాడను, ఈ జ్ఞానమును జెందునుగానితక్కినవారు జ్ఞానమార్గమును దెలుసుకొనజాలరు. జ్ఞానమునుపొందినమాత్రముననకలదుఃఖములునశించి పరమశాంతి యగు మోక్షమును జెందగలడు. [శ్లో॥ అజ్ఞ శ్చాశ్రద్ధ దానశ్చ సంశయాత్మా వినశ్యతి। నాయం లోకో స్తి నపరో నసుఖం సంశయాత్మనః॥]అనెడి భగవద్గీతరీతిగా బ్రహ్మ జ్ఞానము లేనివాడు జననమరణప్రవాహములోజిక్కి నశించును, ఈ గురు వాక్యమునందు నమ్మకము లేనివాడున్ను నశించును, ఈ జ్ఞానమార్గము నందు సందేహములు గలవాడున్ను నశించును, కాబట్టి నీకు సకల సందేహ ములునశించిబ్రహ్మజ్ఞానము గలుగుటకుగాను తత్త్వబోధ జేయుచున్నాను శ్రద్ధగలవాడై వినుమని యిట్లనియె. [శ్రుతి॥ సపర్యగా చ్ఛుక్ర మకాయ మవ్రణ

ప్రపంచసృష్టిక్రమము.

మస్నావిరం శుద్ధ మపాపవిద్ధమ్॥] అనెడి ఈశావాస్యోపనిషత్తురీతిగా, పుత్రా! ఈప్రపంచసృష్టికిముందువొక్కటియైతనకు రెండవదిలేనిదై ఆదిమధ్యాంత ములు లేనిదై నామరూపములు లేని శుద్ధనిర్గుణ నిరాకార పరబ్రహ్మ మొకటి స్వయంప్రకాశముగా వెలుగుచుండెను.[కందపద్యము॥ అసమానంబ మశబ్దము। రసగంధ స్పర్శరూప రహితం బగుటం బ్రసరించు నిద్రియంబుల। వసంబుగా దొకటి బరమవస్తువుపుత్రా!॥]ఈపద్యముభారతము శాంతిపర్వము4-వఆశ్వాస ములోనిది, ఓ నా ప్రియపుత్రా! ఆ పరబ్రహ్మము తనకు సమానమైన వస్తువు లేనిది, శబ్దస్పర్శరూపరసగంధములు లేనిది, మనోవాక్కులచేత యిట్టిదట్టిదని చెప్పశక్యముగానిది. [శ్లో॥ సవై నదేవాసుర మర్త్యతిర్యగ్ నస్త్రీ నషండో నపుమాన్ నజంతుః। నాయం గుణః కర్మ నసన్న చాసన్ నిషేధ శేషో జయతా దశేషః॥]అనెడి శ్రీభాగవతశ్లోకరీతిగా పరబ్రహ్మము దేవతలు రాక్షసులు మనుష్యులు మృగములు స్త్రీలు పురుషులుషండుడు మొదలగురూపములు గానిది. నామములు లేనిది, గుణములు లేనిది, కర్మలు లేనిది,ఆపరబ్రహ్మ మునందు [శ్రుతి॥ అజా మేకాం లోహితశుక్లకృష్ణాం బహ్వీం ప్రజాం జనయంతీసరూ

పామ్ । అజో హ్యేకో జుషమాణో౽ను శేతే - జహాత్యేనాం భుక్తభోగా మజో౽న్యః] అను శ్రుతిరీతిగా ఆపరబ్రహ్మమునందు రజ్జుసర్పమురీతిగా మహాశక్తియొకటి కలిగెను. దానినే మూలప్రకృతి యనియు చెప్పుదురు. అది అమలసత్త్వ ప్రధాన మలినసత్త్వ ప్రధానయని రెండురూపంబులాయెను. అమలసత్త్వ ప్రధానము చంద్రుని యెడబాయని వెన్నెలరీతిగా సదా పరబ్రహ్మమును యెడబాయకుండుచు లోకులకు బ్రహ్మజ్ఞానమును గలిగించుటకు కారణమైనదిగా నుండును, కాబట్టి దానిని అభిన్నాశక్తి యనబడును. మలినసత్వప్రధానము, ఆ పరబ్రహ్మమును యెడబాసి అధోముఖంబై ప్రపంచము సృష్టించుటకు కారణమాయెను, ఇది బ్రహ్మమునుండి యెడబాసినందునభిన్నాశక్తియనబడును. ఈమలినసత్త్వప్రధానయనెడుశక్తి తెలుపు, ఎరుపు, నలుపు వర్ణములు గలదియై సత్త్వ రజస్తమోగుణంబులతోడ ప్రకాశించుచు మాయ, అవిద్య, విక్షేప శక్తు లని మూడురూపంబులాయెను. తెల్లనివర్ణమై సత్త్వ గుణముతో గూడుకొన్నది మాయ యనబడును. ఎఱ్ఱనిదై రజోగుణముతో గూడుకొన్నది అవిద్య యనబడును. నల్లనిదై తమోగుణముతో గూడినది విక్షేపశక్తి యనబడును. (1) సత్త్వగుణము గలది యగుమాయయందు పరబ్రహ్మమురీతిగా ఒక ప్రతిబింబము గలిగెను. ఆ ప్రతిబింబమే ఈశ్వరు డనియు, భగవంతు డనియు, సగుణ సాకారబ్రహ్మ మనియు, మాయాశబలిత బ్రహ్మ మనియు జెప్పబడును. [కందపద్యము॥ మాయశబలుం డీయటు । సేయక పోరామిభూతసృష్టి యొనర్చున్ । మాయ నెడబాప భూతని । కాయాభావ మగు నిదియె కవిజనముఖ్యా] ఈ పద్యము భారతము శాంతిపర్వము 5-వ ఆశ్వాసములోనిది. ఆమాయాశబలిత బ్రహ్మ మగు భగవంతుడు ఆమాయను స్వాధీనముగా జేసికొని మాయావినోదియగుచు త్రిగుణాత్మకుడై బ్రహ్మవిష్ణురుద్ర స్వరూపంబులతోడ ప్రపంచమును సృష్టిస్థితిసంహారములు చేయుచుండును. (2) ఎఱ్ఱనివర్ణమై రజోగుణము గల అవిద్యాశక్తి, నానాభిన్నరూపములుగా ఖండఖండములుగా నుండును. ఈ అవిద్యయందు బ్రహ్మము ప్రతిబింబించెను. ఆప్రతిబింబములే జీవాత్మలనబడును. (3) భగవంతుడు జీవాత్మలకు సుఖదుఃఖాది భోగంబులనుభవించుటకుగాను ప్రపంచము సృష్టింపదలంచి తమోగుణప్రధాన

మగు విక్షేపశక్తిని వీక్షించగా తత్క్షణమే ఆవిక్షేపశక్తినుండి శబ్దతన్మాత్రగా నుండు సూక్ష్మఆకాశభూతము బుట్టెను. దానియందుండి స్పర్శతన్మాత్రగా నుండు సూక్ష్మవాయుభూతమును, దానినుండి రూపతన్మాత్రగా నుండు సూక్ష్మఅగ్నిభూతమున్ను, దానినుండి రసతన్మాత్రగా నుండు సూక్ష్మజల భూతమున్ను, దానినుండి గంధతన్మాత్రగా నుండు సూక్ష్మపృథివి భూతమున్ను, గలిగెను. ఇవియే సూక్ష్మపంచభూతము లనబడును. ఈ సూక్ష్మభూతములవలన సకలజీవులు భోగంబు ననుభవించుటకు సాధనంబుగా నుండు సూక్ష్మశరీరము గలిగెను. ఎట్లనగా, ఈ సూక్ష్మపంచభూతములు

సూక్ష్మ శరీర వివరణము.

సత్త్వరజస్తమోగుణములతో గూడుటవలన సత్త్వసూక్ష్మపంచభూతములనియు, రజస్సూక్ష్మపంచభూతములయు, తమోసూక్ష్మపంచభూతము లనియు మూడువిధములాయెను. అందులో సత్త్వగుణముతో గూడినసూక్ష్మపంచభూతములు, సత్వసమష్టి సూక్ష్మపంచభూతములనియు, సత్వవ్యష్టి సూక్ష్మపంచభూతము లనియు రెండువిధము లాయెను. సమష్టి యనగా అఖండభాగము, వ్యష్టి యనగా ఖండభాగములుగా నగునవి. (*) సత్త్వసమష్టి సూక్ష్మపంచభూతము లొకటిగా జేరి మనస్సుబుద్ధిఅనెడి రెండుతత్త్వములు గలిగెను. సత్త్వవ్యష్టి సూక్ష్మపంచభూతములు ఒక్కొక్కటిన్ని వేఱువేఱుగా వరుసగా శ్రోత్రము. త్వక్కు, నేత్రము, జిహ్వా, ఘ్రాణము, లనెడి జ్ఞానేంద్రియంబు లాయెను. ఎట్లనగా. (1) సత్త్వవ్యష్టి సూక్ష్మఆకాశము వలన శ్రోత్రమున్ను, (2)సత్త్వవ్యష్టి సూక్ష్మవాయువువలన త్వక్కున్ను, (3) సత్త్వవ్యష్టి సూక్ష్మఅగ్నివలన నేత్రమున్ను.(4)సత్త్వవ్యష్టి సూక్ష్మజలమువలన జిహ్వాయు, (5) సత్త్వవ్యష్టి సూక్ష్మపృథివివలన ఘ్రాణమును గలిగెను. ఈ యేడుతత్త్వములున్ను సత్త్వగుణముయొక్క అంశములగుటవలన జ్ఞానేంద్రియంబులగుచున్నవి. రజోగుణముతో గూడిన సూక్ష్మపంచభూతములున్ను, సమష్టివ్యష్టిగా రెండువిధము లాయెను, రజోసమష్టి సూక్ష్మపంచభూతములు ప్రాణాదిపంచ వాయువు లయ్యెను. రజోవ్యష్టి సూక్ష్మపంచభూతములు వేఱువేఱుగా వాక్కు, పాణి, పాదము, గుహ్యము, గుదము, అనెడి కర్మేంద్రియంబు లాయెను. ఎట్లనగా, (1)రజోవ్యష్టి సూక్ష్మఆకాశమువలన వాక్కు పుట్టెను. (2) రజోవ్యష్టి సూక్ష్మ

వాయువువలన పాణికలిగెను. (3) రజోవ్యష్టి సూక్ష్మఅగ్నివలన పాదము కలిగెను. (4) రజోవ్యష్టిసూక్ష్మజలమువలనగుహ్యము పుట్టెను.(5)రజో వ్యష్టి సూక్ష్మపృథివివలన గుదముపుట్టెను.

సూక్ష్మశరీర వివరణ చక్రము.

అపంచీకృత సూక్ష్మపంచ భూతములు.	ఆకాశము.	వాయువు.	అగ్ని.	జలము.	పృథివి.	సత్త్వరజ స్తామసభూత ములు.
సత్త్వసమష్టి సూక్ష్మపంచ భూతములు.	మనస్సు.			బుద్ధి.		అంతరింద్రియ ములు.
రజస్సమష్టి సూక్ష్మపంచ భూతములు.	సమాన వాయువు.	వ్యాన వాయువు.	ఉదాన వాయువు.	ప్రాణ వాయువు.	అపాన వాయువు.	పంచ ప్రాణములు.
సత్త్వవ్యష్టి సూక్ష్మపంచ భూతములు.	శ్రోత్రము.	త్వక్కు.	నేత్రము.	జిహ్వ.	ఘ్రాణము.	జ్ఞానేంద్రియం బులు.
రజోవ్యష్టి సూక్ష్మపంచ భూతములు.	వాక్కు.	పాణి.	పాదము.	గుహ్యము.	గుదము.	కర్మేంద్రియం బులు.

ఈ పదియేడు తత్త్వములతో గూడినదే సూక్ష్మశరీరము దీనితో గూడుకొని జీవులు స్థూలశరీరంబుద్వారా సకలభోగంబు లనుభవించుచు

పుణ్యపాపకర్మములు జేయుచు మరణకాలంబున స్థూలశరీరమును విడిచి ఈసూక్ష్మశరీరముతోడ స్వర్గనరకాదిపదవులం జేరుచు అచ్చట వారివారి కర్మానుసారంబుగా సుఖదుఃఖము లనుభవించుచు కర్మ శేషంబునకుగాను మరల భూలోకంబునందు వారివారి పూర్వకర్మపరిపాకముకొద్ది స్థూలశరీరంబునందు వ్యాపించి మనుష్య పశు పక్షి క్రిమి కీటకాది జన్మంబు లెత్తుచుందురు.

☞ ఇట్లు సూక్ష్మశరీరముతో గూడియుండు జీవాత్మలకు స్థూలశరీరమున్ను, ఈ జీవాత్మలు వారివారి కర్మానుసారముగా పదవుల జెందుటకుగాను ౧౪ - భువనములతో గూడిన ప్రపంచమున్ను, మఱియు ఈ జీవాత్మలు అనుభవించుటకు సకలభోగపదార్థములున్ను కలుగజేయుచు ఈశ్వరుడు తమోగుణముతో గూడిన సూక్ష్మపంచభూతములను స్థూలపంచభూతములుగా జేసి ఆస్థూలపంచభూతములను, రెండుగా భాగించి మొదటిభాగమును ౧౪-భువనములతో గూడిన ప్రపంచముగా నిర్మించెను. రెండవభాగము స్థూలపంచభూతములను స్థూలశరీరముగా జేసెను. ఎట్లనగా ఈ తమోస్థూలపంచభూతములను, తమోసమష్టి స్థూలపంచభూతము లనియు, తమోవ్యష్టి స్థూలపంచభూతము లనియు రెండుగా భాగించెను, తమోవ్యష్టిపంచభూతములుఒక్కొక్కటిన్ని నాలుగుభాగములగుచు తక్కిన నాలుగుభూతములతోడ జేరుటవలన ౨౪ తత్త్వములతో గూడిన స్థూలశరీరము గలిగెను. ఎట్లనగా,

స్థూలశరీర పంచీకరణము.

☞ పంచీకరణ మనగా ఒక్కొక్కస్థూలభూతమున్ను ఐదుభాగములగుచు అయిదుతత్త్వము లగుట.

(*) తమోసమష్టి ఆకాశము జ్ఞానమాయెను.
తమోవ్యష్టి ఆకాశము నాలుగుభాగము లాయెను.

(1) ఆ తమోవ్యష్టి ఆకాశములో మొదటి భాగము ఆకాశము, వాయువుతోడం గూడుటవలన మనస్సు పుట్టెను.

(2) ఆ తమోవ్యష్టి ఆకాశములో రెండవభాగము ఆకాశము, అగ్నితోడం గూడుటవలన బుద్ధి పుట్టెను.

(3) ఆ తమోవ్యష్టి ఆకాశములో మూడవభాగము ఆకాశము జలము తోడం గూడుటవలన చిత్తము పుట్టెను.

(4) ఆ తమోవ్యష్టి ఆకాశములో నాలుగవభాగము ఆకాశము, పృథివి తోడం గూడుటవలన అహంకారము పుట్టెను.

ఇట్లు సమష్టివ్యష్టివలన గలిగిన మొత్తము ఈ ఐదున్ను అంతరింద్రియములు. ఇవి ఆకాశపంచీకరణమువలన గలిగినతత్త్వములు—

(*) తమోసమష్టి వాయువు వ్యానవాయువుగా నాయెను.

తమోవ్యష్టి వాయువు నాలుగుభాగము లాయెను.

(1) ఆ తమోవ్యష్టి వాయువులో మొదటిభాగము వాయువు, ఆకాశముతోడం గూడుటవలన సమానవాయువు పుట్టెను.

(2) ఆ తమోవ్యష్టి వాయువులో రెండవభాగము వాయువు, అగ్ని తోడం గూడుటవలన ఉదానవాయువు పుట్టెను.

(3) ఆ తమోవ్యష్టి వాయువులో మూడవభాగము వాయువు, జలము తోడం గూడుటవలన ప్రాణవాయువు పుట్టెను.

(4) ఆ తమోవ్యష్టి వాయువులో నాలుగవభాగము వాయువు, పృథివి తోడం గూడుటవలన అపానవాయువు పుట్టెను.

ఇట్లు సమష్టివ్యష్టివలన గలిగిన మొత్తము ఈ అయిదున్ను పంచప్రాణములనబడును. వాయుపంచీకరణమువలనగలిగినతత్త్వములు.—

(*) తమోసమష్టి అగ్ని నేత్రమాయెను.

తమోవ్యష్టి అగ్ని నాలుగుభాగము లయ్యెను.

(1) ఆ తమోవ్యష్టి అగ్నిలో మొదటిభాగము అగ్ని, ఆకాశము తోడం గూడుటవలన శ్రోత్రము పుట్టెను.

(2) ఆ తమోవ్యష్టి అగ్నిలో రెండవభాగము అగ్ని, వాయువుతోడం గూడుటవలన త్వక్కు పుట్టెను.

(3) ఆ తమోవ్యష్టి అగ్నిలో మూడవభాగము అగ్ని, జలముతోడం గూడుటవలన జిహ్వ పుట్టెను.

(4) ఆ తమోవ్యష్టి అగ్నిలో నాలుగవభాగము అగ్ని, పృథివితోడం గూడుటవలన ఘ్రాణము పుట్టెను.

ఇట్లు సమష్టివ్యష్టివలన గలిగిన మొత్తము ఈయయిదున్ను జ్ఞానేంద్రియంబు లనబడును. ఇవి అగ్నిపంచీకరణము వలన గలిగిన తత్త్వములు.

(*) తమోసమష్టి జలము రసముగా అయ్యెను
తమోవ్యష్టి జలము నాలుగుభాగము లాయెను.

(1) ఆ తమోవ్యష్టి జలములో మొదటిభాగము జలము, ఆకాశముతోడం గూడుటవలన శబ్దము పుట్టెను.

(2) ఆ తమోవ్యష్టి జలములో రెండవభాగము జలము, వాయువుతోడం గూడుటవలన స్పర్శము పుట్టెను,

(3) ఆ తమోవ్యష్టి జలములో మూడవభాగము జలము, అగ్నితోడం గూడుటవలన రూపము పుట్టెను.

(4) ఆ తమోవ్యష్టి జలములో నాలుగవభాగము జలము, పృథివితోడం గూడుటవలన గంధము పుట్టెను,

ఇట్లు సమష్టివ్యష్టివలన గలిగిన మొత్తము యీఅయిదున్ను పంచతన్మాత్ర లనబడును. ఇవి జలపంచీకరణమువలన గలిగిన తత్త్వములు.—

(*) తమోసమష్టి పృథివి గుద గూయెను.
తమోవ్యష్టి పృథివి నాలుగుభాగము లాయెను.

(1) ఆ తమోవ్యష్టి పృథివిలో మొదటిభాగము పృథివి,ఆకాశముతోడం గూడుటవలన వాక్కు పుట్టెను.

(2) ఆ తమోవ్యష్టి పృథివిలో రెండవభాగము పృథివి, వాయువుతోడం గూడుటవలన పాణి పుట్టెను.

(3) ఆ తమోవ్యష్టి పృథివిలో మూడవభాగము పృథివి, అగ్నితోడం గూడుట వలన పాదము పుట్టెను.

(4) ఆ తమోవ్యష్టి పృథివిలో నాలుగవభాగము పృథివి, జలముతోడం గూడుటవలన గుహ్యము పుట్టెను.

ఇట్లు సమష్టివలన గలిగినమొత్తము యీ అయిదున్ను కర్మేంద్రియము లనబడును. ఇవి పృథివిపంచీకరణమువలన గలిగిన తత్త్వములు.

ఇట్లు ఒక భూతముయొక్క భాగము మఱియొకభూతముతో జేరుట వలన గలిగిన యీ స్థూలశరీర తత్త్వములు నిన్ను ఆయా భాగము దానిదాని నిజభూతములో జేరినయెడల సను స్తత త్త్వములు లయించును మఱియు నిదిగాక,—

[శ్లో॥ ఆకాశాదీనిభూతాని-పంచ తేషాంప్రకీర్తితాః॥ గుణశ్శబ్దాదికంపంచ-పంచ కర్మేంద్రియాణిచ। జ్ఞానేంద్రియాణి పంచైతే-ప్రాణాది దశవాయవః। మనోబుద్ధిరహంకార-చిత్తంచేతిచతుష్టయం। తేషాం కారణభూతైకా-ఽవిద్యాషట్త్రింశతఃపరః॥విశ్వస్య జగతః॥ కర్తా-పశో రస్య పరశ్శివః] అనునట్లు పంచభూతములు ౫-ను, పంచ

స్థూలశరీర పంచీకరణ చక్రము.

ఆకాశము.	వాయువు.	అగ్ని.	జలము.	పృథివి.	ఇవి తమోగుణ పంచభూతములు.
జ్ఞానము	మనస్సు.	బుద్ధి.	చిత్తము.	అహంకారము	ఇవి ఆకాశపంచీకరణములు, అంతఃకరణములు.
సమాన.	వ్యాన.	ఉదాన.	ప్రాణ.	అపానములు.	ఇవి వాయువు పంచీకరణము ఇవియే పంచ ప్రాణములు.
శ్రోత్రము.	త్వక్కు.	నేత్రము.	జిహ్వ.	ఘ్రాణము.	ఇవి అగ్ని,పంచీకరణములు ఇవియే జ్ఞానేంద్రియంబులు.
శబ్దము.	స్పర్శము.	రూపము.	రసము.	గంధము.	ఇవిజలపంచీకరణము, ఇవియే పంచతన్మాత్రలు
వాక్కు.	పాణి.	పాదము.	గుహ్యము.	గుదము.	ఇవి పృథివిపంచీకరణము ఇవియే కర్మేంద్రియమ్ము.

తన్మాత్రలు ౫-ను, కర్మేంద్రియంబులు ౫-ను, జ్ఞానేంద్రియంబులు ౫-ను, ప్రాణ అపాన ఉదాన సమాన వ్యాన నాగ కూర్మకృకర దేవదత్తధనంజయము లనెడి ప్రాణవాయువులు ౧౦-ను, అంతఃకరణములు ౪-ను, అవిద్య ౧-న్ని, జీవుడు ౧-న్ని, మొత్తము ౩౬ స్థూలశరీరతత్వము లని

కొందరు చెప్పుదురు. ఈ-౨౪ తత్త్వములతో గూడినదే ఈ స్థూలశరీరము. జీవుడు సూక్ష్మశరీరముతో గూడుకొని ఈ స్థూలము శరీరమునందు వ్యాపించి దీనిద్వారా సకలకర్మములు చేయుచు ఆ కర్మమువలన గలిగిన సుఖదుఃఖంబు లనుభవించుచు మరల మరణించి ఈ స్థూలశరీరమును విడిచిపెట్టి సూక్ష్మశరీరముతోడ స్వర్గనరకాదిపదవులం జేరుచు అచ్చట నుండి పూర్వకర్మానుసారముగా మరల ఈ భూలోకమునందు తల్లిగర్భమునందు స్థూలశరీరంబులో వ్యాపించి ఆ తల్లిగర్భమునందుండి శిశువుగా భూమిమీఁదజన్మించుచు,ఇట్లు జననమరణసాగరంబున మునిగి మోక్షముం జెందక దుఃఖించుచుండును.

పంచభూతత్త్వకదంబము.

(1) జ్ఞానము, సమానము, శ్రోత్రము. శబ్దము, వాక్కు ఈ అయిదున్ను ఆకాశభూతములో చేరియుండుటవలన ఇవి ఆకాశకదంబము, లేక ఆకాశపంచక మనబడును.

(2) మనస్సు, వ్యానము, త్వక్కు, స్పర్శము, పాణి ఈ యైదున్ను వాయువు భూతములో చేరియుండుటవలన, ఇవి వాయుకదంబము, లేక వాయుపంచక మనబడును.

(3) బుద్ధి, ఉదానము, నేత్రము, రూపము, పాదము, ఈ ఐదున్ను అగ్ని భూతములో చేరియుండుటవలన, ఇవి అగ్నికదంబము; లేక అగ్ని పంచక మనబడును.

(4) చిత్తము, ప్రాణము, జిహ్వ, రసము, గుహ్యము, ఈ అయిదున్ను జలభూతములో చేరియుండుటవలన, ఇవి జలకదంబము; లేక జల పంచక మనబడును.

(5) అహంకారము, అపానము, ఘ్రాణము, గంధము, గుదము ఈ అయిదున్ను పృథివి భూతములో చేరియుండుటవలన, ఇవి పృథివి కదంబము; లేక పృథివిపంచక మనబడును.

జీవవ్యవహారములు.

ఈ జీవుడు అంతఃకరణములతో గూడుకొని పంచప్రాణవాయువుల సహాయమువలన జ్ఞానేంద్రియంబులందు వ్యాపించి శబ్దాది పంచతన్మాత్ర లనెడి విషయంబుల నెఱింగి కర్మేంద్రియంబులద్వారా సకలకార్యములు చేయుచుండును. ఎట్లనగా,—

(1) జీవుడు కూటస్థుడను అధిదేవతవలన ప్రేరేపింపబడినవాడై నాభి స్థానములోనుండెడి సమానవాయువు సహాయమువలన శ్రోత్రము నందు వ్యాపించి శబ్దములను వినుచు వాక్కుతో మాట్లాడుచుం డును.

(2) మనస్సునకు చంద్రుడు అధిదేవత, ఈయధిదేవతవలన ప్రేరేపింప బడిన దగుచు మనస్సు చలించును, అట్లు చలించిన మనస్సు జీవుని తోడ కలసికొనగా నాజీవుడు ఈ మనస్సుతోడ గూడుకొని దేహ మంతయువ్యాపించియుండు వ్యానవాయువుసహాయముచే (త్వక్కంతయు) అనగా శిరస్సు మొదలు పాదములవరకుండు చర్మమంతట సర్వత్ర వ్యాపించి [ఉష్ణము శీతము కఠినము మృదువు] అనెడి నాలుగు విధములగు స్పర్శములను యెఱింగి పాణితోపట్టుట, ఎత్తుట ఇచ్చుట పుచ్చుకొనుట, కొట్టుట, వ్రాయుట, పిసుకుట మొదలగు కార్యము చేయుచుండును.

(3) బుద్ధికి బృహస్పతి అధిదేవత ఈయధిదేవత ప్రేరేపింపబడిన దిగుచు బుద్ధి చలించును, అట్లు చలించి జీవునితోడ గూడుకొనగా జీవుడు బుద్ధితో కలిసి తోని కంఠస్థానంమం దుండు ఉదానవాయు సహాయమువలన నేత్రములందు వ్యాపించి [తెలుపు ఎఱుపు నలుపు పసుపుపచ్చమిశ్రవర్ణము పొడుగు పొట్టి లావు సన్నము] అనునట్టి దశవిధ రూపంబులను యెఱింగి పాదముతో నడచుట, పరుగెత్తుట, నిలుచుట, కూర్చుండుట, ఆడుట మొదలగు కార్యములు చేయుచుం డును.

(4) చిత్తమునకు క్షేత్రజ్ఞు డధిదేవత, ఈ అధిదేవతవలన ప్రేరేపింప బడినదగుచుచిత్తము చలించును అట్లు చలించి జీవునితోడగూడు కొనగా జీవు డాచిత్తముతో గూడి హృదయస్థానమందుండు ప్రాణవాయువు సహాయమువలన జిహ్వయందు వ్యాపించి[ఉప్పు పులుసు కారము తీపు చేదువగరు] అనెడు ఆరురసంబుల నెరుగుచుఅన్న పానంబుల భుజించుచు గుహ్యేంద్రియముద్వారా సంభోగానం దంబును జెందుచు శుక్లశోణితంబులను మూత్రంబును విడుచు చుండును.

(5) అహంకారమునకు రుద్రుడు అధిదేవత. ఈ అధిదేవతవలన ప్రేరేపింప బడిన దగుచు అహంకారము చలించును. అట్లు అహంకారము చలించి జీవునితో గూడుకొనగా జీవుడు ఆ యహంకారముతోడ గూడుకొని గుదస్థానమందుండు అపానవాయువు సహాయమువలన ఘ్రాణేంద్రియమందు వ్యాపించి (మంచివాసన చెడ్డవాసన) అనెడు రెండువిధము లగు గంధంబులను యెఱింగి గుదముద్వారా మలమును విసర్జించు చుండును.

జ్ఞానేంద్రియంబులు.

(1) శ్రోత్రము, ఇది ఆకాశములో సంబంధమైన తత్త్వము గనుక ఆకాశగుణమగు శబ్దమును మాత్రము ఎఱుగుచుండును. (2) త్వక్కు, ఇది వాయువులో సంబంధమైన తత్త్వము గనుక వాయుగుణమగు స్పర్శమును మాత్రము యెఱుగుచుండును (3) నేత్రము, ఇది అగ్నిలోసంబంధమైన తత్త్వము గనుక అగ్నిగుణంబగు రూపంబునుమాత్ర మెఱుగుచుండును. (4) జిహ్వ, ఇది జలములో సంబంధించిన తత్త్వము గనుక జలగుణంబగు రసంబును మాత్రము యెఱుగుచుండును. (5) ఘ్రాణము, ఇది పృథివిలో సంబంధించిన తత్త్వము గనుక పృథివిగుణమగు గంధంబుమాత్ర మెఱుగుచుండును. జ్ఞాన మనగా యెఱుగుట. ఈ జ్ఞానేంద్రియంబులు ఒక్కొక్కటిన్ని ఒక్కొక్క విషయమును యెఱుగుటవలన జ్ఞానేంద్రియములనబడును. జ్ఞానేంద్రియంబులైదున్ను యేది యేది యే యే భూతములో సంబంధించినదో ఆయాభూతముయొక్క గుణంబును ఆయాజ్ఞానేంద్రియంబులెరుగుచుండును గాని తక్కినవాటిని యెఱుంగజాలదు.

కర్మేంద్రియంబులు.

(1) వాక్కు, ఇదిమాట్లాడుట నమలుట మ్రింగుట కఱచుట మొదలగు కార్యములు చేయుచుండుట. (2) పాణి, ఇదియిచ్చుట పుచ్చుకొనుట మొత్తుట మొదలగు కార్యములు చేయుచుండును. (3) పాదము, ఇదినడచుట నిలుచుట పరుగెత్తుట మొదలగు కార్యములు చేయుచుండును. (4) గుహ్యము, ఇదిసంభోగించుటశుక్ల శోణితమూత్రముల విసర్జనకార్యములు చేయుచుండును. (5) గుదము, ఇది మలమును బయటికిత్రోయుచుండును.

కర్మమనగా ఒకకార్యము ఈ కర్మేంద్రియంబులైదున్ను ఒక్కొక్కటిన్ని ఒక్కొక్కకార్యమును జేయుచుండుటవలనఇవికర్మేంద్రియంబులనబడును.

ఈదేహమునందలి తత్వములును ఒక్కొక్కతత్వమును ఒక్కొక్కఅధిదేవత ప్రేరేపణచే అది యది దానిదాని కార్యములు చేయుచుండును. ఆ తత్వములను ఆధ్యాత్మికము లనియు, వానికార్యములను ఆధిభౌతికములనియు, వాని అధిదేవతలను ఆధిదైవికములనియు జెప్పబడును.

సంఖ్య	ఆధ్యాత్మికము.	ఆధిభౌతికము.	ఆధిదైవికము.
1	జ్ఞాత.	సకలము యెరుగు జ్ఞానము.	కూటస్థుడు.
2	మనస్సు.	సంకల్ప, వికల్పములు.	చంద్రుడు.
3	బుద్ధి.	నిశ్చయించుట.	బృహస్పతి.
4	చిత్తము.	చపలించుట.	క్షేత్రజ్ఞుడు.
5	అహంకారము.	దురభిమానము.	రుద్రుడు.
6	సమానవాయువు.	ఇది నాభిస్థానమందుండుచు మనముతినెడి అన్నము మొదలైనవానిని పచనముచేయును.	జయుడు.
7	వ్యానవాయువు.	ఇది శరీరమంతట వ్యాపించుచు అన్నరసమును నాడులకు పంచిపెట్టును.	విశ్వయోని
8	ఉదానవాయువు.	ఇది కంఠస్థానమందుండుచు అన్నము మొదలైన దానిని భక్షించునట్లు చేయును.	అజుడు.
9	ప్రాణవాయువు.	ఇది హృదయస్థానమందుండుచు ఉచ్ఛ్వాసనిశ్వాసములుగా నాసికారంధ్రములగుండా బైటికిలోపలికి వచ్చుచు పోవుచుండును. ఇట్లు దినమొకటింటికి 21,600 శ్వాసములునడచుచుండును, ఇదియుండుటవల్లనే జీవించియుందురు.	విశిష్టుడు.
10	అపానవాయువు.	ఇది గుదస్థానమందుండుచు మలమును బయటికిత్రోసి మరల గుదద్వారమును బిగించును.	విశ్వకర్త
11	శ్రోత్రము.	త్రివిధ శబ్దములను వినుట.	దిక్కులు.
12	త్వక్కు.	నాలుగువిధములగు స్పర్శములనుయెరుగుట.	వాయువు.
13	నేత్రము.	దశవిధ రూపములను చూచుచుండుట.	సూర్యుడు.
14	జిహ్వ.	ఆరువిధములగు రసములను రుచిచూచుట.	వరుణుడు.
15	ఘ్రాణము	త్రివిధగంధములను వాసనచూచుట.	అశ్వినులు.
16	శబ్దము.	ఏకదేశశబ్ద గ్రహణము.	సదాశివుడు.
17	స్పర్శము.	ఏకదేశస్పర్శ గ్రహణము.	ఈశ్వరుడు.
18	రూపకము.	ఏకదేశరూప గ్రహణము.	రుద్రుడు.
19	రసము.	ఏకదేశరస గ్రహణము.	విష్ణువు.

సంఖ్య	ఆధ్యాత్మికము.	ఆధిభౌతికము.	ఆధిదైవికము.
20	గంధము.	ఏకదేశగంధ గ్రహణము.	బ్రహ్మ.
21	వాక్కు.	మాట్లాడుట.	అగ్ని.
22	పాణి.	ఇచ్చుట, పుచ్చుకొనుట.	ఇంద్రుడు.
23	పాదము.	వచ్చుట, పోవుట.	ఉపేంద్రుడు.
24	గుహ్యము.	సంభోగించుట, శుక్లశోణితము అను మూత్రమును విడుచుట.	బ్రహ్మ.
25	గుదము.	మలవిసర్జనము చేయుట.	మృత్యుదేవత.

జీవేశ్వరుల శరీర వివరము.

(1) ఈశ్వరుడు మాయాప్రతిబింబుడు గాన ఈశ్వరునకు మాయకారణ శరీర మనబడును. ఇదే యితనికి సుషుప్తి అవస్థ ఆనంద మయకోశ మనబడును ఈశ్వరుడు యీ కారణశరీరముతో గూడి నప్పుడు ఇతనిని అంతర్యామి లేక అవ్యాకృతుడు అనబడును.

(2) ఈశ్వరుడు సూక్ష్మశరీరముతో గూడినప్పుడు ఇతనికి యిదే స్వప్నావస్థ యనబడును. ఈశ్వరుడు సూక్ష్మశరీరముతో గూడినప్పుడు ఇతనిని హిరణ్యగర్భు డనబడును. ఈ సూక్ష్మశరీరములో పంచప్రాణములు, మనస్సు, బుద్ధి ఈ మూడున్ను చేరియుండుట వలన దీనిలో ప్రాణమయకోశము, మనోమయకోశము, విజ్ఞానమయకోశమున్ను ఒకటిగా జేరియున్నవి.

(3) ఈశ్వరునకు సమష్టి స్థూలభూత పంచీకరణం బగు ఈ మహాప్రపంచమే స్థూలశరీర మగుచున్నది. ఇదియే యితనికి జాగ్రదావస్థ అనియు, అన్నమయకోశమనియు, జెప్పబడును. ఈశ్వరుడు యీ స్థూలశరీరముతో గూడినప్పుడు యితనిని విరాట్టు అనబడును.

(4) ఈ శరీరంబులందు యీ యీశ్వరునకు అధిష్టానముగా బ్రహ్మము వసించుటవలన ఆ బ్రహ్మమే పరమాత్మ, సర్వసాక్షి అనబడును.

(1) జీవుడు అవిద్యాప్రతిబింబము గాన ఆ జీవునకు అవిద్యయే కారణ శరీర మనబడును. జీవుడు దీనితోడ గూడునప్పుడు ప్రాజ్ఞు డనబడును. ఈ కారణశరీరమే జీవునకు నిద్రావస్థ అనియు, ఆనంద మయకోశ మనియు జెప్పబడును.

(2) జీవుడు సూక్ష్మశరీరముతో గూడినప్పుడు ఇతనిని తైజసు డనబడును, ఈ సూక్ష్మశరీరమే జీవునకు స్వప్నావస్థ యగును. ఈ సూక్ష్మశరీరము పంచప్రాణములు, మనస్సు, బుద్ధి, రూపంబులతో యీ జీవుని ఆవరించుకొని యుండుటవలన దీనిని ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ కోశము లనబడును.

(3) జీవుడు స్థూలశరీరముతో గూడునప్పుడు, ఇతనిని విశ్వుడనబడును, యీ స్థూలశరీరమే యితనికి జాగ్రదావస్థ యనియు, అన్నమయ కోశ మనియు జెప్పబడును.

(4) ఈ శరీరంబులందు యీ జీవునికే అధిష్ఠానముగా బ్రహ్మము వసించుటవలన ఆ బ్రహ్మమే ఆత్మ, కూటస్థుడు జీవసాక్షి అనబడును.

ఈశ్వరునికి శరీరత్రయమున్ను యిచ్ఛామాత్రముచేత గలిగెను. అనగా తాను మాయావినోదియై ప్రపంచమును సృష్టిస్థితిసంహారములు చేయవలయు నని తలచినందువలన తనకు తానే యీశరీరత్రయమును ధరించి సగుణుడై హరిహరాది దేవతారూపములు గలవాడై దుష్టనిగ్రహ శిష్టపరిపాలనంబు జేయుచు క్రీడించుచుండును, అయితే జీవునికిమాత్రము వాని కర్మానుసారముగా యీశ్వరునివలన వానికి శరీరత్రయము గలిగెను.

అపవాదయుక్తి లక్షణము.

[శ్రుతి॥ తస్మాత్తమః సంజాయతే-తమసో భూతాది ర్భూతాదేః] అనెడు సుబాలోపనిషత్తురీత్రిగాను, మఱియు, [శ్రుతి॥ అద్వైతం ద్వైత మిత్యాహు-స్త్రీధా తం పంచధా తథా। బ్రహ్మాద్యం స్థావరాంతంచ-పశ్యంతి జ్ఞానచక్షుషః॥ త మేక మేవ పశ్యంతి-పరిశుభ్రం విభుం ద్విజాః।యస్మిన్ సర్వమిదం ప్రోతం-బ్రహ్మస్థావరజంగమమ్॥ తస్మిన్నే వలయం యాతి-స్రవంత్య సాగరే యథా।యస్మిన్ భావాః ప్రలీయంతే-లీనాశ్చ వ్యక్తితాం యయుః। పశ్యంతి వ్యక్తతాం భూయో జాయంతే బుద్బుధా ఇవ॥]అనెడు మంత్రికోపనిషత్తురీత్రిగాను, వత్సా! శుకా! సముద్రమే తరంగములుగాను నదులుగానుఅయినట్లు అఖండసచ్చిదానందపరబ్రహ్మమే యిట్లుజీవేశ్వర జగత్తులుగా నగుచున్నవి. ఇదే అధ్యారోపయుక్తి యనబడును. కాబట్టి సర్వము బ్రహ్మమే, ఐతే రూపముతో దోచుట మరల రూపము లేక మఱిగిపోవుట అను వికారములు కల్పితంబు లగు తరంగంబులకు గలవు

గాని అధిష్ఠానమగు సముద్రము యేవికారములులేకనిశ్చలముగా నుండు నట్లు కల్పితంబులగు జీవేశ్వరజగత్తులకు వుత్పత్తి నాశములుగలదు గాని వానికి అధిష్ఠానముగా నుండు పరబ్రహ్మము యేవికారములు లేక నాశ రహితమై యుండును ఇదే అపవాదము క్తి యనబడును.

ఆత్మానాత్మవివేకము.

ప్రేతముగా బోవునట్టి ఈస్థూలశరీరము నీవుగావు. ఎందువల్లననగా, పంచభూతములు జడములు, ఈస్థూలశరీరము ఆ పంచభూతముల వలన గలిగినది గాన అది నీవు గావు మనోబుద్ధిఅహంకారములు నీవుగావు; స్థూల సూక్ష్మకారణము లనెడి శరీరత్రయము నీవు గావు. మనస్సు మొదలగు ౨౪-తత్త్వములున్ను నీవు గావు. ఇవి యన్నియు నిన్ను యెఱుగజాలదు. ఇవి జ్ఞానము లేనివి గాన జడము లనియు క్షేత్రమనియు, క్షరమనియు, అనాత్మ యనియు చెప్పబడును. [పద్యము॥ దేహం బనియెడు వెరవున। నూహించును బుధుడు దానసుండుగ్ గాష్ఠ। స్వాహాప్రియ క్రియః బురుషుఃడు। సోహ మనిన కౌన్స్వ రుద్ర యతనిః గను టగున్॥] అనుచు భారతము అనుశాసనికపర్వమున ౭-వ ఆశ్వాసములో హరసనత్కుమార సంవాదంబు నందు చెప్పబడిన పై పద్యమురీతిగా, కట్టె లందుండు అగ్నిరీతిని ఈ దేహమందు యేదైతే వుం డుచు (సోహం సోహం) ఆ బ్రహ్మమే నేను ఆబ్రహ్మమే నేను అని పలు కుచు, నా దేహము, నాకన్ను నాముక్కు నామనస్సు నాప్రాణము నాబుద్ధి యని ఈ దేహేంద్రియాది సకల తత్త్వములను యెఱుగుచున్నదో, అజ్ఞాన స్వరూప మగు వస్తువే జీవు డనబడును. అతడు జ్ఞానస్వరూపు డగుటవలన చిత్తుఅనియు, క్షేత్రజ్ఞు డనియు, అక్షరు డనియు, పురుషు డనియు చెప్ప బడును. అట్టి ౨౫వ తత్త్వమగు జీవుడే నీవు గాని ఈ ౨౪-తత్త్వముల తో గూడిన శరీరత్రయము నీవు గావు.

జీవస్వరూపవిచారణ.

శుకా! అంతఃకరణము అనగా మనసు, దాని కధిష్ఠానచైతన్యమగు ఆత్మ, ఆ యంతఃకరణమునందు ప్రతిబింబించిన (చిదాభాసుడు) అనగా ప్రతి బింబచైతన్యమును ఈ మూడున్ను కాగిన యినుపముద్దవలె వొకటిగా జేరి జీవు డనబడును, ఈమూటిని జేర్చక అంతఃకరణమును మాత్రము జీవు డని

చెప్పిద మన్న యెడల, అది జ్ఞానము లేని జడపదార్థము గాన దానినిజీవు డన్న యెడల ఘటము మొదలైన జడపదార్థములనున్ను జీవుడనవలయును. కాబట్టి అంతఃకరణమును జీవుడనగూడదు. ఐతే ఘటము స్వచ్ఛమైనది గాదు కాబట్టి దానిని జీవుడనరాదు, అంతఃకరణము స్వచ్ఛమైనది గనుక దానిని జీవుడని చెప్పిదమన్న పక్షమున, అద్దమున్ను స్వచ్ఛమైనపదార్థము కాబట్టి దానిని జీవు డనవలయును, ఐతే అద్దము బాహ్యపదార్థము గనుక దానిని జీవుడనరాదు, అంతఃకరణము అంతర్పదార్థము కాబట్టి దానినిజీవు డని చెప్పిదమన్న యెడల, అంతఃకరణమురీతిగా ఇంద్రియములున్ను అంత ర్పదార్థములే గాన వాటినిన్ని జీవు డనవలయును కాబట్టిఅంతఃకరణమును జీవు డనరాదు, మఱియు జీవుడు (చేతనుడు)అనగా నేనుచేయుచున్నాను; నేను అనుభవించు చున్నాను, అనెడి కర్తృత్వజ్ఞానము గలవాడుగా నున్నాడు;అంతఃకరణముఆకర్తృత్వజ్ఞానము లేనిజడపదార్థముగానదానిని జీవు డనరాదు. అయితే అంతఃకరణప్రతిబింబమును జీవుడని చెప్పిదమన్న యెడల, అద్దమున్ను దానిలోనిప్రతిబింబమున్ను యెట్లుజడపదార్థములుగా నున్నదో, అట్లు అంతఃకరణమున్ను ప్రతిబింబమున్ను జడము లగుచున్నది కాబట్టి దానిని జీవు డనరాదు. (ఆత్మా నిర్వికారో నిరంజనః—అయమాత్మా బ్రహ్మ) అను శ్రుతిరీతిగా పరబ్రహ్మమగుఆత్మ; కర్తృత్వాదివికారములు లేక నిర్వికారమై సాక్షిమాత్రముగా నున్నదిగాన అట్టి ఆత్మను జీవుడన రాదు. ఐతే అంతఃకరణమును, దానియందు దోచిన ప్రతిబింబమును-ఈరెం టిని ఒక్కటిగా జేర్చి జీవు డని చెప్పిద మన్న యెడల, ఈ రెండున్ను రజ్జు సర్పము రీతిగా కల్పితంబులగుటవలన యివి మిథ్య లగుచున్నవి, అప్పుడు జీవుడు ముక్తి పొందుచున్నా డనుమాటకు విరోధ మగుచున్నది. అందు వలన ముక్తులెవ్వరు లేక పోవలసివచ్చును. కాబట్టిఅంతఃకరణమును, దాని ప్రతిబింబమును ఈరెంటిని జీవు డనరాదు. అయితే అధిష్ఠానచైతన్యమగు ఆత్మను, అంతఃకరణ ప్రతిబింబమును యీరెంటిని ఒక్కటిగా జేర్చి జీవుడని చెప్పిద మన్న యెడల, ఆకాశమునందలి చంద్రుడున్ను, దానిరీతిగా ప్రతిబిం బించిన జలచంద్రుడున్ను చలించుటలేదు. ఐతే జలము చలించుట వలన జలచంద్రుండు చలించునట్లు తోచును గాని వాస్తవముగా జలచంద్రుడు చలించుట లేదు. అట్లుఅధిష్ఠాన పరబ్రహ్మమగుఆత్మయు, ప్రతిబింబమున్ను

చలింపనివారు యేవికారములు లేనివారు. అయితే పాదరసమువలెఅంతఃకరణము చలించుటవలన దానియందు దోఁచిన ప్రతిబింబమున్ను చలించునట్లు తోఁచుచుండును గాని వాస్తవముగా అంతఃకరణ ప్రతిబింబము చలించుట లేదు కాబట్టి ఆ ప్రతిబింబము కర్తృత్వాది యేవికారములు లేనిది, కాబట్టినిర్వికారమైన ఆత్మను, ప్రతిబింబమును ఒకటిగాజేర్చి జీవుడని చెప్పరాదు. అయితే అంతఃకరణమును, దానికధిష్ఠానమగు ఆత్మను ఈ రెంటిని ఒకటిగా జేర్చి జీవుడని చెప్పుదమన్న ఆత్మ సకల పదార్థములందునుఅధిష్ఠానముగా నిండి యుండుటవలన అద్దమునందును అధిష్ఠానముగా నిండి యుండునుగదా! అప్పుడు ఆయధిష్ఠానమగు ఆత్మను, అద్దమును ఈ రెండును ఒకటిగాజేర్చి జీవుడనవలయును. ఈ రెంటికిన్ని (కర్తృత్వ భోక్తృత్వ వికారములు) అనగా నేను చేయుచున్నాను, నేను అనుభవించుచున్నాను; నేను నాది యనెడి అహంకార మమకారములు లేదు గనుక ఈ రెంటిని జీవుడనరాదు. అట్లు అధిష్ఠాన చైతన్యమగు ఆత్మను,అంతఃకరణమునున్ను ఈ రెంటిని జేర్చి జీవుడనరాదు. అయితే [శ్రు॥ ఆత్మేంద్రియమనో యుక్తం భోక్తేత్యాహుర్మనీషిణః॥]అనెడికఠోపనిషత్తురీతిగాఅంతఃకరణముదానికధిష్ఠానమగు ఆత్మ, అంతఃకరణప్రతిబింబము ఈ మూడున్ను ఒకటిగా జేరియే జీవుడనబడుచున్నది [కందపద్యము॥ ఇనరూపము జలమున దోఁచినక్రియ బుద్ధిప్రతిబింబసిద్ధత వెలుఁగొం। దినయాత్మను పరమార్థత।గను సత్త్వస్థులకు నిజము గానఁగదగుఁ॥] అనెడి భారతములోని శాంతిపర్వమునందలిపద్యమురీతిగాను, [కందపద్యము॥ క్షేత్రజ్ఞుడనగ ని●ల। గాత్ర వ్యాప్తత్వ మహిమ గలిగి సమీరా। సూత్రణమున జీవుండును। గోత్రమునై సర్వవర్తకుం డగు చుండుఁ।] అనెడి భారతములో శాంతిపర్వము 4-వ ఆశ్వాసమునందు చెప్పబడి యుండు పద్యము రీతిగాను, స్కాంతశిలను సమీపించిన సూది చలించునట్లున్ను, అగ్నిసంబంధమగు కట్టెలు అగ్నిరీతిగా పదార్థములను దహించునట్లున్ను, అధిష్ఠాన పరబ్రహ్మమగు ఆత్మసత్తామాత్రమువలన దానిం జేరిన ప్రతిబింబము, ఆత్మరీతిగానే జ్ఞానస్వరూపుడగుచు జీవుడనబడుచు ప్రాణవాయువుతో గూడి సకలశరీరములందు వ్యాపించి అంతఃకరణ సంగమంబువలన భ్రమించి కీజీవస్వరూపము మిథ్యయనియు, ఆత్మస్వరూపమే తన నిజస్వరూపమనుటయు

మఱచి దేహాభిమానము గలవాఁడై అజ్ఞానముచే [కందపద్యము॥ అనఘకులంబు బలంబును । ధనము వయోరూపములను తపము రాజ్యం।బును విద్య యిన్ని గూడిన । గును నష్టమదంబు లనియు గాథాత్ములకుఁ॥] ప్రియపుత్రా! శుకా! కులమదము, బలమదము, ధనమదము, యౌవనమదము, నేనుఅందగాడను అనెడిరూపమదము, నేనుతపస్సంపన్నుండ ననెడి తపోమదము; రాజ్యమదము, నేను కవీశ్వరుండను మహాపండితుండను అనెడి విద్యామదము అనునీయెనిమిది మదములు తనకు లేవనియు, తానుపరబ్రహ్మమగు ఆత్మస్వరూపుండనియు

అష్టపాశములు.

తెలియక ఈజీవుఁడు నీమదము లన్నియు తనకు గలిగినట్లుభావించి, [కంద పద్యము॥ దయయు జుగుప్సయు మోహము । భయమును సంశయము కులము బలశీలముల। న్నియుఁగూడ నష్టపాశము । లయిపెలయునివాని నాత్ముఁడంటక యుండుఁ॥] మరియు, దయ, విరోధము, మోహము, భయము. సంశయము, కులము, బలము, సదాచారము అను నీ అష్టపాశములు లేని సాక్షిమాత్రమైన ఆత్మస్వరూపమే తానని తెలియక తాను జీవుడని భావించి ఈ అష్టపాశములు గల

షడూర్మ్యులు.

వాఁడై [శ్లో॥ బుభుక్షా చపిపాసాచ-ప్రాణస్య-మనసస్స్మృతౌ। శోకమోహౌ శరీరస్య-జరామృత్యూ షడూర్మయః॥] ఆకలి దాహము యీ రెండును ప్రాణవాయువుయొక్క వికారములు, శోకము మోహము యీ రెండు మనస్సుయొక్క వికారములు, చావు పుట్టుకలు స్థూలశరీరముయొక్క వికారములు, యీ రెండు యీ యారున్ను షడూర్మ్యులు, ఇవి తనకు లేవనియు, తానుపరబ్రహ్మమగు ఆత్మస్వరూపుండనియు తెలియక ఈ షడూర్మ్యులు తనకు గలవని భ్రమించి కామ క్రోధ లోభ మోహములు గలవాఁడై, [శ్రుతిః సంకల్పన స్పర్శన దృష్టిమోహైర్గ్రాసాంబువృష్ట్యాత్మ వివృద్ధజన్మ। కర్మానుగాన్యనుక్రమేణ దేహీ - స్థానేషు రూపాణ్యభి సంప్రపద్యతే] అనెడి శ్వేతాశ్వతరోపనిషత్తు రీతిగా ఈ జీవుడు దారా పుత్త్ర ధనకనకాది ఈలోకమునందలి పదార్థములను దలంచుటవల్లను, స్పృశించుటవల్లను, చూచుటవల్లను మోహించుటవల్లను నానావిధ కర్మములుచేయుచు, మరణించిన వెనుక, ఆకర్మానుసారముగా మరల నానాదేశములందు నానావిధ జన్మము లెత్తుచుండును. [శ్లో॥ శరీరజైః కర్మదోషై-ర్యాతి స్థావరతాంనరః। వాచికైః పక్షి మృగతాం-

మానసై రంత్యజాతితామ్] అనెడి శ్లోకమురీతిగా దేహముచే జేయబడినపాప కర్మములకుగాను చెట్లు తీగెలు కొండలుగాను, వాక్కుచే జేయబడిన పాపకర్మములకుగాను పశుపక్షి క్రిమికీటకాదులుగాను, మనస్సుచే దలంచిన పాపకర్మములకుగాను మానవజాతిలో అధమ మైనవాడుగాను పుట్టుచుండును. [శ్లో॥ శుభాశుభఫలం కర్మ మనో వాగ్దేహ సంభవమ్ । కర్మజా గతయో నృణా ముత్త మాధమ మధ్యమాః॥]అనెడి ప్రమాణము రీతిగా నీజీవుడుచేయునట్టి మానసిక వాచిక కాయికంబు లనెడి మూడువిధములగు పుణ్యాపాప కర్మములకు తగినట్లుగా మనుష్య పశు పక్షి క్రిమి కీటకస్థావరాదులందు ఉత్తమ మధ్యమ అధమ జన్మము లెత్తుచుండును [శ్రుతి॥ సత్కర్మ పరిపాకతో బహూనాం జన్మనామంతే - నృణాం మోక్షేచ్ఛజాయతే॥]అను పైంగలోపనిషత్తురీతిగా ననేకజన్మములందు దాన ధర్మజప తప వ్రత యాగాదిసత్కర్మములు జేయుటవలనకడపటయొక జన్మంబున నుత్తమమైనమానవుడుగా బుట్టి మోక్షము పొందవలయు నను ఆపేక్షగలవాడై ఒక సద్గురువును వెదకి కనిపెట్టి, [శ్లో॥ తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా । ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానిన స్తత్త్వదర్శినః॥] అనెడి భగవద్గీతా వాక్యరీతిగా, ఆసద్గురువునకు సాష్టాంగనమస్కారములు జేసి వారికి చతుర్విధశుశ్రూషలు సేయుచు వారిని మోక్షమార్గమును అనుగ్రహింపు డని వేడుకొనుటవలన ఆ సద్గురుడు కరుణించి తత్త్వబోధ జేసి ఆ శిష్యునికి గల సకలసందేహములు నశించునట్లు చేయును. [పద్యము॥ పురుషుని నవ్యక్తము రెం । డురూపులుగ జూచుటొప్పెడు తెలం గతడుం । బురుషోత్తముండు నరయగ । నిరువురుగా రతడె యాత డిది నిజముసుమీ॥ పద్యము ప్రకృతి దొలగి తన్నుదన్నుగ జూచువి।వేక దృఢత పంచవింశకుండు । సంగరహితమైన షడ్వింశపదము ని।స్సంశయముగ గాంచువంశవర్యా! పద్యము॥ పురుషోత్తముండు పురుషుడు । నిరువు రగుట గలదుగలిగ నేనియుబురుషుం।బురుషోత్తము నందు గలపు । వెరపును నేకత్వమహిమ విజ్ఞాతమగున్॥ పద్యము॥ ఇది విజ్ఞానము కృత్యము।తుది విజ్ఞానంబునడగు దుర్లభము ప్రశాం।తిదశాహీనాత్ములకున్ । పద మదిమోక్షంబు మమతవాసిన గల్గున్. పద్యము॥ జ్ఞానముననకాని జన్మజరామృత్యు వుల జయించునట్టి యలఘుమోక్ష।పదము గల్గ నేరదది కారణ మగును।జ్ఞానమెల్లభంగి సాధ్యతమము॥ పద్యము॥విను దృశ్యంబు నదృశ్యం। బును నగు జీవపరతత్త్వమును బ్రహ్మసమా । ఖ్యనెగడు ప్రకృతి కదిలేదనఘా॥]వత్సా! శ్రద్ధగా వినుము, ఈ పద్యములన్నియు

భారతము శాంతిపర్వము 6-వ ఆశ్వాసములోనిది. తర్వాత ఆశిష్యుడు ఈదేహేంద్రియాది సకలప్రపంచమును మాయాభ్రాంతివలన కలుగుటం జేసి ఇవియన్నియు మిథ్య అనుచు వానియందలి ఆశను విడిచిపెట్టి వీనినన్నిటిని మెఱుగుచుండెడు జీవస్వరూపుడగు తనకీజీవత్వమున్ను కల్పితంబగుట వలన మిథ్య యనియు, జీవసాక్షిగా నుండు పరబ్రహ్మమగు ఆత్మస్వరూపంబె తన నిజస్వరూపంబనియు (ఆత్మయేపరమాత్మ,పరమాత్మయే ఆత్మయగుటవలన)అట్టిఆత్మస్వరూపుడగు తానేపరమాత్మ, పరమాత్మయే తానని ఆత్మఅభేద ఐక్యజ్ఞానముగలవాడై సదాఆత్మను సంధానముం జేయుచు సర్వముతానుగా జూచుచు ప్రారబ్ధము నశించినతోడనే దేహము నశించి తాను పరబ్రహ్మమునందు ఐక్య మగుచు ముక్తుడగును.

ఈశ్వర ముక్తిలక్షణము.

పై జెప్పినరీతిగా మాయ, దానికధిష్ఠాన మగుపరమాత్మ,మాయా ప్రతిబింబము ఈ మూడున్ను ఒకటిగా జేరి ఈశ్వరు డనబడుచున్నాడు ఈశ్వరుడు మాయాసహితుడై ప్రపంచసృష్టిస్థితిసంహారాది కార్యములు చేయుచుండును. ఈ యీశ్వరుడు తనకు ప్రతిబింబస్వరూపము మిథ్య యనియు,అధిష్ఠానమగు కేవలనిర్వికార శుద్ధనిర్గుణపరమాత్మ స్వరూపమే తన నిజస్వరూప మనియు దెలిసి తద్రూపముగా నుండుచు మాయను దాని కార్యము లగు సృష్టిస్థితిసంహారాది క్రియలను నివర్తిచేసికొన్న యెడల, [శ్రుతి। సాకారం సావయవో-నిరవయవం నిరాకారం-తస్మాత్ సాకార-మనిత్యం నిత్యం నిరాకార మితి.] అనెడి మహానారాయణోపనిషత్తురీతిగా, తనదుసగుణమగు సాకారస్వరూపము నశించి కేవల శుద్ధనిర్గుణ నిరాకార పరబ్రహ్మ స్వరూప మగును. అనుచు మఱియు వేదవ్యాసుండుశుకునింజూచి,పుత్రా! ఇక నీకు ఆత్మోపనిషత్తునుసంపూర్ణముగా జెప్పబోవుచున్నాను. శ్రద్ధగా వినుమని చెప్పందొడంగెను.

ఆత్మోపనిషత్ప్రారంభము.

[శ్రుతి॥భద్రం కర్ణేభి శ్శృణుయామ దేవాః-భద్రం పశ్యే మాక్షభి ర్యజత్రాః-స్థిరై రంగై స్తుష్టువాగ్ సస్తనూభిః-వ్యశేమ దేవహితం యదాయుః॥] తాత్పర్యము. ఓసురలారా! మేము కర్ణ ద్వయముచేత మీ మంగళకర మైన వాక్యమును వినుచున్నాము, పూజనీయు లైన ఓ యజ్ఞ దేవతలారా! మా

నేత్రయుగ్మముచేత మీయొక్క మంగళకరమగు దివ్యరూపమును చూతుముగాక; పటుత్వము గల దేహములవలనను అంగముల వల్లను మిమ్ములను స్తుతించుచు మా ఆయుష్కాలమంతయు మీకు ప్రియమగునట్టి కార్యములను జేయుచు మీయందు భక్తిగలిగి యుందుము గాక. [శ్రుతిః స్వస్తిన ఇంద్రోవృద్ధశ్రవాః-స్వస్తినః పూషావిశ్వవేదాః-స్వస్తిన స్తార్క్ష్యో అరిష్టనేమిః-స్వస్తినో బృహస్పతిర్దధాతు-ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః] తాత్పర్యము. యజ్ఞభోక్తయగు దేవేంద్రుడు, సర్వకర్మసాక్షి యగు సూర్యుడు, సకల శుభములకు మూలాధారుడైన గరుత్మంతుడు, సురగురుండగు బృహస్పతి అను వీరు మాకు మంగళమును యిత్తురుగాక. [శ్రుతి. హరిః ఓం అథాంగిరాః॥] తాత్పర్యము. హరిః ఓం అనునది ఈ ఉపనిషత్తు ప్రారంభించుటకు ముందుగా వేదస్వరూపుడును వేదవేద్యుండును నగు శ్రీమన్నారాయణుని ధ్యానించుట; ఇతనివలన మాకు మంగళము గలుగుగాక అని అభిప్రాయము. అంగిరుడను మహాఋషి అథర్వణవేదశాఖాప్రవర్తకుండు గాన, ఆ యథర్వణవేదమందుండు ఈ ఉపనిషత్తును ఆఋషి చెప్పుచున్నాడు. [శ్రుతి॥ త్రివిధః పురుషో యత ఆత్మాంతరాత్మ పరమాత్మా చేతి.] తాత్పర్యము. ఆత్మ, అంతరాత్మ, పరమాత్మ అని మూడువిధములగు ఆత్మలు గలవు. అందులో

ఆత్మలక్షణము.

[శ్రుతి॥ త్వక్చర్మ మాంస రోమాంగుష్ఠాంగుల్య పృష్ఠవంశ నఖగుల్ఫోదర నాభి మేఢ్ర కట్యూరు కపోల శ్రోత్ర భ్రూ లలాట బాహు పార్శ్వశిరోఽక్షీణి భవంతిజాయతే మ్రియతే ఇత్యేష ఆత్మా॥] తాత్పర్యము. చర్మము, మాంసము, రోమములు, (పెద్దవ్రేలు మొదలగు అయిదువ్రేళ్లు) వీపులో మధ్యనుండు బ్రహ్మదండి యనెడు వెన్నెముక, గోరులు, కాలిమడమలు, కడుపు, నాభి, గుహ్యము, కటిప్రదేశము, తొడలు, చెక్కిళ్లు, కర్ణములు, కనుబొమ్మలు, నెత్తి, భుజములు, ప్రక్కలు, శిరస్సు, నేత్రములు మొదలగు అంగప్రత్యంగ ఉపాంగములతో గూడిన దే యీ స్థూలశరీరము అగుచున్నది. ఇది (అస్తి, జాయతే,

షడ్భావవికారములు.

వర్ధతే, పరిణమతే, అపక్షీయతే, వినశ్యతి॥) అనెడి ఆరు వికారములు గలది. (1) అస్తి-అనగా తల్లిగర్భమున పిండరూపముగా నుండుట, (2) జాయతే-

అనగా తర్వాత దశమాంసంబులు నిండినంతనేతల్లిగర్భమునుండిశిశువుగా బుట్టుట. (3) వర్ధతే-అనగా నానాట అన్నరసముచేత బలిసి యౌవన రూపముగా నగుట. (4) పరిణమతే-అనగా నానాట వృద్ధరూపమగుట. (5) అపక్షీయతే-అనగా నానాట స్థూలముగా నుండు దేహము చిక్కిపోవుట. (6) వినశ్యతి-అనగా మరణకాలమునందు రూపమే లేకుండా మన్నుతో మన్నుగా మరిగిపోవుట. ఈయారువికారములున్ను యీస్థూల శరీరమునకు సహజలక్షణములుగా నున్నవి. అజ్ఞానులు యీ స్థూలశరీరమునే ఆత్మయని తలంచుచున్నారుగాన దీనికిన్ని ఆత్మయని పేరుగలిగెను.

అంతరాత్మలక్షణము.

పుత్రా! మఱియు శ్రద్ధగలవాడవై వినుము. [శ్రుతి॥ అథాంతరాత్మా నామ॥] తాత్పర్యము. ఇకమీదఅంతరాత్మను జెప్పుచున్నాడు. [శ్రుతి॥ పృథివ్యాపస్తేజో వాయు రాకాశ-మిచ్ఛాద్వేష సుఖ దుఃఖ కామ మోహ వికల్పనాది స్మృతిలిం గోదాత్తానుదాత్తహ్రస్వదీర్ఘ ప్లుత స్ఖలిత గర్జిత స్ఫుటిత ॥ ముదిత నృత్త గీత-వాదిత్ర ప్రళయ విజృంభితాభిశ్శ్రోత్రా ఘ్రాతారసయితా నేతా బోద్ధాకర్తావిజ్ఞానాత్మా పురుష-పురాణ న్యాయ మీమాంసాది ధర్మశాస్త్రాణీతి-శ్రవ ణావఘ్రా ణాకర్షణ కర్మవిశేషణం-కరోత్యేషోంతరాత్మా॥] తాత్పర్యము. సూక్ష్మపంచభూతములచేత గలిగిన ౧౭-తత్త్వములతో గూడిన సూక్ష్మశరీరమే స్వరూపముగా గలిగి కోరిక పగ సుఖ దుఃఖములు కామము మోహములు గలిగి యెఱుకమఱపులు సంకల్ప వికల్పములు గలిగి గట్టిగా మాట్లాడుట. (అ ఇ ఉ ఋ ఌ) అను హ్రస్వాక్షరములు (ఆ ఈ ఊ ౠ ౡ) మొదలగు దీర్ఘాక్షరములు మూడు మాత్రలకాలమువఱకు చెప్పెడు ప్లుతాక్షరములు ఇట్టిఅక్షరసహితశబ్దములను శబ్దించుచు, అనగా పలుకుచు తొట్రుపాటు జెందుచు మేఘమువలె గర్జించుచుసంతోషించుచు. ఆడుచుపాడుచుమృదంగమువీణతంబుర మొదలగు వాద్యములను వాయించుచు మూర్ఛిల్లుచు ఆవులించుచుశబ్దములను వినుచు మంచివాసనలను మూరుకొనుచు రసములనురుచిచూచుచు స్పర్శ పదార్థములను తాకుచు, యెదుటివారు చెప్పుమాటలను సూక్ష్మబుద్ధితో గ్రహించుచుఅహంకరించిసకలకార్యములను జేయుచుపండితుడుగానుండుచు అష్టాదశపురాణములు, తర్కశాస్త్రము, మీమాంసము, (అనగాకర్మ

కాండ జ్ఞానకాండ లనెడి పూర్వమీమాంసము ఉత్తరమీమాంసములు) ధర్మశాస్త్రములు, (అనగా మనుస్మృతి మొదలగు అష్టాదశ స్మృతులు) మొదలగు గ్రంథములను బహుశ్రద్ధతో వినుచు పరిమళములను ఆఘ్రాణించుచు ఆకర్షించుచు ఇట్టి కర్మములను జేయుచు ఈ స్థూలములోపల నుండుచు సూక్ష్మశరీరమే తనకు స్వరూపముగా గలవాడగు (చిదాభాసుడే) అనగా అంతఃకరణ ప్రతిబింబమే జీవు డని చెప్పబడును, ఇతడే అంతరాత్మ యనబడును. వత్సా! మఱియు శ్రద్ధతోడ విను మనుచు

పరమాత్మ లక్షణము.

యిట్లనియె. [శ్రుతి॥ అథ పరమాత్మా నామ॥] తాత్పర్యము. ఇక పరమాత్మ లక్షణమును చెప్పుచున్నాడు. [శ్రుతి॥ యథాక్షర ఉపాసనీయః॥] తాత్పర్యము. వేదాంతంబు లగు ఉపనిషద్వాక్యంబులయందు యేబ్రహ్మమును ఉపాసన చేయదగిన దని చెప్పబడియున్నదో, ఆనాశరహితమైన పరబ్రహ్మమే పరమాత్మ యనబడును. [శ్రుతి॥ సచ ప్రాణాయామ ప్రత్యాహార ధారణా వాలాగ్ర శతసాహస్ర వికల్పనాదిభిశ్చా సలభ్యతే నోపలభ్యతే నజాయతే నమ్రియతే నశుష్యతే నక్లిద్యతే నదహ్యతే నకంపతే నభిద్యతే నచ్ఛిద్యతే నిర్గుణ స్సాక్షిభూత శ్శుద్ధో నిరవయవాత్మా కేవలః సూక్ష్మో నిర్మమో నిరంజనో నిర్వికార శ్శబ్ద స్పర్శ రూప రస గంధ వర్జితో నిర్వికల్పో నిరాకాంక్ష స్సర్వవ్యాపీ సోచింత్యో నిర్వర్ణశ్చ పునాత్యశుద్ధా న్యపూతాని నిష్క్రియ స్తస్య సంసారో నాస్తి॥] తాత్పర్యము. ఆ పరబ్రహ్మము, యమనియమ ఆసనప్రాణాయామ ప్రత్యాహార ధ్యాన ధారణ సమాధు లనెడి అష్టాంగయోగముచేతను, (అనుమానము చేతను) అనగా ఒకకొండపై ధూమము లేచుచుండగా, అది దానికి కారణ మగు అగ్ని లేకుండా రాజాలదు, కాబట్టి ఆ కొండపై అగ్ని యుండవలయునని సందేహించుట అనుమాన మనబడును. అట్లు చరాచర ప్రపంచమును జూచి దీనికి కారణభూతుడగు పరబ్రహ్మ మొకటి యుండవలయునని అనుమానించి యీ చరాచర జంతుజాల సహిత జగత్తునకు కారణమగు పరబ్రహ్మ మున్నదని సత్యముగానమ్మి వుపాసించుటచేతను, లోకులకు (చామ బియ్యము. మఱ్ఱివిత్తనము, గోవుతోక వెంట్రుకలో లక్షభాగములలో నొక భాగముగా గనబడును, అనగా ఆకాశమురీతిని ఆదిమధ్యాంతములు లేక నిరాకారమై సర్వపరిపూర్ణమై, ఇంతచిన్నది ఇంతపెద్దది అని చెప్ప

టకు సాధ్యపడక అవాఙ్మానసగోచరమై ఆవరణరహితమైనట్టి సచ్చిదానంద పరబ్రహ్మమును కొందఱు యోగులు మొదలైనవారు అణు పరమాణు స్వరూపములుగా ఆపోజ్యోతిగా శుద్ధస్ఫటికమువలె నున్నదని రూపములు కల్పించుకొని కంటిపాపల నడుమ సూక్ష్మబిందువులో లక్ష్యముంచి ఉపాసింతురు.) అట్టివారికి మనస్సంకల్పమురీతిగా అట్టి వికల్ప రూపములతో పరమాత్మ ఉపాసనాసిద్ధి పొందిన వారికి గనబడును. ఉపాసనాబలము చాలనివానికి గనబడకను పోవును. ఆ సచ్చిదానందమగు పరబ్రహ్మము ఇంద్రియములకు గోచరింప నందున అతి సూక్ష్మమనబడును. అతడు జననమరణములు లేనివాడు జనన మరణాది షడ్భావ వికారములు స్థూల శరీర ధర్మములు గాన ఇవి ఆ పరబ్రహ్మమునకు లేవు. ఆ పరబ్రహ్మము శోషింపడు. తడపబడడు, దహింప బడడు, చలింపడు, ఛేదింపబడడు, చెమ్మగిల్లువాడు గాడు; ఎందువల్లననగా అతడు పంచభూత స్వరూపుడు గాడు. శోషించుట, దహించుట, చలించుట. ఛేదించుట, చెమర్చుట మొదలగు వికారములు లేవు. కాబట్టి అతనికి ఈ వికార గుణములు లేవు. అతడు మాయా పంచభూత గుణసంబంధమైన సత్త్వరజస్తమంబు లను త్రిగుణంబులు లేనివాడు. సర్వసాక్షిగా నున్నాడు. స్వచ్ఛమైనవాడు. శరీరము లేనివాడు గాన శరీర సంబంధమగు తల కన్ను ముక్కు కాళ్ళు చేతులు మొదలగు అవయవములు లేనివాడు. తనకు రెండవ వస్తువు లేనివాడు. అవాఙ్మానసగోచరుడు నేను నాది యనెడు అహంకార మమకారములు లేనివాడు. ప్రకృతి సంబంధ మగు పంచమలములు లేనివాడు షడ్భావవికారములు లేనివాడు. శబ్ద స్పర్శ రూప రస గంధంబు లనెడి పంచతన్మాత్రలు లేనివాడు. ఏల ననగా, ఈ పంచతన్మాత్రలు పంచభూతములయొక్క గుణములు, కాబట్టి ఇవి లేనివాడు. తెలుపునలుపు మొదలగు వర్ణములు, బ్రహ్మచర్యాది నాలుగాశ్రమములు, నామరూపములు, బ్రహ్మక్షత్రియాదిజాతులు మొదలగు కల్పనలు లేనివాడు. తనకన్యమేదియు లేక సర్వము తానై పరమానందస్వరూపుడుగా నుండుటవలన తాను కోరదగినపదార్థమేదియు లేనివాడు. ఆకాశమురీతిగా నంతటనిండి యుండువాడు. ఇట్టి లక్షణములుగల ఆ పరమాత్మమనో

వాక్కులచేత నెఱుగుటకు శక్యముగానివాడు, ఇట్టివాడని చెప్ప గూడని వాడు సృష్టిస్థితిసంహారాదిక్రియలు లేనివాడు. అట్టిపరమాత్మ అపవిత్రమై అశుద్ధములైన మనబోటిసకలచరాచరవస్తువులనుపరమపావనములుగా జేయుగాక. అతడుమాయవిద్యలనెడిఉపాధిద్వయదోషములు లేనివాడు గనుక అతనికి సంసారము లేదు. [శ్రుతి॥ ఆత్మసంజ్ఞ శ్శివశ్శుద్ధ-ఏక ఏ వాద్వయ స్సదా॥ బ్రహ్మరూపతయా బ్రహ్మ-కేవలం ప్రతిభాసతే॥] తాత్పర్యము. అట్టినిత్యమంగళస్వరూపుడగు పరమాత్మయే ఈ శరీరంబునందు వసించుటవలన అతడున్ను ఆత్మయనబడుచున్నాడు. ఆత్మస్వరూపుడగుఅతడు ప్రకృతిసంబంధము లేక సజాతీయవిజాతీయ స్వగతభేదము లేదియు లేనివాడై సదా బ్రహ్మస్వరూపముగా నుండుటవలన కేవల నిర్వికారస్వయంప్రకాశుడై వెలుగుచున్నాడు [శ్రుతి॥ జగద్రూపతయా ప్యేతత్ బ్రహ్మైవ ప్రతిభాసతే। విద్యావిద్యాది భేదేన భావా భావాది భేదతః॥] తాత్పర్యము ఆత్మస్వరూపుడగుఆపరబ్రహ్మమే ఈనానావిధనామరూపాత్మక మగు చరాచర ప్రపంచముగా ప్రకాశించు చున్నాడు; ఎట్లనగా, అధిష్ఠానమగు సముద్రజలమే కల్పితంబులగు అలలుగా దోచుచున్నట్లును, మఱియు అధిష్ఠాన మగు ఒకత్రాడే దూరమున సర్పమువలె కల్పితంబై దోచుచున్నను, ఆ త్రాడే అట్లు సర్పముగా దోచుచున్నదిగాని వేఱేసర్పముఒకటి అక్కడ లేనట్లును, పరబ్రహ్మమగు ఆత్మ ఒక్కడే కల్పితంబులై స్వప్న ప్రపంచమువలె మిథ్యగానగుఈనానావిధరూప నామాత్మక మగు చరచరా ప్రపంచంబు సర్వంబుగా దోచుచున్నాడు గాని అతని కన్యముగా అణుమాత్రమైన వస్తువుయేదియు లేదు. (విద్యావిద్యలు) అనగా జ్ఞానాజ్ఞానములును, భావాభావములును అతడే అగుచున్నాడు. [శ్రుతి॥ గురుశిష్యాది భేదేన- బ్రహ్మైవ ప్రతిభాసతే॥] తాత్పర్యము॥ గురుశిష్యు లిద్దరున్ను ఆత్మస్వరూపు లగుటవలన వారిద్దరున్ను పరబ్రహ్మస్వరూపమే. [శ్రుతి॥ బ్రహ్మైవ కేవలం శుద్ధం విద్యతే తత్త్వదర్శనే। నచ విద్యా న చావిద్యా న జగచ్చ నచాపరమ్] తాత్పర్యము. తత్త్వజ్ఞానము లేనిఅజ్ఞానదశయందే బ్రహ్మము వేఱు, జగత్తు వేఱు, విద్యావిద్యలు వేరుగా నానాభేదములుగా దోచుచుండును గాని,(తత్త్వవివేకము) అనగా ఆత్మా అనాత్మ విచారణచేసిస్వానుభవమును పొందునప్పుడు ఈభేదము లేమియు గనబడ

జాలవు, సర్వముబ్రహ్మమాత్రముగా నేదోచును. [శ్రుతి॥ సత్యత్వేనజగద్భావం సంసారస్యప్రవర్తకమ్। అసత్యత్వేనభావంతుసంసారస్యనివర్తకమ్॥] తాత్పర్యము. ఈ మాయాకల్పితం బగు జగత్తును సత్యమని భావించుటవలన జనన మరణ సంసారమువృద్ధిపొందుచుండును. ఈజగత్తు అసత్త్యమని భావించుటవలన జననమరణసంసారమువృద్ధిపొందకనశించును. [శ్రుతి॥ ఘటోయమితివిజ్ఞాతుం-నియమః కోన్వపేక్షతే। వినాప్రమాణసుష్ఠుత్వం-యస్మిన్ సతిపదార్థధీః॥] ఇది ఘటము లనితెలుసుకుటకుప్రత్యక్షప్రమాణముండవలయునుఅయితేబ్రహ్మముప్రత్య

అ ష్ట వి ధ ప్ర మా ణ ము లు.

క్షాది అష్టవిధ ప్రమాణములచేతను పొందగూడనిదిఎట్లనగా, (1) ప్రత్యక్ష మనగా; నేత్రములచేత చూడబడెడు నలుపు, ఎరుపు, తెలుపు, పసుపు, పచ్చ, మిశ్రవర్ణము, పొడుగు, పొట్టి, లావు, సన్నము, అనెడి దశవిధరూప ములు, ఈదశవిధరూపములు అగ్ని సంబంధ మైన తన్మాత్రలు గాన ఇవి బ్రహ్మము గాజాలవు. (యద్దృశ్యం తన్నశ్యమ్) ఇత్యాదివాక్యములచేతకం డ్లకు కనబడు పదార్థము లన్నియు నశించునట్టివి, బ్రహ్మముకండ్లచేచూడ గూడనిది గాన ప్రత్యక్ష ప్రమాణములకు లోబడనిది, కాబట్టి బ్రహ్మము అప్రత్యక్ష మన బడును. (2) అనుమానము అనగా, కార్యమునకు కారణ మున్ను కారణమునకు కార్యమున్ను గల దని వాదించుట. [శ్లో॥ కార్యోపాధి గతో జీవః-కారణోపాధిరీశ్వరః। కార్యకారణవినిర్ముక్తో-పూర్ణబోధో విశిష్యతే।] ఇత్యాది వాక్యమురీతిగా అవిద్యా ప్రతిబింబితు డగు జీవుడు కార్యోపాధిని పొందిన వాడు. మాయాప్రతిబింబితు డగుఈశ్వరుడు కారణోపాధినిపొందినవాడు. ఈజీవేశ్వరులిద్దరే కార్యకారణోపాధిని పొందినవారుగాని, పరబ్రహ్మము కార్యకారణరహితుడుగావునఅనుమానరహితుడనబడును. (3) ఉపమాన మనగా; సజాతీయ విజాతీయ స్వగతభేదములు, అవిలేనివాడు గనుక బ్రహ్మము అనుపమానుడనబడును. (4) శబ్దము అనగా; చెవులకు విన బడు శివకేశవాది నామములు (ఆకాశస్య గుణ శ్శబ్దః-నిశ్శబ్దో బ్రహ్మ ముచ్యతే) అను శ్రుతిరీతిని ఈ శబ్దము ఆకాశగుణమే గాని పరబ్రహ్మము నిశ్శబ్దుడు, కాబట్టి బ్రహ్మము అశబ్ద మనబడును. (5) అర్థాపత్తి, అనగా; ఇక్కడదాడున్నది, అక్కడదా ఉన్న దని ఒక్క చోటునే నిశ్చ

యించి చెప్పుట, ఐతే పరబ్రహ్మము సర్వపరిపూర్ణుడు గాన అర్థాపత్తి ప్రమాణరహితుడు డనబడును. (6) అభావము అనగా, అసత్యము ఐతే పరబ్రహ్మము త్రికాలములందును సత్యముగానుంటుటవలనఅభావప్రమాణరహితు డనబడును. (7) ఐతిహ్యము అనగా, నూతన నూతనముగా వచ్చుచు పోవుచు నుంటుట, ఇట్లు జగత్తున్ను జీవేశ్వరు లిద్దరున్ను, ఒక్కొక్క ప్రళయమునకున్ను పుట్టుచుచచ్చుచునుండువారు, పరబ్రహ్మము రాకపోకలు లేనిది గాన ఐతిహ్యప్రమాణమునకులోబడనివాడు.(8)సంభవము అనగా; ఒకటిగా గూడుట, మరల అనేకభాగములుగా భేదపడుట; ఇవి మాయాకార్యములే గాని పరబ్రహ్మమునందు లేవు గావున పరబ్రహ్మము అసంభవు డనబడును; ఇట్లు అష్టవిధప్రమాణములకు అతీతముగానుండు సచ్చిదానందవస్తువే పరబ్రహ్మము అనబడును. మఱియు, [శ్రుతి॥ అయమాత్మా నిత్యశుద్ధః ప్రమాణే సతి భాసతే। నదేశం నాపి కాలంవా నశుద్ధంవాప్యపేక్షతే॥] తాత్పర్యము. యీ శరీరమందు స్వయంప్రకాశమై అపరోక్షమై యుండు యీయాత్మ సదా సహజముగానే నిర్మలమైనది. అట్టి ఈ యాత్మ శ్రుతిప్రమాణములచేతనే తెలియబడునుగాని కాశీకురుక్షేత్రము రామేశ్వరము మొదలగు పుణ్యక్షేత్రములకు బోవుటవల్లను, ఉత్తరాయణాది పుణ్యకాలములవల్లను పరిశుద్ధిగా నుండుటవల్లను, తెలియబడజాలదు. అనగా అజ్ఞానముచే ఆత్మ ఆచ్ఛాదింపబడిన దగుచు తాను జీవుడని భ్రాంతిపడుచున్నాడు గాన వేదాంతములైన (తత్త్వమసి) మొదలగు ఉపనిషద్వాక్యములనుచక్కగావిచారించితత్త్వజ్ఞానమునుపొందుటవలన అజ్ఞానము నశించి తాను జీవుడను భ్రాంతియు నశించి ఆత్మతాను కేవలసాక్షిమాత్రబ్రహ్మముగా వెలుగుచుండును. [శ్రుతి॥ దేవదత్తోహమిత్యేతద్విజ్ఞానం నిరపేక్షకం। తద్వత్ బ్రహ్మవిదో ప్యస్యబ్రహ్మాహమితి వేదనమ్॥] తాత్పర్యము ఒకడు తనపేరు దేవదత్తుడని తెలిసినవెనుక మరల మాటిమాటికి (నేను దేవదత్తుడను, నేను దేవదత్తుడను) అనుచు స్మరింపం బనిలేనట్లు గురువులవారియొద్ద తత్త్వవిచారణ చేసి ఆత్మస్వరూపుడగు తానే బ్రహ్మమని తెలిసి ఆత్మానుభవమును పొందినవెనుక సదా తదాకారముగా కేవలసాక్షీమాత్రముగా నుండవలయును గాని మరల (అహంబ్రహ్మాస్మి) నేను బ్రహ్మమైతిని, నేనుబ్రహ్మమైతిననుచుధ్యానింపంబనిలేదు. [శ్రుతిః భానునేవ జగత్సర్వం భాస్యతే యస్య తేజసా - అనాత్మక మసత్తుచ్ఛం కిం నుత స్యావభాసకమ్॥]

తాత్పర్యము. సూర్యునివలన ప్రపంచమంతయు ప్రకాశింపఁబడుచున్నది. [జ్యోతిషాం పరో జ్యోతిః నారాయణో - పరో జ్యోతి రాత్మా నారాయణః పరః] ఇత్యాది శ్రుతిప్రమాణములరీతిగా ప్రకాశవంతము లగు సూర్యుడు అగ్ని చంద్రుడు మొదలగు వస్తువులనుకూడా యేబ్రహ్మము తన స్వప్రకాశము చేత వాటిని ప్రకాశింపఁజేయుచున్నదో, ఆబ్రహ్మమునుజడములై తుచ్ఛము లగు ఈ చరాచర ప్రపంచము యెదిన్ని ప్రకాశింపజేయజాలదు. అనగా (తస్య భాసా సర్వ మిదమ్) ఇత్యాది శ్రుతులరీతిగా సకల చరాచర ప్రపంచమును ప్రకాశింపఁజేయు ఆత్మకంటె వేఱుగా నేదిన్ని లేదనియు, ఆయాత్మకంటె అన్యముగా నుండు సకలచరాచర ప్రపంచము మిథ్య లగు జడములనియు తుచ్ఛము లనియు అభిప్రాయము. [శ్రుతి॥ వేదశాస్త్ర పురాణాని భూతాని సకలా న్యపి - యే నార్థవంతి తం కింను విజ్ఞాతారం ప్రకాశయేత్॥] తాత్పర్యము. సకలవేదశాస్త్ర పురాణములున్ను సకలజీవులున్ను యేయాత్మ సత్తామాత్రముచేత అర్థవంతము లగుచున్నవో; అట్టి ఆత్మను ప్రకాశింపఁజేయునదియేదిన్ని లేదని సత్యముగా నమ్మము. [శ్రుతి॥ క్షుదాం దేహవ్య థాం

బ్రహ్మజ్ఞాని లక్షణము.

త్యక్త్వా బాలః క్రీడతి వస్తుని-తథైవ విద్వాన్ రమతే నిర్మమో నిరహం సుఖీ॥] తాత్పర్యము. పసిబిడ్డలుఆహ్లాదుచుండునప్పుడు యెట్లు ఆకలిన్ని దేహశ్రమయును తెలియక ఆహ్లాదు చున్నారో, అట్లుబ్రహ్మజ్ఞాని నేనునాదియనెడిఅహంకార మమకారములను విడిచిపెట్టి సర్వముబ్రహ్మముగా జూచుచు సదా బ్రహ్మమునందే రమించుచుండును. [శ్రుతిః కామాన్ నిష్కామరూపీ సన్-చరత్యేకచరో మునిః స్వాత్మనైవ సదాతుష్టస్స్వయం సర్వాత్మనాస్థితః] తాత్పర్యము. బ్రహ్మజ్ఞాని నిష్కాముడై సకలకోరికలనువిడిచిపెట్టిసదా పరబ్రహ్మమగు తన ఆత్మస్వరూపమందే జ్ఞప్తి గలవాడై తృప్తుఁ డగుచు యెప్పుడును బ్రహ్మస్వరూపుడై యుండును [శ్రుతిః నిర్ధనోపి సదా తుష్టో ప్యసహాయో మహాబలః - నిత్యతృప్త స్త్వభుంజానో ప్యసమ స్సమదర్శనః] తాత్పర్యము. బ్రహ్మజ్ఞాని ధనము లేనివా డయ్యును సదా సంతోషము గలవాడుగా నుండును; ధనికుడు అట్లు సదా సంతోషముగా నుండజాలడు, బ్రహ్మజ్ఞాని సహాయము లేనివాడుగా నున్నను తాను మహాబలము గలవాడుగా నుండును; అనేకు

లను సహాయముగా గలిగి యుండు చక్రాధిపతులుకూడా అంత ధైర్యం బుగా నుండజాలరు, బ్రహ్మజ్ఞాని ఒకవేళ భోజనము చేయకుండినను నిత్య తృప్తి గలవాడుగా నుండును, అనగా ఆకలి దప్పులు ప్రాణవాయువు ధర్మ ములే గాని దేహేంద్రియ ప్రాణాది సకలమునకు సాక్షిగా నుండు నాకు లేవనియు, యెండమావులందు జలముతోచునట్లు భ్రాంతిచే ఆకలిదప్పులు నాకు గలిగినట్లు తోచుచున్నవి, గాని యెంతమాత్రమున్ను నాకు లేదనియు నిత్యానందుడై నిత్యతృప్తుడుగా నుండును, పంచభక్ష పరమాన్నముతో భుజంచినవాడైనను అజ్ఞాని అట్టి నిత్యానందమును నిత్యతృప్తిని పొంద జాలడు, జ్ఞాని అందఱితో సమానునివలెగానున్నను తానుమాత్రము పక్ష పాతము లేక సర్వమును తనవలెనే జూచు చుండును, [శ్రుతి॥ కుర్వన్నపి నకు ర్వాణ-శ్చాభోక్తాఫల భోగ్యపి । శరీర్య ప్యశరీరేవ-పరిచ్ఛిన్నోపి సర్వగః] తాత్పర్యము, బ్రహ్మజ్ఞానినిత్యనైమిత్తికాదిసకలసత్కర్మములను చేయుచున్నను, అహంకార మమకారములు లేనివాడగుటవలన చేయనివాడే యగుచున్నాడు శరీర సంబంధములగు సకలసుఖదుఃఖములనుభవించుచున్నను, (కర్తృత్వ భోక్తృత్వములు చిదాభాసునిలక్షణము లేగానివానికి సాక్షిగా నుండు పరబ్రహ్మమగుఆత్మయే తాననిదృఢనిశ్చయము గలిగియున్నాడు, గాన) ఆ సుఖదుఃఖము లనుభవింపనివాడగుచున్నాడు. శరీరము గల వాడుగాలోకులకుకనబడుచున్నను,(దేహేంద్రియములకు వేఱుగాసాక్షిగా నుండు ఆత్మయే తానని నిశ్చయించి యున్నాడుగాన) శరీరము లేనివాడగుచున్నాడు, ఒకస్థలమందు ఒక దేహమునం దుండువాడైనను, (ఆత్మ స్వరూపుడై జీవసాక్షిగా నుండు తానే సర్వసాక్షియగు కేవల సర్వపరి పూర్ణపరబ్రహ్మమగుచున్నాడుగాన) తానుసర్వవ్యాపకుడగుచున్నాడు. [శ్రుతిః అశరీరం సదా సంత-మిమం బ్రహ్మవిదం క్వచిత్ । ప్రియాప్రియే నస్పృశత-స్తథైవచ శుభాశుభే॥] తాత్పర్యము, దేహేంద్రియాదులకు వేత్తై కేవలసాక్షి మాత్రుడై అశరీరి యగుచు ఆత్మరూపముగా నుండు యీ బ్రహ్మజ్ఞానిని సుఖదుఃఖములు పుణ్యపాపములు అంటజాలవు. [శ్రుతిః తమసా గ్రస్తవద్భావా-దగ్రస్తోపి రవిర్జనైః-గ్రస్త ఇత్యుచ్యతే భ్రాంత్యా-హ్యజ్ఞాత్వా వస్తులక్షణమ్॥] తాత్పర్యము, సూర్యుడు రాహుగ్రహముచేత గ్రస్తుడు గాక పోయినప్పటి

కిన్ని లోకులు అజ్ఞానముచేత రాహువు సూర్యుని పట్టి మ్రింగుచున్నాడు అదే సూర్యగ్రహణ మని తలంచునట్లు, [శ్రుతిః తద్వ దేహాదిబంధేభ్యో-విముక్తం బ్రహ్మవిత్తమమ్। పశ్యంతి దేహివ న్మూఢాః-శ్శరీరాభాసదర్శనాత్॥] తాత్పర్యము. బ్రహ్మజ్ఞాని దేహము తాననెడి అభిమానము వదలి ఆత్మయే తాననినిశ్చయించి నిర్వికారుడై సాక్షిమాత్రుడై అచలస్వరూపముగా నుండును, కావున ఆ మహాత్ముని పరబ్రహ్మ మని తెలియక లోకులు తమవలె ఆబ్రహ్మజ్ఞానిని జీవునిగా తలంచుచున్నారు. అందువలన బ్రహ్మజ్ఞానికి యేనష్టమున్ను లేదు సుమా. మఱియు, [శ్రుతి. అహి నిర్లయనీవాయం - ముక్త దేహస్తిష్ఠతి। ఇత స్తత శ్చాల్యమానో - యత్కించిత్ ప్రాణవాయునా।] తాత్పర్యము. సర్పము తన కుబుసమునందు అభిమానము లేక విడచిపెట్టునట్లు బ్రహ్మజ్ఞాని దేహాభిమానమును విడిచి ప్రాణవాయువుతోడ గూడుకొని యీ శరీరమందు యిట్టట్టు గదలుచుండును. [శ్రుతి స్రోతసా నీయతే దారు-యథా నిమ్నోన్నత స్థలమ్। దైవేన నీయతే దేహో-యథా కాలోపభుక్తిషు॥] తాత్పర్యము. ఒకనది ప్రవాహముగా బోవుచుండగా అందులో చిక్కుకొన్న ఒకకఱ్ఱ ఆ ప్రవాహ మెట్లు పోవునో అట్లు దానితో కూడా మిట్టపల్లములందు బడుచు బోవుచుండునో, అట్లు ప్రారబ్ధకర్మానుసారముగా వచ్చిన సుఖదుఃఖములను బ్రహ్మజ్ఞానియొక్క శరీరము పొందుచుండును. [శ్రుతిః లక్ష్యాలక్ష్యగతింత్యక్త్వా-యస్తిష్ఠేత్ కేవలాత్మనా। శివఏవస్వయం-సాక్షా-దయంబ్రహ్మవిదుత్తమః।] తాత్పర్యము. అందఱికన్నులకు కనబడు జ్ఞానేంద్రియచేష్ట లగు బాహ్యవ్యాపారములను, ఇట్లు కనుబడని అంతరింద్రియము లగు మనోబుద్ధులయొక్క సంకల్పవికల్ప కర్తృత్వభోక్తృత్వాది వ్యాపారములనువిడిచిపెట్టి బ్రహ్మజ్ఞాని తాను కేవలసాక్షిమాత్ర నిర్వికార స్వయంప్రకాశ పరబ్రహ్మ

విదేహముక్తిలక్షణము,

స్వరూపుడుగానే యుండును. [శ్రుతిః జీవన్నేవసదాముక్తః-కృతార్థో బ్రహ్మవిత్తమః। ఉపాధినాశాత్ బ్రహ్మైవ-సన్ బ్రహ్మాప్యేతినిర్ద్వయమ్॥] తాత్పర్యము బ్రహ్మజ్ఞాని జీవించియుండునప్పుడే దేహాభిమానమునువిడిచిపెట్టియుండుటవలన ముక్తుడగుచున్నాడు. మఱియు తానుబ్రహ్మస్వరూపుడుగా నుండుటవలన సకల

మైన సత్కర్మములు చేయకున్నను చేసినంతటి ధన్యుడగుచున్నాడు. ఘటము పగిలినతోడనే ఘటాకాశము మహాకాశములో చేరునట్లు, ప్రారబ్ధ కర్మము నశించినతోడనే శరీరత్రయమున్ను జీవోపాధిన్ని నశించి; తాను అఖండ సచ్చిదానందపరిపూర్ణ పరబ్రహ్మమునందుకలిసిఅభేదపరబ్రహ్మ స్వరూపు డగుచున్నాడు. [శ్రుతి శైలూషో వేషసద్భావా - భావయోశ్చయథా పుమాన్।తథైవ బ్రహ్మవిత్ శ్రేష్ఠః- సదా బ్రహ్మైవ నాపరః॥] తాత్పర్యము. ఒక నాటక సభయందు వేషగాడు రంభాది దేవతా స్త్రీ వేషములను వేసుకొని ఆడుచుండు నప్పుడు, ఆ వేషములు లేనప్పుడున్ను తానుపురుషుడుగానే యున్నాడుగాని యెప్పటికిన్ని స్త్రీగా జాలడు; అట్లు బ్రహ్మజ్ఞాని, ముందుతనకు జ్ఞానము లేక జీవత్వము వచ్చినప్పుడును తర్వాత జ్ఞానముచేత ఆజీవత్వము పోయినప్పుడున్ను ఈ రెండు కాలములందును బ్రహ్మమేఅగుచున్నాడు. ఎట్లనగా, వేషగాడు అనేకవిధము లైన వేషములను వేసుకొని ఆడునట్లు బ్రహ్మమే అవిద్యావశమున నానావిధజీవులుగా తోచుచున్నవి. అయితే ఆ వేషములన్నియు మిథ్య యగుచు వేషగాడొకడుమాత్రము నిజమగు చుండునట్లు, బ్రహ్మమేజీవుడుగాతోచుచున్నను అదిభ్రాంతిమాత్రమేగాని బ్రహ్మము యెన్నడునుజీవుడుగా లేదు [శ్రుతి ఘటేనష్టేయథావ్యోమ-వ్యోమైవ భవతి స్వయమ్।తథైవోపాధి విలయే-బ్రహ్మైవ బ్రహ్మ విత్స్వయమ్]తాత్పర్యము. ఘటము పగిలినతోడనే ఘటాకాశము మహాకాశములో గలిసి యేకమై నట్లు, ప్రారబ్ధకర్మమునశించిన బ్రహ్మజ్ఞానినామరూపక్రియలుగలశరీరము జీవత్వమునునశించి కేవలపరిపూర్ణబ్రహ్మమునందు అభేదఐక్యమగుచున్నాడు. [శ్రుతి॥ క్షీరం క్షీరే యథాక్షిప్తం-తైలం తైలే జలం జలే। సంయుక్త మేకతాం యాతి-తథాత్మా నాత్మవి న్మునిః]తాత్పర్యము, పాలుపాలు,నీరునీరు, తైలము తైలము, కలసి యొకటియగునట్లు, బ్రహ్మజ్ఞాని బ్రహ్మమందైక్యమగుచు విదేహముక్తిని పొందుచున్నాడు,[శ్రుతి। ఏవంవిదేహకైవల్య-సన్మాత్రత్వమఖండితమ్।బ్రహ్మభావంప్రపద్యైష-యతిర్నావర్తతేపునః]తాత్పర్యము. విదేహకైవల్యమును బొందిన జ్ఞాని అభేదపరిపూర్ణ బ్రహ్మస్వరూపుడగుచున్నాడు గాన మరల జన్మించజాలడు. [శ్రుతి. సదాత్మకత్వవిజ్ఞాన- దగ్ధావిద్యాదికర్మణః।అముష్య బ్రహ్మభూతత్వాత్ - బ్రహ్మణః కుత ఉద్భవః]తాత్పర్యము.సత్తామాత్రమగు

పరబ్రహ్మము నేనైతి నను అనుభవజ్ఞానమువలన జన్మములకు కారణములుగా నుండు అజ్ఞానము, కామము, కర్మములు ఈ మూడున్ను స్థూలసూక్ష్మ కారణశరీరములున్ను భస్మీపటలముగాదగ్ధమైపోవుటవలనబ్రహ్మజ్ఞానివిదేహముక్తిదశయందు పరిపూర్ణ పరబ్రహ్మమేఅగుచున్నాడు,అట్లుబ్రహ్మస్వరూపుడైనవానికిపునర్జన్మములుగలుగ జాలవు.[శ్రుతి॥మాయాకౢప్తా

బంధవిముక్తులు.

బంధమోక్షా-నస్త స్స్వాత్మ వస్తుతః । యథా రజ్జౌ నిష్క్రియాయాం - సర్పాభాస వినిర్గమౌ] తాత్పర్యము దూరముగా నుండు ఒకత్రాడుజూచి అజ్ఞానము వలన పామని భ్రాంతి పడునట్లు,ఆత్మజ్ఞానము లేనివారుతాామునిత్యముక్త పరబ్రహ్మ మని తెలియక భ్రాంతిచేత తాము జీవస్వరూపులని తలంచుచున్నారు; అట్టివారికే మాయాకల్పితము లైన బంధమోక్షములు గలవుగాని (మరల దాని సమీపంబునకుం బోయి చక్కగా పరీక్షించిచూచిన వెనుక ఛీ ఛీ ఇదిపాముగాదు, త్రాడేఅని భ్రాంతినశించినట్లు) తాను జీవుడనుభ్రాంతిలేనిజ్ఞానికిబంధమోక్షములు లేవు. [శ్రుతి. అవృత్తేస్సదసత్త్వాభ్యాం వక్తవ్యేబంధమోక్షణే। నావృత్తిర్బ్రహ్మణః కాచి-దన్యాభావా దనావృతమ్॥]తాత్పర్యము.సంకల్పముశూన్యమగుటవలనబంధమోక్షములు లేవు. బ్రహ్మము అవిద్యోపాధిలేనిదై సంకల్ప శూన్యమగు వస్తువుగాన దానికి బంధమోక్షములు లేవు. ఈబంధమోక్షములు అవిద్యాభ్రాంతివలన గలుగునట్టివిగాని సతముగా పరబ్రహ్మ మగు ఆత్మకు బంధమోక్షములు లేవు.[శ్రుతి॥అస్తీతి ప్రత్యయో యశ్చ - యశ్చ నాస్తీతి వస్తుని। బుద్ధే రేవ గుణా వేతౌ-నతు నిత్యస్యవస్తునః॥] తాత్పర్యము. సాధారణముగా మనకండ్లకు కనబడు వస్తువులను (ఉన్నది లేదు) అని నిశ్చయించుట బుద్ధియొక్క వృత్తియే గాని సాక్షిమాత్ర స్వరూపు డగు ఆత్మసంబంధ మైనది గాదు. ఆత్మ బుద్ధిరూపుడు గాడు కాబట్టి (అస్తి నాస్తి) ఉన్నది లేదు అని నిశ్చయించు వ్యవహారములు ఆత్మకు లేవు.[శ్రుతి॥ అతస్తౌ మాయయాక్లిప్తౌ - బంధమోక్షౌ న చాత్మని॥] తాత్పర్యము. కాబట్టి మాయవలన గలిగినటువంటి బంధమోక్షము పరబ్రహ్మమగు ఆత్మకు లేవు.[శ్రుతి॥ నిష్కళే నిష్క్రియే శాంతే - నిరవద్యే నిరంజనే । అద్వితీయే పరే తత్వే - వ్యోమవత్ కల్పనా కుతః॥] తాత్పర్యము. ఆకాశము

రీతిగా నిరాకారమై అవయవములు లేనిదై ఏయొక్క వ్యాపారములున్ను లేనిదై నిర్గుణమై చలనము లేనిదై ఉపశాంతబోధస్వరూపమై దోష రహితమై మాయామలము మొదలగు పంచమలములు లేనిదై తనకు రెండవవస్తువు లేనిదై ప్రకృతికంటెను వేఱై యుండు పరబ్రహ్మమునందు బంధ మోక్షము లనెడు కల్పనలు యెట్లు కలుగును? ఎన్నటికిన్ని కలుగజాలదు. సుమా. [శ్రుతి న నిరోధో న చోత్పత్తి-ర్నబద్ధో నచ సాధకః । నముముక్షు ర్నవై ముక్త-ఇత్యేషా పరమార్థతే త్యుపనిషత్॥] తాత్పర్యము. నాశము ఉత్పత్తి సంసార బంధము మొదలగునవి బ్రహ్మమునకు లేవు కాబట్టి బ్రహ్మస్వరూపు డగు బ్రహ్మజ్ఞానికిన్ని పై జెప్పినట్టి ఉత్పత్తినాశములు సంసారబంధము మొద లైనవి లేవు. సంసారబంధము లేకపోవుటవలన బ్రహ్మానుభవముగల బ్రహ్మ జ్ఞానికి శ్రవణమననాదిసాధనము లక్కర లేదు. సాధనచతుష్టయసంపత్తియు అతనికి అక్కర లేదు. అజ్ఞానము, కామము, కర్మాదులును నివృత్తిజేసికొను వాడే ముక్తుడనబడును. బ్రహ్మజ్ఞానికి అజ్ఞానము, కామము, కర్మములు లేవు గనుక తాను వానిని నివృత్తి చేసికొనవలయు నను వ్యవహారములు లేదు; అందువలన తాను ముక్తుడను భ్రాంతియు తనకు లేదు. అజ్ఞానభూమి యందు సంచరించువారే సకలలౌకికవైదిక కర్మములు వర్ణాశ్రమాచార ములున్ను గలదు గాని జ్ఞానభూములయందు సంచరించు బ్రహ్మజ్ఞానులకు పైజెప్పిన వ్యవహారము లేదిన్ని లేవు సుమా. [శ్రుతి హరిః ఓంతత్ సత్ బ్రహ్మా ర్పణమస్తు-భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః॥] తాత్పర్యము. ఈ ఆత్మోపనిషత్తు సంపూర్ణముగా ముగిసెను. ఇట్లు ఈ ఉపనిషత్తు అంతములో (భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః) అనెడు ఈ శాంతివాక్యమును మూడుమార్లు చెప్పవలసి నది, మఱియు పుత్రా! శుకా! ఆణవ కార్మిక మాయిక మాయేయ తిరో

పంచమలములు.

ధానములను పంచమలములు ఏదియనగా; (1) బ్రహ్మజ్ఞానము పలుమాఱు పుట్టుచుండగా దాని మఱుగుపఱచునది ఆణవమలము. (2) వేదాంతవిష యంబులను పెద్దలు బోధించు చుండగా దానియందు బుద్ధి నిశ్చలముగా నిల్పక పరాముఖముగా నుండుట కార్మికమలము. (3) ఒకప్పుడైనను బ్రహ్మమున్నదను జ్ఞానము పుట్టకుండుట మాయికమలము. (4) సచ్చిదా

నందపరబ్రహ్మమునందు అసత్యబుద్ధిని పుట్టించి తదన్యంబులగు దేవతాంతర మంత్రాంతర మతాంతరము లను సత్యములను బుద్ధి పుట్టించుట తిరోధానమలము. (5) సదా పాపకార్యములందే ఇచ్ఛగలిగి యుండుట మాయేయమలము; ఈ పంచమలములు లేనివారే బ్రహ్మజ్ఞానులు గాని

అజ్ఞాన భూములు.

తక్కినవారు బ్రహ్మజ్ఞానులు గాజాలరు. మఱియు బీజజాగ్రము. జాగ్రము, మహాజాగ్రము, జాగ్రత్స్వప్నము, స్వప్నము, స్వప్నజాగ్రము, సుషుప్తి అని అజ్ఞానభూములు యేడు గలవు. అవి యెట్లనగా; (1) బీజజాగ్రము అనగా; శుద్ధనిర్గుణ నిరాకార సచ్చిదానంద పరబ్రహ్మమునందు గలిగినట్టి అవ్యక్తమగు మూలప్రకృతి యనెడి తెలివియే బీజజాగ్ర మనబడును. (2) జాగ్రము అనగా; ఆ తెలివి ప్రపంచాభిముఖమై నేనను అభిమానము గలదియై సంకల్పసహితమై యుండుట జాగ్ర మనబడును; దీనినే మహత్తు అనబడును. (3) మహాజాగ్ర మనగా; ఆ తెలివియే నానావిధ నామరూపములుగా జీవేశ్వర జగత్తులుగానోపజేయుచు నేను నాదియనెడి అహంకార మమకారములే స్వరూపములుగా గలిగియుండుటే మహాజాగ్ర మనబడును; దీనినే అహంకారమనబడును. (4) జాగ్రత్స్వప్న మనగా; జాగ్రదావస్థయందు తానుజూచినవి, చూడనివి అగునట్టి సకలవస్తువులను మనస్సునందు సంకల్పించుకొని మనోరాజ్యము చేయుటజాగ్రత్స్వప్నమనబడును (5) భోజనముచేసి నిద్రించుచు స్వప్నమున జాగ్రదావస్థయందు దాను జూచినదానినన్నియు మనస్సున సంకల్పించుకొని మనోరాజ్యము చేయుట స్వప్న మనబడును (6) స్వప్నజాగ్రము అనగా; మునుపుజాగ్రదావస్థయందు దానుజూచిన దానిని మఱచి మరల దానిని స్వప్నమున జ్ఞప్తికి తెచ్చుకొనుట స్వప్నజాగ్ర మనబడును. (7) సుషుప్తి అనగా; ప్రపంచమును, దానియందలి పదార్థములును యేదిన్ని బొత్తిగా జ్ఞప్తికి రాక గాఢాంధకారము మూసుకొనియుండు నిద్రావస్థయే సుషుప్తి యనబడును, ఈ యేడున్ను అజ్ఞానభూములు. వీనియందు సంచరించు

జ్ఞాన భూములు.

వారు జనన మరణ ప్రవాహములో దగిలి అల్లాడుచుందురు. మఱియు శుభేచ్ఛ, విచారణ, తనుమానసి, సత్త్వాపత్తి, అసంసక్తి, పదార్థభావన

తుర్యములనియేడు జ్ఞానభూములుగలవు. అవి యేవియనగా; (1)శుభేచ్ఛ అనగా; దుర్జనసహవాసమును విడిచిపెట్టి మోక్షమును పొందవలయునని ఆశ గలుగుట. (2) విచారణ అనగా; సజ్జనసహవాసము చేసి వారు బోధించునీతివాక్యములవలన వేదాంతశాస్త్రములు చదివితత్త్వవిచారణ చేయుట. (3) తనుమానసి అనగా; అట్లు తత్త్వవిచారణ చేసి బ్రహ్మము సత్య మనియు, తక్కిన తనుకరణ భువన భోగములన్నియు అసత్యము లనియు తెలిసి దేహాది సకలప్రపంచంబునందు ఆశ విడిచిమహావైరాగ్యముతో కామక్రోధలోభ మోహాదులను దెగనఱికి సదా పరబ్రహ్మమును పరోక్షముగా ధ్యానించు చుండుట. (4) సత్త్వాపత్తి అనగా; (తత్త్వమసి)అనెడు మహావాక్య విచారణ చేసి దేహేంద్రియ ములకు సాక్షిగా నుండు ఆత్మస్వరూపు డగు తానే పరబ్రహ్మ మనియు, పరబ్రహ్మమే తాననియు తెలిసి అపరోక్షజ్ఞాని యగుచు సదా (అహం బ్రహ్మాస్మి)అనుచు ఆత్మానుసంధానముం జేయుచుండుట. (5) అసంసక్తి యనగా; అట్లు ఆత్మయే సత్య మని యెఱింగి ఆత్మానుసంధానమును జేయుచు అసత్యము లగు దేహాదిప్రపంచమును మఱచిపోవుట అనగా, సంకల్పశూన్యముగా నుండుట. (6) పదార్థభావనఅనగాసముద్రమునకు వేఱుగా తరంగంబులు లేనట్లు ఆత్మస్వరూపు డగు దాను తన కన్యముగా ప్రపంచము లేదనియు ఈ ప్రపంచంబు తన యందు కల్పితం బగుచు దోచుటవలన ఇది మిథ్య యనియు నిశ్చయించి సదా త్రిపుటిరహితు డగుచు సకలదృశ్యములను మఱచి సాక్షిమాత్రుడై ఆనందించు చుండుట;దీనినే జీవన్ముక్తి యనియు,తుర్యావస్థ యనియు జెప్పుదురు. (7) తురీయము అనగా; ఆకలి దప్పులు మొదలగు యేవికారములు లేక అన్నపానాదులనువర్జించిసకలప్రపంచవాసనలునశించి ప్రాణవాయువును సహస్రారమందు జేర్చి ఇట్టట్టు గదలకపట్టికుంభించి నిలిపి కేవలపరబ్రహ్మము తానుతానై సదా నిర్వికల్పసమాధియం దుండుట; దీనినేకొందరు విదేహముక్తి యని జెప్పుదురు అయినను యదిసరికాదు, ఘటము పగిలినంతనే ఘటాకాశము మహాకాశములో గలిసి యేకమగునట్లు, ప్రారబ్ధకర్మము నశించి నంతనే దేహమున్ను జీవోపాధిన్ని నశించి ప్రత్యగాత్మ పరబ్రహ్మము నం దైక్యమగుటే విదేహముక్తి యనియు,విదేహకై

వల్యమనియు జెప్పబడును. శుభేచ్ఛ, విచారణ, తనుమానసి అనెడి ఈ మూడుజ్ఞాన భూములందు సంచరించువారు అభ్యాసులు గాన వారికి జగత్తు విషయ రూపముగా దోచుటవలన అది జాగ్రదావస్థ యనబడును. తక్కిన నాలుగుభూములందు సంచరించువారు ఆరూఢులనియు, అనుభవజ్ఞానులని యు జెప్పబడును. అందులో సత్త్వాపత్తియనెడు జ్ఞానభూమియందు సంచరించు వారికి జగత్తు సంకల్పరూపముగా దోచుటవలన అది స్వప్నావస్థ యనబడును. సంసక్తియనెడి జ్ఞానభూమియందుసంచరించువారికి జగత్తుతోచక పోవుటవలన అది నిద్రావస్థ యనబడును. పదార్థభావన యనెడి జ్ఞానభూమి యందుసంచరించువారికి జగత్తు చిన్మాత్రముగా దోచుటవలనఅదితుర్యావస్థయనబడును. తురీయము అనెడిజ్ఞానభూమియందు సంచరించువారికి(ద్రష్ట దృక్కు దృశ్యము లనెడి) త్రిపుటి దోచక సత్తామాత్రముగా దోచుటవలన అదితుర్యాతీత మనబడును. శుకా! జాగ్రత్తగా నేను జెప్పబోవుదానిని విను మని యిట్లనియె. మొదటి మూడు జ్ఞానభూములయందు సంచరించుచు మరణించినవారు ఉన్నతమైనపదవులను జేరిఅచ్చటసకలసుఖంబు లనుభవించి మఱల భూలోకమున జన్మించి, మెల్ల మెల్లగా క్రమేణానాలుగవభూమి మొదలు యేడవ భూమివఱకు దేనినైనను జేరి జీవన్ముక్తులగుచు మరణించినతర్వాత విదేహకైవల్యముబొందగలరు; గాని, ఆవల జననమునకును మరణమునకును రాజాలరు. మొదటిభూమి యగుశుభేచ్ఛ యందు జేరుటయే బహుకష్టము; మొదటిభూమిలో జేరినయెడల తర్వాత క్రమేణముక్తిపొందగలరు; కాబట్టి అట్టివారికి ముక్తి కరతలామలకముగా

చతుర్విధబ్రహ్మజ్ఞానులు.

నుండును. జీవన్ముక్తులకు బ్రహ్మజ్ఞానులు, బ్రహ్మవిత్తు బ్రహ్మవిద్వర బ్రహ్మవిద్వర్య బ్రహ్మవిద్వరిష్ఠు లని నలుగురు గలరు. (1) బ్రహ్మవిత్తులు, లోకోపకారార్థముగా సకలసత్కర్మములు జేయుచు గృహస్థాశ్రమమం దుండుచు సదా శిష్యులకు వేదాంతశాస్త్రములు బోధించు చుందురు, లేక సన్న్యాసమునైనను పొంది యుందురు; వీరు సత్త్వాపత్తియనెడు నాలుగవ జ్ఞానభూమిలో సంచరించు చుందురు. [పద్యము॥ లేదని యెవ్వరి నడుగరు। రాదని చింతింపరోరులు రప్పించినచో। కాదని యెద్దియు మానరు। భేద మ్మూహించరు లేక క్రీడింత్రు మదిన్॥] అనునట్లు ఈ బ్రహ్మవిత్తు లగు జ్ఞానులు

తమకు దొరకని వస్తువులను గోరజాలరు, అయ్యో అవి దొరకలేదే అని చింతింపరు, ఇకమీద దొరకబోవు దానికై యెదురుచూచుచు అపేక్షచేత కాచియుండరు, దైవాధీనముగా ప్రారబ్ధ కర్మానుసారము తమకు లభించినవానిని అనుభవించుచుందురు, ఎండవెన్నెలవలెనొచ్చినను చచ్చినపీనుగు మరల బ్రతికి సంచరించుచున్నను ఆకాశమందుండి అమృతము వర్షముగాఁగురిసినను ఇవియన్నియు అతిశయముగా దలపజాలరు. (2) (భిక్షాన్నం దేహరక్షార్థమ్) అనునట్లు దేహము సంరక్షించుటకుగాను భిక్షమెత్తిన అన్నమును భుజించి ఏకాంతస్థలమును జేరి బ్రహ్మనిష్ఠ జేయుచుండు వారే బ్రహ్మవిద్వరులు; వీరే ఐదవజ్ఞానభూమి యగు సంసక్తియందు సంచరించువారు. (3) బ్రహ్మవిద్వరీయులు, అనగా ఏకాంతస్థలమునందు జేరి బ్రహ్మనిష్ఠ జేయుచు శిష్యులు మొదలైనవారు మేలుకొలుపగా లేచి అన్నపానాదుల గోరువారు. బ్రహ్మవిద్వరీయు లనబడుదురు; వీరే ఆరవజ్ఞానభూమియందు సంచరించువారు. (4) సదా నిర్వికల్ప బ్రహ్మనిష్ఠలో నుండుచు తానుగానైనను నిష్ఠ విడిచి లేవక, లేక శిష్యులు మేలుకొలిపినను లేవక అన్నపానాదుల వర్జించి ప్రపంచస్మరణలేక సదా సమాధినుండువారు బ్రహ్మవిద్వరిష్ఠు లనబడుదురు; వీరే ఏడవజ్ఞానభూమియందుసంచరించువారు. అయినను ఈనలుగురున్ను బ్రహ్మపరోక్షజ్ఞానులే గాన ఈ నలుగురికిన్ని ముక్తియందు యెంతమాత్రమున్ను భేదము లేదు సుమా! అని సర్వమును బోధించి శుకునిం జూచి వేదవ్యాసుం డిట్లనియె. ఈ జీవన్ముక్తులగు బ్రహ్మజ్ఞానులుపంచదశ జ్ఞానయోగాంగములతో జ్ఞాన

పంచదశజ్ఞానయోగాంగములు.

యోగంబు సాధించు చుందురు. ఎట్లనగా; (1) యమము–అనగా; ఆకాశాది పంచభూతములున్ను, శరీరత్రయమున్ను, జ్ఞానేంద్రియకర్మేంద్రియాదిసకల తత్త్వములున్ను సర్వము పరబ్రహ్మమనియు, ఆపరబ్రహ్మమే తాననియు దలంచుటయమమనబడును. (2) నియమము–అనగా; దేహేంద్రియంబులకు సకలమునకు తాను వేఱైవిలక్షణుడై సాక్షిమాత్రముగా నుండువాడనియు, ఈ యింద్రియ వ్యాపారములున్ను సకల సుఖదుఃఖములున్ను తనకు లే

వనియు, బ్రాహ్మణాదిజాతులు శరీరత్రయము నామరూపక్రియలు త్రిగుణంబులు తనకు లేవనియు తెలిసి సర్వకాలసర్వావస్థలయందును తాను బ్రహ్మానందసాగరములో మునిగియుండుట నియమమనబడును. (3) త్యాగము-అనగా; దేహేంద్రియంబులు తాను గానని వానియందు అభిమానమును లేకుండుట త్యాగమనబడును. (4) మౌనము అనగా; మనోవాక్కులచేత ఇట్టిదట్టిదని వూహించి చెప్పరానట్టి పరబ్రహ్మమే తానని తెలిసి పలుమాఱు వృథాగా మాట్లాడుచుండక మితభాషియై తాను మాట్లాడినప్పటికిన్ని మాటలాడితినని యుందలంచక ఏ తలంపులు లేక నిస్సంకల్పుడై నిరంతరము బ్రహ్మానందామృతమును పానము జేయుచుండుట మౌనమనబడును. (5) దేశము-అనగా; ఎక్కడ మనస్సు నిల్పినమాత్రమున సకలేంద్రియ వికారగుణములు నశించి జనన మరణ తాపత్రయసుఖదుఃఖాదులు నశించి తాను సదా బ్రహ్మస్వరూపుడగుచు ఆనందించుచుచుండునో ఆ స్థలమే దేశమనబడును. (6) కాలము-అనగా; ప్రపంచ సృష్టిస్థితిసంహారముల సంబంధము లగు భూత భవిష్యత్తు వర్తమానముల నెడు త్రివిధకాలములను మీఱి ప్రపంచాతీతముగా నుండు పరబ్రహ్మమే కాలమనబడును. జ్ఞానయోగి అట్టి కాలస్వరూపమగు పరబ్రహ్మము తానై దశవిధప్రళయ కాలములకు లోబడక యేకరీతిగా స్వయంప్రకాశముగా వెలుగుచుండును. (7) సుఖాసనము-అనగా; ఏది త్రికాలములందు నాశము లేక సిద్ధముగా నుండునో ఆ పరబ్రహ్మమే ఆత్మస్వరూపుడగు తానని అపరోక్షజ్ఞానము గలవాడై సదా ఆబ్రహ్మమే తానై యుండుట, ఆసనమనబడును. (8) మూలబంధము-అనగా అష్టపాశబంధములకు కారణముగా నుండు మూలప్రకృతి యనెడు మాయయే మూలబంధమనబడును; ఏ పరబ్రహ్మమును దర్శించిన మాత్రమున ఈమూలప్రకృతి యనెడి మూలబంధము తనకు తానే వీడిపోవునో, ఆ పరబ్రహ్మమే మహామూలబంధమనబడును. (9) దేహసామ్యము-అనగా; సముద్రమునందు గలసిన నదులవలె బ్రహ్మానంద సాగరంబున పదునాలుగు యింద్రియములయొక్క వృత్తులు జేరిలయించి తన్మయంబై సమరసము గలిగియుండుటే దేహసామ్యమనబడును. (10) దృక్కు-అనగా; భూచరి ఖేచరి అంతర్లక్ష్యము షణ్ముఖి శాంభవి

పంచజ్ఞానముద్రలు.

అనెడు జ్ఞానముద్రలందు దృష్టినిలుపుట. ఎట్లనగా; (1) జ్ఞానభూచరిముద్ర

అనగా; బాహ్యేంద్రియంబులగు శ్రోత్ర త్వక్కు నేత్ర జిహ్వా ఘ్రాణము లనెడు జ్ఞానేంద్రియముల యొక్కయు, వాక్కు పాణి పాద గుహ్య గుదము లనెడి కర్మేంద్రియముల యొక్కయు, విషయములగు శబ్దస్పర్శ రూప రస గంధవచన దాన గమన విసర్జనానందములందు లక్ష్యము నిలుపుట బాహ్య లక్ష్యమనియు, భూచరియనియు జెప్పబడును. (2) ఖేచరి అనగా; అంత రింద్రియంబు లైన మనోబుద్ధి చిత్తాహంకారవృత్తు లగు సంకల్ప నిశ్చయ చంచల కర్తృత్వములందు లక్ష్యమునిలుపుట ఖేచరియనబడును. (3) మధ్యలక్ష్యమనగా, బాహ్యేంద్రియంబులగు జ్ఞానేంద్రియ కర్మేంద్రియంబులందును, అంతరింద్రియంబు లగు మనోబుద్ధి చిత్తాహంకారంబుల విషయంబులందును లక్ష్యమునిలుపుటమధ్యలక్ష్యమనబడును. (4) షణ్ముఖి అనగా; ఐదు జ్ఞానేంద్రియంబులందును, మనస్సునందును ఈ ఆరునందు లక్ష్యమునిల్పుట, షణ్ముఖిముద్ర యనబడును. (5) శాంభవి అనగా; పై జెప్పిన నాలుగులక్ష్యములను ఒక్కటిగా జేర్చి అంతర్బాహ్యములందు స్వయంప్రకాశముగా వెలుగుచుండెడు పరబ్రహ్మమగు కేవలసాక్షిమాత్ర మాత్మయందు లక్ష్యమునిలుపుట శాంభవీముద్రయన బడును; ఈశాంభవీ ముద్రయే అన్నిముద్రలలోపల శ్రేష్ఠము; ఇదే పరమదృక్కు అనబడును; దీనినిసాధించువారే నిజమైన బ్రహ్మజ్ఞానులుగానితక్కిన వారుగాజాలరు. [శ్రుతి॥ ద్రష్టృదర్శనదృశ్యానాం-విరామో యత్రవా భవేత్। దృష్టిస్తత్రైవ కర్తవ్యం- ననాసాగ్రావలోకనమ్.] అనునట్లు, (ద్రష్ట దృక్కు దృశ్యములు) అనగా; సకలము జూచుచుండు జీవుడు, జీవసంబంధ మగు జ్ఞానము, జీవునికి దోచు చుండు సకల చరాచరప్రపంచంబు ఈమూడున్ను యెదుట లక్ష్యముంచిన మాత్రమున లయించునో అదియే పరమదృక్కు అనియు, పరమ ఉత్తర శాంభవీముద్ర యనియు జెప్పబడును.

త్రివిధదృష్టులు.

మఱియు (1) బహిర్లక్ష్య మనగా నేత్రములును దెఱచుకొని మనస్సును చంచలము లేకుండానిలిపి యెదుటనుండుయేదైననొకదృశ్యవస్తువు నందు దృష్టినిలిపి చూచుచుండుట. (2) మధ్యలక్ష్యమనగా నేత్రములను దెఱచిచిత్తమును అచంచలముగాఏకాగ్రముగానిలిపిభ్రూమధ్యంబునందు

దృష్టినిలిపి బహువిధ చిత్కళలను జూచుచుండుట; ఇందు (దర్శనమునందు)
అనగా నేత్రములందే లక్ష్యముంచి చూచుటవలన ఇది మధ్యలక్ష్యమన
బడును. (౩)అంతర్లక్ష్యముఅనగా; భ్రూమధ్యంబున కంతరంబున లక్ష్యము
నిలిపి అక్కడ నుండు వింతలన్నియు జూచుచుండుట; ఇందు ద్రష్టయందు
లక్ష్యముంచి చూచుటవలన దీనిని అంతర్లక్ష్యమనియు, పూర్వశాంభవీ
ముద్ర యనియు జెప్పబడును; ఈ మూడువిధములగు లక్ష్యములును
అభ్యాసులగు తారకయోగము సాధించువారిమార్గములు. ఐతేఅమనస్క
జ్ఞానయోగులకు ఈ మూడులక్ష్యములు పనికిరాజాలవు. కేవలముఆరూఢ
జ్ఞానులగు అమనస్కయోగులకు (ద్రష్ట దృక్కు దృశ్యములు) చూచువాడగు
జీవుడు, వానిచూపులు, వానిచూపులకుకనబడు నానావిధరూపములు ఇవి
యే పరబ్రహ్మమునందు లయమగుచున్నదో, ఆ కేవలసాక్షిమాత్ర పర
బ్రహ్మమగు ఆత్మయందే దృష్టిని జేర్చి తన్మయంబుగా నుందురు గాని
తారకయోగులరీతిగా భ్రూమధ్యంబునందు దృష్టి నిలుపజాలరు. ఈపరమ
దృక్కుస్థానమే ఉత్తరశాంభవీముద్ర, జ్ఞానశాంభవీముద్రయనబడును. (11)
ప్రాణాయామము అనగా; జ్ఞానేంద్రియంబులైదింటిని కర్మేంద్రియంబు
లైదింటిని, అంతఃకరణ చతుష్టయమును, పంచప్రాణ వాయువులును
మొత్తము ౨౪-తత్త్వములనున్ను, సకలచరాచరములతో గూడిన ఈ
ప్రపంచమున్ను పరబ్రహ్మముగాను ఆపరబ్రహ్మమే తానుగాను భావించి
స్వస్వరూపమునకంటె అన్యమేదిలేదనిఅఖండవృత్తిగలవారై సాక్షిమాత్రు
లై ఆనందించుటప్రాణాయామమనబడును. (1)మనస్సునకు బాహ్యాంతరం
బులందు కనబడుచుండు సకలదృశ్యపదార్థములును, కామక్రోధాదులును
ఇవి ప్రకృతికల్పితములు గావున ఇవితానుగాననినిషేధించుటే రేచకమన
బడును. (2) అజ్ఞాన విపరీతసందేహములు లేకుండా బ్రహ్మమే నేనని యెరు
గుటే పూరకమనబడును. (౩)తర్వాతసంకల్పవికల్పములులేక సకలదృశ్య
ముల మఱచి నిర్వికల్పముగా కేవల ప్రజ్ఞామాత్ర పరబ్రహ్మముతానుగా
నుండుటే కుంభకమనబడును; ఇదేజ్ఞానులుజేయు ప్రాణాయామముగాని
కర్మయోగులవలె ముక్కులో నుండు ప్రాణవాయువు బిగబట్ట జాలరు.
(12) ప్రత్యాహారము అనగా; శాంతశమదమాది సకలసద్గుణంబులను.

కామ క్రోధ లోభ మోహాది సకలదుర్గుణములను, ఈ సర్వమును పరబ్రహ్మముగా దలంచుట ప్రత్యాహార మన బడును. (13) ధారణ అనగా; [శ్రుతి॥ యద్య త్పశ్యతి చక్షుర్భ్యాం - తత్త దాత్మేతి భావయేత్।యద్యత్ స్పృశతి హస్తాభ్యాం - తత్త దాత్మేతి భావయేత్-యద్య చ్ఛృణోతికర్ణాభ్యాం - తత్తదాత్మేతి భావయేత్।] అనెడు కైవల్యోపనిషత్తు రీతిగాను; [శ్లో॥ మనసా వచసా దృష్ట్యా-గ్రహ్యతే న్యై రపీంద్రియైః। అహ మేవనమత్తోన్య-దితిబుధ్యధ్వమంజసా।] అనెడు శ్రీభాగవతశ్లోకరీతిగాను మనకన్నులకు కనబడునది. చేతుల చేత తాకబడునది, చెవులచేత వినబడునది మొదలగు సర్వంబును; అనగా మనస్సునకు గోచరించు సకలంబును పరబ్రహ్మ మని భావించుట ధారణ యనబడును. (14) ధ్యానము అనగా; [శ్రుతి॥ సోహం చిన్మాత్ర మే వేతి చింతనం ధ్యాన ముచ్యతే.] అనెడి త్రిశిఖిబ్రాహ్మణోప నిషత్తురీతిగా దేహేంద్రియాది జడ తత్త్వములును నేను గాను, ఈ దృశ్యము లగు వీనిని తెలుసుకుచుండు సాక్షిస్వరూపమగు నేనే ఆ పరబ్రహ్మమనిదలంచు (సోహంభావమే) ధ్యానమగును. (15) సమాధి అనగా; [పద్యము॥ సర్వావస్థలయందును। సర్వంబును బ్రహ్మ మనుచు సతతము గనినన్।సర్వవికృతిరహిత సహజ। నిర్వాణ సమాధి యగు వినిర్మలరూపా।] అనెడి సీతారామాంజనేయ సంవాద మనెడి శాస్త్రములో నుండు పద్యమురీతిగా, జాగ్రత స్వప్నము సుషుప్తి తుర్య మనెడు నాలుగవస్థలున్ను, ఆ యవస్థలందు దోచెడి సకల ప్రపంచభోగ్య భోగసాధన శూన్య సాక్షాత్కారము లనెడు స్థూల సూక్ష్మ కారణశరీరములు, ఆత్మ ఇవి యన్నియు[శ్రుతి॥ నేహనానాస్తి కించన, సర్వం ఖల్విదం బ్రహ్మ।] అనునట్లు సకలమున్నుపరబ్రహ్మమనుచుసదా భావించు చుండుటే సహజ నిర్వాణ సమాధి యనబడును అనుచు వేద వ్యాసుండు శ్రీశుకులవారికి నిట్లనియె పుత్రా! ఇదివరకు నీకు పంచదశ జ్ఞానయోగాంగముల నెల్ల బోధించితిని, ఇకమీద జీవన్ముక్తి రహస్యంబగు సోహంభావ మనెడిహంస స్వరూపసంచారరహస్యంబును ఆత్మసాక్షాత్కారంబును బోధించెదను శ్రద్ధ గలవాడవై వినుమని విశదంబుగ ఆ రహస్యముల చెప్ప నారంభించెను. [పద్యము॥ దేహం బనియెడు పురవున। నూహించును బుధుడు దాననుండుట గాఢ। స్వాహా ప్రియుక్రియ బురుషుడు। సోహ మనిన దద యతని గనుటగుచ్] అనుచు భారతమునందు

అనుశాసనికపర్వంబున ౮-వ ఆశ్వాసములో హరసనత్కుమారసంవాదంబునందు జెప్పబడిన పై పద్యమురీతిగా ఈ దేహంబున ఇడా పింగళ



శ్రీ వేదవ్యాసమహాఋషి.



శ్రీ శుకమహాఋషి.

శ్రీ వేదవ్యాసులు శుకులవారికి ఆత్మసాక్షాత్కారమును బోధించుట.

యనెడి సూర్యచంద్రులనాడుల మార్గమున షడాధారములందు దినమొక్కటింటికి ౨౧౬౦౦ సార్లు ఆరోహణ అవరోహణము లనెడు రేచకపూర్వకంబులద్వారా (సోహమని అజపగాయత్రి యనెడి జ్ఞానగాయత్రిని) ఈ జీవాత్మ తనకు తానే (నేనే బ్రహ్మము నేనే బ్రహ్మము) అని జపించుకొను చుండును, ఇదే సోహంభావరస్యము; సద్గురుగోప్యము; ఇదే ఆత్మారామధ్యానము; ఇదే బ్రహ్మైక్యకారణము; ఇదేపరమహంస లగు బ్రహ్మజ్ఞానుల ఆత్మానుసంధానరహస్యము. ఈ మంత్రమునకు సప్తకోటి మహామంత్రములున్ను సరిగావు, కాబట్టి నీవు నడుచుచు వినుచు చూచుచు సకలకార్యములు చేయుచున్నను సదా ఈ సోహం భావమునందు హంసతోడ నీ మనస్సు సంచరించుచుండుటే సవికల్ప సమాధి యనియు,

సహజసమాధి యనియుం జెప్పంబడును చూడుము, అని సోహంభావ
రహస్యమును బోధించి తర్వాత వేదవ్యాసులు శుకులకు ఆత్మసాక్షా
త్కార మగు నిర్వాసనా వశాన చిన్ముద్రను కనుసన్న జేసి అభినయించి
చూపి, పుత్రా! రజ్జు సర్పమువలె మాయాభ్రాంతిచే నీచు ఈ దేహేంద్రి
యాది సకల ప్రపంచము మిథ్య యని తలంచి ఆత్మస్వరూపుడ వగు నీవే
పరబ్రహ్మమని దృఢనిశ్చయమును జెంది సదా ఈ చిన్ముద్రయందే నిలిచి
కేవలసాక్షిమాత్ర బ్రహ్మముగా నుండుము, ఇదే నిర్వికల్ప సమాధియని
బ్రహ్మజ్ఞానంబును సంపూర్ణముగా బోధించినంతనే శ్రీశుకులవారు మహా
దీర్ఘవైరాగ్యముతో సదా సోహంభావమందుండుచు ఏకాంతమున చిన్ముద్ర
సాధించుచు బ్రహ్మానంద స్వరూపులై యుండెను. ఇట్లు కొన్నాళ్లు గడ
చిన వెనుక శుకులవారు మరల తన తండ్రియగు వేదవ్యాసునిం జూచి,
తండ్రీ! బ్రహ్మజ్ఞాన విషయంబులో నింకను నాకు సందేహము లున్నవి
అని చెప్పగా వ్యాసుండు చిఱునవ్వు నవ్వుచు శుకునిం జూచి యిట్లనియె.
పుత్రా! నీవు విదేహ దేశపు రాజగు జనకమహారాజు నొద్దకుం బోయి
అతనిని దర్శింపుము, అతడు నీ సందేహములను దీర్చగలడు, అతని ప్రభావ
మును జెప్పుచున్నాను వినుమని యిట్లనియె. జనకమహారాజు మహా

జనకమహారాజు కథ.

బ్రహ్మజ్ఞాని. అతడు నీయొక్క ముత్తాత యగు వసిష్ఠ మహాఋషియొద్ద
వేదాంత కాలక్షేపము వినుచుండును. అట్లు కాలక్షేపము వినుచుండు
నప్పుడు సకలమైన ఋషులును సన్న్యాసులును అచ్చటికి వచ్చి ఆ కాల
క్షేపమును వినుచుందురు. వసిష్ఠమహాఋషి వారందరు వచ్చి కాచియుండి
నను జనకమహారాజు వచ్చునంతవఱకు అతనిని యెదురు చూచుచుండి
అతడు వచ్చినతర్వాత కాలక్షేపము నారంభించు చుండును. ఇట్లుండగా,
ఆ కాలక్షేపమునకు వచ్చునట్టి మహాఋషులును సన్న్యాసులును ఒకరితో
నొకరు చెప్పుకొన్నదేమనగా; ఆహా! మనమందఱము నాశాపాశమును
కాల్చివేసి వనవాసము సేయుచు నిశ్చలముగా నున్నాము; మనము వచ్చిన
తోడనే ఈ వసిష్ఠులవారు కాలక్షేపమారంభించుట లేదు. జనకుడు రాజ్యా
పేక్ష గలిగి భార్యాబిడ్డలతో నుండు బద్ధసంసారి, అతడు వచ్చునంతవఱకు
కాచియుండి తర్వాత ఈ వసిష్ఠులవారు కాలక్షేప మారంభించుచున్నారు.

ఇందువలన మనకు అవమానముగదా! అని రహస్యముగా జెప్పుకొనుచు గుసగుస లాడుచుండిరి. ఆసంగతి వసిష్ఠులవారు యెఱింగి ఆహా! ఈ ఋషులు జనకునివైరాగ్యమును దెలియక బహుగర్వించి యున్నారు అని తనమదిలో దలంచుకొనుచు జనకమహారాజువచ్చినంతనె కాలక్షేపమారంభించి చెప్పుచు తన యోగమహిమవలన ఆ మిథిలాపురి యనెడి జనకుని పట్టణమును అగ్ని తగులుకొని రగులుకొనునట్లు చేసెను. అంత అగ్ని ప్రవేశించి ఆ రాజ్యమంతయు దహించుచుండగా ఆ రాజభటులు కాలక్షేపము జరుగుచుండుచోటికి పాఱివచ్చి హాయని యెలుగెత్తి యేడ్చుచు, రాజేంద్రా! మనపట్టణ మంతయు అగ్నిపట్టినదై భస్మముగాబోవుచున్నది. అంతఃపురమంతయు అగ్ని యంటుకొని రగులు చున్నది. అంతఃపురస్త్రీలున్ను బిడ్డలున్ను అల్లాడుచున్నారు. పట్టణమందలి ప్రజలందరు భస్మముగా దహించిపోవు చున్నారు. మేము మాత్రము తప్పించుకొని మీతో విన్నవించుటకుగాను వచ్చినామని చెప్పుచుండగా ఆమాటలనులక్ష్యపెట్టవినక దీర్ఘవైరాగ్యముతో జనకమహారాజు తనఆచార్యులగువసిష్ఠమహాఋషి బోధించు వేదాంతవాక్యములను జాగ్రత్తగా వినుచుండెను ఇంతలో వసిష్ఠులవారు తన యోగశక్తివలన ఆ యగ్నిజ్వాలలు మెల్లగా కాలక్షేపసభకుకూడా వ్యాపించునట్లు చేసెను. అంత నా యగ్నిజ్వాలలు ఆ పట్టణమునుండి గుప్పు గుప్పు పొగ లెగయుచు మెల్ల మెల్లగా సభదగ్గిరకు వచ్చుచుండగా అచ్చటనున్న ఋషులున్ను సన్న్యాసులున్ను వారు [illegible] వారివారి కృష్ణాజినమున్ను దండకమండలువులున్ను ఎక్కడ కాలిపోవునో అని దిగులుపడి అవియెల్ల చుట్టి చంకలో బెట్టుకొని కాలక్షేపమునువినుచుండిరి. అంత అగ్నిజ్వాలలు సమీపమునకు రాగా రాగా వారు తాళజాలక చెప్పక లేచి పాఱిపోయిరి. అప్పుడు జనకమహారాజుమాత్రము కొంచమైనను చలించక దీర్ఘవైరాగ్యముతో ఆచార్యునియొద్ద కాలక్షేపమును వినుచుండెను. అంతలో రాజభటులు రాజేంద్రా! మే మెంత విన్నవించినను నిశ్చింతగా నున్నారే అయ్యో ఇదేమి యాశ్చర్యము, అనుచు ఆ రాజభటులు వసిష్ఠులవారినిం జూచి, స్వామీ గురువర్యా! అయ్యో అగ్నిజ్వాలలు వీచుచు వచ్చుచున్నదే! మాప్రాణములు పోవునట్లున్నదే!

అని యేడ్చుచుండగా అప్పుడు వసిష్ఠులవారు జనకమహారాజుం జూచి, రాజేంద్రా! నీపట్టణ మగు మిథిలాపురి కాలిపోవుచున్నది. శీఘ్రముగా లేచి పొమ్ము పొమ్ము; కాలిపోవకుండునట్లుగాను యేదైన నొక యుపాయ మును చేయుము. అని చెప్పగా, ఆ మాటలువిని జనకమహారాజిట్లనియె. [గీతపద్యము: ఒక్కడేనను దృష్ట యొలయదు గావున నేమియర్థములనులేమిలేదు కాల కొచ్చెమిథిలగాలదు నాకేని:దొక్కడైననింతనిక్కు కంబు.] [శ్లో: మిథిలాయాం ప్రదీప్తాయాం-నమే కించిత్ ప్రదహ్యతి:] అనునట్లు జనకమహారాజు వసిష్ఠులవారిని జూచి, స్వామీ! గురువర్యా! లోకమునందలి పదార్థములలో దేనియందును నాకు ఆశ లేదు. కాబట్టి ఈ వస్తువు నాకు గలదు. ఈవస్తువునాకు లేదనెడు కొంతలేదు. నాకు విషయంబులందు ప్రీతియున్నను గదా ఈవస్తువులు గలదు లేదనెడు భ్రాంతి నాకుగలుగును. నేను దేవర వారికటాక్షము వలన మహావైరాగ్యముతోనున్నాను గాన గలదు లేదను భ్రాంతి నాకు లేదు. మిథిలాపురి కాలిపోయినప్పటికిన్ని ఒకగడ్డిపోచైనను కాలిపోవునట్లు నాకు తోచలేదు స్వామీ! ఇది సత్యము. ఎవరికి లోకములోని వస్తువులందు ఆశయున్నదో వారికే ఆ వస్తువులు నశించునప్పుడు దుఃఖము గలుగును. "నిస్పృహస్య జగత్ తృణం భవతి" అనునట్లు ఆశ లేనివారికిజగత్తున్ను దీనిలోనినానావిచిత్ర పదార్థములున్ను ఒకగడ్డిపోచవలెదోచును: నాకు దేనిమీదను ఆశ లేదు. కాబట్టి యేది కగిలిపోవుచున్నదో,ఏదిరగిలిపోక యున్నదో నే నెఱుగను నా కక్కర లేదని చెప్పగా, అతనినిస్పృహ వైరాగ్యమునకు వసిష్ఠులవారు సంతోషించి మరల తన యోగమహిమ వలన ఆ యగ్నిని చల్లారునట్లు చేసెను. తర్వాత మిథిలాపట్టణంబు మును పటి వలెనే క్షేమముగా నుండునట్లు చేసెను. అట్లు అగ్ని చల్లారిన వెనుక సకలఋషులున్ను సన్న్యాసులున్ను మరల కాలక్షేపమును వినుటకు వచ్చిచేరిరి. అప్పుడు వసిష్ఠులవారు ఆఋషులను సన్న్యాసులనుజూచియిట్లనియె. ఓఅయ్యలారా! మీరిదివరకు మీకంటె ఆశాపాశమును కాల్చివేసిన వైరాగ్యపురుషులు లేరని తలంచి యుంటిరే? స్వల్పమైన కష్టాజినాదులును, దేహమును యెక్కడ కాలిపోవుచున్నదో అని అభిమానించి పాఱిపోతిరిగదా! ఇంతటి వారిని వైరాగ్యపురుషు లని యెట్లు చెప్పదగును! ఈ జనకుడు మహాచక్రవర్తి, తన దేశము భార్యాబిడ్డలు మొదలైనవి రగిలి

పోవు ననెడి అభిమానము లేక నిరాశతోడ యిక్కడనే యుండెను గాన ఇతడే మహావైరాగ్య పురుషుడు, ఇందువల్లనే ఇతడు వచ్చునంత వఱకు గాచియుండి కాలక్షేపము చెప్పు చున్నాను ఇకమీదనైనను మీరు మేమే సన్న్యాసులమను మీగర్వమును విడిచి సమదర్శనముగా సకలమును జూచుచుండు డని వారికి జ్ఞానవైరాగ్యమును బోధించు చుండెను; కాబట్టి శుకా ! ఆ జనకమహారాజు మహాజ్ఞాన సంపన్నుండు గాన నీవతని యొద్దకుం బోయినయెడల అతడు నీ సందేహములను దీర్చగలడు. నీవు పోవునప్పుడు అణిమాదిసిద్ధిని పొందియున్నామే అని గర్వించి ఆకాశగమనముగా పోవద్దు, భూమిమీద నడిచి మిథిలాపురికిం బోయి జేరుము. సకల సురముని గణవంద్యుండగు ఆ జనకమహారాజు నీయందు కరుణగలవాడై నీయొక్క సకల సందేహములను మాన్పగలడు. ఆ రాజేంద్రుని యెదుట

గురుమహిమ.

గర్వమును మోహమును విడిచిపెట్టి అతనిని గురుమూర్తిగా సేవింపుము. [పద్యము 'గురు డెవ్వడైననగుని। వ్వారవుపదేశించువాడె వేల్పుగ శ్రద్ధా। పరమతిగాతలయు జనన।మరణంబులు శ్రద్ధ లేని మనుజుం డెందున్.।] అనెడి భారత శాంతిపర్వము ౬-వ ఆశ్వాసములో చెప్పబడియుండు పద్యమురీతిగా, ఏ జాతివాడైనను బ్రహ్మజ్ఞానమును బోధించువాడే గురు డనడును. అతనిని మనుష్య మాత్రుడని తలంచరాదు. సాక్షాత్ పరబ్రహ్మముగా తలంచవలయును. [శ్లో॥ గురుర్న సస్యాత్ - స్వజనో న సస్యాత్ - పితా న సస్యాత్ జననీ న సస్యాత్। దైవం న సస్యాత్ నృపతిశ్చ సస్యాత్ - నమోచయేద్యస్సముపేత మృత్యుమ్॥]అను శ్లోకమురీతిగా పునర్జన్మకారణ మగు మృత్యువువల్లనుండి తన్ను దప్పించి మోక్షమునందు జేరుటకు వుపాయమును దెల్పనివారు గురువు స్వజనము, తల్లిదండ్రులు, దేవుడు, రాజు మొదలైన వారైనను వారివలన ప్రయోజనము లేదు, కాబట్టి మనము బ్రహ్మఋషులమనియు, అతడుఒక రాజనియు సామాన్యముగా నతని దలంపబోకుము. అతడుఎంతటిమహాత్ములచేతను బూజింప దగినవాడు, కాబట్టిఅతని యెదుటమిక్కిలిఅణకువగలవాడై యుండుముఅని జెప్పినంతనే శుకులవారు మంచిదనితండ్రియనుమతిని బొంది ప్రయాణమై పాదచారిగా నడచుచు మేరువు మొదలగు అనేక పర్వతములనుమహానదు

లనుదాటి భరతఖండంబును జేరి మార్గముగాబోవుచు దారిలో నెట్టి విచిత్ర వస్తువులు కనబడినను దాని లక్ష్యపెట్టి చూడక పోయి విదేహ దేశమునందు మిథిలాపురి యను పట్టణంబును జేరి అందు జనకమహారాజు వుద్యానవనంబును జేరి యచ్చట దాని ద్వారంబును దూరుచుండగా నచ్చటి ద్వారపాలకులు అతని నడ్డగించిరి. అందుకు శుకుండు మాఱు బలుకక పరమశాంతముతో మౌనముగా నిలువబడియుండెను, అంతనా ద్వారపాలకులు అత్యాశ్చర్యమొంది మేడలోనికిం బోయి తమ రాజేంద్రున కా సమాచార మెఱింగించిరి. అంత నా రాజేంద్రుండు తన ప్రధానమంత్రినిం బంపి అత డెవ్వరని విచారించి రమ్మనగా ఆమంత్రిపోయి శుకునిం జూచి విచారించి రాజు వద్దకు వచ్చి వేదవ్యాస మహాఋషి పుత్రుడగు శుక మహాఋషి వచ్చియున్నారని చెప్పగా, ఆజనక మహారాజు ఆ శుకఋషి తన గురు పుత్రుండని యెఱింగి అతని హృదయంబును శోధింపం దలంచి యెదుర్కొన రాకుండెను. అప్పుడు శుకులవారు కోపావేశమును జెందక పరమశాంతముతో నేడుదినంబులవరకు ద్వారంబునందు కాచి యుండెను. అప్పటికిన్ని ద్వారపాలకులు లోపలికి విడువనందున వేఱొక ద్వారంబునందు ఆ ప్రకారము పోగా అచ్చట నుండు ద్వారపాలకులు అడ్డగించినందున అక్కడనున్న ఏడుదినంబులవరకు నిలబడుచు కాచి యుండెను. తర్వాత జనక మహారాజు శుకులవారి శాంతగుణమునకు పరమాశ్చర్యంబు జెంది యధికభయభక్తులతో తొట్రుపాటుపడ అర్ఘ్యపాద్యంబులు తనశిరస్సుమీద మోసికొని తనసభవారితోడ అతని నెదుర్కొనపోయి అతనికి అతివినయభయభక్తులతోడ సాష్టాంగదండంబు బెట్టి దోడ్కొనిపోయి తనయంతఃపురంబునందు నవరత్నమయంబగు స్వర్ణపీఠంబున నతనిం గూర్చుండబెట్టి పాదకమలములను దివ్యమైన అక్షతలతో బూజించి అర్ఘ్యమిచ్చి గోదానమును జేయగా। గురుపుత్రులకు ఆప్రకారము చేయవలయు ననుట ధర్మమని యెఱింగి శుకుండా పూజను అంగీకరించెను. అంత నా జనకమహారాజు మిగుల అణకువతోడ అతని యెదుట నిలువబడుచుండగా శుకుండు అతనిం గూర్చుండుడని నియమించినంత నేజనకమహారాజు భూమిమీదం గూర్చుండెను. అతనిమంత్రులు సభాపండితులు మొదలైనవారు శుకునింజూచి అతనికి దీర్ఘదండంబులు జేసి

అతనిచుట్టును నిలువబడుచుండిరి, ఇట్లు మర్యాదజేసినదానిన్ని పూర్వము ద్వారమందు కాచియుండునట్లు అవమానము చేసినదానిన్ని మనస్సున దలంచక శుకుండు సమదర్శనముగా శాంతిస్వరూపముగానుండెను. అప్పుడు



వేశ్యకాంతల భరతనాట్యము.

జనకమహారాజు చంద్రబింబమువంటి ముఖముగల దేవతాస్త్రీలకంటెను మిగుల సుందరవతులుగానుండు వేశ్యామణులను రావించెను. ఆవేశ్యలు మిక్కిలి వినోదముగా ఆడుచుబహుచమత్కారముతో కనుఱెప్పలల్లార్చి సైగలుసేయుచు చిఱునవ్వు నవ్వుచుగళకంపము చేయుచుఅతివిచిత్రముగా శృంగారముగా భ్రూవిక్షేపము జేసి మోహము పుట్టునట్లు అభినయించుచు దేవగంధర్వగానమునకు సమానముగా సరససంగీతపదములు శ్రవణానందముగా పాడుచు తంబూరు మీటుచు వీణాగానము జేయుచుండిరి. ఆ సమయంబున శుకులవారు వారిసౌందర్యమును శృంగారచేష్టలను కొంచెమైనను లక్ష్యపెట్టిచూడక దీర్ఘవైరాగ్యముతో నుండుటం జూచి, రాజేంద్రుడు సంతోషించి తనపురోహితునిం బిలిచి ఆ శుకమహాఋషికి పంచభక్ష్య పరమాన్నంబులతోడ షడ్రసోపేతం బగు సరసాన్నమును బెట్టించగా, ఆశుకుండా పదార్థములందు రుచులు గోరకుండుటను పురోహితుని వలన దెలుసుకొని రాజేంద్రుండు అతని దృఢవైరాగ్యమునకు కడు విస్మయం బంది ఆతని సెలవుపొంది తన సభామంటపంబును ప్రవేశించి

కొలు వుండెను. ఆ రాత్రి మరల రాజేంద్రుడు శుకులవారియొద్దకు జేరి కొంతసేపు మృదువుగా క్షేమవార్తలాడుచుండిరి. తర్వాత, అతని యనుమతిని రాజేంద్రుడు తనశయనగృహంబునుం జేరి నిద్రించి మరునాడు ప్రాతఃకాలమున లేచి నిత్యకర్మానుష్ఠానములను దీర్చుకొని మరల శుకులవారియొద్దకు వచ్చినంతనే శుకుండా రాజేంద్రుం జూచి, హే మహాత్మా! నాకు జ్ఞానమార్గంబును నాతండ్రియగు వేదవ్యాసులుబోధించిరి.అందులో నాకు కొంత సందేహము లున్నవని నేనతనితోడం జెప్పగా, అతడు జనక మహారాజు యొద్దకుం బోవుము వేని అతడు నీ సందేహములను దీర్చగలడు పొమ్మని ఆజ్ఞాపించెను.అందువలన మీదర్శనంబునకై వచ్చితిననగా.జనక మహారాజు మందహాసములు చేయుచు శుకునిం జూచి యిట్లనియె.

వేదవ్యాసులు నారాయణ నందనుం డనుట.

గురుపుత్రి దేవరవారి తండ్రియగు శ్రీ వేదవ్యాసులువారు శ్రీమన్నారాయణ నందనుండగాన అతని చరిత్రమును జెప్పెదవినుండనియిట్లనియె. తొల్లి మహాప్రళయమునందు శ్రీమన్నారాయణుండు సముద్రమధ్యంబున వటపత్రశాయిగా బవ్వళించి యోగనిద్రాభిరతుండై యుండెను. తర్వాత. మరల జగత్తును సృష్టింపదలంచి తన నాభికమలము వలన బ్రహ్మదేవుని సృష్టించెను ఆ బ్రహ్మదేవుడు సకలచరాచరములగుజీవకోట్లతోడ ప్రపంచమును గలిగించెను, ఆ బ్రహ్మదేవుని ముఖమునందుండి ఋక్కు, యజుస్సు. సామము, అధర్వణంబు లనెడి నాల్గువేదంబులు గలిగెను. శ్రీమన్నారాయణుండు ఆ వేదములను రక్షించుటకుగాను అవాంతరతముండు (అను పేరుగలిగిన) వేరొకపుత్త్రుని తనమనంబునందు బుట్టించెను.అట్లు పుట్టి చేతులెత్తి మ్రొక్కుకొని అధికభయభక్తులతో యెదుట నిలబడుచుండు ఆ కుమారునిం జూచి శ్రీమన్నారాయణుం డిట్లనియె. వత్సా! నీవు నావలన నాలుగు వేదములను శ్రద్ధతో విని వానిని జక్కగా భూలోకమునందలి జనులకు బోధపడునట్లు విభజింపుమని ఆ వేదములను బోధించి ఆజ్ఞాపించెను. ఆ భగవంతుని యాజ్ఞాప్రకారము అవాంతరతముం డను ఆ కుమారుండు వేదములను భాగించెను, అందుకు నారాయణుండు మిక్కిలి

సంతోషించి, పుత్రా ! నీవు వేదములను యెల్ల వారికి అర్థము విశదముగా బోధపడునట్లు భాగించితివి. కాబట్టి ఇకమీద నీవు వేదవ్యాసుండనిపిలువబడుదువుగాక. అని పలికి, పుత్రా ! ఇకమీద నీవు (ప్రతిమన్వంతరంబునందు) అనగా నొక్కొక్క ప్రపంచసృష్టియందు నీవు నాకు పుత్రుండవై పుట్టను త్రికాలజ్ఞాని వగుచులోకులకు నాదివ్యావతారకల్యాణ గుణంబులను, సదాచారమును, ధర్మమార్గంబునుబోధించుచు సకలసురమునిగణంబులచేత స్తుతింపబడినవాడుగా నుండుము. వసిష్ఠమహాఋషి మనుమండగు మహాజ్ఞాన సంపన్నుండైన పరాశరమహాఋషికి పుత్రుండవై పుట్టుము. కురుక్షేత్రము రాజులందరున్ను నీవలనం బుట్టి వారుపరస్పరము రోషముచే యుద్ధము జేసి వారికులమెల్లను నాశనము చేసికొందరు గాక. పుత్రా ! కాలవిపరీతముచేత చెడునట్టి వేదములనుఅప్పుడుగూడచక్కగా జేసిసకల దేవతలకున్ను ఋషులకున్ను సంతోషమును చేయుము. లోకమునందలి ప్రజలకు ధర్మమార్గములందుండు సకలసందేహములు దీరునట్లుగా గ్రంథములు గల్పించి వారిచే కీర్తింపబడినవాడవు కమ్ము. కల్పితమోహము గలవాడవుగా నుండగలవు. నీకు నిర్మోహి యగు పుత్రుండు శుకుడనువాడు పుట్టగలడు. అప్పటప్పటికి వేదములను భాగించు సూక్ష్మబుద్ధియు, సాంఖ్యతత్త్వజ్ఞానమున్ను నీకు గలుగుచుండును గాక, అనిఆశీర్వదించి ఆ భగవంతుడు అదృశ్యుం డాయెను. తర్వాత ఆ యవాంతరతముండను నాతడే యీశ్వరాజ్ఞానుసారముగా పరాశరమహాఋషికి పుత్రుడై పుట్టి నాలుగువేదములను విశదముగా అర్థమేర్పడునట్లు భాగించుటవలన వేదవ్యాసులనుపేరప్రసిద్ధిజెందెను. అంతటిమహానుభావులగు దేవరవారితండ్రి బోధించినజ్ఞానమార్గంబును సత్యముగానమ్మి అనుష్ఠింపు చుండుడు. అని చెప్పగా, శుకుండు మరల జనకమహారాజునింజూచి, రాజేంద్రా! మహానుభావా! నాతండ్రి యాజ్ఞాప్రకారము దేవరవారు నా సందేహములనుదీర్చ గోరుచున్నా నని ప్రార్థించి కొన్ని సందేహములను ఆ రాజేంద్రుని వలన దెల్పుకొనుట కారంభించెను.

శ్రీ ర స్తు.

శ్రీసద్గురవే నమః.

సందేహనివారణప్రకరణము.



జనకమహారాజు.



శ్రీశుకమహర్షి.

శుక జనక సంవాదము, ప్రశ్నోత్తరములు.

1. శుక-ప్రశ్న.— రాజేంద్రా! అఖండ సచ్చిదానంద సర్వపరిపూర్ణ స్వయంప్రకాశ పరబ్రహ్మ మగుఆత్మను అంధకార మగు అవిద్యాశక్తి ఆవరించుకొని ఉన్న దని చెప్పినయెడల దీప ప్రకాశమునందు అంధ కార మున్న దనుట యెట్లు విరోధమో అట్లు విరోధముగా నున్నది. కాబట్టి అది సరికాదు. అయితే బ్రహ్మ మగు ఆత్మయందు అవిద్యలే దని చెప్పుదమంటే; ఆ యవిద్యాశక్తికార్యము లగు విక్షేప ఆవరణ శక్తులు సకలదృశ్యములను ప్రపంచమును తోచునట్లున్ను మఱచు నట్లున్ను చేయు చున్నవి అవి యట్లు చేయుచున్న యెడల పరబ్రహ్మ మగుఆత్మను అవిద్య లేదనవచ్చును. మఱియు అవిద్య లేదన్న యెడల **గురువున్ను వేదాంతశాస్త్రాభ్యాసమున్ను లేకుండవలయును. ముక్తి**

పొందుటకు గురువున్ను వేదాంతశాస్త్రవిచారమున్ను ఆవశ్యకము గానున్నది ఐతే అవి యక్కర లేదన్నయెడల వేదాంతశాస్త్రములు వ్యర్థముగా బోవుచున్నవి, అందువలన శ్రవణ మననాదు లక్కఱలేక పోవుచున్నవి. అట్లు గాక ముముక్షువులు సదా వేదాంతశాస్త్రవిచారణ చేయుచున్నారు గాన వేదాంతులగు అద్వైతులు న్యాయము తెలియని మందబుద్ధులుగా నుండవచ్చు నని సందేహమున్నదని చెప్పెను.

జనక-ఉత్తరము.—గురుపుత్త్రా! మునివర్యా! కట్టెయందు అగ్ని అణగి యుండునట్లు, అజ్ఞానదశయందు బ్రహ్మమగు ఆత్మయందు అవిద్య యున్నదనుటకు విరోధము లేదు సుమా! కాబట్టి ఆ యవిద్యాశక్తి కార్యము లగు ఆవరణ విక్షేపశక్తు లుండవచ్చును. ఐతే కట్టెతో కట్టెను మథించగా ఆకట్టెయందుండి పుట్టిన అగ్ని ఆకట్టెలను గాల్చి భస్మముగా జేయునట్లు సద్గురుకటాక్షమువలన తత్త్వమస్యాది వేదాంత మహావాక్యములయొక్క వాచ్యార్థలక్ష్యార్థములను తెలిసికొనుటచేత గలిగెడుతత్త్వజ్ఞానమువలన విక్షేప ఆవరణములనెడు కార్యప్రపంచమున్ను, వానికి కారణమగు అవిద్యయున్ను కాల్చి నాశము చేయుటవలన జ్ఞానస్వరూప పరబ్రహ్మమగు ఆత్మయందు అవిద్య యున్నదనుటవలన విరోధము లేదు అందువలన విక్షేపఆవరణములున్ను వుండవచ్చును. అవి యున్నయెడల అవిద్యయు నుండుటవలన గురుసేవయు వేదాంతవిచారణయు చేయవలసినదే. ఐతే ఇట్టి వేదాంతశాస్త్ర మర్యాదలు తెలియనికొందరు పామరులు కొందరు [illegible] చుఅద్వైత బ్రహ్మజ్ఞానుల పరిహసించుచుందురు అందువలన వారు జనన మరణ ప్రవాహములో దగులుకొని అల్లాడుచుందురు.

2. శుక-ప్రశ్న—రాజేంద్రా! వేదాంతశాస్త్రములందు బ్రహ్మమగుఆత్మకున్ను అవిద్యకున్ను విరోధము లేదనుట. నిద్రావస్థయందు అంధకారముగా నుండుచీకటికిన్ని, అచ్చట తేజోమయముగానుండు ఆత్మకున్ను సరిబోల్చబడియున్నది, అయితే; అట్లు విరోధము లేనియెడల అవిద్య మొదలైనవి నశించి ముక్తిపొందవలయునని యేల చెప్పవలయును?

జనక-ఉత్తర.—మునివర్యా! ఆత్మ తానే అంతఃకరణమునందు ప్రతిబింబించి అవిద్యావశమున తన్ను జీవుడని భ్రమించి ముక్తిని గోరి యాత్మానాత్మ విచారణచేసి ఆవిచారణజ్ఞానమువలన జీవభ్రాంతి నశించి శరీరత్రయమునకు తాను సాక్షియగు జ్ఞానము వచ్చినప్పుడు (వృత్తిజ్ఞానము) అనగా ఆ విచారణజ్ఞానము మాయాకార్యము లగు నామరూపంబులతోడ సకల ప్రపంచమున్ను, దానికి కారణమైన అవిద్యనున్ను నాశముచేసి కట్టెలేని అగ్నిరీతిగాను, జలమునందు గలిసిన చిల్లగింజరీతిగాను స్వస్వరూపమగా ఆత్మయందు తాను ఐక్యమగుటచే ముక్తి గలుగును. ఇది గాక, సూర్యుడు అగ్ని స్వరూపముగానున్నను వానివలన గడ్డిపోచలు కాలుట లేదు. ఐతే: ఆ సూర్యకిరణము సూర్యకాంతము రాతిమీద వ్యాపించినప్పుడు దానియందుండి అగ్ని పుట్టి సకలపదార్థములను భస్మముగా జేయునట్లు జ్ఞానస్వరూపమగు ఆత్మ అవిద్యను పోగొట్టజాలదు గాని అజ్ఞానస్వరూపమగు ఆత్మ సత్తామాత్రమువలన గలిగిన అంతఃకరణ సంబంధమగు విచారణజ్ఞానము అవిద్యను నాశముచేయగలదు. అందువలన విచారణజ్ఞానమునకున్ను అవిద్యకున్ను విరోధముగలదు. కాబట్టి ఆ విచారణజ్ఞానమువలన నామరూప ప్రపంచము మిథ్యయని యెఱుగవలయును.

౩. శుక-ప్రశ్న—రాజేంద్రా! సకలప్రపంచమున్ను మిథ్యయైయుండగ వేదములున్ను మిథ్యయే గదా? అట్టి అసత్యములైన వేదములవలన అజ్ఞాన మెట్లు నాశన మగును? ఆ అసత్యమైన వేదములవలన సత్యమైన మోక్ష మెట్లు గలుగును?

జనక-ఉత్తర,—మునికుమారా! స్వప్నమందు జూచిన పెద్దపులి నిద్రాభంగము కలుగజేసి ఆ పులియు మిథ్యగా బోవునట్లు, వేదములు అజ్ఞానమువలన బ్రహ్మము వేఱు, తాను వేఱుగానున్నాడను జీవునియొక్క అజ్ఞానమును నాశముచేసి తానే బ్రహ్మము, బ్రహ్మమే తాను అనెడు బ్రహ్మాద్వైతజ్ఞానమును గలుగజేసి కడపట ఆ వేదములున్ను దానితోడ సకలప్రపంచమున్ను మిథ్యగా బోవును.

4. శుక-ప్రశ్న—రాజేంద్రా! అంతఃకరణ సంబంధమగు విచారణజ్ఞానము అవిద్యను నాశము చేయుననుట, ప్రత్యక్ష విరోధముగానున్నది. ఎల ననగా; నూలే వస్త్రముగానైనట్లు కారణమగు అవిద్యయే కార్యమగు

అంతఃకరణమగుటవలన దానిసంబంధమగు విచారణజ్ఞానమున్ను అవిద్యాకార్యముగానే యున్నది అందువల్ల అజ్ఞానమెట్లు నశించును?

జనక-ఉత్తర.—మునిపుత్రా! ఇనుముసంబంధమైన ఉక్కు ఆ యినుమును ఖండించునట్లున్ను, (కార్యమైన) ప్రవృత్తిజ్ఞానము, అనగా అంతఃకరణసంబంధమగు విచారణజ్ఞానము. వానికి కారణమైన(అవిద్యను) అనగా అజ్ఞానమును ఖండించును.

5. శుక-ప్రశ్న.— రాజేంద్రా! సమాధి నిష్ఠయందున్ను నిద్రావస్థయందున్ను (వృత్తిజ్ఞానము) అనగా విచారణజ్ఞానము లయించుచున్నదిగదా! ఐతే సమాధినిష్ఠ కాలమందు శరీరము నిలబడియున్నది. నిద్రావస్థలో నిలబడక క్రింద పడిపోవుచున్నది. అట్లు పడిపోవుటకు కారణమేమి?

జనక-ఉత్తర.—మునిపుత్రా! సమాధినిష్ఠాకాలమందు వృత్తిజ్ఞానమునందు చిత్తవృత్తులుఅణగి యుండుటవలన అప్పట్లో శరీరము నిలబడుచుండును. నిద్రావస్థయందు అజ్ఞానములో చిత్తవృత్తులు లయించుట వలన శరీరము క్రింద పడిపోవును.

6. శుక-ప్రశ్న.—రాజేంద్రా! దేహేంద్రియాది ౨౪-తత్త్వములున్ను జడపదార్థములగుచున్నవి. ౨౫-తత్త్వమగు జీవుడు రజ్జు సర్పమువలె మిథ్యాస్వరూపుడగుచున్నాడు ఆత్మ నిర్వికారసాక్షి స్వరూపుడు, ఇట్లుండగా, ఈ కామక్రోధ మోహాదికార్యములను సృష్టించినవారెవరు?

జనక-ఉత్తర.—అవిద్యయే; అనగా అజ్ఞానమే సృష్టించుచున్నది.

8. శుక-ప్రశ్న.—రాజోత్తమా! మోక్షదశయందు(చిదాభాసుడు) అనగా జీవుడు నాశమగుటవలన, బ్రతికియుండు మనుష్యుడు తానుచచ్చుటకు ముందు పుచ్చుకొనగలడా?

జనక-ఉత్తర.—మునిపుంగవా! పరలోకప్రాప్తి బొందగోరుమనుష్యులు, తాము కాశిగంగలోపడి ప్రాణములు విడుచునట్లు జీవన్ముక్తి పొందు జ్ఞానులకు విదేహముక్తియందు జీవత్వము నశించు చున్నది.

8. శుక-ప్రశ్న.—రాజశ్రేష్ఠా! దేహాదిప్రపంచము దేనివలన మిథ్యగా పోవును?

జనక-ఉ త్తర.—ఋషివర్యా! (సత్తు)అనగా నాశము లేని వస్తువు యిది (అసత్తు) అనగా నాశ మగు వస్తువు యిది అని సదసద్వివేకముచేసి సద్రూపమైనపరబ్రహ్మమగుఆత్మయేతానని యెఱిగి అపరోక్షజ్ఞానము జెందుటవలన దేహాది సకల ప్రపంచము మిథ్యగా బోవును.

9\. శుక-ప్రశ్న.—రాజాధిపా! మోక్షము నొందువాడు ఏవడు?

జనక-ఉ త్తర.—ఋషిపుంగవా! ఉభయాత్మగా నుండు జీవాత్మయే.

10\. శుక-ప్రశ్న.—రాజేంద్రా! దేహ ముండువరకు అద్వైతభావము యెట్లు కలుగును?

జనక-ఉ త్తర.—మునివర్యా! దేహాదిప్రపంచముకు ప్రాతిభాసిక భ్రాంతియగుట వలన అద్వైతము కూడును.

11\. శుక-ప్రశ్న.—రాజశేఖరా! శుక్తియందున్న వెండియందున్న తెల్ల వర్ణము ఏకలక్షణముగా నుండుటవలన శుక్తియందు వెండియుండునట్లు (వివర్తము) అనగా భ్రాంతిచే తోచవచ్చును గాని పరబ్రహ్మము సచ్చిదానంద లక్షణములు గలదిగాను, ప్రపంచము అనృతజడ దుఃఖలక్షణములు గలదిగాను వుండుటవలన ఈ రెండున్ను ఒకటికొకటి విరోధ లక్షణము గలదిగా నున్నది గాన బ్రహ్మమే జగత్తుగా భ్రాంతివలన యెట్లు తోచగలదు?

జనక-ఉ త్తర.—మునికులోత్తమా! బ్రహ్మము సత్యమైనది,అట్లేప్రపంచమున్ను సత్యమను భ్రాంతి వచ్చినందున బ్రహ్మమునందు (వర్తమే) అనగా కల్పితమే ప్రపంచ మనవచ్చును.

12\. శుక-ప్రశ్న.—రాజాధిపా! ఇంద్రియములు, మనస్సు, జీవుడు ఈ మూడు ఒకటిగా గూడియే లోకమునందలి ఒక్కొక్క పదార్థమును యెఱుగవలయును; అట్లుకు బ్రహ్మమును యెఱుంగుటకున్ను ఈమూడున్ను కావలసియున్నది గదా! అట్లు ఈ మూటిచేత యెఱుగబడిన వన్నియును దృశ్యవిషయము లగుచున్నవి. (యద్దృశ్యం-తన్నశ్యమ్) అనునట్లు దృశ్య పదార్థములన్నియు నాశమగునట్టివి గాని బ్రహ్మమును ఈ మూటిచేత యెఱుగబడినయెడలఅదియుదృశ్యవస్తువగును;దృశ్యవస్తువైనయెడల నాశమగును గదా! అయితే ఇంద్రియములు మనస్సు జీవుడు అనెడి యీ మూటిచేత బ్రహ్మమును యెఱుగుటకు సాధ్యపడ దన్నయెడల

ఆ బ్రహ్మము (శశవిషాణములు) కుందేటికొమ్ములవలె శూన్యమగు చున్నది గదా?

జనక-ఉత్తర.—మునికులతిలకా! పరబ్రహ్మమగు ఆత్మ, సర్వసాక్షిగా నుండుటవలన దాని నెఱుగుటకు నింద్రియము లక్కఱలేదు; మఱియు ఆత్మ(స్వయంప్రకాశముగా నుండుటవలన దాని నెఱుంగుటకు మనస్సు అక్కఱలేదు; మఱియు, ఆత్మ)స్వయముగా జ్ఞానస్వరూపముగా నుండుటవలన,[శ్రుతి। విజ్ఞాతార మరే కేన విజానీయాత్॥]అనెడుకఠోపనిషత్తు రీతిగా, అట్టి ఆత్మ తన్ను తా నెఱుగుటకు జీవసహాయ మక్కఱలేదు [శ్రుతి॥ తస్యభాసా సర్వమిదం విభాతి॥]అనునట్లుస్వయముగా జ్ఞానస్వరూపముగా నుండు ఆత్మ సత్తామాత్రముచేతనే ఇంద్రియములు, మనస్సు, జీవుడు ఈ మూడును జ్ఞానముగలదిగా తోచుచున్నవి లేకున్న యెడల జడము లగుచున్నవి గాన అట్టి ఆత్మను వేఱె యొకవస్తువు యెఱుగ జాలదు. అయితే ఆత్మతానే (ఆత్మజ్ఞానముచేతనే) తన్ను బ్రహ్మమనియు, దేహేంద్రియాదులున్ను జీవత్వమున్ను తనకు కల్పితములనియు, తత్త్వవివేకముచేత యెఱుగుచున్నది.

13. శుక-ప్రశ్న.—రాజచంద్రా! మాయ స్వయముగా నుండునదా? లేక పరాధీనముగా నుండునదా?

జనక-ఉత్తర.—మునివరేణ్యా! నిర్వికారముగా నుండు పరబ్రహ్మమును జీవేశ్వర జగత్తులుగా దోచునట్లు ఈ మాయయె చేయుటవలన ఇది స్వయముగా నున్నది, మఱియు నిత్యమగు పరబ్రహ్మమునకు వేఱుగా అనిత్యమైనదిగా నుండుటచేతను, [పద్యము చేతను డగు పురుషుని ని।శ్చేతనయగు ప్రకృతి పొంది చేతసతాప్ర।స్ఫీత యగుఁగా పరతత్త్వము। లాతత్త్వంబను మహాబ్ధియందలి తరగల్।] అనుచు భారతమునందు అనుశాసనికపర్వము ౮-వ ఆశ్వాసములో సనత్కుమారుడు రుద్రునకు సాంఖ్యయోగంబును దెల్పుచోట చెప్పబడిన పద్యమురీతిగా, [పద్యము: పురుషుడు చైతన్యాత్ముఁడు।నరనాయక ప్రకృతిచేత నారహితజగ।ద్ధుర పురుషుని వెలుఁగునఁదా।ధరియించు బురుషుఁ గగుచు దనమైఁ దిరుగుఁగా।]అనుచు భారతమునందు శాంతిపర్వము ౬-వ ఆశ్వాసములో ఆధ్యాత్మిక అధిభౌతికములు చెప్పుచోట జెప్ప

బడియున్న పద్యముకీతిగా, (చేతనమై) అనగానిత్యనిర్మల జ్ఞానస్వరూప మగు బ్రహ్మ సన్నిధానమాత్రమున(అచేతన మగు) అనగా జడ మగు మాయయు చేతనస్వరూపముగా దోచుటచేతను అది పరాధీనముగా నున్నది.

14. శుక-ప్రశ్న.—రాజేంద్రా! బ్రహ్మమునకు జగత్తుభిన్నమా? లేక అభిన్నమా?

జనక-ఉత్తర.—గురుపుత్రా! అజ్ఞానదృష్టిలో భిన్నముగాను, జ్ఞానానుభవదృష్టిలో అభిన్నముగాను, శాస్త్రదృష్టిలో భిన్నాభిన్నముగాను వుండును.

15. శుక-ప్రశ్న.—రాజాధిపా! బ్రహ్మము యెందువల్ల మాయకుఆధారముగా నున్నది?

జనక-ఉత్తర.—మునిపుంగవా! బ్రహ్మముసద్రూపముగానుండుటవలనను మాయ అసద్రూపముగా నుండుటవలనను బ్రహ్మముమాయకుఆధారముగా నున్నది.

16. శుక-ప్రశ్న.—రాజోత్తమా! మాయను జూచుచుండగా బ్రహ్మము గనబడుట లేదు, బ్రహ్మమును జూచునప్పుడు మాయ గనబడుట లేదు; ఎందువలన అట్లు అగుచున్నవి?

జనక-ఉత్తర.—[పద్యము. దంతిరూపంబుచే దోప్పు దారు వరయ। దారువగు గాక పరికింప దంతి యగునె। విశ్వరూపంబుచే దోచు విశ్వమూర్తి విష్ణుడగు గాక పరికింపవిశ్వమగునె॥] [పద్యము। వారణమంచు భ్రాంతుడగువానికి దారువుదోపదా క్రియన్। దారు వటంచు గాంచు విహితజ్ఞునకుం బరికింపగల్గునే। వారణ మట్లు సర్వమనువానికి బ్రహ్మము గానుపింప దట్లారక బ్రహ్మమంచు గనువానికి సర్వము గల్గి తోచునే.] ఈ పద్యములు సీతారామాంజనేయ సంవాదములోనివి. గురుపుత్రా! దారువుచే జేయబడిన యేనుగును జూచి నిజమగు యేనుగని భ్రమించువానికి అది దారువుగా దోచదు ఐతే దగ్గర జేరిపరీక్షించి చూచి అది దారువే యని తెలిసికొన్నవానికి అది యేనుగను భ్రాంతి పుట్టదు; అట్లు మాయాప్రపంచమును తలంచుచున్నవానికి బ్రహ్మము తోచదు. దారువు యేనుగను దారువని నిశ్చయించువానికి అదిదారువైనట్లు సర్వమును బ్రహ్మమాత్రముగా జూచువానికి మాయాప్రపంచము దోచదు.

17. శుక-ప్రశ్న.—రాజేంద్రా! మాయను వంధ్యాపుత్త్రునివలెను మిథ్య, గాను జడముగాను యేల చెప్పవలయును?

జనక-ఉత్తర.— మునిపుంగవా! జ్ఞానస్వరూప మగు బ్రహ్మమునకంటెను వేఱుగానుండుటవలన జడముగాను, అసత్యమగుటవలన వంధ్యాపుత్త్రవత్తుగాను, అనిర్వాచ్య మగుటవలన మిథ్యగాను అగుచున్నది.

18. శుక-ప్రశ్న—రాజేంద్రా! మాయ, జగత్తు, చిచ్ఛక్తి, బ్రహ్మము అను ఈ నాలుగునున్న మాయలోపల వేఱు వేఱుగా విభజించి యెఱుగుటెట్లు?

జనక-ఉత్తర.—మునిపుత్త్రా! (1) నామరూపములను తోపజేయునదే మాయ. (2) నామరూపములుగా నుండు ప్రపంచమే జగత్తు. (3) సూర్యకిరణమే బహిర్ముఖమున మిథ్యగా నుండు జలముగాను, అంతర్ముఖమున ప్రత్యక్షముగా దోచు యెండమావులుగాను వుండునట్లుపరబ్రహ్మప్రకాశమే అంతర్ముఖమున చిచ్ఛక్తిగాను, బహిర్ముఖమున మాయాశక్తిగాను దోచెను. ఆచిచ్ఛక్తివల్లనే గ్రుడ్డులోపల నుండు పక్షిపిల్లలు నానావిధవిచిత్రవర్ణములుగా బుట్టుచున్నవి. ఆ చిచ్ఛక్తి మహిమ లేకుంటే రాజులేని దేశమువలె సకలము మాఱుపాటుగా నగును. ఆ చిచ్ఛక్తిలేని యెడల అగ్నిజలమువలెచల్లగానుండును; చేదు వస్తువులు తీపుగా నుండును; సముద్రజలమంతయు మన్నుగానగును; ఆచిచ్ఛక్తిలేకున్న యెడల ఈజగత్తుయొక్క సహజస్వభావము వేఱుగా మాఱిపోవును. (4) నామరూపక్రియలు లేక సదానాశరహితమైయుండునదే బ్రహ్మము, సుమా.

19. శుక-ప్రశ్న.—రాజేంద్రా! రజ్జువునందు భ్రాంతిచేత సర్పముదోచుచుండును, యదార్థముగా నుండు సర్పమును ముందుగా నొకప్పుడు చూచి యున్నందువల్లనే ఆ జ్ఞప్తి యుండుటవలన రజ్జువును జూచిన మాత్రమున అదిసర్పమనుభ్రాంతిగలిగెను; అట్లుప్రపంచముఅనాదిగా నిత్యముగా వున్నదనుబుద్ధి యుంటే గదా బ్రహ్మమునందుభ్రాంతిచేత ప్రపంచము దోచు చున్నదని చెప్పవలయును.

జనక-ఉత్తర.—మునివరేణ్యా! ఈ భూలోకములోని వెండి, సర్పము అనుభవమూలముగా నుండు పదార్థములు. అయితే అట్లు అనుభవ

మూలముగా గలిగిన భ్రాంతికాదు. ఎట్లనగా. గంధర్వపట్టణ మస త్యము; దానిలో నుండు సర్పములు అసత్యము: అట్లు అసత్యముగా నుండిన్ని గంధర్వనగరమనిన్ని, గంధర్వనగరమందలి సర్పములనిన్ని లోకులు చెప్పుకొనుట పరంపరగా కలదానిగా నున్నదిగదా! అట్టి మిథ్యయగు సర్పమువలె బ్రహ్మమునందు వివర్తముగా ప్రపంచము దోచు చున్నది గాక ప్రపంచము అనాదిగా సత్యమైనదికాదు సుమీ! ఇంతేకాదు. పిల్లవానికి కల్లము చేయుచున్నాడను. వకే వాని మనో భ్రాంతి వలన వానికి చేయుచున్నదిగాని ఒకప్పుడైనను కల్లము చేయుగా లేదు. అట్లు మాయామయమైన భ్రాంతివలన బ్రహ్మమునందు జగత్తుగా దోచు చున్నదిగాని, బ్రహ్మము ఒకప్పుడైనను జగత్తుగా కాలేదు జగత్తు అనునదిన్ని బ్రహ్మమునకంటె వేరై ఒకటి లేనేలేదు సుమా.

20. శుక-ప్రశ్న.—రాజశ్రేష్ఠా! కాలభేదముచేత రజ్జువును జూచి సర్ప మని భ్రమించి మరల సమీపమునకుం బోయి పరీక్షించిచూచి ఛీఛీ ఇది సర్పముగాదు, త్రాడే అని కనిపెట్టిన మాత్రమున పాము అసత్య మగుచున్నది, అట్లుబ్రహ్మమే సత్యమని తెలిసినతోడనే ప్రపంచమున్ను అసత్యము గావలయును, అట్లు గాకాలక ప్రారబ్ధకర్మయుండునప్పుడా మున్ను ప్రపంచవికారము లగు ఆకలిదప్పులు సుఖదుఃఖములు మొదల తోచుచున్నది?

జనక-ఉత్తర.—గురుపుత్రా! కర్మశేష మగు ప్రారబ్ధమునందు వఱకు సోపా ధిక భ్రాంతివలనప్రపంచవికారములు దోచుచున్నది. ఒకచోట రగులు చున్న అగ్నిని చల్లార్చినప్పటికిన్ని అచ్చట కొంతసేపు ఉష్ణమునాను ధూమమునాను వ్యాపించినట్లు బ్రహ్మజ్ఞానముచేత అవిద్య నశించిపోయి నప్పటికిన్ని దాని కార్యము లగు దేహేంద్రియాది ప్రపంచముమాత్రము ప్రారబ్ధము నశించువరకు భ్రాంతివలన దోచుచుండును దీనినే సోపా ధిక భ్రాంతి యనబడును.

21. శుక-ప్రశ్న.—రాజోత్తమా! స్థాణువునందు పురుషభ్రాంతి గలిగి నప్పుడు దగ్గిరపోయి శోధించి చూచినవెనుక స్థాణువేగాని అదిపురు షుడుగా దోచినది అసత్యమే భ్రాంతిమాత్రమే యని తెలుసుకొన్న వాడు, స్థాణువు ఈ రెండున్ను నిత్యముగా నుండునట్లు జీవుడు అజ్ఞాన

దశయందు బ్రహ్మమును ప్రపంచముగా నెంచి భ్రాంతి బొందెను, తర్వాత తత్త్వవివేకము చేసి బ్రహ్మమే సత్యము; జగత్తు మిథ్యఅని తెలుసుకొను చున్నాడే, అప్పుడు ఆ జీవుడు సత్యమైనవాడుగానుండి గదా తెలుసుకొను చున్నాడు; కాబట్టి బ్రహ్మమును జూచి జీవుడు, జీవునిచే తెలుసుకొనబడిన బ్రహ్మము ఈ రెండున్ను వేఱు వేఱుగా సత్యముగా నుండుటవలన అద్వైత మని యెట్లు చెప్పవచ్చును?

జనక-ఉత్తర [పద్యము। తరుణీవేషంబు గైకొన్న పురుషు డరయఁ।బురుషుఁడగుగాక పరికింపఁ దరుణియగునె। జీవభావంబు జేకొన్న కేవలాత్మ। యాత్మఁ డగుగాక మఱి జీవుడగునె తెలియ।] ఈపద్యము సీతారామాంజనేయ సంవాదములనెడి గ్రంథములోనిది మునికుమారా! ఒక నాటకసభయందు వేషగాడు స్త్రీవేషము దాల్చి ఆడుచుండునప్పటికిన్ని, తానుపురుషుడుగాని స్త్రీగా జాలడు, అట్లు పరబ్రహ్మమగుఆత్మ అవిద్యాప్రతిబింబ ముపాధివశము తానే తన్ను జీవు డని భ్రాంతిపడుచున్నాడు; అందువలన తానే జీవు డనబడు చున్నాడు. మరల తత్త్వవివేకమువలన అవిద్యోపాధినశించి, తాను జీవు డనుభ్రాంతి నశించి తన్ను పరబ్రహ్మముగా తానే అనుభవమున దెలిసికొను చున్నాడు గాన ఆత్మ సత్తామాత్రమువినాజీవు డను పదార్థము వేఱే ఒకటిలేదు, కాబట్టి అద్వైతము గూడును.

22. శుక-ప్రశ్న.—రాజేంద్రా! ముఖమునకు అద్దము వేఱుగా నుండు వస్తువు గాన ఆ యద్దమునందు ముఖమువలె ఒక ప్రతిబింబము దోచ గలదు, ఐతే బ్రహ్మమునకు వేఱుగాకమాయ,అవిద్యలు అభిన్నముగా నుండుటవలన ఆ మాయావిద్యలందు బ్రహ్మము ప్రతిబింబింపదు; అందువలన జీవుడు ప్రతిబింబ మని యెట్లు చెప్పవచ్చును?

జనక-ఉత్తర.—మునికుమారా! సర్వవ్యాపకముగా నుండు ఆకాశమునందు ఘటజలము అభిన్నముగా నుండిన్ని ఆ జలమునందు ఆకాశమువలె ఒక ప్రతిబింబము దోచునట్లు బ్రహ్మమునకు అభిన్నముగానుండు మాయావిద్యలందు బ్రహ్మమువలె ఒక ప్రతిబింబము తోచుచుండును, అదే జీవు డనబడును. కాబట్టి జీవుడు ప్రతిబింబ మను న్యాయము చెల్లును.

23. శుక-ప్రశ్న.—రాజోత్తమా! రూపముగా నుండు చంద్రుడు రూపముగా నుండు అద్దమునందు ప్రతిబింబించును గాని అరూపముగా నుండు బ్రహ్మము మాయావిద్యలందు యెట్లు ప్రతిబింబించును?

జనక-ఉత్తర.—మునిపుత్త్రా! అరూపముగా నుండు ఆకాశము రూపముగా నుండుజలమునందుప్రతిబింబించునట్లు అరూపముగా నుండు బ్రహ్మము మాయావిద్యలందు ప్రతిబింబించగలదు.

24. శుక-ప్రశ్న.—రాజాధిపా! రూపముగా నుండు పృథ్వి ఉపాధివశమున ఘటాకారమును పొందగలదు గాని అరూపముగా నుండు బ్రహ్మము యెట్లు నామరూప ప్రపంచముగా కాగలదు?

జనక-ఉత్తర.—గురుపుత్త్రా! మట్టిని వేఱుగా విడిచి ఘటము ఒక పదార్థముగా వున్నదా అని చూడగా లేనట్లు సత్తామాత్ర మగు ఆత్మను వేఱుగా విడిచిపెట్టి చూడగా ప్రపంచముయొక్క నామరూపములు అరూపముగా బోవుచున్నవి; మఱియు అరూపముగానుండుఆకాశము నీలముగా పచ్చగా నానారూపములుగా గనబడునట్లు అరూపముగా నుండు? బ్రహ్మరూపముగా నుండు ప్రపంచముగా గనబడుచున్నది.

25. శుక-ప్రశ్న.—రాజచంద్రా! అంధకారముగా అజ్ఞానముగా నుండు నిద్రావస్థలో జీవుని, వానికి సాక్షిగా నుండు ఆత్మనుఈరెంటిని ప్రత్యేకించి వేఱువేఱుగా నెట్లు యెఱుగవచ్చును?

జనక-ఉత్తర.—మునివర్యా! నేనుసుఖముగా నిద్రించితినని చెప్పువాడు జీవుడు,ఐతే నేను నిద్రావస్థలోఈనామరూపాత్మక మగు ప్రపంచము కొంచెమైనను యెఱుగకుంటిని అనువాడే సాక్షిస్వరూపుడగు ఆత్మ.

26. శుక-ప్రశ్న.-రాజవర్యా!జీవన్ముక్తుడగుజ్ఞానికిజ్ఞానసాక్షాత్కారము నొందియు కర్మశేష మగు ప్రారబ్ధమున్న దనినపక్షమున ద్వైతమగుచున్నదే? ప్రారబ్ధము జ్ఞానికి లే దన్నయెడల వారు సకల వ్యవహారములు చేయుచున్నారే? ఆ వ్యవహారములు రావచ్చునా.

జనక-ఉత్తర.—మునికుమారా! జ్ఞానికి తాను జీవుడనుభ్రాంతినష్టమైనందున ప్రారబ్ధమనుభవించు చున్నను,నాశరీర మేఅనుభవించుచున్నది, నేను నిర్వికార నిరహంకార సాక్షిమాత్రముగానున్నానని యెఱుగుట వలన తనకు ద్వైతభ్రాంతియు, ప్రారబ్ధానుభవమున్ను లేదుసుమా

27. శుక-ప్రశ్న.—రాజేంద్రా! సూక్ష్మమాత్రముగానుండు ఆకాశమునుండి వాయువు మొదలగు తక్కినభూతములు యెట్లు గలిగెను?

జనక-ఉత్తర—మునిపుత్రా! చేదుగానుండు వేపవిత్తనమువలన బుట్టిన వేపచెట్టున్ను చేదుగానుండునట్లు కారణభూతమైన ఆకాశముయొక్క గుణమగు శబ్దము తక్కిన నాలుగు భూతములందును వుండుటవలన ఆ నాలుగు భూతములు ఆకాశమునుండియే గలిగెను.

28. శుక-ప్రశ్న.—రాజేంద్రా! బంధమనగా నెద్ది, మోక్షమనగా నెద్ది?

జనక-ఉత్తర—మునివర్యా! బ్రహ్మమును యెఱుగను అనుట బంధము; ఆత్మస్వరూపుడగు తన్ను దప్ప వేరే ఒకబ్రహ్మము లేదని యెఱుగుట మోక్షము.

29. శుక-ప్రశ్న—రాజశిఖామణీ! జీవుడు ఏకమే అని యేక జీవవాదము చెప్పినయెడల మోక్షము పొందినవాడున్ను లేడు, ఇకమీద పొందుటను లేదు; ఇందువలన నానాజీవులు గలరని చెప్పినయెడల అద్వైతహాని వచ్చుచున్నదే?

జనక-ఉత్తర.—మునిపుంగవా! జ్ఞానదృష్టికి ఏక జీవవాదము చెప్పబడుచుండుటవలన కూడును అనగా, [ప్రతి ఏకధా బహుధా చైవ దృశ్యతే జలచంద్రవత్] అను ఉపనిషద్వాక్యము రీతిగా, ఒక్క చంద్రుడే అనేక జలచంద్రులుగా దోచునట్లు పరబ్రహ్మమగు ఆత్మ ఒక్కడే నానావిధ అంతఃకరణములందు ప్రతిబింబించి నానాజీవములుగా దోచుచున్నాడు గాన జీవులందరున్ను ఏకమే యిట్లు యెఱుగుటే జ్ఞానదృష్టియనబడును. ఇట్లు తెలియకుండుటే అజ్ఞానమనబడును. ఐతే ఒకకుండలోని జలము యింకిపోయినయెడల ఆ కుండయందలి ప్రతిబింబచంద్రుడు మాత్రము ఆకాశచంద్రునియందు గలసిపోవును గాని తక్కిన నీళ్ల కుండలయందలి ప్రతిబింబములు అట్లుగాజాలవు. ఆ ప్రకారముగా ఒకజ్ఞానియొక్క అంతఃకరణము నశించినయెడల అందలి ప్రతిబింబమగుజీవుడు నశించి అజ్ఞాని జీవోపాధి లేనివాడై పరబ్రహ్మమందు గలిసి యేకమగుచు, ముక్తిపొందునుగాని బ్రహ్మజ్ఞానము లేకున్నయెడల అంతఃకరణమున్ను దానియందలి ప్రతిబింబమున్ను నశించదు; అందువలన బ్రహ్మైక్యము లేక

జననమరణములు గలుగుచుగాన బ్రహ్మజ్ఞానికిఁ బ్రత్యేకముగ జీవులు ముక్తిఁ బొందఁజాలరు. అందువలన నానాజీవత్వము వ్యవహారదృష్టియందు జెప్ప బడుచున్నది.

30. శుక-ప్రశ్న.—రాజేంద్రా! బ్రహ్మ మొకఁడేగాని దానికి రెండవది లేనప్పుడెడల త్వంపద విచారణ చేయవలసినదిలేదు; చేయవలసినదే యున్న యెడల ప్రత్యగాత్మస్వరూపమగు తనకు వేఱుగా బ్రహ్మ మొకటి యుండవలయును గదా?

జనక-ఉత్తర—ఋషివర్యా! అజ్ఞానదృష్టివలన జీవరూపుఁడగు తనకు జననమరణములు గలవనెడు భ్రాంతి అనాదిగావచ్చి యుండుటవలన ఆయజ్ఞానము నశించి తానే బ్రహ్మమని తన నిజరూపమెఱుఁగుటకుగాను ఒక్కొక్కఁడున్ను త్వంపదశోధన చేయవలసినదే. ఇట్లు తత్త్వవిచారణ చేసి తన నిజస్వరూపమును యెఱిఁగిన వెనుక దేహాదిప్రపంచము సర్వము ఆత్మస్వరూపుఁడగు తనయందు నిర్జీవములవలె నిరస్తముగా మిథ్యగాఁ దోచుటవలన తనకంటె వేఱుగా నేపదార్థమును లేదు సుమా.

31. శుకప్రశ్న.—రాజచంద్రా! గురుఁడు అవయవములతోఁ గూడియుండఁగా అతఁడు అశరీరి యని యెట్లు చెప్పవచ్చును?

జనక-ఉత్తర.—మునివర్యా! బ్రహ్మజ్ఞాని యగు గురుఁడు దేహేంద్రియాదులు తాను గాననియు, వానికి సాక్షిగానుండు ఆత్మయే తానని సదా దేహాభిమానము లేనివాఁడై చిద్రూపముగా నుండుటవలన అతఁడు అశరీరియే అగుచున్నాఁడు.

32. శుక-ప్రశ్న.—రాజోత్తమా! గురుఁడు సకలవ్యవహారములు చేయుచు శిష్యులకు తత్త్వములు బోధించుచున్నాఁడు; అప్పట్లో మనస్సుండియే గదా ఈ కార్యములన్నియు చేయవలయును కాబట్టి అతఁడు సంకల్ప వికల్పములు లేనివాఁడని యెట్లు చెప్పవచ్చును?

జనక-ఉత్తర.—మునిసత్తమా! సంకల్పవికల్పములు మనోవికారములు; ఐతే బ్రహ్మజ్ఞాని యగు గురుఁడు, [శ్లో॥ నాహం దేహేంద్రియాణ్యంతరంగో] అను శ్రుతిరీతిగా మనస్సు తాను గాననియు, మనస్సునకు వేఱుగా సాక్షిగా నుండు ఆత్మయే తాననియు దృఢనిశ్చయము గలిగి యున్నాఁడు గాన సంకల్ప వికల్పములు తనకు లేవు.

౩౩. శుక-ప్రశ్న.—రాజేంద్రా! దేహమా, లేక జీవుడా? అన్నమును భుజించుట.

జనక-ఉత్తర.—మునివర్యా! అగ్నిసంబంధ మగు ఉదాన వాయువే అన్నమును భుజించును.

౩౪. శుక-ప్రశ్న.—రాజేంద్రా! ఆకలి, దాహము ఈ రెండున్నుయెవరికి గలుగు చున్నవి?

జనక-ఉత్తర.—మునిపుంగవా! ఆకలిదప్పులు ప్రాణవాయువుధర్మములే.

౩౫. శుక-ప్రశ్న — రాజాధిపా! స్వస్వరూపనిశ్చయ మెఱిగినవారికిభోక్తవ్యము యేల లేదు?

జనక-ఉత్తర.—మునిచంద్రా! కర్తృత్వభోక్తృత్వములు బుద్ధియొక్క ధర్మములు, [బుద్ధేః పరం ఆత్మా] ఆ బుద్ధి తానుగా ననుచు దానికి వేఱుగానుండు సర్వసాక్షి తాననుచు దలంచుటవలన అది లేదుసుమా.

౩౬. శుక-ప్రశ్న —రాజేంద్రా! అవిద్యయున్ను, తాను జీవుడను భ్రాంతియున్ను నశించి దేహాదిప్రపంచము సర్వము ఆత్మస్వరూపు డగు తనయందు ఆరోపితములుగా దెలిసి నిస్సంకల్పముగా సాక్షిమాత్ర స్వరూపుడుగా నున్న జ్ఞానికి; తాను జనించి యుండుటకు ప్రారబ్ధమున్ను, శరీరేంద్రియ వ్యాపారములకు నియమితమున్ను అనగా, ఆ యింద్రియములను దానిదాని కార్యములందు నడిపించువాడున్ను లేదు. అయినను, ఆ శరీర యింద్రియములు సకల కార్యములు చేయుచు సకల మనుభవించుచున్నది? వానిని అట్లు చేయునట్లు యెవడు చేయుచున్నాడు?

జనక-ఉత్తర.—ఋషివర్యా! ఒకయింటిలో కాపురమున్నవాడు ఆయిల్లు విడిచి పోయినతర్వాత ఆ యింటియజమానుడు ఆ యింటిని ఒప్పకొన్నట్లు, నిస్సంకల్పుడై సాక్షిమాత్రముగానుండు జ్ఞానిశరీరము సర్వజీవశరీరములే తనకు కారణశరీరముగా గల ఈశ్వరునకు కార్యశరీర మగుటవలన ఆ యీశ్వరుడు ఆ శరీరమును నాది యని అభిమానించి దాని సకలేంద్రియంబులకు నియమితముగానుండుచు దానిదాని కార్యములను అదియది చేయునట్లు చేయుచున్నాడు.

37. శుక-ప్రశ్న.—రాజేంద్రా! జీవుడు ప్రతిబింబమగుటవలన మిథ్యాస్వరూపుడగుచు జ్ఞానప్రాయమును నశించి పోవుచున్నాడే అప్పుడు ఐక్య మెవరికి కలుగుచున్నది?

జనక-ఉత్తర.—ఋషిపుంగవా! జీవసాక్షిగా నుండు ప్రత్యగాత్మకును పరబ్రహ్మమునకును ఐక్యము గలుగుచున్నది.

38. శుక-ప్రశ్న.—రాజేంద్రా! బంధముక్తులు జీవునికా. లేక ఆత్మకా?

జనక-ఉత్తర.—మునిపుత్రా! సర్వపరిపూర్ణుడగు ఆత్మకు బంధముక్తులు లేవు. జీవుడున్ను తానుగురుకటాక్షముచేత తనకేమియు స్వరూపమిథ్యయనియు, నిత్యముక్త పరబ్రహ్మమగు ఆత్మయే తాననియు తెలిసికొనుట వలన జీవునకున్ను బంధముక్తులు లేవు.

39. శుక-ప్రశ్న.—రాజేంద్రా! ఘటవిషయజ్ఞానమునందు వృత్తి నష్టమైనయెడల ఘటరూపమును సాక్షి యెఱుగుచున్నది గదా! అట్లు ఘటవృత్తులు లేనప్పుడు ఆసాక్షియగు ఆత్మ తనకు తానే యెఱుగును గదా?

జనక-ఉత్తర.—మునిపుత్రా! (వృత్తి) అనగా అంతఃకరణము, అది లేకున్నయెడల (చిదాభాసుడు) అనగా జీవుడు లేడు. అట్టి అంతఃకరణము లేని ఘటము అజ్ఞానమగుచు జడమగుచున్నది, అట్టి అంతఃకరణము లేని ఘటమును సాక్షియగు ఆత్మ యెఱుగ పనిలేదు.

40. శుక-ప్రశ్న.—రాజేంద్రా! వృత్తిజ్ఞానము అనగా అంతఃకరణసంబంధమగు తత్త్వవివేకమువలన గలిగిన జ్ఞానము, అజ్ఞానమును నాశముచేసి ఆవల ఆవృత్తిజ్ఞాన మెట్లు నశించును?

జనక-ఉత్తర.—మునిపుత్రా! అంధకారమును నాశముచేయు దీపము సూర్యునియెదుట నశించునట్లున్ను, స్వయంజ్యోతిగా స్వభావజ్ఞానముగా నుండు ఆత్మసన్నిధానమున వృత్తిజ్ఞానము నశించును.

41. శుక-ప్రశ్న.—రాజాధిపా! దేహమే తానని యున్నప్పుడును, జీవుడే తానని యున్నప్పుడును. సాక్షియే తానని యున్నప్పుడును, బ్రహ్మమే తానని యున్నప్పుడును ప్రపంచము యేప్రకారముగా గనబడుచుండును?

జనక-ఉత్తర.—మునికుమారా! దేహమే తానని యున్నప్పుడు ప్రపంచము నిత్యమైనదిగాను, జీవుడే తానని యున్నప్పుడు నిత్యానిత్యము

గాను, సాక్షియే తానని యున్నప్పుడు మిథ్యగాను, బ్రహ్మమే తానని యున్నప్పుడు సముద్రమునకు తరంగములు అన్యముగా లేనట్లు తన కంటె అన్యముగా లేనట్లుగాను తోచును.

42. శుక-ప్రశ్న.—రాజేంద్రా! ఆత్మయే సర్వపరిపూర్ణబ్రహ్మమై సకల జీవులయొక్క తలంపులున్ను యెఱుగవలయునుగదా?

జనక-ఉత్తర.—మునిపుత్త్రా! చైతన్యస్వరూప మగు ఆత్మ సర్వపరిపూర్ణ మైనను ఉపాధిభేదమువలన ఆయాశరీరసాక్షి యగు ఆత్మ ఆయాశరీర జీవతలంపులనే యెఱుగుచుండును.

43. శుక-ప్రశ్న.—రాజేంద్రా! జీవుడు వృత్తిజ్ఞానముచే, అనగా అంతఃకరణసంబంధ మగు జ్ఞానముచే దేహాత్మత్వముల యెఱిగినట్లయితే ఆ సాక్షియే జీవుడు మిథ్యాస్వరూపుడగుచు నష్టమగుటవలన ఈ జీవుడు దేహమును యెఱుగుచున్నాడనుటకూడదు, వృత్తిజ్ఞానమే దేహమును యెఱుగవలయును గదా?

జనక-ఉత్తర.—గురుపుత్త్రా! (చిదాభాసుడు) అనగా జీవుడు లేని (వృత్తిన్ని) అనగా అంతఃకరణమున్ను తెల్లిసియున్నవలె జడమగుటవలనజీవునకే దేహము ప్రయోజనమగుచున్నది గాన దేహమును జీవుడే యెఱుగుచున్నాడు గాని అంతఃకరణము యెఱుగజాలదు.

44 శుక-ప్రశ్న.—రాజేంద్రా! ఆత్మవృత్తిజ్ఞానము గలుగుటకు ముందుగా అనగాతత్త్వవిచారణజ్ఞానము గలుగుటకు ముందుగా అజ్ఞానమునకు సాక్షిగా నుండుటవలన అదియే సమాధిగా నుండవలయును గదా?

జనక-ఉత్తర.—మునిపుత్త్రా! అజ్ఞానము సాక్షిస్వరూపుడగుఆత్మను యెఱుగనందువల్లనుబీజాంకురన్యాయమురీతిగా అజ్ఞానమువృత్పత్తులకన్నిటికి కారణ మగుటవల్లను దానిని సమాధి యనరాదు.

45. శుక-ప్రశ్న—భూపా! దేహేంద్రియాదులకు సాక్షిగానుండు ఆత్మ తానని యెఱిగిన పెద్దలకు వ్యవహారదశయందు జీవుడును (వృత్తియు? అనగా అంతఃకరణమున్ను యుండుటవలన అద్వైతహానియగునుగదా?

జనక-ఉత్తర.—మునికుమారా! అంతఃకరణమున్ను జీవుడున్ను సముద్రమునకంటెను తరంగంబులు వేఱుగా లేనట్లు ఆత్మస్వరూపుడగు తనకంటెను వేఱుగాలేదని యెఱుగుటవలన అద్వైతము చెల్లును.

46. శుక-ప్రశ్న.—రాజశ్రేష్ఠా! జీవుడే బ్రహ్మమనుట ఉపాసనవల్లనా?

జనక-ఉత్తర.—ఋషివర్యా! ఉపాసించు దేవత తన కన్యమగుటవలన ఉపాసనవలన జీవుడు బ్రహ్మము గాజాలడు.

47. శుక-ప్రశ్న—రాజోత్తమా! ఐతే జీవుడు బ్రహ్మ మనుట ఉపచార వార్తయే గదా?

జనక-ఉత్తర.—మునిపుత్రా! తన కన్యముగా నుండువానికే ఉపచార వార్తలు చెప్పవలయునుగాని తనకే చెప్పగూడదు.

48. శుక-ప్రశ్న.—రాజచంద్రా! జీవుని బ్రహ్మమనుట గౌణన్యాయము వల్లనా?

జనక-ఉత్తర.—మునివర్యా! ఒకపురుషుని జూచి వీడు సింహ మనుట గౌణమేగాని సింహమును సింహ మనుట గౌణము గాదు, అట్లు పర బ్రహ్మ మగు జీవుని బ్రహ్మ మనుట గౌణము గాదు.

49. శుక-ప్రశ్న.—రాజేంద్రా! జీవుని బ్రహ్మమనుట గుణిగుణన్యాయము వల్లనా?

జనక-ఉత్తర.—మునికుమారా! నల్లకలువ పుష్పమున్ను దాని నీలవర్ణ మున్ను అన్యోన్యముగా నుండుటవలన, ఆరెంటిని గుణిగుణములనిజెప్ప వచ్చును. ఐతే, జీవాత్మకు తాను జీవుడనుభావము భ్రాంతివల్ల నేర్పడి నది గాని సహజముగా అన్యోన్యమైనది గాదు గాన గుణిగుణన్యాయ మువలన జీవుడు బ్రహ్మ మనరాదు.

50. శుక-ప్రశ్న.—రాజేంద్రా! జీవుని బ్రహ్మమనుట కార్యకారణ న్యాయమువల్లనా?

జనక-ఉత్తర.—మునిపుత్రా! పాలు దాని రూపము చెడి పెరుగగుట పరి ణామలక్షణ మనబడును. అట్లు బ్రహ్మము దానిరూపముచెడి జీవ రూపము గాలేదు, ఐతే సచ్చిదానందపరబ్రహ్మమగు ఆత్మ తానేఆవ రణశక్తివలన మఱుగుపడి భ్రాంతిచే జీవుడుగా తోచుచున్నాడు, ఆ భ్రాంతి నశించినప్పోడనే తాను తన నిజస్వరూప మగు ఆత్మస్వరూపు డగుచు నాశములేనివాడై సదా బ్రహ్మస్వరూపముగా నుండుటవలన **ఆరంభ పరిణామ కార్య కారణ వాదములవలన అని చెప్పగూడదు.**

51. శుక-ప్రశ్న.—రాజేంద్రా! వేదోక్తముగా జీవుడున్ను పరమాత్మయును ఈరెండును వుంశుటవలన అద్వైతము కూడదు గదా?

జనక-ఉత్తర.—మునివర్యా! పరబ్రహ్మ మగు ఆత్మయు జీవుడున్ను బింబప్రతిబింబము లగుటవలన అద్వైతము చెప్పవచ్చును.

52. శుక-ప్రశ్న.—రాజేంద్రా! జీవాత్మ శరీరసంబంధ మగుచు నీవు నేను అను అభిమానము గలదియై వ్యవహారములుచేయుచున్నది గాన దీనికి కర్తృత్వభోక్తృత్వములుగలవు. అవియుండుటవలన ప్రపంచమున్ను నిత్యముగదా?

జనక-ఉత్తర.—మునికుమారా! జీవోపాధివలన, అనగా తాను జీవుడను భ్రాంతియుండునప్పుడు కర్తృత్వభోక్తృత్వములు గలవు; ఒకరాజు స్వప్నమునందు తాను భిక్షుకుడుగా భిక్షమెత్తి జీవించుచుండునట్లుకలగనిమేల్కొని జాగ్రదావస్థలో తనమంత్రిమొదలైనవాండ్రతో తాను స్వప్నమునందు భిక్షుకుడుగానున్నట్లు చెప్పుచున్నను తన మనస్సులో తాను ఒకకాలమున్ను భిక్షుకుడుగా లేదని తెలిసికొన్నట్లు, జీవన్ముక్తియందు స్వప్నమువలె ప్రపంచము మిథ్య యనియు, పరబ్రహ్మ మగు ఆత్మయే తాననియు దృఢనిశ్చయము గల జ్ఞాని పూర్వవాసనవలన తాను జీవునిరీతిగా కర్తృత్వభోక్తృత్వములు గలిగి సకలవ్యవహారములు జేయుచున్నప్పటికిన్ని అతనికి అహంకారము లేనందున తాను జీవుడు గాజాలడు; అందువలన తనకు కర్తృత్వభోక్తృత్వములు లేవు. తత్త్వజ్ఞానమువలన జ్ఞాని తాను జీవు డనుభ్రాంతి నశించి తక్షణమే బ్రహ్మస్వరూపుడైనప్పటికిన్ని ప్రారబ్ధదేహము నశించువఱకు అన్యుల దృష్టికి జీవునిరీతిగానే కర్తృత్వభోక్తృత్వమును గలవాడుగా సకల వ్యవహారములు చేయుచుండును.

53. శుక-ప్రశ్న.—రాజేంద్రా! ఆత్మశరీరసంబంధముగా నుండగా ఆ యాత్మ నిరుపాధి యని యెట్లు చెప్పవచ్చును?

జనక-ఉత్తర.—మునిపుత్రా! ఘటమునందు ఆకాశ ముండినప్పటికిన్ని నామరూపములు లేని ఆకాశము ఆకుండలోఅణగియుండునట్లుతోచుచున్నదేగాని ఒకప్పుడున్ను ఆకాశమును ఘటము ఆవరింపజాలదు; అట్లు ఆత్మ శరీరములో నుండినప్పటికిన్ని శరీరసంబంధము లేనివాడగుటవలన ఆ యాత్మ నిరుపాధికుం డగుచున్నాడు.

54. శుక. ప్రశ్న.—రాజాధిపా! కార్యముగానుండు ప్రపంచమునకు ఉత్పత్తినాశములు మొదలగు వికారములుగలిగి యున్నది గాన కారణమగు బ్రహ్మమునకున్ను వికారములు గలవు గదా?

జనక—ఉత్తర—రజ్జుసర్పదృష్టాంతమునందు, కార్యమగు సర్పవికారము కారణమగు రజ్జువునందు లేనట్లు; కార్యమగు ప్రపంచవికారములు కారణమగు బ్రహ్మమునందు లేవు.

55. శుక-ప్రశ్న.—రాజేంద్రా! జీవన్ముక్తుడైన జ్ఞాని తానే బ్రహ్మమైన యెడల భూతభవిష్యద్వర్తమానము లనెడి త్రికాలములందు జరుగు సంగతులను యేల యెఱుగుట లేదు?

జనక-ఉత్తర.—మునికుమారా! సర్వజ్ఞత్వాదిగుణములు, అనగా త్రికాలజ్ఞానము మొదలైనవి మాయాకార్యము లగుటవలన మాయాప్రతిబింబ మగు ఈశ్వరునికే ఆగుణములుగలవుగాని అవిద్యాప్రతిబింబితుడగు జీవునికి గలుగజాలవు, కాబట్టి జీవోపాధిని పొందినట్టి జ్ఞానికి సర్వజ్ఞత్వాదిగుణములు గలుగజాలవు, ఐతే ఆ ఈశ్వర ఉపాసనాసిద్ధివలన కొందఱికి గలిగియుండును. ఉపాసన లేనివారికి గలుగజాలవు.

56. శుక-ప్రశ్న.—రాజోత్తమా! అజ్ఞానము అంతఃకరణసంబంధమగు విచారణజ్ఞానము పోగొట్టినయెడల ఆ విచారణజ్ఞానమున్ను తర్వాత నశించుటవలన ఈ జ్ఞానాజ్ఞానములు నశించునట్లు స్వభావజ్ఞాన మగు ఆత్మయు నశించును గదా!

జనక-ఉత్తర.—మునిపుత్రా! జ్ఞానాజ్ఞానములే యెఱుకమఱపులు ఇవి కల్పితము లగుటవలన నశించును. ఐతే స్వభావజ్ఞానము నిత్యమై అవస్థాత్రయమునకు సాక్షిగా నుండునది, కాబట్టి ఆస్వభావజ్ఞానమే ఆత్మయనబడును. అట్టిజ్ఞానస్వరూపమగు ఆత్మ తనకంటె వేఱుగా యేదిన్ని లేదని యెఱుగుటవలన దానిని నాశము చేయునది వేఱొకటి లేదు.

57. శుక-ప్రశ్న.—రాజేంద్రా! బ్రహ్మస్వరూపుడైన జ్ఞానికి సోపాధిక భ్రాంతివలన ప్రపంచము దోచుచున్నదన్న యెడల శుద్ధస్ఫటికమువద్ద యెఱ్ఱనిపదార్థమున్నట్లైతే ఆస్ఫటికము యెఱ్ఱగాదోచును; అట్లుగాక

ఆత్మస్వరూపుడగు తనకంటె వేఱొకపదార్థము లేకపోవుటవలన అతనికి సోపాధిక భ్రాంతి యెట్లు గలుగును?

జనక-ఉత్తర.—మునిపుత్రా! కర్మశేషమగు ప్రారబ్ధ ముంటుటవలన భ్రాంతి గలుగును,

58. శుక-ప్రశ్న.—రాజేంద్రా! ఆత్మజ్ఞానము వేదాంతశ్రవణాదులవలన గలుగుచున్నది గాన అట్లుగలిగిన జ్ఞానమునకు నాశముగలదుగదా!

జనక-ఉత్తర.—మునివర్యా! సూర్యుడు స్వభావముగా ప్రకాశమైనవాడుగానున్నను మేఘచ్ఛన్నమగునపుడుప్రకాశహీనుడుగా కనబడునేగాని ఒకప్పుడున్ను ఆ సూర్యుడు ప్రకాశహీనుడగుటలేదు; అట్లు జ్ఞానస్వరూప మగు ఆత్మకు ఉత్పత్తినాశములు లేవు. అట్టి నిత్యమగు జ్ఞానస్వరూప మగు ఆత్మ అవిద్యాది ఆవరణములవలన భ్రమించి జ్ఞానములేనివాడుగా కనబడుచున్నను, ఆ యావరణభ్రాంతులు నశించగా ముందున్న జ్ఞానస్వరూపముగాదోచుచు నిత్యముగానుండు ఆత్మయే తా నని తన్నెఱిగి తనకంటె అన్యమేదియు లేదని యెఱుగుచున్నాడు గాన, జ్ఞానస్వరూప మగు ఆత్మకు నాశము లేదు.

59. శుక-ప్రశ్న.—రాజేంద్రా! సచ్చిదానందలక్షణములు వేఱువేఱుగానున్నదా, లేక ఒక్కటిగా నున్నదా? ఇవి ఆత్మస్వరూపు డగు తనకు అన్యమా, లేక అనన్యమా?

జనక-ఉత్తర.—మునికుమారా! ప్రపంచసృష్టికిముందుగను ప్రపంచసృష్టికాలమందును, ప్రపంచ లయకాలములందును, ఈత్రికాలములే భూతభవిష్యద్వర్తమానకాలము లనబడును. (1) సత్ - అనగా ఈ త్రికాలములందును నాశము లేకుండునది. (2) చిత్ - అనగా జడాజడములను ఎఱుగు జ్ఞానము. (3) ఆనందము - అనగా సంభోగమునందు గలుగు సుఖమురీతిగా స్వానుభూతియందు గలుగు సుఖము ఆనంద మనబడును, పరబ్రహ్మ మగు ఆత్మ ఈ త్రికాలమందున్ను నాశము లేకుండుటవలన అదే సత్తనబడును. మఱియు ఆత్మ అంధకారముగా నుండు నిద్రావస్థయందును, చీకటికాల మగు రాత్రులందును, సూర్యప్రకాశము లేకుండినను తడబడక ఆ యంధకారమును

సకలవస్తువులను తెలుగుచు జ్ఞానస్వరూపముగా నుండుటవల్ల అదే చిత్తనబడును. సకల వస్తువులకంటె ఒకనికి తన ఆత్మయందే సదా ప్రీతి యున్నది గాన ఆత్మ పరమానందస్వరూప మనబడును. మల్లెపువ్వునకు తెలుపువర్ణము, మృదుత్వము, వాసన ఈ మూడున్ను వేఱు పఱచుటకు లేక ఒక్కటిగా నుండునట్లు, ఆత్మయందు అభేదముగా ఈ సచ్చిదానంద లక్షణములు యేకముగా నున్నవి. ఐతే (వృత్తి) అనగా, అంతఃకరణము సత్త్వ రజ స్తమోగుణంబులు గల దగుచు వరుసగా శాంత ఘోర మూఢ వృత్తులని మూడు విధములుగా నగుటవలన ఈ వృత్తిభేదమువలనసచ్చిదానందలక్షణములు ఒక్కటిగానున్నను వేఱు వేఱుగా దోచును. ఎట్లనగా, మల్లెపువ్వునందు తెలుపువర్ణము మృదుత్వము వాసన ఈమూడున్ను ఏకముగానున్నను దాని తెల్లవర్ణమును కన్ను తెలుగును, మృదుత్వమును త్వక్కు తెలుగును, దాని వాసనను ముక్కు తెలుగును, అట్లు ఈమూడువిధములగు వృత్తులున్ను ఒక్కొక్కటి ఒక్కొక్కలక్షణమును తెలుగుటవలన సచ్చిదానంద లక్షణములు యేకముగా నుండినను వేఱు వేఱుగాభేదముగా దోచును తమోగుణ ప్రధానముగా నుండు వృత్తి గలిగిన జడపదార్థము లగు మన్ను చెట్టు తీగ మొదలగువానియందు సత్తులక్షణముమాత్రము తోచును. రజోగుణముతో గూడినవృత్తి విషయరూపమగు కామక్రోధాది దుర్గుణము లగుచు దుఃఖస్వరూపము లగుటవలన దానియందు సత్తుచిత్తు ఈ రెండు లక్షణములుమాత్రము తోచును గాని ఆనందము తోచ నేరదు. ఐతే శాంతమే ప్రధానముగాగల వృత్తియందు సత్తుచిత్తు ఆనందములనెడి మూడులక్షణములున్ను తోచును.

60. శుక-ప్రశ్న.—రాజేంద్రా! మాయవలన బుట్టిన పంచభూతములు ఒకటిగాలేక వేఱు వేఱు గుణములు గలదిగా యేల వున్నది?

జనక-ఉత్తర.-మునిపుత్రా! మాయ త్రిగుణాత్మికముగా నుండుటవల్లను మఱియు బ్రహ్మము, ప్రకృతి, ఈశ్వరుడు, మాయ విక్షేపము ఈ అయిదున్ను పంచభూత కారణములుగానుండుటవల్లనుపంచభూతగుణములు వేఱువేఱుగా నున్నది.

61. శుక-ప్రశ్న.—రాజాధిపా! సర్వపరిపూర్ణబ్రహ్మమగు ఆత్మసన్నిధానమున జడరూపముగా నుండు మనస్సునకు చేష్టలు కలదన్న యెడల అట్లనే జడముగా నుండు ఘటమునకు చేష్టలు గలిగియుండవద్దా?

జనక-ఉత్తర.—మునివర్యా! సూదంతమురాయొక్క సన్నిధానమందు సూది మాత్రము చలించుచుండును గాని తక్కిన ఘటపటాదులు చలింపనట్లు, ఆత్మ సన్నిధానమందు మనస్సు చేష్టించును గాని తక్కిన ఘటపటాదులు చేష్టింపదు.

62. శుక-ప్రశ్న.—రాజచంద్రా! ఆకాశము నామరూపములు లేనిదిగా నుండగా అది శబ్దతన్మాత్ర గలిగి యున్నదనుటకు ప్రమాణ మేమి?

జనక-ఉత్తర.—మునిపుత్రా! ప్రతిధ్వనియే ప్రత్యక్షము; మఱియు ఆకాశము లేనిచోట శబ్దము పుట్టజాలదు.

63. శుక-ప్రశ్న.—రాజేంద్రా! నిరవయవముగానుండు ఆత్మనువినా జీవునికి కర్తృత్వవ్యవహారములు లేదు గనుక జీవునికి బంధము లేదు గదా?

జనక-ఉత్తర.—మునివర్యా! జీవుడు ప్రతిబింబ మగుటవలన ఆత్మను విడిచి ఆజీవుని ప్రత్యేకించి చూడగా జడమగుటవలన ఆజీవునికి బంధము లేదు.

64. శుక-ప్రశ్న.—రాజచంద్రా! జీవుడు ప్రతిబింబ మగుచు బ్రహ్మమునకు అభేదమగుచుండగా ఆజీవుడు బంధదశయందు మోక్షమును యేల కోరుచున్నాడు?

జనక-ఉత్తర.—మునిపుత్రా! సూర్యప్రకాశమునందు దీపజ్వాలలులయించి పోవునట్లు జ్ఞానానుభవమందు ఆవరణము నశించినతోడనే జీవుడు బ్రహ్మమునందు లయించుచున్నాడు, అట్టి జీవుడు అవరణసహితుడుగా నుండునప్పుడు తాను బ్రహ్మమునకంటె వేఱుగా నున్నాడని భ్రాంతిచే భేదబుద్ధి గలిగినందున మోక్షమును గోరుచున్నాడు.

65. శుక-ప్రశ్న.—రాజేంద్రా! ఒకజ్ఞానికి (వృత్తిజ్ఞానము) అనగా అంతఃకరణమున్ను దానిసంబంధ మగు జ్ఞానమున్ను నశించగా అతడు జీవన్ముక్తి పొందుచున్నాడు, అట్టివానికి జగత్తు లేదు గదా! అట్లు వానికి లేకపోయిన జగము తక్కినవారికి యేల గనబడు చున్నది?

జనక-ఉత్తర—మునివర్యా! వృత్తిజ్ఞానము సమష్టి వ్యష్టి యని రెండు భేదములుగానున్నవి! అందు ఒకజ్ఞానికి వానియొక్క అంతఃకరణముమాత్రము నశించుటచేత వ్యష్టి వృత్తిజ్ఞానము నశించుటవలన వానికి మాత్రము జగత్తు లేకపోవును గాని తక్కినజీవుల అంతఃకరణములు సమష్టి వృత్తిజ్ఞాన మనబడును; అవి నశించలేదు గాన తక్కినవారికి జగత్తు తోచుచుండును.

66. శుక-ప్రశ్న.—రాజేంద్రా! బ్రహ్మము (చైతన్యము) అనగా జ్ఞానస్వరూపముగాను, జగత్తుజడస్వరూపముగానువుండుటవలన బ్రహ్మమే జగత్తన్న యెడల ఈ రెంటికి ఐక్య మెట్లు గలుగును?

జనక-ఉత్తర—మునిపుత్రా! నామరూపములుగా దోచు ఈ జగత్తునకు నిజస్వరూపము బ్రహ్మమేగాన ఐక్యము గలుగును. అనగా రజ్జుసర్పము రీతిగా బ్రహ్మమే జగత్తుగా దోచుచున్నదిగానిజగత్తనునది వేఱేయొక పదార్థముగా లేదు గాన ఐక్యము గలుగును.

67. శుక-ప్రశ్న.—రాజేంద్రా! సద్రూపబ్రహ్మ మగు ఆత్మ నిత్యమనుట ఏకారణమువలన?

జనక-ఉత్తర.—మునిపుత్రా! అంతఃకరణసంబంధము లైన జ్ఞానాజ్ఞానములగు యెఱుకమఱపులు కల్పితము లగుచున్నవి. వానికి సాక్షిగా ఆత్మ అవస్థాత్రయమునందు నిత్యముగా నుండుటవలన ఆత్మ నిత్యమే.

68. శుక-ప్రశ్న.—రాజాధిపా! సద్రూపమగు ఆత్మరీతిగా అసత్తగు జగత్తున్ను సహజముకదా?

జనక-ఉత్తర.—ఋషివర్యా! బ్రహ్మమురీతిగా జగత్తు సద్రూపము కానందున సహజముకాదు.

69. శుక-ప్రశ్న.—రాజేంద్రా! సదా స్నానము అనుట కర్థమేమి?

జనక-ఉత్తర.—మునిపుత్రా! బ్రహ్మసాక్షాత్కారమే అని యర్థము.

70. శుక-ప్రశ్న.—రాజోత్తమా! జీవన్ముక్తుడగు నాకు జీవత్వము నశించిన యెడల నే నెవ్వడను?

జనక-ఉత్తర.—మునికుమారా! బ్రహ్మముతప్ప వేఱొకవస్తువు లేదు గాన ఆత్మస్వరూపు డగు నీవే బ్రహ్మము.

71. శుక-ప్రశ్న.—రాజచంద్రా! జీవన్ముక్తుడగు జ్ఞాని ఒకరియింట భుజించినమాత్రము జగత్తుకంతా తృప్తి యనుట యెట్లు?

జనక-ఉత్తర.—ఋషివర్యా! విశ్వరూపుడగు ఈశ్వరాంశమే జ్ఞానియగుటవలన జ్ఞాని ఒకచో భుజించినయెడల విశ్వరూపుడగు ఈశ్వరుడు తృప్తి పొందుచున్నాడు, అందువలన జగత్తంతయు తృప్తిపొందును.

72. శుక-ప్రశ్న.—రాజాధిపా! ఆత్మసాక్షాత్కారము ఒక్కమాటలోనే యున్నది అనగా నేమి?

జనక-ఉత్తర.—ఋషివర్యా! గురూపదేశమువల్లనే ఆత్మ సాక్షాత్కారమును పొందవలయు ననుట.

73. శుక-ప్రశ్న.—రాజేంద్రా! మహాత్ములగు జ్ఞానులకు కర్మనివృత్తి యెట్లు గలుగును?

జనక-ఉత్తర.—ఋషివర్యా! ప్రారబ్ధాంత్యమున విదేహకైవల్యమగునప్పుడు కర్మనివృత్తియగును, అదివఱకు [శ్రు. ప్రారబ్ధంభోగతోనశ్యేత్॥] అనునట్లు ప్రారబ్ధకర్మములను అనుభవించియే తీరవలయును.

74. శుక-ప్రశ్న.—రాజేంద్రా! జీవన్ముక్తులు సకలకర్మములు చేయుచున్నారే, ఆ కర్మఫలములు వారెందుకు పొందుట లేదు?

జనక-ఉత్తర.—ఋషిపుత్రా! జ్ఞాని సర్వము బ్రహ్మమే యని కర్తృత్వశూన్యుడై యుండుటవలన అతనిని కర్మఫలములు జెందజాలవు.

75. శుక-ప్రశ్న. రాజోత్తమా! జీవన్ముక్తులకు పంచమలము లెట్లు తొలగిపోవును.

జనక-ఉత్తర.—మునిపుత్రా! బ్రహ్మజ్ఞానము వలన తొలగిపోవును.

76 శుక-ప్రశ్న.—రాజాధిపా! ఆగామిసంచిత నాశము లెట్లు గలుగును?

జనక-ఉత్తర.—మునిపుత్రా! గురుకటాక్షమువల్లనున్ను జ్ఞానోపదేశమువల్లనున్ను సంచితము నాశమగును. కర్తృత్వశూన్యమగుటవలన ఆగామియు నాశమగును.

77. శుక-ప్రశ్న.—రాజాధిపా! జీవన్ముక్తులగు జ్ఞానులు జన్మాంతరవ్యవహారములు యేల తెలియుట లేదు?

జనక-ఉత్తర.—మునిపుత్రా! కర్మప్రాణాయామయోగము, తపస్సు వీని చేత ఈశ్వరానుగ్రహమును పొంది అట్టి త్రికాలజ్ఞానము మొదలగు

సిద్ధులు పొందవలయును. యోగము, తపస్సు, ఈ రెండున్ను కామ్యములగుట వల్లను; మాయాకార్యము లగుటవల్లను మిథ్యలగుటవల్లను నిష్కామి యగు బ్రహ్మజ్ఞాని వాటిని గోరుట లేదు; అందువలన అతనికి జన్మాంతరములను తెలిసికొనుట కొఱకుఁ త్రికాలజ్ఞానము లేదు.

78. శుక-ప్రశ్న.—రాజాధిపా! త్వంపదలక్ష్యార్థ మెఱిగిన పిమ్మట తత్పద లక్ష్యార్థ మేల యెఱుగవలయును?

జనక-ఉత్తర—మునిపుత్రా! త్వంపదలక్ష్యార్థ మెఱిగినట్లైతే దేహేంద్రియములకు సాక్షిగానుండు ప్రత్యగాత్మయగు తన్ను దెలియవచ్చును. తత్పద లక్ష్యార్థము నెఱిగినట్లైతే, అఖండపరిపూర్ణ బ్రహ్మము నెఱుగవచ్చును.

79. శుక-ప్రశ్న.—రాజేంద్రా! అసిపద మేల యెఱుగవలయును?

జనక-ఉత్తర—ఋషిపుత్రా! దేహేంద్రియసాక్షిగా నుండు ఈ ఆత్మయే ఆ సర్వపరిపూర్ణ పరబ్రహ్మ మనియు, ఆ బ్రహ్మమే ఈ ఆత్మయనియు ఐక్యమును అసిపదము బోధించుటవలన దాని నెఱుగవలయును.

80. శుక-ప్రశ్న.—రాజేంద్రా! చిద్విలాసమగు ప్రపంచము జీవన్ముక్తునికి నష్టమైనయెడల చిత్తు నిత్యముగా నుండవలయుగదా! ఆరోపమగు దేహేంద్రియాది ప్రపంచమున్ను, అధిష్ఠానమగు సాక్షిత్వభావమున్ను కనబడకపోవుటవలన శూన్యమగుచున్నదే?

జనక-ఉత్తర.—మునిపుత్రా! స్వభావజ్ఞానమగు బ్రహ్మమొక్కటే సత్యముగాన జ్ఞాని తాను సాక్షి యను తలంపున్ను నశించి తాను బ్రహ్మముగానే యుండుటవలన స్వస్వరూపమునకు హాని లేదు.

81. శుక-ప్రశ్న.—రాజేంద్రా! జీవులు చేయునట్టి పుణ్యపాప కర్మములు భగవంతుడు చేయించు కార్యములు గదా! జీవాత్మలు యేమిచేయ గలరు. ఆ జీవులందు దోషము చెప్పుటకు కారణ మేమి?

జనక-ఉత్తర.—మునిపుత్రా! ఈశ్వరసృష్టికిన్ని జీవసృష్టికిన్ని బహుభేదము లున్నవి. జగత్తునందు యెల్లవారికి మధ్యవర్తిగా నుండునట్టి స్థావరజంగమాదులు ఈశ్వరసృష్టి యనబడును, నేనును నాదియను అహంకారమున్ను కామక్రోధాదులున్ను అత్యాశయున్ను జీవసృష్టియనబడును; ఇవినిర్మ

లుండైన ఈశ్వరునిచే సృష్టింపబడినవి గావు. ఈశ్వరుడు ఒకనిని జ్ఞాని గానుండునట్లును, ఒకనిని కామక్రోధాది దుర్గుణంబులు గల పాపాత్మునిగాను సృష్టింపగలడా! ఈశ్వరుడు పక్షపాతములేనివాడు గాన అట్లు చేయజాలడు. ఐతే ఈ అహంకార మమకార కామక్రోధలోభ మోహాది దుర్గుణములను జీవుడు తనవలెనే తాను తనయందు గలుగజేసుకొన్నదేగాని వాటిని ఈశ్వరుడే సృష్టించెనని చెప్పునట్టివారు అతనినిదూషించువారగుటవలన అట్టివారు అధోగతిని పొంది దుఃఖింపగలరు సుమా. త్రిమూర్తి స్వరూపుడగు ఈశ్వరసృష్టి మోక్షసాధనములుగా నున్నవి. జీవసృష్టియగు కామక్రోధాదులు పునర్జన్మములకు కారణములుగానున్నవి. ఎట్లనగా, ఈశ్వరసృష్టియగు పంచభూతములనున్ను వాని భౌతికములను నానావిధ విచిత్రము లగు చేతనాచేతనములనున్ను సూర్యచంద్రాదులనున్ను జూచినమాత్రమున భగవంతుడున్నాడను బుద్ధి గలిగి ఆతనియందు భక్తిగలిగి అతనివలన నిర్మింపబడిన నాలుగు వేదములను జదివి వేదాంతవిచారణచేసి బ్రహ్మాద్వైతజ్ఞానమున్ను పొంది ముక్తుడగు చున్నాడుగాన ఈశ్వరసృష్టి మోక్షమునకు కారణముగా నున్నది. ఐతే జీవసృష్టి యగు కామక్రోధాదులవలన జీవుడు అనేక కర్మములు చేయుచు పునర్జన్మములను పొందుచున్నాడు. ఈశ్వరసృష్టి యగు పంచభూతమయమగు ప్రపంచముండునప్పుడేజీవసృష్టి యగు అహంకార మమకార కామక్రోధాదులు నశించినయెడల ఈజీవుడు సత్యముగా ముక్తి పొందుచున్నాడు. ఈశ్వరసృష్టియగు ఈ మహాప్రపంచమునశించినను కామక్రోధాదులు జీవునికినశించనియెడల ఈజీవుడు ముక్తిపొందజాలడు, మరల ఈశ్వరుడు ప్రపంచమును సృష్టించునప్పుడు ఈజీవుడున్ను జన్మించుచుండును కాబట్టి జీవుడు ముఖ్యముగా తన సంకల్పములవలనగలిగెడు కామక్రోధాదులను సత్యముగా నాశము చేయవలయును. ఈశ్వరుడు సకల జీవులందును సమముగా నుండువాడు, పక్షపాతము లేనివాడు; జీవులుచేయు పుణ్యపాపములకు తగినట్టుగా వారివారికి సుఖదుఃఖములు గలిగించు చుండును. పుణ్యాత్ములను రక్షించుచు పాపాత్ములను శిక్షించు చుండును. ఐతే దుర్మార్గ

డగు బిడ్డను తండ్రి శిక్షించుటవాడుబుద్ధిమంతుడుగావలయునను కారుణ్యముచేత నేగాని, వానియందలి క్రోధముచేత గాదు, అట్లు ఈశ్వరుడు దుర్మార్గు డగు జీవుని శిక్షించుట వానియందలి కారుణ్యమువల్లనే గాని అది పక్షపాతకము గాదు; కల్పవృక్షములు అగ్ని, చంద్రుడుఇవి తమ్ము ఆశ్రయించినవారికే దరిద్రమును శీతమును దాహమును పోగొట్టును. ఆప్రకారమే భగవంతుడు ఆతనిని ప్రార్థించువారికే మోక్షకారణమగు బ్రహ్మజ్ఞానమును గలిగించునుగాని తక్కినవారికి గలిగింపజాలడు.

82. శుక-ప్రశ్న.—రాజేంద్రా! కర్మమువలన మోక్షమా; లేకజ్ఞానమువలన మోక్షమా?

జనక-ఉత్తర.—ఋషిపుత్రా! [శ్లో కర్మణా కేచిదిచ్ఛంతి-కైవల్యం మునిసత్తమ। తే మూఢా ముని శార్దూల-ప్లవా హ్యేతా ఇతి శ్రుతిః] అనెడు సూతసంహితలోని వాక్యముకీత్రిగాకొందఱు సత్కర్మానుష్ఠానమువలన ముక్తిపొందవచ్చునని చెప్పుదురు వారుమూఢులేకానిజ్ఞానులుగాజాలరు, ఒకమనుష్యుని పలాని వాడని తెలిసికొనవలనంటె వాని అడియాలము గుర్తెఱిగిన వెనుక వాడు పలానివాడని కనిపెట్టవచ్చునుగాని అది విడిచిపెట్టి తలక్రిందుగా బడినను, భూమియంతయు తిరిగివచ్చినను వానినికనిపెట్టజాలరు. అట్లు తన్నుతా నెఱుగుటకు జపతపాదికర్మానుష్ఠానములవలనసాధ్యపడదు ఐతే వేదాంతవిచారణ చేయుటవలన ఆత్మస్వరూపుడగుతనలక్షణమును దెలిసి తానేబ్రహ్మమనిఆనందించుచు ముక్తుడగుచున్నాడుగానజ్ఞానమువల్లనేముక్తి గలుగును, [శ్రుతి॥ జాగ్రత్యేవ సుషుప్తస్థః-కురుకర్మాణివై ద్విజ।అంతస్సర్వపరిత్యాగీ-బహిః కుర్వన్ యథాగతమ్] అనెడి అన్నపూర్ణోపనిషత్తుగారీత్రిగాను[శ్రుతి సత్కర్మపరిపాకతో బహూనాంజన్మనామంతే।నృణాంమోక్షేచ్ఛా జాయతే]అనెడుపైంగాలోపనిషత్తురీత్రిగాను, [శ్లో। కర్మణా జ్ఞానవాన్ భూత్వా-జ్ఞానేనానందమాప్నుయాత్ । జ్ఞానాదేవహి కైవల్య-మితి వేదవిదాం వరాః।]అనెడు లింగపురాణశ్లోకమురీత్రిగాను,జప తప వ్రత దాన ధర్మ ఉపాసాది సత్కర్మములు నిష్కామ్యముగా జేసిన యెడల ఆసత్కర్మానుష్ఠానమువలన ఈశ్వరభక్తియు చిత్తశుద్ధియుగలు

గును; అట్లు చిత్తశుద్ధిగలుగుటవలన తత్త్వవిచారణచేయ ప్రయత్న పడును; తత్త్వవిచారణచేయుటవలనజ్ఞానమునశించి,[శ్లో॥ ఐక్యజ్ఞానం యదోత్పన్నం-మహావాక్యేనచాత్మనః।తదావిద్యాస్వకార్యైశ్చనశ్యత్యేవనసంశయః అనునట్లుబ్రహ్మమేతాను, తానేబ్రహ్మమునెడిఐక్యజ్ఞానముగలుగుట వలన ముక్తిగలుగుననుచు మఱియు జనకమహారాజిట్లనియె,

గురుపుత్త్రా ! తల్లిగర్భమునందుండి శిశువు బుట్టినట్లు బ్రహ్మము నందుండి జగత్తుపుట్టెననుట ఆరంభవాదము ఐతే తల్లి వేఱుగాను శిశువు వేఱుగాను ఈ రెండు ఖండపదార్థములుగాను ఉండునట్లు. జగత్తు వేఱుగాను బ్రహ్మమువేఱుగాను ఖండపదార్థములుగా లేదు కాబట్టి ఈ యారంభవాదము సరిగాదు. ఐతే, పాలు వేఱుగాను పెఱుగు వేఱుగాను లేక, పాలే పెరుగైనట్లు, బ్రహ్మమే జగత్తుగా నయ్యెననుట పరిణామవాదము పాలురూపము చెడిపెరుగైనట్లు, సచ్చిదానంద మగు పరబ్రహ్మము చెడి అనృతజడదుఃఖముగా నుండు ప్రపంచము గా లేదు, కాబట్టి ఈ పరిణామ వాదము సరిగాదు. మన్ను దాని నిజరూపము చెడకయే కుండగా నైనట్లు బ్రహ్మము రూపము చెడకయే జగత్తుగాదోచెననుట కార్యకారణవాదము ఐతే మన్ను వికారపడియే కుండ కావలయును అట్లు నిర్వికార పరబ్రహ్మము వికారపడి జగత్తుకాలేదు. కాబట్టి ఈకార్యకారణవాదము సరిగాదు. సూర్యుడు వికారపడకయే జలమునందు ప్రతిబింబించునట్లు, బ్రహ్మము యొక్క ప్రతిబింబమే జగత్తనుట బింబ ప్రతిబింబవాదము ఐతే సూర్యుడు ప్రతిబింబించుటకు జలము ఆధారముగానున్నది, అట్లు బ్రహ్మముప్రతిబింబించుటకు దానికి మఱియొకఆధారము లేదు, కాబట్టిబింబప్రతిబింబన్యాయము చెల్లదు. ఏది మఱియొకవస్తువునందుప్రతిబింబించునోఅది పరిపూర్ణ వస్తువు గానేరదు. సూర్యుడు ఒకచోట జలము ఒకచోట నుండుటవలన ఆజలమునందు సూర్యుడు ప్రతిబింబించును గనుక ఈరెండు వస్తువులున్ను పరిపూర్ణ వస్తువులు గాజాలవు. అపరిపూర్ణవస్తువులకే ఈ బింబప్రతిబింబ న్యాయముచెల్లును, ఐతే బ్రహ్మము అపరిపూర్ణవస్తువుగాదు, కాబట్టిఈబింబ

ప్రతిబింబవాదము చెల్లదు. ఐతే పరిపూర్ణత్వమునకు దోషములేక శుక్తి
యందు భ్రాంతిచేత రజతము దోచునట్లు బ్రహ్మమునందు భ్రాంతిచేత జగత్తు
దోచుచున్నదనుట వివర్తవాదము. ఐతే, శుక్తికి వేఱుగా రజతము దానియం
దు లేదని పరీక్షించి చూచిన వెనుక ఆశుక్తియందు రజతము దోచుట లేదు;
అట్లు బ్రహ్మమునకంటెను ప్రపంచము వేఱుగా లేదని యెఱిగినప్పటికిన్ని
మజల ప్రపంచమున్నదనెడి వ్యవహారమున్నదిగాన, ఈశుక్తికారజతముప
మానము సరికాదు. ఐతే అసత్తగు ఎండమావులవలె బ్రహ్మమునందు అస
త్తగు జగత్తు తోచుచున్నదన్న యెడల యెండమావులందు జలము
లేదని తెలిసిన వెనుక అక్కడ జలముండునట్లు తోచినను, ఆజలమును
యెవరున్ను త్రాగినట్లు అనుభవమునకు రాలేదు. ఐతే జగత్తులో నేనుజల
మును త్రాగితిని, నాకు దాహముతీరెను, ఆజలములో నేను స్నానము చేసి
తిని. అనుచు ఇట్టి వ్యవహారములు అనుభవమునకు వచ్చుటవలన ఈయెండ
మావులదృష్టాంతమున్ను సరి కాదు ఐతే, స్వప్నమునందు తోచిన
జగత్తువలె బ్రహ్మము జగత్తుగా దోచెనన్న యెడల, స్వప్నప్రపంచ మెట్లు
అసత్యమో అట్లు ఈప్రపంచమున్ను అసత్యమే అగుచున్నది స్వప్నమందు
దోచు ప్రపంచము మనోసంకల్పమే గాని, అనుభవమునకు రానట్లు బ్రహ్మము
జగత్తుగ నయ్యెననుట మాయాభ్రాంతి మాత్రమే గాని ఏకప్పుడున్ను బ్రహ్మ
ము జగత్తుగా గాలేదు. ఇందువలన స్వప్నప్రపంచమువలె ఈజగత్తు మిథ్య
యనువుపమానము సరిగానున్నది. మునికుమారా! మనస్సేమాయ, మా
యయేమనస్సుగాన ఈమాయాభ్రాంతివల్లనే జగత్తు తోచుచున్నదిగాని సత్య
ముగా జగత్తను పదార్థమే లేదు మాయయు దాని కార్యమగు జగత్తును
అసత్యమే బ్రహ్మమే సత్యము [శ్లో॥ భ్రమేణాహం భ్రమేణత్వం-భ్రమేణోపాసకం
మనః। భ్రమే శేశ్వరభావత్వం-భ్రమ మాత్ర మిదం జగత్॥] అనునట్లు నీవు నేను
అను నానావిధ జీవులున్ను, మనస్సు, ఈశ్వరుడున్ను, ఈజగత్తున్ను
సకలము మాయాభ్రాంతియే గాని సత్యము గావు. కాబట్టి మీరు సకల
సందేహములు మాని భ్రాంతిరహితులై సదాస్వస్వరూపమునందే రమించు
చుండుడని బోధింపగా, శుకులవారు పరమానందంబును జెందిజనకమహా
రాజుం జూచి, రాజేంద్రా! మహాత్మా! దేవరవారి కృపాకటాక్షమువలన నే
పావనుండనైతిని, సకలసందేహములు నశించెను, నిర్వికారబ్రహ్మస్వరూ

వుండనైతిని అనిఅతనిబెక్కువిధములం గీర్తించి అతనికి సాష్టాంగముగా నమస్కరింపగా జనకమహారాజున్ను ఆశుకులవారికి సాష్టాంగముగా ప్రతి నమస్కారములు జేసెను. తర్వాత యిద్దరున్ను కొంతసేపుసంతోషవార్త లాడుచుండిరి. తర్వాత శుకులవారు జనకమహారాజువద్ద సెలవుపొంది ప్రయాణమైనంతనే జనకమహారాజున్నుతనమంత్రిమొదలగువారున్ను కొంత దూరము వెంబడించిపోయి ఆశుకులవారి యనుమతిని జనకమహారాజు తనపరిజనముతోడ మరలి తనగృహంబును జేరెను. తర్వాత శుకులవారు ప్రయాణమై భరతఖండంబునుదాటి వేదవ్యాసులఆశ్రమంబునుచేరివారికి దీర్ఘదండంబులు జేసి, తండ్రీ! దేవరివారి యాజ్ఞప్రకారముగా జనకమహా రాజువద్దసకలసందేహమునుపోగొట్టుకొంటిని, దేవరవారుఅనుగ్రహించిన రీతిగా సదా బ్రహ్మస్వరూపుండనై వెలుంగుచున్నానని జెప్పగా, వేదవ్యా సులవారు శుకులవారిని ఆలింగనంబుచేసికొని, వత్సా! ఇకనీవు సదాస్వస్వ



నారదమహాఋషి.



శ్రీశుకమహాఋషి.

నారదమహాఋషి శ్రీశుకమహాఋషికి వుపదేశించుట.

రూపమందే రమించుచుండుమని బోధించిరి. తర్వాతఒకనాడువ్యాసుల వారు ప్రాతఃకాలమున నిత్యకర్మానుష్ఠానములను దీర్చుకొనుటకు గంగా

నదికిం బోయిరి. అప్పుడు శుకులవారు ఆశ్రమంబునందు వేదమునందలి ఉపనిషద్వాక్యములను చదువుకొనుచుండగా త్రిలోకసంచారియగు నారదమహాఋషి ఆస్వరమును వినివచ్చి శుకులవారిం జూచి సంతోషించి, బిడ్డా! నీకేమి కావలయును అడుగు మనగా, శుకులవారు నారదమునింజూచి, ఓ మహాత్మా! ఈ భూలోకమునందు బుట్టిన మనుష్యులకు ముఖ్యముగా నేది కావలసియుండునో దానిని అనుగ్రహింపుడనగా నారదముం డిట్లనియె. బిడ్డా! పూర్వము బ్రహ్మమానస పుత్రుండైన సనత్కుమారుండు తన శిష్యులకు బోధించిన వాక్యములను నీకు నేను బోధించుచున్నాను. శ్రద్ధతో వినుమని యిట్లనియె. (1) సత్యమే తపస్సు, (2) జ్ఞానమే నేత్రము, (3) సకలపదార్థములందు నిరాశగా నుండుటే పరమసుఖము. అనగా, [పద్యము॥ దొరకని దొరకన్న ననుభవించు దొరకవమికిజింతనొంది దురపిల్లక నిర్భరుడై యున్నను దృష్టుడు । జోరవచ్చునె యవని మనసువత్రశీలా ॥] అనునట్లు తనకులభించిన పదార్థములతో తృప్తిపొందుచు తనకు లభింపనివానియందు దుఃఖము లేక యుండుటే నిరాశగా నుండు టనబడును. దీనివల్లనే పరమసుఖము గలుగును. (4) మోహమే దుఃఖము. (5) ఈ జన్మమునందు ముక్తికి ప్రయత్నము చేయకున్నయెడల మఱుజన్మమునందు మోక్షేచ్ఛ గలుగజాలదు. కాబట్టి ముక్తిసాధనంబులను దెలిసి అభ్యసింప నేరక మూఢుడైనవాడు జననమరణదుఃఖసాగరంబున మునిగి అల్లాడుచుండును. కామక్రోధములు రెండున్ను మోక్షమార్గమునకు ప్రత్యక్షశత్రువులు, కాబట్టి ఆ రెండు నశించెనేని జననమరణములు నశించును, తక్షణమే సత్యముగా మోక్షము సిద్ధించును. మోక్షమునకుగాను ఇతరసాధనము లక్కరలేదు. (1) ఇతరులవలన నెద్దియు గోరకుండుట, (2) సర్వప్రయత్నములను మానుట అను రెండున్ను గలిగిన నరునకు దుఃఖము గలుగదు, మోక్ష మఱచేతిలో నుండును, భూతములనుజూడకుండట, ముట్టకుండుట, మాటలాడకుండుట అనునవి మోక్షమును జేరుటకు ముఖ్యమైన సాధనములు జీవహింస చేయకుండుట, ఇంద్రియజయము, వైరాగ్యము, మనస్సు చంచలము లేక అచంచలముగా నుండుట అనునివి గలవానికి సత్యముగా

మోక్షములభించును. ఈవాక్యము లేసనత్కుమారుడుతనశిష్యులకుబోధిం చినవాక్యములు. ఇవి నీమనస్సులోసదాజ్ఞాపకముగానుంచుకొని తెలివిగల వాడవై యుండుము. భార్యాబిడ్డలు మొదలగువానియందు మోహముగల వాడు బురదలోదిగబడునటువంటిఏనుగవలెదుఃఖించుచుండును. భోగము లందు ఆశ గలవాడు వేటగానివలలో దగులుకొన్న మృగములురీతిగాను దుఃఖించుచు (ధర్మాధర్మములను విడిచి పెట్టుము.)అనగా జీవహింసనువిడిచి పెట్టితి వేని అధర్మత్యాజ్యమగును,సంకల్పములునశించినయెడల ధర్మత్యా జ్యమగునుగాని, దానధర్మములువిడిచిపెట్టిన మాత్రమునధర్మత్యాజ్యము గా నేరదనుమూ.(బుద్ధిబలము చేతసత్యాసత్యములనువిడిచి పెట్టవలయును అనగా సత్యము చెప్పుటవలన జీవహింస మానహాని మొదలగు పాపకార్య ములు సంభవించునట్లుండెనా.అప్పట్లోసత్యమాడుటవిడిచి పెట్టవలయును; అసత్యమాడుట బొత్తిగా విడిచి పెట్టవలయును. మఱియు, సత్య మనగా ఒకటి యున్నదని నిశ్చయించుట, అసత్య మనగా అది లేదనినిశ్చయించుట ఈ రెండున్ను బుద్ధియొక్క గుణములు కాబట్టి అవి తాను గానని సదా నిర్వాసనా మానసనిష్ఠయందే యుండవలయుననుట సత్యాసత్యపరిత్యాజ్య మనబడును. సదా ఆత్మానుసంధానమును జేయుచుండువారికి మనస్సు తనకు తానే లయించునుగాన, అట్టివానికి ప్రాణవాయువును బిగబట్టినిరోం భించి కదలక మెదలక నిలుపు కర్మయోగాభ్యాసమక్కర లేదు.భయము దుఃఖము లోకములో నెల్లవారికి గలదు గాని జ్ఞానికి అవిలేవు. ఎట్లనగా; ఈ భయదుఃఖములు శరీరముననే గాని శరీరమునకు సాక్షి గానుండు ఆత్మ స్వరూపుడగు తనకు లేవని సదా బ్రహ్మానందముగా నుండును. శాంతిమ లకున్ను ఇంద్రియములకున్ను దుఃఖించుట. లోకములోని జనులకు గల దుఃఖమును జూచి వారిదుఃఖమునకుగాను తాను దుఃఖించునట్లుండును,

అని యిట్లు బోధించినంతనే శుకులవారు నారదమహాఋషిని జూచి యి ట్లనియె ఓమహాత్మా! దేశగివారి కరుణాకటాక్షమువలన యదార్థమైన బోధజెందితిని, దేవామృతపానము జేసినవారిరీతిగానిత్యతృప్తుండనైతిని, నేను పావనుండనైతిని, ఇకమీాద సదా జ్ఞానమార్గమగు రాజయో గంబున్ను అభ్యసింపు చుండెదను. అని చెప్పి నారదమహాఋషి ఆశీర్వా

దంబులనుగొని తన తండ్రియగు వేదవ్యాసులవారు గంగానదిలో స్నానము చేయుచుండు చోటికిం బోయి అతని పాదపద్మములకు నమస్కరించి తన నిశ్చయజ్ఞానమును అతనికిం దెలిపినంతనే వ్యాసులవారు శుకునిం దృఢ జ్ఞానమునకు మెచ్చి సంతోషించెను. తర్వాత శుకులవారు వేదవ్యాసుల వారికి ప్రదక్షిణముగా జుట్టివచ్చి నమస్కరించి, తండ్రీ! ఇక నే నెక్క డైనను పోయి సమాధినిష్ఠాపరుండుగా నుండెదను సెలవిం డనగా వ్యాసులవారు పుత్త్రునియందలి ప్రేమవలన అతనిం జూచి యిట్లనియె. వత్సా! నీవు నా నేత్రములకు పండుగ జేయుచున్నావు. కాబట్టి నీవిప్పుడే పోవలదు. ఇక కొన్నాళ్లు నావద్దనే యుండుమనగా శుకులవారు మోహము లేని మహాత్ము లగుటవల్లను, సకలభ్రాంతులు నశించి తాను బ్రహ్మ జ్ఞానిగా నుండుటవల్లను, తన తండ్రిమాటలకు సమ్మతింపకుండా అచ్చట నుండి నిలువక తక్షణంబే ప్రయాణమై పోయెను. అంత నా శుకులవారు సిద్ధపురుషులున్ను సకలదేవతలున్ను వసించునట్టి కైలాసపర్వతంబును జేరి అచ్చట నిర్జనప్రదేశముగా మిట్టపల్లములు లేక సమముగా నుండు నొక చోట తూర్పుముఖముగా గూర్చుండి దేహమును కాష్ఠమురీతిగా కదలక నిలిపి స్వరూపసమాధినిష్ఠ చేయుచుండెగా సూర్యుడు తూర్పుదిక్కున పుదయించెను. అంత శుకులవారు సూర్యుని ఆశ్రయించి అతని వలన ఆత్మతత్త్వమును చక్కగా విచారించి తెలుసుకొని నిర్వికల్ప సమాధినిష్ఠ చేయుచుండ నొకానొకనాడు నారదమహాఋషి అచ్చటికి రాగా శుకుండు అతని జూచి నమస్కరించి ఓ మహాత్మా! దేవరవారి కటాక్షంబు వలన యోగసిద్ధియు, ఆత్మసాక్షాత్కారంబును జెందితిని, సదా నిస్సంగుండనై మోక్షస్వరూపుడనై యున్నాను అని చెప్పగా, నారదుండు సంతోషించి అతనిని ఆశీర్వదించి పోయెను. తర్వాత శుకులవారు గరుత్మంతునిరీతిగా ఆకాశమార్గమున కెగరగా అచ్చటనుండు సిద్ధపురుషులు సాధ్యులు మొదలగు దేవతలు శుకులవారిని జూచి ఆశ్చర్యపడుచు, ఆహా! ఈ మహానుభావుండు అతిశీఘ్రకాలములో మహాయోగ పురుషుండయ్యెను. ఇతని మనస్సు నిర్మలముగా నుండుటచేతనో, లేక ఇతనితండ్రియందలి భక్తివల్లనో, లేక శ్రీమన్నారాయణుని అనుగ్రహమువల్లనో అని యోచించుచు అనేకరీతులుగా అతనిం బొగడుచుండగా, శుకులవారు

అచ్చట నుండునట్టి మృగములను పక్షులను కొండలు నదులు తటాకములు వృక్షములు తీగెలు మొదలైన వానినిం జూచి నా తండ్రి యగు వేద వ్యాసులవారు నాపేరు పెట్టి పిలుచుచు నిక్కడికి వచ్చినంతనే మీరందఱు ఓయని పలుకవలయు నని ఆజ్ఞాపించగా అవి యన్నియు సమ్మతించెను; తర్వాత ఆ మహాబ్రహ్మఋషియగు శుకులవారు ఉత్తరదిక్కునుగూర్చి ఆకాశమార్గముగా బోవుచుండగా ఒక మహాపర్వతము మిక్కిలి వున్న తముగా పెరిగి మార్గము నడ్డగించెను. ఆ శుకులవారు పోవువేగమునకు ఆ పర్వతము నిలువజాలక ఘూళిఘూళిగా పొడియై రాలెను. ఇట్లు అణి మాది అష్టసిద్ధులను బొందిన ఆ మహాత్ముని మహిమను జూచి సకలదేవ తలు సంతోషించి యతనిపై పుష్పవర్షమునుగురిపించిరి. తర్వాత ఆశుకుల వారు ఆకాశ గంగనుదాటి బహుదూరముగా బోవుచుండగా అచ్చట నొకచోట కొందఱు దేవతాస్త్రీలు దిగంబరులై ఒకతటాకంబునందిగి జల క్రీడ లాడుచుండిరి. ఆ స్త్రీలు శుకులవారినిం జూచి అతడు మాయను గెలచిన మహానుభావుం డని యెఱింగి కొంచమైనను లజ్జలేక తమ యిష్ట ప్రకారముగా నిర్భయముగా నిర్గుణముగా పరమానందంబుతో జలక్రీడ లాడుచుండిరి. శుకులవారు ఈ ప్రకారము పోవుచుండగా నింతలో వేద వ్యాస మహాఋషి పుత్త్రునియందలి ప్రేమచేత అతని నెడబాసి యుండు టకు తాళజాలక తన యోగమహిమ వలన ఆకాశమార్గంబున కెగసి మహావేగముగా నతని వెదకుచు వచ్చుచుండెను. అది యెఱింగి శుకుల వారు వాయువేగంబుగా బోవుచుండుటను మాని అచ్చట నుండునట్టి సకలభూతములందు అంతర్వ్యాపకుండై అణగియుండెను. పుత్త్రుని వెదకు చుం బోవుచున్న వ్యాసులం జూచి అచ్చట నుండు సిద్ధులు మొదలగు వారు అయ్యా! మీకుమారుండు ఇదిగో నుండు పర్వతమును ధూళీపటల ముగా జేసి దానిందాటి పోయెను. అని చెప్పిరి. అంత నా వేదవ్యాసులవారు తనకు పుత్త్రిశోకము విశేషింపగా, హాశుకా! హా నాప్రియపుత్రా! అని యెలుగెత్తి యేడ్చుచు పిలువగా సర్వవ్యాపకుం డగు ఆ శుకులవారు తన మహిమ మఱుగుపడి యుండుటను బహిరంగముగా దెలియునట్లు ఆకా శంబున ఓయని ప్రతిధ్వని గలుగునట్లు చేసెను. అది వ్యాసులవారు ఆశ్చర్యపడుచు ఆ కొండశిఖరముపై నిలిచెను. అట్లు కొండపై నిల

బడుచుండు వ్యాసమహాఋషినిం జూచి అచ్చట తటాకంబున దిగంబరులుగా జలక్రీడలాడుచుండు దేవతాస్త్రీలు జలక్రీడను చాలించి మిగుల సిగ్గుతో తమతమ చీరలు గట్టుకొనిరి. అప్పుడు వేదవ్యాసులు తనకుమారుడు ఆదారిగా బోవుచుండు నప్పుడా స్త్రీలు నిర్భయముగా సిగ్గు లేక నిర్వాణముగా జలక్రీడలాడుచుండి రని యోగదృష్టిని యెఱింగి తనకుమారుడు మాయనుదాటి ముక్తుడయ్యె ననియు, తాను మాయకు లోబడి సంసారిగా నున్నాడ ననియు దలంచి సంతోషమును సిగ్గును అధికరించుచుండగా అచ్చటనే నిలిచి పుత్రుని దలంచి దుఃఖించు చుండెను. అప్పుడు సకల దేవగణంబులతోడ పరమశివుండు వ్యాసులవారి వద్దకుం బోయి అతనిం జూచి కృపామతితోడ నిట్లనియె. ఓ మునివర్యా! నీవు పూర్వము పంచభూతములరీతిగా మహాబలశాలియగు పుత్రుండు గావలయునని వేడుకొంటివి. అట్టిపుత్రుని నీకిచ్చితిని. ఆ పుత్రుండు నా మహిమవల్లను, నీతపోమహిమవల్లను, బ్రహ్మవర్చస్సు గలిగి దేవతలకైనను పొందుటకు అలవి గాని బ్రహ్మపదమును బొందెను. సూర్యచంద్రాదులు పంచభూతములు కొండలు నదులు యెంతకాలముండునో అంతవఱకు శుకుని కీర్తియు నీ కీర్తియు లోకమునందు వినుజనులు పరమానందమును బొందునట్లు వెలుంగుచుండును గాక అని ఆశీర్వదించి యిట్లనియె. ఓ మునివరేణ్యా!

దుఃఖనివర్తి శ్లోకములు

శ్లో॥ యావత్కాలం కరేకర్మ-తావత్తిష్ఠంతి జంతవః। తస్మిన్ క్షీణే వినశ్యంతి-కా తత్ర పరివేదనా॥] ఎందాక కర్మముండుచున్నదో అందాక జీవజంతువులు బ్రతికియుండును. కర్మము నశించిన వెనుక శరీరము నశించును. జీవులు మరణింతురు. అదిసహజముగానుండగా మనము యేలదుఃఖించవలయును. [శ్లో॥ ప్రాపయా మివ మేళనంతు - కర్మక్షేకత్ర దేహినః। కర్మక్షయే వియుజ్యంతే-కా తత్ర పరివేదనా॥] కర్మమువల్లనే లోకులు తల్లి గర్భమునుండి భూమిలో బుట్టుచు భార్యాబిడ్డలు మొదలగుసంసారముతో గూడియుండెదురు. కర్మము క్షీణింపగానే వారు వారు వేఱుగా బోవుదురు, కాబట్టి మనమేల దుఃఖించవలయును, [శ్లో॥ ఋణానుబంధరూపేణ - పశుపత్నీ సుతాలయః। ఋణక్షయే క్షయం యాంతి - కాతత్ర పరివేదనా॥] పూర్వమునందలి ఋణమువల్లనేమనకు పెండ్లాము బిడ్డలు గోవులు మొదలైనవి గలుగుచుండును. ఆ ఋణము

తీరిన తక్షణమే వారు వారు చెప్పక వేఱుగా విడిచిపెట్టిపోదురు, కాబట్టి మనము యేలదుఃఖించవలయును. [శ్లో॥ పక్వాని తరుపర్ణాని-పతంతి క్రమశోయథా। తథైవ జంతవః కాలే - కాతత్ర పరివేదనా.] ఆయాకాలమునందు చెట్లయందలి పండ్లు కాయలు పూవులు ఆకులు యెట్లు పడిపోవుచున్నవో, అట్లు కాలము సమీపించినంతనే జంతువులు మరణించును కాబట్టి మన మేల దుఃఖింపవలయును. [శ్లో॥ యథా కాష్ఠ మిదం కాష్ఠం-నద్యాం వహతి సంగమమ్। సంయోగాశ్చ వియోగాశ్చ- కాతత్ర పరివేదనా.] ఒకనది ప్రవాహముగా పాఱుచుండగా, ఎట్లు ఒక దేశమునందుండు చెట్లను కట్టెలను కొట్టుకొని వచ్చి మఱియొక దేశమునందుండు చెట్లతో కట్టెలతో చేర్చుచున్నదో, అట్లు కర్మము ఒకచోట నుండువారిని మఱియొక చోటికి దీసుకొనిపోయి చేర్చును అక్కడనుండువార్లతో సంబంధముచేయించును. మరల అక్కడ నుండి ఆ సంబంధము నెడబాపి మఱియొకచోట చేర్చుచుండును, ఇది సహజము. మన మేల దుఃఖింపవలయును.[శ్లో॥ ఏకవృక్ష సమారూఢాః-నానాజాతి విహంగమాః। ప్రభాతే విదిశో యాంతి - కాతత్ర పరివేదనా॥] రాత్రి కాలమునందు ఒక చెట్టుమీద అనేక పక్షులు గుంపులుగా గూడి వసించుచు మరల తెల్లవారంగానే ఆ చెట్టు విడిచి అవియవి యెప్పటివలె నానాదిక్కులకు పోవుచుండునట్లు, కర్మవశంబున జీవులు ఈ భూలోకంబున బుట్టి ఒకటిగాగూడి సంసారముచేయుచుందురు. కర్మముక్షీణించినంత నేవారువారు చెప్పక పారిపోదురు, ఇది సహజము. ఇందుకుగాను మన మేల దుఃఖింపవలయును. [శ్లో. మృణ్మయానిచ భాండాని - బహూని వివిధానిచ। భిన్నభాండం పరిత్యజ్య - కాతత్ర పరివేదనా॥] మట్టితో చేయబడిన కుండలు చట్లు మనము తీసికొని పోవుచుండగా అందులో నొకటి జాఱి క్రిందపడి పగిలిపోయినట్లైతే దానినిగుఱించి దుఃఖించినయెడల అదిమరల రాదని యెట్లు ఆ పగిలినపెంకును పాఱవేయుచున్నామో, అట్లు ఈ జీవుడు వెళ్లినతర్వాత ఈ దేహమునుదహనముచేయుచుందురు. ఇదియెల్లవారికిసహజము; ఇందుకుగాను మన మేల దుఃఖింపవలయును [శ్లో॥ మాతా యది విషం దద్యాత్ - పితా విక్రయతే విజం। రాజాహరతి సర్వస్వం-కాతత్ర పరివేదనా] మనకు కర్మము మంచిదిగా లేకపోయెనా మనతల్లికూడా మనకు విషముపెట్టి చంపును, మనతండ్రిన్ని మనలను ఒకరికిఅమ్మి వేయగలడు, రాజు మన సకలసొత్తులను

అపహరించును; ఇది సహజము. ఇందుకై మనము దుఃఖింపవలసినది లేదు. నీపుత్త్రునిం జూడగోరుదువేని పుత్త్రునింజోలిన నీడ నీవెంబడి వచ్చునట్లును నీకగుపడునట్లును వరంబిచ్చెదనని అనుగ్రహించి అతనిమనస్సునకు సంతోషంబు గలుగజేసి పంపించెను. అంత వ్యాసుండు తన యథాస్థానంబు జేరియుండెను. తర్వాత చెట్లు తీగలు మొదలగువానియందు సర్వవ్యాపకత్వముగా వ్యాపించియున్న శుకులవాడు యెప్పటివలె తానుతన శరీరములో వ్యాపించి తన నిజరూపముతోడ అచ్చటనే ఒక దివ్యమైన వృక్షంబుక్రింద సుఖాసీనుడై సమాధినిష్ఠ జేయుచుండెను. ఇట్లుండ స్వర్గంబున ఒకనాడు దేవేంద్రుండు తనసభకు రంభను రావించి యిట్లనియె. ఓతరుణీమణీ! శుకమహాఋషి మాయకు లోబడనివాడై తీక్ష్ణవైరాగ్యముతో బ్రహ్మనిష్ఠ జేయుచున్నాడు. అతనివైరాగ్యమును జూడగా నాకు అత్యాశ్చర్యమగుచున్నది. కాబట్టి నీవెట్లయినను అతనివైరాగ్యమును జెఱచినీకు వశముగా జేసికొని అతని నిచ్చటికి దోడ్కొని రావలయునని చెప్పగా, రంభ మిగుల సంతోషముతో నిట్లనియె. దేవేంద్రా! మహాప్రభో! కన్నులు మూసి తెఱచునంతలో ఆశుకమహాఋషి మనస్సును చలించునట్లుచేసిఅతనివైరాగ్యమును భంగపెట్టి ప్రతిదినమున్ను నావెంబడి దిరుగునట్లుగాజేయకుండిన యెడల మీవజ్రాయుధముతో నాశిరస్సును ఖండించివేయుడు. వనములో నుండు ఆఋషిపుత్త్రుని నామాయకు లోబడునట్లు జేసికొని నేజెప్పినట్లు నడుచుకొనునట్లు చేయకుంటే నేను స్త్రీనిగాను అని యిట్లు దేవేంద్రునితో ప్రతిజ్ఞ చేసికొని తాంబూల మెత్తుకొని తనగృహంబునుజేరి ఆనాటిరాత్రి నిండుపున్నమచంద్రుండు ప్రకాశించుచు వెన్నెలు గాయుచుండగా దివ్యవస్త్రాభరణంబులు ధరించుకొని నొసట కస్తూరితిలక మిడి సోగకన్నులకు కాటుకరేఖలుబెట్టి కుచకుంభంబులకు అగరు గంధములంది మేనెల్ల అత్తరు జవ్వాది పూసికొని కొప్పున పరిమళముగల పుష్పములు ముడుచుకొని విడెము వేసికొని కరంబులవీణనుధరించి శుకమహాఋషియుండువనంబునుం జేరిహంసగమనంబులనపహసించువయ్యారంపునడలతో కుచకుంభంబులు బయలుపడకుండునట్లు పయ్యెద సవరించుకొని పాదములందలిగజ్జెలందెలు



రంభ.



శ్రీశుకమహాఋషి.

శుకరంభా సంవాదము.

ఘల్లుఘల్లు మని రవముచెలంగ వయ్యారంబుతో వచ్చి శుకమహాఋషినిం జూచి నమస్కరించి చిరునవ్వు నవ్వుచు బహుచమత్కారముతోడ నిట్లనియె. స్వామీ! మునిపుత్రా! నాయందు సంపూర్ణకటాక్షముంచి నావాక్యములను ఆలకింతు రని మిమ్మును ప్రార్థించుచున్నాననగా; శుకులవారు నీయభిప్రాయంబును దెల్పు మనగా రంభ యిట్లనియె. అయ్యా! మీరు కందమూలఫలాదులను భుజించుచు ఈ యడవిలో నుండుటవలన ముక్తి గలుగునా? [పద్యము॥ పురుషుండై జన్మించిన। సరసుడుగా నట్టివాని జననము పుడమిం। గిరితోడుత సరివచ్చును। నరులందును ఋషులయందు నరయగ శేర్మిక॥] ఋషివర్యా! పురుషుడై పుట్టినందుకు సరసుడుగాకున్న యెడల అతనిజన్మముకొండజాతివలె నిష్ప్రయోజన మగుచున్నది. [పద్యము॥ ఎందేడెందము గందళింప రహిచే నేకాగ్రతఁ నిర్వృతిం। జెందుం గుంభగతప్రదీపకళికాశ్రీదోప నందిందుబో। కెంద్రినింద్రియము ల్బాళంబు గనునా యింపే పరబ్రహ్మమా। నందో బ్రహ్మయటన్న ప్రాజదువునినంత ర్బుద్ధినూహింపుమా॥] అయ్యా! ఎచ్చటమనస్సుఉల్లాసముతో అధికప్రీతితో సకళేంద్రియంబులతోడంజొక్కకుండలోనిదీపమువలెఅచంచలముగా పరమా

నందంబుగా నుండునో, ఆ రతిసుఖమే పరబ్రహ్మమునుమా! కాబట్టి యే వేద
ములున్ను [ఆనందో బ్రహ్మ] అనిపలుకుచున్నవి, అదిమీకు తెలిసియుండును
గదా? కాబట్టి రతిసుఖమే బ్రహ్మమగుటవల్లనే హరిహరబ్రహ్మాదిసకలదేవత
లున్ను సకలఋషులున్ను సదా భార్యతోడఁగూడి సుఖించుచున్నారు.
మీరున్ను అట్లు సఖితోడఁగూడి సుఖించకవృథాప్రయాసతో ఇట్లు నిర్జనం
బగు అడవిలో కష్టపడుటవలన ముక్తిగలుగునా; అనగా శుకులవారుమంద
హాసము జేయుచు నిట్లనిరి. [పద్యము॥ తరుణీమణి యీకాయము స్థిరమా తృణభంగు
రంబు స్థితిగా చెప్పుదుగా। స్థిరజడివిగానవప్పుడు। నరకంబని యంద్రు బుధులు నాతులపొం
దుల్॥ పద్యము॥ నీటిమీదబుగ్గ నిలత యీదేహంబు తేటమాటలుడిగి బోటివినుము। పోటు
కొంప కేల పొలతి యీమోహంబు। నూటిదెలియలేవు సుందరాంగి॥] ఓ తరుణీ! ఈ
దేహము నీటిబుగ్గవలె స్థిరముగానిది. చూచుచుండగానే నిమిషములోపల
నశించిపోవును. ఇట్టి నవరంధ్రములుగల ఓటికొంపకేలవృథామోహంబు
అయ్యో! నీవు నూటిదెలియకున్నావే. [శ్రుతి॥ కేశకజ్జలధారిణ్యః-దుస్పర్శా లో
చనప్రియా। దుష్కృతాగ్నిశిఖా నార్యో-దహంతి తృణవన్నరమ్॥ జ్వలితా అతిమాత్రేపి-
సరసా అపి నీరసాః। స్త్రియోహి నరకాగ్నీనా-మింధనం చారుదారుణమ్॥] అనునట్లు
నల్లని కాటుకరేఖలను కన్నులకు బెట్టుకొనియుండు స్త్రీలు చూచుటకు
సుందరవంతులుగా నున్నను వారిని అంటరాదు; అగ్నికష్టెలనుగాల్చిభస్మ
ముగా జేయునట్లు వారు పురుషులను దహించి పాడుచేయుదురు; దూర
ముగా నుండునప్పుడే దావాగ్నివలె రగులుచుందురు; చూచుటకుసరసులు
గానున్నను యెందుకు కొఱగాని వారే. నరకాగ్ని రగులునట్లు చేయుటకు
కష్టెలు స్త్రీలుగా నున్నారు. [శ్రుతి॥ కామనామ్నా కిరాతేన-వికీర్ణా ముగ్ధచేతసః।
నార్యో నరవిహంగానా-మంగబంధన వాగురాః॥] అనునట్లు ఓ తరుణీ! మన్మథు
డనెడు మేటికిరాతకుడు పురుషులనెడి పక్షులకు స్త్రీలనెడి వలవేసి పట్టి
బాధించుచున్నాడు. [శ్రుతి॥ జన్మపల్వల మత్స్యానాం - చిత్తకర్దమచారిణామ్।
పుంసాం దుర్వాసనా రజ్జు-ర్నారీ బడిశ పిండికా॥ సర్వేషాం దోషరత్నానాం-సుసముద్గి
కయా-నయా।] అనునట్లు జన్మమనెడు గుంటలో చిత్తమనెడిబురదలోసంచ
రించు పురుషులనెడి చేపలను దుర్వాసనయనెడి దారముతోగట్టిన స్త్రీ
లనెడి గాలమునువేసి మన్మథుడనెడి బెస్తవాడు పట్టి మోహాగ్నిలో వండు
చున్నాడు. కాబట్టి ఇట్టి స్త్రీలను విడిచి పెట్టినవారే ధన్యులు సుమా

[శ్రుతి॥ ముఃఖశృంఖలయానిత్య-మలమస్తు మమ స్త్రీయా।యస్య స్త్రీ తస్యభోగేచ్ఛా నిస్త్రీ-
కస్య క్వభోగభూః॥ స్త్రియం త్యక్త్వా జగత్త్యక్తం-జగత్త్యక్త్వా సుఖీభవేత్ః] అను
నట్లు ఓరమణీ! స్త్రీలు పురుషులకాళ్లకు సంకిళ్లు వంటివారు, ఎవనికి స్త్రీ
గలదో వానికే భోగేచ్ఛగలదు. స్త్రీ లేనివానికి భోగేచ్ఛ యెక్కడిది?
స్త్రీలయందలి మోహమును విడిచిపెట్టినవానికి సదా బ్రహ్మానందముగా
నుండును. [శ్రుతి త్రివిధం నరకస్యేదం-ద్వారం నాశనమాత్మనః। కామః క్రోధ స్తథా
లోభ-స్తస్మా దేతత్త్రయం త్యజ॥శ్లో॥ఏతైర్విముక్తః కౌంతేయ-తమోద్వారై స్త్రిభిర్నరః॥
ఆచరత్యాత్మనశ్శ్రేయ-స్తతో యాతిపరాంగతిమ్]ఇత్యాదిభగవద్గీతావాక్యరీతిగా
ఓ రమణీమణీ! కామము క్రోధము లోభము ఈమూడున్ను నరకముయొక్క
మూడుద్వారములు, కాబట్టి దీనిని విడిచిపెట్టినవాడు తనకు మేలగు కార్య
ములను, అనగా మోక్షమునకుం దగిన కార్యములను జేయుచుండును.
కాబట్టి సన్యాసి నగు నాతోడిపొందు నీకేలపొమ్మనగా, రంభచిఱునవ్వు
నవ్వుచు కామవికారంబును పుట్టించునట్లు చమత్కారచేష్టలు చేయుచు
తళుకుచు కులుకుచు కనుఱెప్ప లల్లార్చుచు యిట్లనియె. [శ్లో॥ ద్రష్టవ్యేషుకి
ముత్తమం మృగదృశః ప్రేమ ప్రసన్నం ముఖం - ఘ్రాతవ్యే ష్వపి కిం తదాస్య పవనః
శ్రవ్యేషు కిం తద్వచః।కిం స్వాద్యేషు తదోష్ఠ పల్లవరస స్స్పృశ్యేషు కింతద్వపు-ర్ధ్యేయం
కిం నవయౌవనం సహృదయై స్సర్వత్ర తద్విభ్రమాః॥] ఋషివర్యా!మీరు పిచ్చి
వారు; భూమిలో పురుషుడై పుట్టినందుకు చిఱునవ్వులొలయు సుందరీ
మణులను సదా దర్శించుచుండుటే వాని నేత్రములకు ఫలము, స్త్రీల
ముఖ పద్మమునందలి కమ్మనివాసనను ఆఘ్రాణించుచుండుటే ముక్కు
చేసిన, పుణ్యము వారియొక్క తేనెవంటి తియ్యని మాటలను వినుచుం
డుటే చెవులకు భూషణములు, వారి యధరామృతమును పానముచేయుటే
నాలుకకు గౌరవము వారిమేనుతోడ మేనుజేర్చి మెలంగుటే దేహ
మునకు ఆరోగ్యకరము. అట్టి సుందరాంగులను సదా ధ్యానించుచుండుటె
మనస్సునకు పరమానందకరము ఇవియన్నియు పుణ్యాత్ములకే గలుగును
గాని తక్కిన వారికిం గలుగజాలదు. [శ్లో॥ కుంకుమపంక కళంకితదేహా - గౌర
పయోధర కంపితహారా। నూపురహంస రణత్పదపద్మా-కం నవశీకురుతే భువి రామా॥]
మునివర్యా!కుంకుమపువ్వు గలిపిన శ్రీచందనమును అలందియుండు కుచ
కుంభములమధ్య ముక్తాహారములు నటింప పాదములందు గజ్జె లందెలు

ఘల్లుఘల్లుమని మ్రోఁగ వాయ్యారంబుగా సంచరించు శృంగారవతులగు స్త్రీలు యెవరిమనస్సును వశపఱచుకొనజాలరు? అనగా పిచ్చివాడు రోగి సన్న్యాసి మొదలగు సకలమైనవారి మనస్సులను చలించునట్లు చేయుదురు గదా! అని చెప్పగా శుకులవారిట్లనిరి. [శ్లో॥ జిహ్వే కీర్తయ కేశవం మురరిపు చేతో భజ శ్రీధరం। పాణిద్వంద్వ సమర్చయాచ్యుత కథా శ్రోత్రద్వయత్వం శృణు। కృష్ణంలోకయ లోచనద్వయ హరే ర్గచ్ఛాంఘ్రి యుగ్మాలయం। జిఘ్ర ఘ్రాణ ముకుందపాద తులసీం మూర్ధన్న మాధోక్షజమ్॥] అనునట్లు ఓలలనామణీ! శ్రీరామనామామృతపానము చేయుటే నాలుకకు ఫలము, భగవంతుని దివ్యరూపమును స్మరించు చుండుటే చేతులకు లాభము, భగవంతుని కల్యాణగుణంబులను వినుచుండుటే చెవులకు భూషణము, శ్రీకృష్ణమూర్తి దివ్యరూపమును సదా జూచుచుండుటే నేత్రములకు పరమానంద ప్రదము, భగవంతుని ప్రదక్షిణముగా నమస్కరించుటే పాదములు గలిగినందుకు ఫలము, భగవంతుని పాదములకు సమర్పించిన తులసీదళములను ఆఘ్రాణించుటే ముక్కునకు పుణ్యము, భగవంతుని పాదములందు సోకునట్లు శిరస్సును వంచి నమస్కరించుటే శిరస్సునకు లాభము; నీవు పిచ్చిపిచ్చిగా మాట్లాడుచున్నావే. [శ్లో॥ ప్రజహాతి యదా కామాన్ సర్వాన్ పార్థ మనోగతాన్ ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థితప్రజ్ఞస్తదోచ్యతే॥ శ్లో॥ వశే హి యస్యేంద్రియాణీ తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా॥] అనెడి భగవద్గీతా వాక్యరీతిగా, ఓరంభా! సకల కోరికలను పరిత్యజించుచు తన స్వరూపమందే రమించుచు సంతోషించువాడే జ్ఞానిసుమా! ఎవనికి సకలేంద్రియంబులు తాను చెప్పినరీతిగా వినునట్లు వశపఱచుకొన్నాడో. వాడే బ్రహ్మానందమును జెందగలడు గాని తక్కినవారు జెందజాలరు. కాబట్టి మేము జితేంద్రియులము, యోగులము మాతో నీకు భోగమేల? నీ మనస్సులో దేనిని సుఖ మని తలంచితివో అట్టి అభిప్రాయమును గల నీవంటివారితో గూడి సుఖించుటకై పొమ్మని చెప్పగా రంభ యిట్లనియె. [శ్లో॥ చేతోహర శ్చాపలతా ప్రసంగే కావా తథా మానుషలోక భాజాం। యద్దాహ శీలశ్చ పురాన్ విజేతుః తథావిధః పౌరుష మర్ధమాసీత్। [ఓమునివర్యా! తన నేత్రాగ్నిచేత మన్మథుని దహించి భస్మముగా జేసినట్టి త్రిపుర సంహారి యగు పరమశివుండే అర్ధశరీరములో పార్వతీదేవిని భార్యగా నిడుకొని ఆమెతో సుఖించు చున్నాడు. శ్రీమహావిష్ణువు లక్ష్మీదేవితోడను,

బ్రహ్మదేవుడు సరస్వతీదేవితోడను దేవేంద్రుడు ఇంద్రాణితోడను గూడి సుఖించుచున్నారు. ఇట్లు సకల దేవతలున్ను స్త్రీలతో గూడి సుఖించుచున్నారు. మీ ముత్తాత యగు వసిష్ఠ మహాఋషి అరుంధతీదేవి నింగూడి సుఖించెను. మీ రెండవతాత యగు శక్తిమహాఋషిన్ని ఆలాగే యుండెను. మీతండ్రి యగు వేదవ్యాస మహాఋషి ధృతరాష్ట్ర పాండు మహారాజులయొక్క తల్లు లగు అంబ అంబాలికం గూడి సుఖించెను. ఋష్యశృంగమహాఋషి వేశ్యామిత్రుడు మేనకను, అగస్త్యమహాఋషి లోపాసముద్రాదేవిని, గౌతమమహాఋషి అహల్యాదేవిని, అత్రిమహాఋషి అనసూయాదేవిని గూడి సుఖించుచుండిరి. మహాబ్రహ్మజ్ఞాను లగు జనక చక్రవర్తి, శ్రీరాములు మొదలగు చక్రవర్తులున్ను భార్యలతోడం గూడి సుఖించు చుండిరి. దేవఋషి యగు నారదులవారున్ను భార్యతో గూడి బహ్మజ్ఞాని యగు నారదభగవానులు మెట్లు భార్యతోడం గూడి

నారదమహాఋషి వివాహము.

యుండిరి చెప్పు మనగా రంభ యిట్లనియె. మునివర్యా! పూర్వము నారదుండును తన చెల్లెకుమారుండు పర్వతమునీశ్వరుండును వీ రిద్దరున్ను భూలోక సంచారము చేయవలయు నని తలంచి స్వర్గలోకమునం దుండి ప్రయాణమై ఒక్కటిగా గలిసి వచ్చుచు దారిలో మన మిద్దరమున్ను మనస్సునం దుండు అభిప్రాయములను దాచక ఒకరితో నొకరు చెప్పుకొను చుండవలయును; అట్లు చెప్పుకొనక దాచిపెట్టితిమేని మనమిద్దఱు ఒకరి నొకరు శపింపవచ్చు నని యేర్పాటు చేసికొని వచ్చి భూలోకంబున సంచరించు ఒకా నొకనాడు సృంజయుం డను రాజేంద్రుని వద్దకుం బోయిరి, ఆ రాజు వారిద్దఱిని శాస్త్రోక్తప్రకారముగా బూజించగా వా రా రాజుం జూచి, అప్పా! నీ గృహంబునందు మేము కొన్నాళ్లుండవలయునని యిష్టమున్నదనగా, ఆ రాజు సమ్మతించి మిక్కిలిసంతోషంబుతో సుకుమారి యనెడి తనకొమార్తెనుం బిలిచి, అమ్మా! ఈ మహాత్ములనుఅధికభయభక్తులతో దేవతలనుపూజించునట్లు పూజించుచు వీరికి సేవలు సేయు చుండు మని ఆజ్ఞాపించి వారికిం గావలసిన పదార్థము లన్నియు యిప్పింపగా, వారిద్దరు ఋషులున్ను సంతోషించి అచ్చట

వసించుచుండిరి. ఆ సౌందర్యవతి యగు సుకుమారి నారదమహాఋషి వద్దఁజేరి సేవలు చేయుచుండగా దాని మనోహరంబైన రూపంబునుజూచి నారదుండు మోహించి కామజ్వరపీడితుండై నానాటికి బలహీనుఁడై దేహము కృశించి తన యభిప్రాయమును తనయల్లుం డగు పర్వతమహాఋషితోడం జెప్పుటకు సిగ్గుపడి తనలో తాను దుఃఖించుచు తత్తరపడుచుండెను. ఇట్లుముఖమువాడి దేహముకృశించి చింతాక్రాంతుఁడై యుండు నారదునింజూచి పర్వతుండు యితఁడు కామవికారముచే పీడింపబడుచున్నాఁడని యోగదృష్టివలనం దెలిసికొని, మామా! మనము చేసికొన్న ప్రతిజ్ఞను నీవు తప్పిపోతివిగదా! ఈ సంగతి నాకు చెప్పక దాచితివి గదా! నిన్ను శపించెదను కామమును జయించుటకు యెంతటివారికిని సాధ్యముగాదు. అయినను నీ వాకన్యకను కోరక మానవు. కాబట్టి నీవా కన్యను పెండ్లిచేసుకొన్నతోడనే నీముఖము కోతిమూతిగా బోవుగాక అని శపించెను. అందుకు నారదుండు కోపావేశమును జెంది, ఓరీ! పర్వతా! నీవు స్వర్గలోకంబునకుం బోజాలక ఈ భూలోకమునందే అల్లాడుచుందువుగాక అని ప్రతిశాపం బిచ్చెను. తర్వాత పర్వతమహాఋషి అతనిని విడిచిపెట్టి భూసంచారము చేయుచుండెను. నారదమహాఋషి ఆచిన్నదానిపై తనకు గలిగిన మోహమును దానితండ్రియగు సృంజయమహారాజుతోడం దెలిపెను. అందుకారాజేంద్రుండు సంతోషించితనకొమార్తెనుఅతనికిచ్చి వివాహముగావించెను, వివాహమైనతోడనే పర్వతమహాఋషి యిచ్చిన శాపప్రకారము నారదునకు వానరముఖము గలిగెను. అట్లైనప్పటికిన్ని ఆరాజుకొమార్తెకొంచెమైనను తనమనస్సులో అసూయపడక అతనిమన్మధునివంటి వానిగా దలంచి పతిభక్తి గలిగి మిగుల ప్రీతితో అతనికి సర్వవిధముల నుపచారములు చేయుచుండెను, ఇట్లు కొంతకాలము గడచిన వెనుక యేదో ఒక కార్యార్థముగా నారదుండు అరణ్యసంచారమును జేయబోవగాఅచ్చటపర్వతమహాఋషిఅకస్మాత్తుగా జూచినమస్కరించి,మామా! నాతప్పునుక్షమించినాశాపంబునుత్రిప్పరాదా అనియడుగగా, నారదుండు ఓరీ పర్వతా!నీవే కదా శపించితివి, నీవిచ్చినశాపంబును ముందుగాత్రిప్పితివేని తర్వాత నేనిచ్చినశాపంబును బోగొట్టెద నని వాకొనకొనగఁడు సమ్మ

తించి వారి వారి శాపంబులను నివారించుకొనిరి. అంత నారదుండు తనకు ముందున్న రూపమును పొంది సంతోషించి పర్వతుని వెంటబెట్టుకొని



నారదమహాఋషి.



సుకుమారిదేవి.

సృంజయుని గృహంబును జేరగా నారదునిభార్య యగు సుకుమారి మహాపతివ్రతాశిరోమణి గాన యితడు నాపురుషుడుగాడు, నాపురుషునకు కోతిమూతి గలదు, ఇత డెవ్వడో పరపురుషుం డని ముఖమెత్తి చూడకుండెను. అప్పుడు పర్వతుండు నవ్వుచు ఓఅత్తా! ఇతడు నీపురుషుడైన నారదమహాఋషియే, ఇతడున్ను నేనున్ను మునుపు ఒకరి నొకరు శపించుకొంటిమి; అందువలన ఇతనికి వానరముఖంబు గలిగెను. నేడు శాపనివృత్తి జేసికొంటిమి. కాబట్టి ఇతనికి ముందున్న రూపు గలిగెను. నీవు ఇందుకుగాను సందేహపడవద్దు; ఇది సత్యము అని యా చిన్నదాని సందేహమును మాన్పెను. తర్వాత ఆ యిద్దరు ఋషులున్ను ఆ రాజేంద్రుని యింట కొన్నాళ్లు వసించుచుండిరి. నారదుండు తన మోహము తీరునంతవఱకు ఆ చిన్నదానితో గూడి సుఖించుచు కొన్నాళ్ళు గడచిన వెనుక ఆ యిద్దరు ఋషులున్ను భూసంచారము సేయ గోరి సృంజయ మహారాజుతో వారి యభిప్రాయమును దెలిపి ఆ రాజేంద్రునకు దేవతలకంటెను మిగుల బలశాలియగు పుత్త్రుడొకడు పుట్టునట్లు వరమిచ్చిరి. అట్టి పుత్త్రుడు పుట్టినట్లైతే దేవేంద్రునికి బలము క్షీణించి పోవు నని తలంచి

పర్వతమహాఋషి అట్లు పోకుండునట్లు రాజేంద్రునిం జూచి యిట్లనియె ఓ రాజేంద్రా! నీకు పుట్టు పుత్త్రిక అల్పాయువుగా నుండగలదు. దేవేంద్రునివలన నీ పుత్త్రినకు కీడు సంభవించు నని చెప్పెను. అందుకు నారదుండు ఆ రాజేంద్రునియందు దయగలవాడై రాజేంద్రా! నీకు పుట్టు పుత్త్రినకు దేవేంద్రునివలన అపాయము గలుగునప్పుడు జాగ్రత్తగా కాచియుండుము. నీకు మించినకష్టైతే నన్ను దలంపుము. అప్పుడు నేనతని దొలగించి నీపుత్త్రినిం గాపాడెదను. నీవు దుఃఖింపవలదు. భయపడకుము. సందేహింపకుము. నీ పుత్త్రినకు మూత్రంబునందును మలంబునందును బంగారు పుట్టుచుండును. వానికి సువర్ణష్ఠీవి యని పేరుపెట్టి కాపాడుచుండు మని సమ్మతిపఱచి తన భార్యయగు సుకుమారినింజూచి, ఓప్రియురాలా! నేను భూసంచారము చేయుటకై యుత్తరవిమ్ము, నీవు తలంచునప్పుడంతా నీకు దర్శనమిచ్చుచుండెద నని చెప్పి దానిని సమ్మతిపఱచి ఆ యిద్దఱు ఋషులున్ను యథాక్రీతిగా భూసంచారము చేయ ప్రయాణమై పోయిరి. అని నారదముని వృత్తాంత మెల్ల జెప్పి శుకులవారినిం జూచి రంభ యిట్లనియె. ఓ మునిపుత్త్రా! అంతటి వృద్ధుడగు నారదమహాఋషికే కామవికారములు గలిగియుండగా, మీరు పసివారు యౌవనపురుషులు మీకు కామము లేకుండునా, నారదులవంటివారే స్త్రీలతో గూడి యుండగా, మీరుమాత్రము స్త్రీలను దూషింపవచ్చునా? అయ్యో! మీ రేల మీ యౌవనమును అడవిలో గాచిన వెన్నెలరీతిగా వృథా జేయుచున్నారు. ఈ వనమున మీ కేమి లాభము గలదు. మీరు స్త్రీసుఖమిట్టిదని తెలియనివారగుటవలన మీకు మోక్ష మెట్లు గలుగును, నా యౌవనమును జూడండి; అందువలన మీకు లాభము గలుగు నని చెప్పగా, శుకులవారు చిఱునవ్వు నవ్వుచు నిట్లనిరి.

[సీసపద్యము॥ సతితోడ గూడిన జన్మహేతువు చాల, సతితోడ గూడిన జెడునుబుద్ధి। సతితోడ గూడిన సర్వేశు నంటడు, సతితోడ గూడిన సముడు గాడు। సతితోడగూడిన సరసంబు విరసంబు, సతితోడ గూడిన సత్యహారము। సతితోడ గూడిన సౌఖ్యహీనం బగు, సతితోడ గూడ నాశనము నొందు। ననుచు శాస్త్రంబులు గణింప నదియు వినుచు। ధరణి నీపొందు గోరిన వరు-కెల్ల। నరకవాసంబు యమునిచే గొఱతగల్గు। వెలదులను గూడువాడెపో వెఱ్ఱివాడు॥ [సీసపద్యము॥ సంసారమున జిక్కి జాలి నొందుటకంటె, వడవులలో నుండు టదియు మేలు। సంసారమున జిక్కి హింసచేయుటకంటె, నదినిధుల్బ్రోచుట యదియు·

మేలు। సంసారమున జిక్కి చాలనొచ్చుటకంటె, సన్న్యాసినైయుండుటాడ మేలు। సంసారినైకొంత సరసనుండుటకంటె, గురుపాదపద్మంబు గురుతు మేలు। అనుచు వర్తించువారు మహాత్ములెలమి। వారుబ్రహ్మంబు గనుగొన్న వారలవని। దేహమస్థిరమనుచును దెలివిపరులు। తుచ్ఛభోగంబుదలతురే తోయజాక్షి॥ పద్యము। స్థిరమాయీ ద్రేహంబ। స్థిరమనియున్నట్టి మంచి తెలివి పరులు న।ప్పరమపదవాసు లందురు। తరుణీమణి వట్టి మోహతాపం బేలా॥] ఓ రమణీమణీ! ఈ దేహము అస్థిర మని తెలిసిన పెద్దలు కామాంధకార ములో దగులుకొనజాలరు. సత్యమైన పరమపదమును జెందుదురు. సతుల పొందు పాపహేతువు గాన మాబోటివారితో నీకేల యీవృథా భ్రాంతి పొమ్మనగా రంభ యిట్లనియె. [పద్యము। మాయలోనశక్తిమహిమతో నెఱిగియు। మాయనంటకున్న మంచిబుద్ధిమాయలోనజిక్కిమాయలేదనుకొన్న। పోవగలదెమాయపుణ్యయోగి॥] ఓ మునిశ్రేష్ఠా! మాయాశక్తిమహిమ నెఱిగి దానితో గలిసియుండుచు మజ్జిగలో నుండు వెన్నరీతిగా దానినంటక నిర్మలముగానుండువాడే జ్ఞాని యనబడుడు. ఈ భూమిలో జన్మమెత్తి మాయలో దగులుకొని నాకు మాయ లేదనుకొన్నంతమాత్రమున ఆ మాయ మిమ్ము విడిచిపో గలదా? [పద్యము మనసు త్యాజ్యమైన మగువలగూడుచు। రతులజొక్కి సత్యవ్రతము నిల్పి। జ్ఞానసరణి తెలిసి జ్ఞానానుభవమంత। ననుభవించుయోగి యాత్మయందు॥] ఓ ముని వర్యా! మనస్సున సంకల్పశూన్యము జేసి భార్యతోడగూడి సుఖించుచు సత్యవ్రతమును తప్పక జ్ఞానమార్గ మెఱింగి ఆత్మసాక్షాత్కార మును జెందియుండువారే రాజయోగులు గాని మీవలె కాయగసరులు తినుచు అడవులందు చట్రాతివలె నున్నంతనే ముక్తిగలదా? [పద్యము యజ్ఞ ములేసిన సుజ్ఞానులేనియు, గోరుదురు నాతోడికూట మెపుడు। తపములు సలిపెడు తపసులు నీవేళ, గలవరింతురు నాదు కౌగిలికిని। సర్వంబురోసిన సన్న్యాసులై నను ధవళాక్షియనినన్ను దలతు రెపుడు। శాస్త్రసమ్మతులయిన సర్వజ్ఞులందఱు, నాపొందుకన్నను తీపులేదటంచు మదిలోన దలపోసి యాడుకొంచు। నుందు రతిచింత జెందుచు నోమునీశ। నీవు ననుగూడి రతికేళి యొప్పె రెఱిగి। కరము సుఖియింపు సంతోషకరముగాను॥] ఓమునికుమారా! యజ్ఞములు చేసిన మహాచక్రవర్తులు దేవేంద్రలోకమును జేరి అచ్చట నాతోడి పొందును గోరుచుందురు; తపోధను లయిన మహాఋషు లంద రున్ను నాయాలింగమునకుగాను తత్తఱపడుచుందురు సర్వంబు రోసిన మహావైరాగ్యపురుషు లగు సన్న్యాసు లయినను రంభా! రంభా! అని

నన్నే స్మరింపుచుందురు, సకలశాస్త్ర పారంగతులైన మహాకవిశ్వరులను నాతోడ గూడుటకంటెను శ్రేష్ఠమైన సుఖమేదియు లేదని పలుకు చుందురు; కాబట్టి ఓ మునిపుత్రా! మీరు నన్ను గూడి సాటించితిరేని బ్రహ్మానందమును జెందగలరు. మఱియు (అపుత్రస్య గతి ర్నాస్తి) అను నట్లు పుత్రులు లేనివారికి సద్గతి లేదు గావున మీరు నాతో గూడి మీవంటి పుత్రునిం బడసి సద్గతిం బొందండీ యని చెప్పగా శుకులవా రిట్లనిరి.

మేధావి యను బ్రాహ్మణునికథ.

ఓ రమణీమణీ! పూర్వము చతుర్వేదవేత్త యగు పండితుడొకడు మేధావియనెడి బ్రాహ్మణుడుండెను. అతడు తన తండ్రినింజూచి, నాయనా! మనుష్యులకు ఆయుష్కాలము నిండా శీఘ్రములో పాఱిపోవు చున్నది. కాబట్టి యే ప్రకారము నడచుకొన్న యెడల మోక్షము సిద్ధించును చెప్పు మనగా తండ్రి యిట్లనియె. పుత్రా! మనుజుడు వివాహము చేసికొని పుత్రసంతానము గలిగిన వెనుక యాగాది సత్కర్మములచేత దేవతలంబూజించి తృప్తిజేసి అటుతర్వాత వనంబునకుంబోయి తపస్సుచేసి మోక్షమును జెంద వలయు ననగా మేధావి తండ్రికిట్లనియె. తండ్రీ! ఇంతకాలమువఱకు మనము బ్రతికియుండగలమని ఆయుష్ప్రమాణముగలదా? తల్లి గర్భము నుండి పుట్టినదినము మొదలు ఒక్కొక్కని మెడమీద మృత్యుదేవత కాచి సమయమును యెదురు చూచుచున్నదనుట యెఱుంగవా? భార్యాబిడ్డ లనెడి సంసారమందు మోహముగలవాడు యెండిపోవుచున్న జలముగల తటాకములోని చేపలరీతిగా నున్నాడు సుమా! అడవియందునిద్రించుచున్న వానిని వ్యాఘ్రము మెత్తుకొని పోవునట్లు సంసార మను అడవిలో అజ్ఞాన నిద్రలో నుండువానిని యముడనెడు పెద్దవ్యాఘ్రము అకస్మాత్తుగా గొని పోవునుగదా! భీతుడు ధీరుడు మూఢుడు పండితుడు బలహీనుడు బలశాలి ముసలివాడు బాలుడు అను భేదములు లేక సర్వజనులను మృత్యుదేవత మ్రింగుచున్నది గదా! సంసారమే మృత్యుదేవతకు నివాసస్థానముసుమా! విరక్తియే మోక్షమునకు కారణము, కాబట్టి సంసార బంధమును ఖండించుము తండ్రీ! మోక్షము సత్యవ్రతమువల్లను, మృత్యువు మోహమువల్లను గలుగును కాబట్టి నేను సత్యము నాశ్రయించి సుఖదుఃఖములకు లోబడక పరమశాంతుండనై జననమరణంబు లనెడి ప్రవాహమును దాటి మోక్ష

మును జేరగోరుచున్నాను సుమా![శ్రుతి॥ సమాంసపేశలః పుత్రః-సావిద్వాన్ నవికర్మకృత్ । స్వయం నయతి నస్వర్గం-కిం పునః పితరం తరేత్॥] తండ్రీ!మాంస శరీరముతోడ బుట్టినవాడు పుత్త్రుడు గాడు; భూమిలో బుట్టిన పుత్త్రుడు విద్వాంసుడు గాకున్నను, యాగాది సత్కర్మానుష్ఠానము లేనివాడుగా నున్నను ఆ పుత్త్రునికే స్వర్గము లేదు; అట్లగుటవలన అట్టి పుత్త్రుడు తన తండ్రి నెట్లు స్వర్గపదవిని జేర్చగలడు? నీమాటలు నిష్ప్రయోజనమైనవి. [పద్యము॥ నాకుబ్రజగతియిచ్చునసంగవలవ।దేవబ్రజయయిపాడమెద గాన నేను।నన్ను గను చున్న నది మోక్షంబు సేయు । నాసపడనట్టునగుట బ్రజాభియుక్తి॥] తండ్రీ ! తాను జేయునట్టి పుణ్యపాపకర్మములవల్లనే తనకు స్వర్గనరకంబులు గలుగును గాని మఱియొకనివలన తనకు సద్గతి గలుగజాలదు. కాబట్టి [శ్రుతి॥ ఆత్మావై పుత్రనామ ఆసీత్।] ఆత్మస్వరూపుడగు తానే తనకు పుత్త్రుడని చెప్పబడుచున్నది గాన నేనే నాకు సంతానముగా నున్నాను. వేఱే పుత్త్రసంతానమువలన నేను సద్గతిం బొందవలయునను భ్రాంతినాకులేదు. కాబట్టితనకు తానే సర్వబంధములను ఖడించుకొని మోక్షంబు జెందవలయును, గాని ఇతరుల సహాయమువలన గలుగజాలదు. కాబట్టి నన్ను నేనెఱింగితి నేని, అనగా ఆత్మస్వరూపు డగు నేనే బ్రహ్మమని యెఱిగితి నేని నాకుమోక్షంబు కరతలామలకముగానుండును. కాబట్టి నేనుపుత్త్రులనుగని వారితోడనుండవలయు నను కోరిక నాకు లేదు. [పద్యము. వినుపశుయజ్ఞముహింసన।మనంతఫలదంబుగాదహంకృతిసహితం।బనఘా వాఙ్మనసమయం।బను యాగం బిచ్చు నవ్యయానందంబుల్॥] తండ్రీ పశువును జంపి చేయుయజ్ఞము జీవహింసకార్యముగాను అహంకార సహితమైనదిగాను వుండును, దానివలన స్వర్గలోక సుఖమును కొంతకాల మనుభవించి మరల భూమిలో జన్మించవలసి యున్నది.[శ్లో॥ రాక్షసాః కలి మాశ్రిత్య-జాయంతే బ్రహ్మయోనిషు।బ్రాహ్మణా నేవ బాధంతే-పరిత్యక్త్వాశిలాగమాః।వృక్షాన్ ఛిత్వా పశూన్ హత్వా-కృత్వా రుధిరకర్దమమ్।బ్రాహ్మణాశయ మిత్యేవంమాన్యంతే రాక్షసాఃకలౌ।]అనునట్లు కలికాలమహిమవలనరాక్షసులే బ్రాహ్మణవంశమునందు బుట్టి ఆబ్రాహ్మణులనే బాధించుచు మేము సోమయాజుల మని పేరుపెట్టుకొని సకలవేదాగమములకు విరుద్ధముగా నడచుకొనుచు చెట్లను నఱికి పశువులను హింసించి రక్తమయముగా

యజ్ఞమును చేయుచు మేమే బ్రాహ్మణోత్తములని చెప్పుకొనుచు తిరుగు చుందురు. [శ్లో॥ యథా పంకేన పంకాంభః సురయా వా సురాకృతం। భూతహత్యాం తథైవైకాం న యజ్ఞైర్మార్ష్టుమర్హతి॥] అను శ్రీ భాగవత శ్లోక రీతిగా తండ్రీ! కాలిలో నంటుకొన్న బురదను బురదనీళ్లతో కడిగిన యెడల పోకుండు నట్లును, కల్లుకుండను కల్లుపోసి కడిగిన యెడల ఆకుండయందలి దుర్గంధము పోకుండునట్లును, జీవహింస యనెడి పాపకార్యము, మరల జీవహింసాసహితమగు యజ్ఞములచేయుటచే పోజాలదు. కాబట్టి జీవహింస సహితమగు యజ్ఞమును జేయు మూఢులు సత్యముగా నరకమునందు దుఃఖమనుభవించి మరల భూలోకంబున జననమరణంబులను పొందుచు దుఃఖించుచుందురు. ఐతే, [శ్లో॥ యజ్ఞానామహం జపయజ్ఞః-అహింసాతుతపోయజ్ఞః] అను శ్రుతులరీతిని వాక్కు చేతను మనస్సుచేతను పరిశుద్ధముగా పరమాత్మను ధ్యానించుచుండుటే నిజమైన యాగమనియు, తపస్సనియు, చెప్పబడుచున్నది గాన ఓ తండ్రీ! కామక్రోధాదిదుర్గుణంబులను పోనడచి వనభూమియే ఏకాంతగృహముగా దలంచి ఆత్మస్వరూప మిట్టిదని యెఱింగి ఆత్మానుసంధానము జేయుచుండుమూ, అని మేధావి తనతండ్రికి బోధించెను గాన మాబోటిసన్యాసులకు నీవంటి స్త్రీలసాంగత్యమువలన ప్రయోజనము లేదు. [శ్లో॥ యదాసీదజ్ఞానం స్మరతిమిరసంచారజనితం-తదా దృష్టం నారీమయమిదమఖిలం జగదితి। ఇదానీమస్మాకం పటుతరవివేకాంజనజుషా-సమీభూతా దృష్టిస్త్రిభువనమపి బ్రహ్మ మనుతే।] ఓ రంభా! అజ్ఞానదశలో జగత్తు స్త్రీమయముగానే తోచును, ఐతే తత్త్వవివేకమనెడి అంజనంబును నేత్రములకు బెట్టుకొనుటవలన ఆ కామాంధకారమున్ను అజ్ఞానమున్ను నశించి ఈ చరాచర ప్రపంచము సర్వంబును బ్రహ్మస్వరూపముగా దోచును. [శ్లో॥ ఆశానామనదీ మనోరథజలా తృష్ణాతరంగాకులా। రాగగ్రాహవతీ వితర్కవిహగా ధైర్యద్రుమధ్వంసినీ। మోహావర్తసుదుస్తరాపి గహనా ప్రోత్తుంగ చింతాతటీ। తస్యాః పారగతా విశుద్ధమనసో నందంతియోగీశ్వరాః॥] ఓ రంభా! కోరికలనెడి జలమును, తృష్ణయనెడి తురంగంబులను అనురాగమనెడి మొసళ్లను, ధైర్యమనెడి చెట్లను తలయెత్తకుండా ముక్కుతో పొడిచి పొడిచి పాడుచేయునట్టి విపరీతమనెడు పక్షులను, మోహమనెడు సుళ్లను, దుఃఖమనెడి గట్లులను గలిగిన ఆశ

యనెడిమహాభయంకరమైననదినిపరిశుద్ధమనస్సుగలయోగీశ్వరులులక్షణములోపల దాటి నిరతిశయబ్రహ్మానందమును అనుభవించు చుందురు. [శ్లో॥ తావన్మహత్వం పాండిత్యం కులీనత్వం వివేకితా। యావజ్జ్వలతి నాంగేషు హతః పంచేషు పావకః॥] ఓ రమణీ! ఎవరెవరికి కామాగ్నిని జయించి యుందురో అదివరికే తత్త్వజ్ఞానానుభవమును పాండిత్యమును, బ్రాహ్మణత్వమును వివేకమును వారియందు ప్రకాశించు చుండును. ఇట్లు జయింపకున్న గలుగదు. నావంటి సన్న్యాసితోడ నీవేల పొందు గోరుచున్నావు నీవంటి వారినింగూడి సుఖింపఁబొమ్మనగా రంభయిట్లనియె. [శ్లో॥ మత్తేభకుంభదళనే భువి సంతి ధీరాః - కేచి త్ప్రచండమృగరాజవధేపి దక్షాః। కింతు బ్రవీమి బలినాం పురతః ప్రసహ్య-కందర్పదర్పదళనే విరళా మనుష్యాః॥] ఓమునివర్యా! ఈలోకమున మదించిన యేనుగుతో పోరాడి దాని కుంభస్థలమును జీల్చి వేయునంతటి బలశాలులును, మృగరాజగు సింహమునైనను యెదుట నిలిచి జగడమాడి వాకపోటులో పొడిచి చంపునంతటి ధీరులును గలరు గాని మన్మథుని జయించువారు లేనేలేరు సుమా. [శ్లో॥ అదర్శనే దర్శనమాత్రకామా-దృష్ట్వాపరిష్వంగసుఖైకలోలా। ఆలింగతాయాం పునరాయతక్ష్యా-మాశాస్మహేవిగ్రహయోరభేదమ్॥] ఋషివర్యా! లోకమునందెండటి ధీరులకైనను శృంగారవతులగు స్త్రీలను జూడకుండువరకు యెప్పుడు చూడగలమో అను భ్రాంతి యుండును. చూచిరేని వారియాలింగనంబును గోరుచుందురు, అదిలభించెనేని మరల జో డెడబాయకుండుటం గోరుచుందురు, ఇట్లుండగా మీరు నావంటి సుందరాంగిని గూడి సుఖించకుండుట అతివిచిత్రముగా నున్నది. మీరు వెఱ్ఱివారు గాబోలు. లేకున్న యిట్లేల యీ వనములో గాసిబడుచున్నారు నేను వసించు దేవేంద్రపట్టణంబునకు మీరు వచ్చితిరేని అచ్చట మందాకిని యనెడి ఆకాశగంగానది ప్రవహించుచున్నది. ఆ నదిలో మిగుల మధురమైన జలము పుష్కలముగా పాఱుచుండును. అందు బంగారుతామరపువ్వులు పూచుచుండును. మఱియు ఆనదిలో బంగారు, బురద, బంగారు యిసుకయు కలదు, ఆ నదీతీర్థములో స్నానము చేయువారిని అది పావనులైనవారినిగా జేయును గాన; మీరు ఆ తీర్థములో స్నానము చేసి పరిశుద్ధదేహము గలవారై దివ్యమైన పట్టువస్త్రములు నాభరణంబులు ధరించి స్వర్ణ మయంబగు నా గృహంబున మాణిక్యదీపములచే ప్రకాశించునట్టిమేడపై అపరంజికోళ్లుగలిగి ముత్యాల

నుచ్చు లమర్చియుండు మంచముపై హంసతూలికా తల్పంబు నందు గూర్చుండి దేవామృతపానము జేసి దివ్యమైన గంధపరిమళపుష్పతాంబూలములు ధరించి సరసముగా నాతోడ రతిక్రీడలం దేలుచు సుఖింపగలరు

నిజమైన తీర్థములు.

రండని చెప్పగా శుకులవారిట్లనిరి. [శ్లో॥ బ్రహ్మజ్ఞానజలే తీర్థే - రాగద్వేషమలాపహే। యస్స్నాతి మానసే తీర్థే - సయాతి పరమాం గతిమ్॥] ఓరంభా! మనస్సునందు బ్రహ్మజ్ఞానమనెడి తీర్థమునందు స్నానముచేసి రాగద్వేషములనెడి మురికిని పోగొట్టుకొని పరిశుద్ధముగా నుండువాడే గొప్పవాడు, అట్టివాడే ముక్తి పొందగలడుగాని గంగా గోదావరీ కృష్ణా మొదలగు నదీ జలములలో స్నానముచేయువానికి దేహమునందలి మురికి పోగలదుగాని జీవసంబంధమగు రాగద్వేషాది మురికి పోజాలదుగాన వారు పరిశుద్ధులు గాజాలరు. [శ్లో॥ ఆత్మసంతీర్థముత్సృజ్య - బహిస్తీర్థంచ యో వ్రజేత్। కరస్థం సమహారత్నం - త్యక్త్వా కాచం విమార్గతే] ఓరంభా! తనలోపలనుండెడి బ్రహ్మజ్ఞానమను మహాతీర్థములో స్నానమును చేయుటను విడిచిపెట్టి ప్రపంచములోనుండు గంగా గోదావరీ కృష్ణా తుంగభద్రా కావేరి మొదలగు నదీతీర్థములలో స్నానము చేయవలయునని పోవువాడు, తనచేతిలోనుండు మాణిక్యమును పారవేసి దారిలోనుండు గాజుకాయి నెత్తి భద్రపరచు మూఢునితో సమానుడగుచున్నాడు. [పద్యము॥ దమమును దపము నహింసయు। శమమును తీర్థములు దానశౌచాతిశయం। బమలగుణ మగును రిత్తిజ। లములం దోగిన శుచిత్వ లాభముగలదే॥] ఈ పద్యము భారతము అనుశాసనికపర్వంబులో భీష్ముడు ధర్మరాజునకు తీర్థమహిమలు చెప్పుచోట చెప్పబడియున్నది. ఓరంభా! శమదమాదులు, అహింస, నిష్కామ్యమగు తపస్సు ఈమూడున్ను మహాతీర్థములనబడును. అట్టి తీర్థములలో స్నానము జేయువారే పరిశుద్ధులైనవారుగాని, గంగా జలములో స్నానముచేసినవారు పరిశుద్ధులుగాజాలరు. [పద్యము॥ దొరకొనని వాని గోరక। దొరకొనినందున మమత్వదుష్టహృదయతం। బొరయక విగతస్పృహులగు। పురుషులు శుచులేల తీర్థములు వారలకున్॥] ఈపద్యమున్ను భారతము అనుశాసనిక పర్వమున భీష్ముడు ధర్మరాజునకు తీర్థమహిమల జెప్పుచోట చెప్పబడియున్నది. ఓరంభా! దైవాధీనముగా దనకు లభించిన దానిని అనుభవించుచు, తనకు లభింపని దానికి గాను దుఃఖింపక యుండువారే నిరాశగా

నుండు జ్ఞాను లనబడుదురు. అట్టివారే నిజముగా పరిశుద్ధులైనవారు, అట్టివారికి గంగానదిమొదలగు తీర్థస్నానములు పనికిరావు సుమా! పట్టి జలములోస్నానము చేయువారు పరిశుద్ధులుగాజాలరు. [శ్లో॥ మహాశయ్యాపృథ్వీ విపుల ముపధానం భుజలతా వితానం। చాకాశంవ్యజన మనుకూలోయమనిలః॥ శరచ్చంద్రో దీపో విరతి వనితా సంగముదిత-స్సుఖీ కాంత శ్శేతే ముని రతనుభూతి ర్నృప ఇవ॥] ఓ కంబుకంఠీ! మాబోటి సన్న్యాసులకు ఈ మహాభూమియే దివ్యమైన మంచము, మా భుజములే మాకు పట్టుదిండ్లు, ఆకాశమే మంచమునకు మేలుకట్లు, ఈ యడివిలో వీచుచుండు గాలియే మాకు వట్టివేళ్ళ విసనకఱ్ఱలు, ఆకాశములో వెలుగు చంద్రుడే మాణిక్యదీపము, ఇట్టి శృంగారమైన మంచముమీద విరక్తియనెడి భార్యతోడం గూడి చక్రవర్తులవలె మహదానందముగా నున్నాము గాన, ఇట్టి మాకు నీతోడం బనిలేదు పొమ్ము. సాధారణముగా స్త్రీలు అల్పబుద్ధిగలవారు. పాపవిశేషమువల్ల స్త్రీలుగా బుట్టుదురు గాన, స్త్రీ జన్మమునకంటెను నీచమైనది ఏదియును లేదు. నీ వేలవృథాకాలక్షేపము చేయుచున్నావు పొమ్మనగా రంభ యిట్లనియె ఓ మునిపుత్రా! మీరు స్త్రీలను మహాపాపాత్ములని చెప్పుచున్నారు; అయితే

భంగాశ్వ మహారాజు కథ.

పూర్వము భంగాశ్వుడను రాజు తనకు పుత్త్రులు లేనందున పుత్త్రసంతానమునుగోరి అనేకములైన యాగములు చేయుచుండెను. అందువలన అతడు దేవేంద్రుండు గాబోవుచున్నాడని దేవేంద్రుండు ఆ రాజుమీద అసూయగలవాడుగా నుండెను. అట్లు ఆరాజు మహాయాగములు చేసినంతనే అతనికి నూరుగురు పుత్త్రులు బుట్టిరి. ఒకానొకనాడు ఆరాజు వేటాడుటకై అడవికిం బోయి యుండగా అతనియందుండు విరోధమువలన దేవేంద్రుండు నాతనికి దిగ్భ్రమ పుట్టించెను అంత నారాజు దిక్కులు దెలియక బహుదూరము గుఱ్ఱము నెక్కిపోవుచు యెండవేడిమివల్లను మార్గాయాసమువల్లను అలసి నిండా దప్పిగలవాడై జలపానమునకై తటాకమును వెదకుచుం బోయి దివ్యమైన తటాకమును జూచెను. అచ్చట గుఱ్ఱమును దిగి తానును దిగి తటాకమున మునిగి లేచినంతనే తాను స్త్రీరూపముగానుండెను. అదిమొఱింగి ఆ రాజేంద్రుండు అహా! మోసపోతిని,

నేను స్త్రీరూపమైతిని అయ్యో! నేను ఉన్నతములైన యాగములుచేసి
న్ని నాకర్మ మిట్లాయెనుగదా! అని దుఃఖించి యిక నేను పట్టణంబునకు
బోయినయెడల జనులు నన్ను జూచి యేమని తలంతురో, నాభార్యలు
యేమని చెప్పుదురో, పుత్త్రులు యేమని యందురో, ఛీ, ఛీ నేను బోవుట
సరిగాదు, ఈవనమునందే యుండుట మేలని నిశ్చయించుకొని అచ్చటనే
యుండెను. అంత నతనిమంత్రి వెదకుచురాగా అతనిం జూచి, మంత్రీ! నా
విధి యీలాగున నున్నదని తన వృత్తాంతమంతయు జెప్పి తన పుత్త్రులకు
రాజ్యాభిషేకమును జేయించి తాను వనవాసము చేయుచు ఋషులతోడం
గూడి తపస్సు చేయుచుండగా, అచ్చోట నొకఋషి ఆ స్త్రీయందు మో
హించి దానిం గూడినంతనే ఆ స్త్రీకి నూరుగురుపుత్త్రులు పుట్టిరి. అంతనా
స్త్రీ ఆ బిడ్డలును గోడ్కొనిపోయి పూర్వము తాను రాజుగా నున్న తన
పట్టణంబును జేరి పూర్వపుత్త్రులను జూచి బిడ్డలారా! నాకొక ఋషీశ్వ
రునితోడి కూటమి వలన యిదిగో నుండు ఈ నూరుగురుబిడ్డలు పుట్టిరి. వీరు
నాయందు బుట్టుటవలన వీరిని మీరు సహోదరులుగా దలంచి మీరంద
ఱును రాజ్యమును భాగించుకొని సుఖంబుగా నుండుడని చెప్పి విడిచిపెట్టి
యథారీతిగా వనవాసము చేయం బోయెను. ఆబిడ్డలు నొకరి కొకరు
మిగుల స్నేహము గలిగి రాజ్యభోగంబు లనుభవించుచు సకలశత్రురాజు
లను జయించి భూమండలమెల్ల యేక ఛత్రాధిపతులై యేలుచుండిరి.
దేవేంద్రుం డది యెఱింగి, ఓహో! ఈ రాజునకు విరోధమును నేను
చేయగా అది తుదకు వీనికి మేలుగా నయ్యెను. ఇప్పుడు వీనికి యిన్నూరు
గురు మహాబలశాలులుగ బిడ్డలు గలిగి. రాజ్యమేలుచు మహాయశస్సు
పొందియున్నారు. ఎట్లైనను ఈపుత్త్రులను నాశముచేసి ఈరాజుయొక్క
వంశమును పాడుగా జేయవలయునని తలంచి ఒక ముసలిబ్రాహ్మణవేష
ముతో ఆబిడ్డలవద్దకుం బోయి పూర్వ పుత్త్రులం జూచి, ఓ పిచ్చివాం
డ్రారా! ఎక్కడి తండ్రి ఎక్కడి బిడ్డలు ఎవనికో ఒకఋషికి పుట్టిన బిడ్డ
లను మీసహోదరు లనుచు జెప్పుకొనుచున్నారే ఇది యెక్కడివింత
అని పరిహాసము చేయుచు వారికి హితముగా మాట్లాడి మెల్లగా వారి
కొకరికొకరికి విరోధమును బుట్టించినంతనే ఆబిడ్డలు ఒకరితో నొకరు
కలహించి మరణించిరి ఈ వృత్తాంతము అడవిలో స్త్రీరూపముతోడ
నుండు భంగాశ్వుం డెఱింగి అొమ్ముస ముఖంబును మోదుకొనుచు

కన్నీరు వెల్లువలుగా ప్రవహింప కొప్పు జారి పడునట్లు పెద్దగొంతుతో నేడ్చుచుం బోయి చచ్చిపడి యుండు ఆ బిడ్డలమీదం బడి దుఃఖించుచుండగా, అప్పుడు దేవేంద్రుండు ప్రత్యక్షమై ఓచిన్నదానా! నీ వేలయిట్లు ఘోరముగా నేడ్చుచున్నావు నీవు స్త్రీవిగావు. పూర్వము భంగాశ్వుండను రాజేంద్రుడవు, నీవు జేసిన యాగములవలన నాకు హానిగలుగునని నీయందలి విరోధముచేత నీవు వేటమార్గముగా బోయినప్పుడు నీకు దిక్కులు తెలియకుండునట్లు దిగ్భ్రమ పుట్టించితిని, అప్పుడు నీవు బోయి ఒకతటాకమున మునిగినతోడనే స్త్రీరూపమైతివి, ఇవి యన్నియు నా కపటమాయలవల్లనే జరిగెను. అని వృత్తాంత మంతయు జెప్పగా, అప్పుడా స్త్రీ అధిక భయభక్తులతో నిట్లనియె. దేవేంద్రా! పిచ్చుక మీద బ్రహ్మాస్త్రమా? నావంటి అల్పునిమీద మీ రింతటి చలము పట్టవచ్చునా? నాతప్పులన్నియు మన్నించుడని వేడుకొనగా దేవేంద్రుండుదయగలవాడై, రాజేంద్రా! నీవు రాజుగా నున్నప్పుడు పుట్టిన బిడ్డలు నీకు గావలయునా? లేక స్త్రీరూపమైన వెనుక పుట్టిన బిడ్డలు నీకు గావలయునా? ఎవరిని నీవు కోరెదవో వారినిచ్చెదను అడుగు మనగా, ఆ స్త్రీ స్వామీ! మహానుభావా! దేవదేవోత్తమా! నేను స్త్రీరూపముతోడ నుండునప్పుడు గన్నట్టిబిడ్డలే నాకు కావలయు నని చెప్పగా, దేవేంద్రుండు ఓ చిన్నదానా! నీవు ముందు రాజుగా నున్నప్పుడు గన్నబిడ్డలను నీ వేల గోరవైతి వనగా, ఆ స్త్రీ, స్వామీ! పురుషులకంటెను స్త్రీలకే బిడ్డలమీద ప్రేమ విశేషముగా నుండును, కాబట్టి నే నిప్పట్లో స్త్రీనిగానున్నాను గనుక యిప్పుడు నేను గన్నట్టి బిడ్డలే నాకు గావలయు నని చెప్పెను. అప్పుడు దేవేంద్రుడు ఓచిన్నదానా! నీవు నిజము మాట్లాడితివిగాన నాకు చాలా సంతోషమయ్యెను. నీవు ముందు గన్నబిడ్డలను, ఇప్పట్లో గన్నట్టి బిడ్డలను అందఱిని బ్రతికించెదనని వారి నందఱిని బ్రతికించెను. తర్వాత దేవేంద్రుండు ఓచిన్నదానా! నీవు మునుపటియట్లు పురుషరూపమును గోరితివేని యిచ్చెదననగా, అందుకా స్త్రీ యిట్లనియె. [పద్యము: సురతంబునగడు సౌఖ్యుడు। పురుషులకన్నను సుఖంబు పొలతులకు సురేశ్వర యట్టగుటను నాకీ। కతపున రమియించి నిలువ వేడుక గలిగెన్.] ఓసురోత్తమా! పురుషులకంటెను స్త్రీలకు రతిక్రీడయందు మిగుల ప్రీతియు సుఖమును గలదు గావున

నాకు పురుషరూప మక్కర లేదు. ఈ స్త్రీరూపము తోడనే యుండు టకు ప్రీతిగా నున్న దనెను. అట్లైతే నీ యిష్టప్రకారముగా సుఖముగా నుండుమని వరమిచ్చి అదృశ్యుండయ్యెను. తర్వాత ఆ రాజు స్త్రీరూపం బుతో రతులం దేలుచు పరమానందంబుగా నుండెను అనుచు శుకుల వారితో రంభ యిట్లనియె. మునివర్యా! సకల సుఖంబులలోపల రతి సుఖంబే విశేషంబు. అంతకంటె యెక్కువైన సుఖ మేదియు లేదు. అట్టి సుఖంబును అనుభవించుటకు స్త్రీలే ముఖ్య హేతువుగా నున్నారు, గాన పురుష జన్మముకంటెను స్త్రీజన్మంబే మేలుగా నున్నది. అట్టి స్త్రీలను మీరు దూషించుట సరిగాదని చెప్పగా శుకులవారిట్లనిరి [శ్లో॥ వేశ్యాహి మదనజ్వాలా-రూపేంధన వివర్ధితా। కామిభిర్యత్ర హూయంతే-యౌవనాని ధనానిచ॥] అనునట్లు ఓ రంభా! వేశ్యలనెడి మదనాగ్నిలో వారి సౌందర్యమే ఆ యగ్నిని వర్ధిల్లజేయు కట్టెలుగానున్నవి. ఆ వేశ్యలనెడి యగ్నిలో కాముకు లైన పురుషులు తమ యౌవనమును ధనమును హవిర్భాగముగా వేల్చుచు హోమము చేయుచున్నారు, అట్టి పామరులతో నీవు చెలిమి చేయుము. నావంటివానిజోలి నీకక్కర లేదు పొమ్మనగా రంభ యిట్లనియె. [శ్లో॥ వేశ్యాసాందర్శనం పుణ్యం-స్పర్శనం పాపనాశనమ్। చుంబనం సర్వతీర్థాని-మైథునం మోక్ష సాధనమ్॥] అనునట్లు ఓ మునివర్యా! వేశ్యాదర్శనమే మహాపుణ్యము వారి స్పర్శనమువలన సర్వపాపనాశమగును, వారి చుంబనమువలన సకల పుణ్య తీర్థములను పుచ్చుకొన్నంత ఫలము గలుగును వారితోడ గూడుటే నిత్య మైన మోక్షసామ్రాజ్య మని చెప్పియుండగా మీరు నావంటి వేశ్యారత్న ములను దూషించుట సరిగాదని నవ్వుచు చెప్పగా, శుకులవారున్ను మంద హాసములు చేయుచు నిట్లనిరి. ఓ రంభా! నీవు పిచ్చిదానవు, జ్ఞానము లేని దానవు, నీవు చెప్పిన శ్లోకమునకు సత్యమైన అర్థమును చెప్పుచున్నాను శ్రద్ధతో వినుమని యిట్లనియె. రంభా! (వేశ్య) అన్నను ముక్తికాంత అన్నను ఆత్మయే సుమా! కాబట్టి ఆత్మ అనాత్మవిచారణచేసి అనాత్మగా నుండు దేహాదిప్రపంచము అసత్య మనియు, ఆత్మయే సత్యమైన పరబ్రహ్మ మనియు దెలియుటే మహాపుణ్యము. అందుకే (వేశ్యాదర్శనం పుణ్యమ్) అని చెప్పబడుచున్నది. మఱియు ఆ యాత్మయే తానుగాని, దేహాదిప్రపం చము తానుగాదని దృఢముగా తీర్మానించుటవలన సకల పాపములు నశిం

చును గాన (స్పర్శనం పాపనాశనమ్) అనబడుచున్నది. అట్టి యాత్మయే తానని తెలిసిన తర్వాత [ఇడాతు గంగా భాగీరథీ - ప్రోక్తా - పింగళాచ యమునా - సుషుమ్నా సరస్వతీ] అను ప్రమాణమురీతిగా ఇడానాడియే గంగానది యనబడును పింగళనాడియే యమునానది యనబడును. సుషుమ్నానాడియే సరస్వతీనది యనబడును గాన ఈ మూడునాడులందును రేచక పూరక కుంభకములుగా సంచరించుచుండు జీవాత్మ యనెడి హంసను దెలిసి సదా పెదవులను బంధించి తదేకధ్యానముగా నుండు సోహంభావమే మహాపుణ్యతీర్థములను పుచ్చుకొన్నంత ఫలమగుచున్నది. కాబట్టి (చుంబన సర్వతీర్థాని) అనబడుచున్నది. మఱియు, ఆత్మస్వరూపుడగు తానే పరబ్రహ్మమనియు, పరబ్రహ్మమే తాననియు అభేదఐక్యమును గుర్తెఱింగి సదా సోహంభావమును మఱచి తదాకారముగా కలిసియుండు సాక్షాత్కారానుభవమే మోక్షము గాన (మైథునం మోక్ష సాధనమ్॥) అనబడుచున్నది. ఓరంభా! ఇట్టి రహస్యంబైన పరమార్థంబును దెలియని పామరులు నీవలెనే విపరీతార్థమును దలంచి నీవంటి వేశ్యాస్త్రీలతోడం గూడుచు తమ ఆయుష్కాలమెల్లను వ్యర్థపుచ్చి తుదకు జననమరణ సాగరంబున మునిగి దుఃఖించుచుందురు. అట్టి వారితోడ నీ యిష్టప్రకారముగూడి సుఖింపుము పొమ్మనగా, వారి పరిశుద్ధజ్ఞానమునకు రంభ అత్యాశ్చర్యపడుచు, ఆహా! ఇంతటి మహానుభావునిం గూడి పరమానందంబును జెందక నా యౌవనమెల్ల నిదివఱకు పరులపాలు చేసితిని గదా అని తన మదిలో కొంతసేపు చింతించి మఱియునిట్లనియె. [పద్యము॥ భోగములను యోని భోగంబె సారంబు। రతులలోపల నుపరతియె సుఖము। అమృతములనెల్ల నధరామృతమె మేలు। దీని నెఱుగువారు జ్ఞానులరయ] స్వామీ! మునివర్యా సకల భోగంబులందు యోనిభోగమే శ్రేష్ఠమనియు, రతులలోపల నుపరతియే పరమ సుఖమనియు, దేవామృతము మొదలగు వానికంటెను అధరామృతమే గొప్పదనియు, దీనిం దెలిసి అనుభవించువారే బ్రహ్మజ్ఞానులనియు జెప్పబడి యుండగా, మీరు స్త్రీసంగమంబు పాపహేతువనుట సరిగాదనగా శుకులవారిట్లనిరి. [శ్రుతి యద్భూతయోనిం పరిపశ్యంతి ధీరాః- తేషాం శాశ్వతీ నేతరేషామ్॥] అను శ్రుతిరీతిగా ఈ సకలచరాచర ప్రపంచము యే పరబ్రహ్మమునందుండి పుట్టెనో, ఆ పరబ్రహ్మమే మహాయోని అన

బడును కాబట్టి అట్టి పరబ్రహ్మానుభవమే సకల భోగములకంటెను శ్రేష్ఠమైనది గాన, [భోగములను యోనిభోగంబె సారంబు॥] అనబడుచున్నది. మఱియు, [పద్యము: ఆత్మరతిని మరగి యంతంత నుపరతి । సుఖములను తెలిసి సురుచిరాత్మ । సమరతులను బొంది సంపూర్ణ కాముఁడౌ । రాజభోగి వగును రాజయోగి॥] ఈ పద్యము సీతారామాంజనేయ సంవాదములోనిది, ఓ రంభా! (1) సచ్చిదానంద నిత్యనిర్మల మగు బ్రహ్మమునకంటెను ఆత్మ వేఱుగా లేదని సర్వము బ్రహ్మమనుచు బ్రహ్మానుసంధానము చేయుటే రతి యనబడును. (2) మఱియు ఆత్మకంటెను బ్రహ్మము వేఱుగా లేదనుచు సోహంభావము అనెడు ఆత్మానుసంధానమును జేయుటే ఉపరతి యనబడును. (3) బ్రహ్మమే ఆత్మ ఆత్మయే బ్రహ్మమని తెలిసిచేయుసమరసైక్యజ్ఞానానుసంధానమే సమరతి యనబడును, ఈ రతి ఉపరతి, సమరతులే; పరమ సుఖమైనవి గనుక [రతులలోపల నుపరతియె సుఖము] అనబడుచున్నది. దీనిం దెలియక పామరులు స్త్రీలవలన గలిగెడు ఉపరతి సమరతులే సుఖమని తలంచి మోహసాగరంబున మునింగి దుఃఖించుచుందురు మఱియు (అమృతము) అనగా మోక్షము. అది (1) (ధరామృతము) అనగా శివకేశవులయొక్క పదవులగు కైలాస వైకుంఠములను జేరి వారివలె శరీరంబుతోడ నుండు సాలోక్య సామీప్య సారూప్యాది మోక్షము అనియు; (2) (అధరామృతము) అనగా శరీరమై శుద్ధనిరాకారమై స్వయంప్రకాశముగానుండు సచ్చిదానంద పరబ్రహ్మమునందు ఈ ఆత్మ పాలుతో పాలు గలియునట్లు గలిసి అభేదముగా నేక మగు విదేహకైవల్యమనియు మోక్ష మనియు జెప్పబడును. అధరామృతమనుమోక్షమే విదేహకైవల్య మనబడును గాన, అదే సకల మోక్షములలోపల శ్రేష్ఠమైనది. ఓ రంభా! ఈరహస్యార్థంబును దెలియక విపరీతార్థము చేసికొంటివి. [శ్లో॥ బ్రహ్మేంద్రాది మరుద్గణాః తృణకణాః యత్ర స్థితో మన్యతే యత్స్వాదా ద్విరసా భవంతి విభవా స్త్రైలోక్య రాజ్యాదయః । భోగః కోపి సఏక ఏవ పరమో నిత్యోదితే జృంభితే । భోసాధో క్షణభంగురే తదితరే భోగే రతిం మాకృథాః॥] ఓ రంభా! ఏ పరబ్రహ్మమునందు మనస్సు లయించుట వలన బ్రహ్మేంద్రాది దేవతలను గడ్డిపోచవలె అల్పముగా దోచుచుందునో, ఏ బ్రహ్మానందమును అనుభవించుటవలన స్వర్గాది సకల దేవతాలోకము

లందలి విభవముల భోగములున్న తుచ్ఛములుగా గనబడు చుండునో, ఆ బ్రహ్మానంద భోగమే అన్నిభోగములకంటెను శ్రేష్ఠమైనది; తక్కిన భోగము లన్నియు క్షణభంగురములు సుమా! [శ్రుతి॥ మాంసపాంచాలికా యాస్తు - యంత్రలోలేంగపంజరే - స్నాయ్వస్థి గ్రంథిశాలిన్యా - స్త్రియః కిమివ శోభనమ్॥ త్వఙ్మాంస రక్తబాష్పాంబు- పృథక్కృత్వా విలోచనే। సమాలోకయ రమ్యంచేత్ - కిం ముధా పరిముహ్యసి॥] ఓ రంభా! ఎముకలు నరములు మాంసముతో జేయబడిన పచ్చి తోలుబొమ్మలైనట్టి మలమూత్రకొంప లైన దుర్గంధము గల స్త్రీలను జూచినంతనే పామరులు భ్రమసి కామాంధకారములోదగులుకొని అల్లాడుచుందురు. ఐతే, అట్టి పామరులు కొంత దీర్ఘాలోచనచేసి చూడని దోషమువలన అట్లు భ్రమించుచున్నారే కాని నిజముగా స్త్రీలు దుర్గంధమైన పచ్చితోలు బొమ్మలే కాబట్టి ఇట్టి స్త్రీలయందు మోహపడుటవలన లాభమేమి గల దని చెప్పగా రంభ యిట్లనియె. [పద్యము॥ ఎవరియందున నీలాగు నెఱుగవచ్చు। జూడు మని రంభ చెప్పెను శుకునితోడ। గర్భమంతయు జీరెను నిర్భయముగ। పరిమళం బయ్యె నప్పుడ త్తరుణియందు॥] మునివర్యా! మీరు చెప్పినట్లు మీవంటి నరలోకమునందలి మనుష్యుల దేహములే అట్లు దుర్గంధములుగానుండును గాని, నావంటి దేవతా స్త్రీల శరీరములు అట్లు దుర్గంధములైనవిగాజాలవు; చూడుడని తన కడుపును చీల్చిచూపగా ఆ గర్భము మల్లెపుష్పములు శ్రీగంధము కస్తూరి జవ్వాజి అత్తరు మొదలగు పరిమళ వస్తువులచే నిండి పరిమళించు చుండగా, శుకులవారు సంతోషించి లేచి నిలువబడి ఆహా! రంభా! ఈ భూలోకమునందు నేను దుర్గంధశరీరముతో నరజన్మంబెత్తినందుననే నాకింతటి భక్తి వైరాగ్య యోగ జ్ఞానములు గలిగెనే; దివ్యముగా పరిమళించుచుండు నీగర్భంబునందు నేను బుట్టియున్న యెడల ఇంకామిక్కిలిపరిశుద్ధమైనబ్రహ్మజ్ఞాన వైరాగ్యంబులను గలుగునుగదా; తల్లి! అని చెప్పగా, ఆరంభ శుకులవారిం జూచి యిట్లనియె, మునివరేణ్యా! మహాత్మా! మీవంటి వైరాగ్యపురుషులను నేనెందున్న జూచినది లేదు. నాకు చాలా సంతోషమాయెను. నేను స్త్రీని గాన మీప్రభావమును దెలియక అహంకరించి చేసిన అపరాధములను క్షమింపుడని అతనికిం బ్రదక్షిణముగా జుట్టివచ్చి సాష్టాంగములుగా నమస్కరించి అతనిఆశీర్వాదంబులను పొంది తన యిష్టము సిద్ధింపనందున బహుదుఃఖముతోడ

స్వర్గలోకంబునకుబోయి చేరెను. తర్వాత శుకులవాడుఅచ్చటనుండి వెడలి అవధూతవేషముతో భూసంచారము చేయు చుండెను. ఇట్లుండగా అర్జు

పరీక్షిన్మహారాజు కథ.

నుని పుత్రుడైన అభిమన్యునకును విరాటమహారాజు పుత్రికయగు ఉత్తరకును పుట్టిన పుత్రుడు పరీక్షిన్మహారాజనబడు నతడు అప్పుడు హస్తినాపురమును రాజ్యమేలుచుండెను. ఒకనాడతడు వేటాడుటకై అడవికిం జని పెక్కుమృగంబులను జంపుచు అందొక మృగంబు తనచేతం జిక్కకపారిపోవగ దానిని వెదకుచు పోయి అచ్చట నొకచోట నేత్రములను మూసికొని బ్రహ్మనిష్ఠాపరుండై యున్న శమీకుండను ఒకమహాఋషినింజూచి యిట్లనియె. మునివర్యా! నాచేత యేటువడిన మృగంబు అమ్ముతోడ ఈ మార్గముగా బోయెను, అది యెక్కడ బోయెను, మీరుజూచితిరా? అని యడుగగా ఆమునీశ్వరుండు బ్రహ్మనిష్ఠాపరుండై మౌనముగానుండుటవలన ప్రత్యుత్తర మియ్యక నూరకుండెను. అంత నారాజు కోపించి సమీపమందు చచ్చిపడియున్న సర్పమును తనవింటికొప్పుతో నెత్తి ఆమహాఋషి మెడలో తగిలించి వేటచాలించి తన పట్టణంబునకు బోయి చేరెను. అటు తర్వాత నాశమీకమహాముని పుత్రుండగు శృంగిమహాఋషి తన తండ్రి మెడను సర్పంబు పడియుంటను జూచి కోపావేశంబుతో ఆహా! బ్రహ్మనిష్ఠాపరుండై మౌనవ్రతంబుతో పరమసాధువై యున్న నాతండ్రి మెడను సర్పంబును తగిలించిపోయిన మహాపాపాత్ముడు ఏడుదినంబులలో తక్షకుండను సర్పరాజుచే కఱవబడిచనిపోవునుగాక యనిశపించితనతండ్రిమెడలో నున్న పామును తీసి పాఱవైచెను. తత్క్షణంబే శమీకమహాఋషి బ్రహ్మనిష్ఠను చాలించి నేత్రములను తెఱవగాశృంగిమహాఋషి అతనికి నమస్కరించి కన్నీరువిడుచుచు దుఃఖించుచు పరీక్షిన్మహారాజుకు తాను శపించిన వృత్తాంతంబెల్ల చెప్పెను. అంత శమీకుండు చింతాక్రాంతుండైన తన కుమారునికి ఆ పరీక్షిన్మహారాజు యొక్క సద్గుణంబులనెల్ల వర్ణించిచెప్పి, పుత్రా!; రాజు తనపట్టణమందలి జనులకును మనబోటివారికిని మేలుగోరి యరణ్యంబున దుష్టమృగంబుల వేటాడ వచ్చెను. అట్టి పరోపకారధురంధరుడైన పుణ్యాత్ముని నీ వేల శపించితివి: అని నీతులుబోధించి తనశిష్యుండైన గౌరవముఖుం డనువానిం బిలిచి, శిష్యా! పరీక్షిన్మహారాజు వద్దకుం

పోయి ఈశాపవృత్తాంతమంతయు నెఱింగించి దీనిం దప్పించుకొనుటకై సదుపాయంబును వెదకికొనుమనియు చెప్పి రమ్మని పంపెను. అట్లతడు పోయి చెప్పగా మహాఋషి శాపంబునకై రాజేంద్రుండు వెఱచి సముద్రతీరంబున నొంటిస్తంభపు మేడ కట్టించి అందు జేరి విషవైద్యుల తనదగ్గిర నుంచుకొని వసించుచు చింతాక్రాంతుడై శాపకాలమున నెదురుచూచుచుండె. అట్లుండగా శుకులవారు అచ్చటికిం జని ఆ రాజేంద్రునికి సంభవించిన శాపంబు వలన నతడు మృతుండగునని చింతించి పునర్జన్మ శూన్యంబగు మోక్షమార్గంబైన బ్రహ్మజ్ఞానంబును భాగవతపురాణముఖంబున బోధించి యథేచ్ఛం జనియె. ఇట్లుండగా తక్షకుండను సర్పరాజు తన కుమారులం బిలిచి మీరందరు బ్రాహ్మణవేషంబుతో పరిమళ పుష్పంబుల ఫలములుగొని పోయి పరీక్షిన్మహారాజునకు బహుమతిగా యిప్పించుడని ఆజ్ఞాపించెను. ఆలాగే ఆ నాగకుమారులు బ్రాహ్మణరూపంబులతో దివ్యమైన పుష్పములను పండ్లనుగొనిపోయి రాజునకు బహుమతిగా నియ్యగా ఆ రాజేంద్రుండు ఆ పండ్లలో నొకటియెత్తి వ్రచ్చుచుండగా నందు తక్షకుండు అదృశ్యుండగుచు సూక్ష్మమైన ఒక నల్లని క్రిమిరూపంబుననుండుచు తత్క్షణంబే రక్తవర్ణమైన గొప్ప సర్పంబుగ పెరిగి బుసకొట్టుచు విషజ్వాలలం గ్రక్కుచు ఆ రాజేంద్రునిం గఱచి అదృశ్యుండయ్యెను. తర్వాత ఆ విషాగ్నిజ్వాలలచే ఆ రాజేంద్రుడున్ను అక్కడనుండు సకలమైనవారున్ను ఆ మేడతోడ దహించి పరలోకప్రాప్తులైరి. పరీక్షిన్మహారాజు విదేహకైవల్యంబునుం బొందెను. తర్వాత శుకులవారు మహామేరు పర్వతశిఖరంబును జేరి అందు సూర్యకాలప్రమాణము రీతిగా వేయిసంవత్సరములవఱకు నిష్ఠలోనుండి తర్వాత శరీరమును విడిచి అఖండసచ్చిదానంద పరిపూర్ణ పరబ్రహ్మంబునందు అభేదముగా గలిసి విదేహకైవల్యంబును జెందెను.

ఈ పరమపావనమైన కథను జదువువారును వినువారును సకలైశ్వర్యములను జెంది వర్ధిల్లుచు అంత్యంబున సద్గురుపరబ్రహ్మంబు కటాక్షంబున ముక్తినిం జెందుదురు గావుత.

ఇది శ్రీమాన్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మముగారి ప్రియశిష్యులగు శ్రీమాన్ శ్రీ చెంచురాజు సద్గురుస్వాములవారికి ప్రియశిష్యులగు శ్రీమాన్ పోకల శేషాచలాహ్వాయ సద్గురుస్వాములవారికి ప్రియశిష్యులైన అపరోక్షానుభవి వతుశాభరణ పరదేశిగారిచే రచియింపబడిన శుకబ్రహ్మకైవల్యమను శ్రీశుకమహాఋషి చరిత్రము సర్వంబును సంపూర్ణము.

శ్రీ కృష్ణార్పణమస్తు.

అమెరికన్ డైమండు ముద్రాక్షరశాలయందు ముద్రింపబడినది చెన్నపురి.